భారతదేశ తయారీరంగ భవిష్యత్తు
మన రాయలసీమ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం

: fb.com/vaartha Digital

Published from Srikakulam, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

15-5-2026 శుక్రవారం సంపుటి: 32 సంచిక: 104 పేజీలు: 16 వెల: 6.50

భారతదేశ తయారీరంగ భవిష్యత్తు
మన రాయలసీమ

రాయలసీమ వ్యాప్తంగా

రూ.4.63 లక్షల కోట్ల పెట్టుబడులు

4.11 లక్షల ఉద్యోగాలు

239 పరిశ్రమలు

ఈ చారిత్రాత్మక సంకల్పానికి జీవం పోస్తూ

ఎయిర్ క్రాఫ్ట్ ఇంటిగ్రేషన్ & ఫ్లైట్ టెస్ట్ సెంటర్, ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ADA),
ఇతర రక్షణ రంగ ప్రాజెక్టులకు నేడు శంకుస్థాపన చేస్తున్న..

గౌ॥ భారత రక్షణ శాఖ మంత్రి

శ్రీ రాజ్ నాథ్ సింగ్ గారు

గౌ॥ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు

స్థలం: పుట్టపర్తి

తేదీ & సమయం: 15 మే, 2026, ఉదయం 10 గంటలకు

భారతదేశ తయారీరంగ భవిష్యత్తు

మన రాయలసీమ

350 ఎకరాలలో ఏరో కాంప్లెక్స్

7,500 మందికి ఉద్యోగాలు

రూ.15,800 కోట్లతో నిర్మాణం

ADA/రక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రాజెక్టు నిర్మాణం

అనేక అనుబంధ పరిశ్రమలకు కేంద్రంగా మారనుంది

ఐదవ తరం స్టెల్త్ సాంకేతికత

జారీచేసిన వారు: సంచాలకులు, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



గురువారం కుదించిన సిఎం చంద్రబాబు కాన్వాయ్

# సిఎం చంద్రబాబు వాహన శ్రేణి కుదింపు

## ప్రధాని మోడీ పిలుపుతో కాన్వాయ్ తగ్గించుకున్న ముఖ్యమంత్రి

**విజయవాడ మే 14,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు మేరకు సిఎం చంద్రబాబు నాయుడు తన వాహన శ్రేణిని కుదించుకున్నారు. మొత్తం 12 వాహనాల కాన్వాయ్‌ను 4 వాహనాలకు తగ్గించుకున్నారు. ఇవాల్టి నుంచే ఈ వాహన శ్రేణి కుదింపును అమల్లోకి తీసుకురావాలని సిఎం సూచనలు జారీ చేశారు. ఈ మేరకు ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి సచివాలయంలో జరిగే కేబినెట్ సమావేశానికి కేవలం నాలుగు వాహనాల కాన్వాయ్‌తోనే సీఎం చేరుకున్నారు. ఇక నుంచి ఈ నాలుగు వాహన కాన్వాయ్ శ్రేణితోనే ప్రయాణించాలని సిఎం నిర్ణయించారు. అటు మంత్రులు, ప్రజాప్రతినిధులు కూడా ఈ మేరకు వాహన శ్రేణిని తగ్గించుకుని ఇంధనాన్ని ఆదా చేయాలని సీఎం సూచించారు. ఈ మేరకు మంత్రులు కూడా తమ కాన్వాయ్‌లోని వాహనాలను తగ్గించుకున్నారు.

# 25 ప్రాజెక్టులకు గ్రీన్‌సిగ్నల్

>> లని సూచించారు. దేశాన్ని కాపాడేందుకు పొదుపు చర్యలు పెద్ద ఎత్తున పాటిద్దామని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించే ప్రక్రియ మన దగ్గర నుంచే ప్రారంభిద్దామన్నారు. భారీ పెట్టుబడులు, పారిశ్రామికాభివృద్ధి, శుద్ధ ఇంధన ప్రాజెక్టులు, మౌలిక వసతుల విస్తరణపై మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. డేటా సెంటర్లు, ఆటోమొబైల్, సిమెంట్, ఫుడ్ ప్రాసెసింగ్‌రంగాల్లో పెట్టుబడులు ప్రాజెక్టులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో దాదాపు రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టే 25 ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. తిరుపతిలో రూ.2,500 కోట్లతో రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటర్ సైకిళ్ల తయారీ యూనిట్, విశాఖలో లక్ష కోట్ల రూపాయలతో రిలయన్స్ డేటా సెంటర్ ఏర్పాటు, సత్యసాయి జిల్లాలో 51 వేల కోట్ల రూపాయలతో సోలార్ పవర్ ప్లాంట్, కడపలో 12 వేల కోట్ల రూపాయలతో అదానీ హైడ్రో ఎనర్జీ పంప్డ్ స్టోరేజ్ వంటి కీలక ప్రాజెక్టుల ఏర్పాటుకు మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. 39 వేల ఉద్యోగాల కల్పనకు సంబంధించిన కీలక ప్రాజెక్టుల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పిపిపి మోడల్‌లో కర్నూలు విమానాశ్రయం అభివృద్ధి ప్రతిపాదనలపై చర్చించారు. వివిధ సంస్థలకు భూముల కేటాయింపులపైనా మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ఎంఎస్ఎంఇలకు నిధుల సౌలభ్యం కల్పించేందుకు ప్రత్యేక ఎక్స్ఛేంజ్ ఏర్పాటు ప్రతిపాదనపై కేబినెట్ చర్చించింది. విద్యుత్ సంస్థల్లో ఇంజినీరింగ్ పోస్టుల భర్తీ, అగ్రిగోల్డ్ కేసులపై ప్రత్యేక బృందం నియామకం వంటి అంశాలపై చర్చించి మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. శుద్ధ ఇంధనం, ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, భారీ సోలార్ ప్రాజెక్టులు, పంప్డ్ స్టోరేజ్, బయోగ్యాస్ యూనిట్ల ఏర్పాటుకు మంత్రివర్గం అనుమతులు ఇచ్చింది.

**అగ్రిగోల్డ్ బాధితులకు ఆరునెలల్లో న్యాయం**

అగ్రిగోల్డ్ బాధితులకు ఆరునెలల్లో న్యాయం చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులతో సిఎం చంద్రబాబు చర్చించారు. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయడానికి సంబంధించి ముగ్గురు సభ్యులతో కమిటీ వేయాలని సిఎం ఆదేశించారు. ఎనిమిది రాష్ట్రాల్లో 19 లక్షల మంది బాధితులు ఉన్నారని తెలిపారు. ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే 11 లక్షల మంది బాధితులు ఉన్నారని చెప్పుకొచ్చారు. ఈ కేసులో బాధితుల సొమ్ము తిన్న వారిలో వైఎస్సార్సీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలోని కొంతమంది కీలక అధికారులు ఉన్నారని వెల్లడించారు. అందువల్లే ఈ కేసుపై ముగ్గురు సభ్యులతో కమిటీ వేయాలని ఆదేశించారు. అగ్రిగోల్డ్‌లో పెట్టుబడులు పెట్టి మోసపోయిన వారందరికీ తప్పనిసరిగా న్యాయం చేయాలని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# 16 రాష్ట్రాల్లో 'సర్'

>> సరిగా బిఎల్ఏలను నియమించాలని ఎన్నికల సంఘం కోరింది. కాగా, తెలంగాణ, పంజాబ్ రాష్ట్రాల్లో జూన్ 25 నుంచి జులై 24 వరకు బిఎల్ఓలు ఇంటింటికీ వెళ్లనున్నారు. జులై 31న ముసాయిదా జాబితా విడుదల చేసి, అక్టోబర్ 1న తుది జాబితా ప్రకటించనున్నారు. కర్ణాటక, మహారాష్ట్ర, ఢిల్లీ, ఝార్ఖండ్, మేఘాలయ రాష్ట్రాల్లో జూన్ 30 నుంచి జులై 29 వరకు పరిశీలన కొనసాగుతుంది. అక్టోబర్ 7న తుది ఓటరు జాబితా విడుదల కానుంది. అలాగే, నాగాలాండ్‌లో ఆగస్టు 16 నుంచి సెప్టెంబర్ 14 వరకు పరిశీలన ఉండగా, నవంబర్ 22న తుది జాబితా విడుదల చేస్తారు. త్రిపురలో సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 14 వరకు ఇంటింటి పరిశీలన జరగనుంది. డిసెంబర్ 23న తుది జాబితా విడుదల చేయనున్నారు. ఒడిశా, మిజోరం, సిక్కిం, మణిపూర్ రాష్ట్రాల్లో జూన్ 28 వరకు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించనున్నారు. జులై 5న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసి, ఆగస్టు 4 వరకు అభ్యంతరాలు స్వీకరించనున్నారు. అనంతరం తుది జాబితా సెప్టెంబర్ 6న విడుదల కానుంది. అదేవిధంగా, దాద్రా నగర్ హవేలీ, దామన్ అండ్ డయ్యూ కేంద్ర పాలిత ప్రాంతాల్లో జూన్ 4 నుంచి జూలై 3 వరకు బీఎల్ఓలు ఇంటింటిటిక వెళ్లి పరిశీలించున్నారు. అనంతరం ఓటర్ల తుది జాబితాను సెప్టెంబర్ 11న ప్రకటించనున్నారు. ఉత్తరాఖండ్‌లో జూన్ 8 నుంచి జులై 7 వరకు బిఎల్ఓల పరిశీలన జరిగి, సెప్టెంబర్ 15న తుది ఓటరు జాబితా విడుదల చేయనున్నారు.కాగా, బిహార్, పశ్చిమ బంగాల్, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి, ఉత్తర్ ప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్, ఛత్తీస్‌గఢ్, గోవా, అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్‌లలో ఎస్ఐఆర్ ప్రక్రియ ఇప్పటికే పూర్తయింది. ఇప్పటివరకు జరిగిన తొలి రెండు దశల్లో 13 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో దాదాపు 59 కోట్లకు పైగా ఓటర్ల వివరాలను సేకరించినట్లు ఇసి పేర్కొంది. ఆ దశల్లో 6.3 లక్షల బీఎల్ఓలు, 9.2 లక్షల బీఎల్ఏలు పాల్గొన్నట్లు వెల్లడించింది.

# మహానాడు ఏర్పాట్లు అద్భుతంగా ఉండాలి

## టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

**గాజువాక,మే 14,ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా కిసాన్ సెజ్ వేదికగా ఈ నెల 27 నుండి మూడు రోజుల పాటు నిర్వహించనున్న తెలుగుదేశం పార్టీ 'మహానాడు' ప్రాంగణాన్ని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు గురువారం సందర్శించారు. జిల్లా ముఖ్య నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను ఆయన పర్యవేక్షి ంచారు.సభా వేదిక నిర్మాణం, ప్రతినిధుల సముదాయం, కార్యకర్తల కోసం సిద్ధం చేస్తున్న వసతి, భోజన శాలలను ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. దేశ, విదేశాల నుండి వేలాదిగా తరలివచ్చే పార్టీ శ్రేణులకు ఎక్కడా చిన్నపాటి అసౌకర్యం కూడా కలగకుండా ఏర్పాట్లు ఉండాలని స్పష్టం చేశారు.పార్కింగ్, తాగునీరు, పారిశుధ్యం వంటి అంశాల్లో నిర్వాహక కమిటీలు నిరంతరం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ చరిత్రలో ఈ మహానాడు ఒక మైలురాయిలా నిలిచిపోయేలా ప్రతి ఒక్క కార్యకర్త బాధ్యతగా పనిచేసి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు,జిల్లా నేతలు వివిధ కమిటీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న వడగాడ్పులు

>> కొని ఉన్న పశ్చిమమధ్య బంగాళాఖాతంలో అల్పపీడన కేంద్రం నుండి, తమిళనాడు, రాయలసీమ, కర్ణాటక మీదుగా మహారాష్ట్ర వరకు ద్రోణి విస్తరించి ఉందని ఏపీఎస్డీఎంఏ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. దీని ప్రభావంతో శుక్రవారం అల్లూరి, పోలవరం, కర్నూలు, నంద్యాల, అనంతపురం , శ్రీసత్యసాయి, కడప జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఉరుములతో వర్షం పడేటప్పుడు పొలాల్లో పనిచేసే రైతులు, పశుకాపరులు చెట్ల క్రింద నిలబడరాదని వెంటనే సురక్షిత భవనాల్లోకి వెళ్లాలనిసూచించారు. గురువారం నంద్యాల సంజామలలో 43.4 డిగ్రీలు కర్నూలు, కౌతాళంలో 42.9 డిగ్రీలు, అనంతపురం తెరన్నపల్లిలో 42.8 డిగ్రీలు, చిత్తూరు రాయలపేట వైఎస్సార్ కడప జమ్మలమడుగులో 42.2 డిగ్రీలు, ప్రకాశం కొప్పెరపాడులో 42 డిగ్రీలు, మార్కాపురం కంభంలో 41.9 డిగ్రీలు, మన్యం పాచిపెంటలో 41.4 డిగ్రీలు ,పల్నాడు గురజాల, శ్రీసత్యసాయి దాడితోటలో 41.3 డిగ్రీలు, విజయనగరం రామభద్రాపురంలో 41.2 డిగ్రీలు నెల్లూరు కొమ్మిపాడులో 41 డిగ్రీల చొప్పున గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించారు. గుండె సంబంధిత వ్యాధులు, షుగర్, బిపి ఉన్నవారు ఎండలో తిరగరాదని, నిమ్మకాయ నీరు, మజ్జిగ కొబ్బరినీరు, మంచినీరు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు.

# నాదేశం.. నా బాధ్యత

>> ఇంధన రంగంతో పాటు అన్ని వ్యవస్థలు దెబ్బతినే పరిస్థితులుంటాయని మంత్రి మండలి సమావేశంలో సిఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.ఈ క్రమంలో ప్రజలపై ఆర్థికపరంగా పడే భారాన్ని నియంత్రించాలంటే ప్రధాని సూచించిన 8 సూత్రాలు పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ఒకటీ రెండు రోజుల్లో దీనిపై రాష్ట్ర ప్రభుత్వ పరంగా కూడా ఓ కార్యాచరణ ప్రకటిస్తామని వెల్లడించారు,యుద్ధ పరిస్థితుల వల్ల దేశంపై పలు విధాలుగా భారం పడుతోందని సీఎం అన్నారు. ఇలాంటి క్లిష్ట సమయాల్లో ప్రభుత్వాలతో పాటు.. పౌరులు కూడా బాధ్యతగా ఉండాలన్నారు. ప్రధాని మోడీ ఇచ్చిన పిలుపు మేరకు 8 అంశాలను మనం పాటించాల్సి అవసరాన్ని గుర్తించాలన్నారు. తాత్కాలికంగా వచ్చే ఇబ్బందులు అధిగమించాలంటే పెట్రోలు, డీజిల్ వినియోగం తగ్గించాలి అన్నారు. దీని వల్ల విదేశీ మారకద్రవ్యం ఆదా అవుతుంది అన్నారు. వర్క్ ఫ్రమ్ హోమ్ అనేది రియాలిటీ. ఇంటి నుంచే ప్రపంచం మొత్తం పనిచేసే పరిస్థితి వస్తుంది. దీనిని ప్రోత్సహించాలి అన్నారు. ప్రభుత్వంలోనూ ఈ తరహా విధానాన్ని అమలు చేసే పరిస్థితులు వస్తాయి అన్నారు.దేశం మొత్తం దుబారాను తగ్గించాలి అన్నారు.పెద్ద పెద్ద కాన్వాయ్ వాహనాల్లో వెళ్లటం అందరికీ చాలా పెద్ద ఫ్యాషన్‌గా మారింది అన్నారు. కాన్వాయ్ వాహనాల సంఖ్య తగ్గించి ప్రజా ప్రతినిధులు ఆదర్శంగా నిలవాలి అన్నారు.సెక్యూరిటీని కూడా కుదించుకోవాలి అన్నారు.విదేశీ పర్యటనలు తగ్గించుకోవాలని ప్రధాని సూచించారు అన్నారు. దీనిని కూడా పాటిద్దాం.మన దేశంలో, రాష్ట్రంలోనూ మంచి పర్యాటక ప్రాంతాలున్నాయి. ప్రజలు విదేశాలకు వెళ్లడం కంటే మన పర్యాటక ప్రాంతాలకు వెళ్లాలి. నాదేశం నా బాధ్యత అనే ఆలోచన ప్రజలంతా చేయాలి అన్నారు..రెండు రోజుల్లో దీనిపై చర్చించి స్పష్టమైన చేస్తాం అన్నారు. బంగారం కొనడాన్ని కూడా తగ్గించాలని ప్రధాని చెప్పారు. దీనిపైనా ప్రజలు ఆలోచన చేయాలి అన్నారు.దేశాన్ని కాపాడేందుకు పొదుపు చర్యలు పెద్ద ఎత్తున పాటిద్దామని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించే ప్రక్రియ మన దగ్గర నుంచే ప్రారంభిద్దామన్నారు. దేశం మనకెంతో ఇచ్చిందని ఆ కృతజ్ఞత చాటే సమయంగా ప్రస్తుత పరిస్థితిని చూడాలని వ్యాఖ్యానించారు.కీలకంగా యువతలోను,సామాన్య ప్రజల్లోను దేశంపట్ల వారి బాధ్యత గుర్తు చేయాలన్నారు. ఇంధనం విషయంలో తొలుత దేశం గురించి ఆలోచించాలి. పొదుపు చర్యలతో ఆదాయం తగ్గినా భరించేందుకు సిద్ధం. మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజారవాణాను ప్రోత్సహించాలి. ప్రజాప్రతినిధులు తమ వాహనాలు తగ్గించుకోవాలి. వారానికి ఒకరోజు నో వెహికల్ డేగా పాటించాలి. ఇంధన వినియోగం తగ్గించుకోవాలని ఆర్టీసీని కోరాం. నేతలు, అధికారులు విదేశీ పర్యటనలు తగ్గించుకోవాలని కోరాం. బంగారం కొనుగోళ్లు తగ్గించాలని సిఎం కోరారు. బంగారం కొనడం తగ్గిస్తే విదేశీమారక ద్రవ్యం పెంచుకోవచ్చు అన్నారు

# ఎపిపిజిఇసెట్ 2026 ఫలితాలు విడుదల

**విజయవాడ,మే 14, ప్రభాతవార్త ప్రతినిధి:** ఉన్నత విద్యా ప్రవేశాలకు నిర్వహించే ఎపిపిజి ఇసెట్ 2026 ఫలితాలు విడుదలయ్యాయి. గురువారం మంత్రి నారా లోకేష్ సామాజిక మాధ్యమం ఎక్స్ ద్వారా ఫలితాలను విడుదల చేశారు. ఎపిపిజిఇసెట్ 2026 లో 93.29 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 9,990 మంది విద్యార్థులు పరీక్ష రాయగా.. మొత్తం 9,320 మంది విద్యార్థులు అర్హత సాధించారు. ర్యాంక్ కార్డులు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉండనున్నాయి. ఎపిపిజిఇసెట్ 2026 పోర్టల్‌ద్వారా ర్యాంక్ కార్డులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. వాట్సాప్ నంబర్ 9552300009 ద్వారా కూడా ఫలితాలు తెలుసుకోవచ్చు. ఎపిపిజిఇసెట్ 2026లో అర్హత సాధించిన విద్యార్థులకు మంత్రి లోకేష్ అభినందనలు తెలియజేశారు.

# శాంతి బెయిల్ పిటిషన్‌పై నేడు తీర్పు

**విజయవాడ,మే 14,ప్రభాతవార్తప్రతినిధి:** దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శాంతి దాఖలుచేసిన బెయిల్ పిటిషన్‌పై విచారణ పూర్తయ్యింది. ఎసిబి న్యాయస్థానం శుక్రవారం ఉత్తర్వులు ఇవ్వనుంది. అవినీతి ఆరోపణలతో ప్రభుత్వం శాంతిని సస్పెండ్ చేసింది. ఆదా యానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారని నమోదైన కేసులో అరెస్టుఅయిన శాంతి విజయవాడ జిల్లా జైలులో జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్నారు. న్యాయస్థానం మొదటి సారి బెయిల్ పిటిషన్ తిరస్కరించింది. రెండోసారి బెయిల్ కోసం శాంతి తరుపు న్యాయవాదులు పిటిషన్ వేశారు. విచారణ పూర్తి చేసిన న్యాయస్థానం ఉత్తర్వులకోసం శుక్రవారానికి వాయిదా వేసింది.

# దేశమంతా పొదుపు మంత్రం!

>> ఈ ప్రయాణంలో ఫడ్నవీస్ రాయల్ ఎన్ ఫీల్డ్ క్లాసిక్ 350 (స్టెల్త్ బ్లాక్ కలర్) బైక్‌ను ఉపయోగించారు. ఇదే స్ఫూర్తితో మరో మంత్రి నితేష్ రాణే సచివాలయానికి ఏకంగా నడిచి రావడం విశేషం. ఇంధన పొదుపు కోసం మహారాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పలు కఠిన చర్యలను ప్రకటించింది. ఇందులో భాగంగా మంత్రుల కాన్వాయ్‌లోని వాహనాల సంఖ్యను సగానికి తగ్గించాలని నిర్ణయించారు. అంతేకాకుండా మంత్రులు, ప్రభుత్వ అధికారుల విదేశీ పర్యటనలను పూర్తిగా రద్దు చేశారు. ప్రభుత్వ శాఖలకు కేటాయించిన వాహనాలపైనా సమీక్ష జరుపుతామని స్పష్టం చేశారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా ఇంధన సరఫరాపై తీవ్ర ఒత్తిడి నెలకొంది. ఈ నేపథ్యంలోనే ఇంధనంతో పాటు విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేసేందుకు ప్రధాని మోడీ పిలుపునిచ్చారు. ముడి చమురు, గ్యాస్ దిగుమతుల కోసం భారత్ ఆ ప్రాంతంపైనే ఎక్కువగా ఆధారపడటంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పొదుపు చర్యలకు శ్రీకారం చుట్టాయి. అలాగే ఢిల్లీముఖ్యమంత్రి రేఖా గుప్తా కూడా ఇంధన ఆదా చర్యలు చేపట్టారు. వారంలో రెండురోజులపాటు ఉద్యోగులకు వర్క్‌ఫ్రం హోం అనుమతిచ్చారు. అంతేకాకుండా అధికారులకు కూడా నెలవారీ ఇచ్చే ఇంధనంలో కూడా 20శాతం కుదించారు. ఈ ఉత్తర్వులు వెంటనే అమలులోకి వస్తాయన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబుసైతం తన కాన్వాయ్‌ను కుదించుకుంటున్నట్లు ప్రకటించారు. ప్రత్యేకించి బిజెపి పాలిత రాష్ట్రాలలో ప్రధానిమోడీ ఇచ్చిన పిలుపును తక్షణమే అమలులోకి తెచ్చారు.

# కృష్ణా ప్రాజెక్టులు వెలవెల

>> కోవడం సాధ్యం కాకపోవచ్చు. ఇక నాగార్జున సాగర్ పరిస్థితి కూడా ఏమంతా ఆశాజనకంగా లేదు. 312.05 టీఎంసీల సామర్థం ఉన్న ఈ ప్రాజెక్టులో ప్రస్తుతం 157.42 టీఎంసీల నీటి నిల్వలే ఉన్నాయి. ఇక్కడ 510 అడుగులని డెడ్ స్టోరేజీగా భావిస్తారు, ప్రస్తుతం నీటిమట్టం 524 అడుగుల వద్ద ఉంది. వేసవి అవసరాలను దృష్టిలో ఉంచుకుని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కెఆర్ఎంబి) ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. రెండు రాష్ట్రాల తాగునీటి అవసరాల కోసం ఏపీకి 10 టీఎంసీలు, తెలంగాణకు 16 టీఎంసీల నీటిని కేటాయించింది. సాగర్, శ్రీశైలం అడుగంటిపోతుండటంతో సాగునీరు అందక రైతులు, ఇటు తాగునీటి సరఫరా తగ్గిపోతుండటంతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు కురిసి ఎగువ నుంచి వరద పోటెత్తే వరకు నీటిని అత్యంత పొదుపుగా వాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.



గురువారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీని మర్యాదపూర్వకంగా కలిసిన బ్రిక్స్ విదేశాంగ మంత్రులు

# ప్రధాని మోడీతో బ్రిక్స్ విదేశాంగమంత్రుల భేటీ

**న్యూఢిల్లీ, మే 14:** దేశ రాజధాని ఢిల్లీ వేదికగా బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశం కొనసాగుతోంది. గురువారం, శుక్రవారం రెండు రోజులపాటు ఈ సమావేశం జరగుతుంది. భారత విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తున్నారు. బ్రిక్స్ సభ్య దేశాలు, భాగస్వామ్య దేశాల ప్రతినిధులు పాల్గొనే ఈ సదస్సులో ప్రపంచ, ప్రాంతీయ సమస్యలు, ముఖ్యంగా పశ్చిమాసియా పరిణామాలపై చర్చించనున్నారు. ఈ సమావేశాలకు హాజరైన బ్రిక్స్ విదేశాంగ మంత్రులు ప్రధాని మోడీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఒక్కొక్కరుగా వచ్చి వేదికపై ఉన్న ప్రధానిని కలిసి కరచాలనం చేశారు. అతనంతరం అందరు కలిసి ప్రధానితో గ్రూప్ ఫొటో దిగారు. బ్రిక్స్ విదేశాంగ మత్రుల సమావేశానికి ముందు భారత విదేశాంగ మంత్రి జైశంకర్ ఢిల్లీలో పలు ద్వైపాక్షిక సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ ఉదయం చిలీ విదేశాంగ మంత్రి ఫ్రాన్సిస్కో పెరెజ్ మెకెన్నాతో సమావేశమై ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఆ తర్వాత మధ్యాహ్నం ఆయన దక్షిణాఫ్రికా విదేశాంగ మంత్రి రొనాల్డ్ లామోలా, బ్రెజిల్ విదేశాంగ మంత్రి మోరో వీరాలతో కూడా ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొన్నారు. ఈ సాయంత్రం రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్‌తో కూడా జైశంకర్ సమావేశమవుతారు.

# మరింత పెంచాలి

>> పని చేయాలి. ఆదాయాన్ని కొల్పోయే పరిస్థితి ఎక్కడా ఉండకూడదు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి. పెట్టుబడులు వస్తున్నప్పుడు టాక్స్ రెవెన్యూ పెరగాలి. స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖలో లావాదేవీలు పెరుగుతున్నాయి. ఆదాయ లక్ష్యాలను చేరుకోవాలి. ఈవీ వాహనాల వినియోగం పెంచేలా చర్యలు చేపట్టాలి. సంప్రదాయ వాహనాల స్థానే ఈవీలను ప్రోత్సహించాలి. రిజిస్ట్రేషన్ శాఖలో ఎక్కడా ప్రజలకు ఇబ్బంది లేకుండా ఆదాయం పెరిగే మార్గాలను అన్వేషించాలి. 22ఏ లాంటి భూ వివాదాలు పరిష్కారం అయితే రిజిస్ట్రేషన్ ఆదాయాలు పెరిగే అవకాశం ఉంటుంది. ప్రస్తుత 2026-27 ఆర్థిక సంవత్సరంలో 42 రోజుల్లో 38 శాతం మేర ఆదాయంలో గ్రోత్ ఉంది. ఇది శుభపరిణామం."అని ముఖ్యమంత్రి అన్నారు.

**గ్రోత్ సెంటర్లుగా జిల్లాలు..**

పెట్టుబడులన్నీ సాకారమైతే ఆదాయాలు పెరుగుతాయి. కేంద్ర సహకారంతో పాటు సొంత ఆదాయాలను పెంచుకునేలా సామర్థ్యాలను పెంచుకోవాలి. ప్రస్తుత పెట్టుబడులకు అనుగుణంగా జీఎస్‌డీపీ, ఆదాయాలు పెరగాలి. ప్రాజెక్టులు గ్రౌండ్ అవుతున్నాయి. మొత్తంగా 30 శాతం ఆదాయం వృద్ధి నమోదు అయ్యే అవకాశం ఉంది. వ్యవస్థల్లో వినూత్నమైన విధానాలను అమలు చేయటం ద్వారా ఆదాయాలను పెంచుకోవచ్చు. జిల్లా యూనిట్ గా గ్రోత్ రేట్ లక్ష్యాలను సాధిస్తే రాష్ట్ర వ్యాప్తంగా లక్ష్యాలను సులువుగా సాధించే అవకాశం ఉంటుంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో లక్ష్యాలను మనం అంతా కలిసి సాధిద్దాం. పెట్టుబడులకు అనుగుణంగా జీఎస్టీ లక్ష్యాలను ఎలా చేరుకోగలమో విశ్లేషించాలి. లీకేజీలు అరికట్టటంలో ఏఐ టూల్స్ వినియోగించాలి. ఏఐ డ్రివెన్ జీఎస్టీ రిటర్న్లు స్క్రూటినీ చేయాలి. పన్ను ఎగవేతలు లేకుండా పన్ను వసూళ్లు చేసేలా టెక్నాలజీ వినియోగించాలి. పన్ను చెల్లింపుదారులకు పూర్తి స్థాయి అవగాహన కల్పించండి. వేధింపులు లేకుండా పన్ను వసూళ్లు జరగాలి. టెక్నాలజీ వినియోగం ద్వారా పన్ను ఎగవేతలు..నిబంధనల ఉల్లంఘనలను నివారించాలి. ప్రతీ ప్రభుత్వ శాఖ 360 డిగ్రీల్లో అంశాలను విశ్లేషించి ఆదాయ లక్ష్యాలను సాధించాలి. ఎక్సైజ్, గనులు, రవాణా శాఖలు ఏఐ టూల్స్ వినియోగించి ఎగవేతలను అరికట్టాలి. ఆదాయార్జన విషయంలో పూర్తి పారదర్శకంగా ఉండాల్సిందే. పొరుగు రాష్ట్రాల్లో వాహనాలు కొనుగోలు చేసి... ఇక్కడ రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నారు.. ఇక్కడే వాహనాలు కొనుగోలు చేసేలా మోటివేట్ చేయాలి."అని ముఖ్యమంత్రి చెప్పారు.

# పుట్టపర్తికి భారీ పరిశ్రమల వరం

>> విమానాల తయారీ యూనిట్ ఏర్పాటు కానుండటం చారిత్రాత్మక నిర్ణయమని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా సత్యసాయి జిల్లాకు జాతీయ స్థాయిలో గుర్తింపు రావడంతో పాటు వేలాది మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా ఆమడగూరు మండలంలోనే రూ.51 వేల కోట్లతో రిలయన్స్ సంస్థ భారీ సోలార్ ప్రాజెక్ట్‌ను ఏర్పాటు చేయడం ప్రాంత అభివృద్ధికి మరింత దోహదం చేస్తుందని చెప్పారు. ఈ రెండు ప్రాజెక్ట్‌ల ద్వారా దాదాపు 20 వేల మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు కలగనున్నాయని వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పుట్టపర్తి పర్యటన సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమ ఏర్పాట్లను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తోపాటు ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, రాయలసీమ కోఆర్డినేటర్ దామచర్ల సత్యనారాయణ, సత్యసాయి-అనంత జిల్లాల టిడిపి అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు, పూల నాగరాజులు అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ యువనేత రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి లోకేష్ పర్యటనను సత్యసాయి జిల్లాలో అత్యంత విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. రక్షణ యుద్ధ విమానాల తయారీ ప్రాజెక్టు ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయడం ఎంతో గర్వపడుతున్నామని అందుకు ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌కు ,యువనేత ఐటీ మంత్రి నారా లోకేష్‌కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్టు రాకతో పుట్టపర్తి నియోజకవర్గం రూపురేఖలే మారిపోతాయని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. దీనివల్ల వేలాదిమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. పుట్టపర్తి ప్రాంతం మరింత ఆర్థిక అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వీరితోపాటు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, కార్యదర్శి ఎల్ఐసి నరసింహులు, టిడిపి యువ నాయకులు గంగాధర్ నాయుడు, రామారావు లక్ష్మణ రావు, టిడిపి సీనియర్ నాయకులు రాయల్ మురళి, జెఎల్ మురళి, సురేష్, గౌస్‌మొహిద్దీన్, తాజ్, అంబులెన్స్ రమేష్, సురేష్ చౌదరి, కృష్ణ ప్రసాద్, హరి ప్రసాద్ కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శిఖరాగ్ర చర్చలు

>> ప్రతినిధులు ఈ ద్వైపాక్షిక సమావేశాల్లో కొంత భాగానికి హాజరయ్యారు. అమెరికాలోకి ఫెంటానిల్ పూర్వగామి రసాయనాల ప్రవాహాన్ని అడ్డుకోవడంలో సాధించిన పురోగతిని మరింత ముందుకు తీసుకెళ్లడంలో కలిసికట్టుగా పనిచేయాలనే దానిపై ఇరువురు మాట్లాడుకున్నారు. అమెరికా వ్యవసాయ ఉత్పత్తులను కొనడాన్ని పెంచాలని చైనా ప్రెసిడెంట్‌కు ట్రంప్ సూచించారు అని వైట్‌హౌస్ ప్రకటించింది. గత వందేళ్లలో ఎన్నడూ చూడని పరివర్తన ప్రపంచవ్యాప్తంగా వేగవంతమవుతోంది. అంతర్జాతీయ పరిస్థితి అస్థిరంగా, అల్లకల్లోలంగా ఉంది. చైనా అమెరికా ఆర్థిక, వాణిజ్య సంబంధాలు పరస్పరం ప్రయోజనకరమైనవి. ఇరుపక్షాలకూ లాభదాయకమైనవి. ఆర్థికం, వాణిజ్యం, ఆరోగ్యం, వ్యవసాయం, పర్యాటకం, ప్రజల మధ్య సంబంధాలు, శాంతిభద్రతలు వంటి రంగాలలో ఇరు దేశాలు పరస్పర మార్పిడి, సహకారాన్ని విస్తరించుకోవాలని నిర్ణయించారు. చైనాఅమెరికా సంబంధాలలో తైవాన్ సమస్య అత్యంత ముఖ్యమైన అంశం. దీన్ని సరిగ్గా పరిష్కరిస్తే ద్వైపాక్షిక సంబంధాలు సంపూర్ణ స్థిరత్వాన్ని పొందుతాయని లేకపోతే అమెరికా, చైనా మధ్య ఘర్షణలు, సంఘర్షణలు తలెత్తి, మొత్తం సంబంధాలు తీవ్ర ప్రమాదంలో పడతాయని ట్రంప్‌తో కలిసి బీజింగ్‌లోని గ్రేట్ హాల్ ఆఫ్ ది పీపుల్ వేదికగా చేసిన ప్రసంగంలో చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్ హెచ్చరించారు. ట్రంప్, నేను చైనా అమెరికా సంబంధాలు, అంతర్జాతీయ, ప్రాంతీయ పరిణామాలపై లోతైన చర్చలు జరిపామని చైనాఅమెరికా సంబంధమే ప్రపంచంలోనే అత్యంత ముఖ్యమైన ద్వైపాక్షిక సంబంధం అని మేమిద్దరం విశ్వసిస్తున్నట్లు జిన్‌పింగ్ చెప్పారు. పరస్పర సహకారం వల్ల చైనా, అమెరికా రెండూ లాభపడతాయి, ఘర్షణవల్ల రెండు దేశాలూ నష్టపోతాయి. మన రెండుదేశాలు ప్రపంచానికి మరింత శాంతి, శ్రేయస్సు, పురోగతిని తీసుకురావడానికి, వ్యూహాత్మక స్థిరత్వంతో కూడిన నిర్మాణాత్మక చైనా అమెరికా బంధాన్ని నిర్మించుకోవడానికి నేను, ట్రంప్ అంగీకారానికి వచ్చామని జిన్‌పింగ్ పేర్కొన్నారు. చైనా జాతి గొప్ప పునరుజ్జీవనం, ట్రంప్ మేక్ అమెరికా గ్రేట్ అగైన్ దార్శనికత రెండూ కలిసి ముందుకు సాగగలవు. చైనా ప్రజలు, అమెరికా ప్రజలు ఇద్దరూ గొప్పవాళ్లే. మనం ఒకరికొకరు విజయం సాధించడంలో సహాయపడితే, యావత్ ప్రపంచ శ్రేయస్సును ముందుకు తీసుకెళ్లగలం' అని గ్రేట్ హాల్ ఆఫ్ ది పీపుల్ భవనంలోని గోల్డెన్ రూమ్‌లో విందు సందర్భంగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ వ్యాఖ్యానించారు. బీజింగ్‌లోని గ్రేట్ హాల్ ఆఫ్ ది పీపుల్ భవనంలో ఉన్న గోల్డెన్ రూమ్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దంపతులకు చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ అధికారిక విందు ఇచ్చారు. ఈ విందులో అమెరికా విదేశాంగ మంత్రి మార్కోరూబియో, రక్షణమంత్రి పీట్ హెగ్సెత్‌లతో పాటు ప్రముఖ వ్యాపారవేత్తలు ఎలాన్‌మస్క్, జెన్సన్ హువాంగ్, టిమ్‌కుక్ తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

15-05-2026, శుక్రవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయణం
వసంత ఋతువు, కృష్ణపక్షం, రోహిణి కార్తె
త్రయోదశి ఉ.8.31, చతుర్దశి తె.5.11
అశ్వని రా.8.10
వర్జ్యం : సా.4.34-సా.6.00,తె.4.41-ఉ.6.07
దు.ఉ.8.11-ఉ.9.03,2) మ.12.29-రా.1.21
శుభసమయం : ఉ.6.30-7.30
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** ముక్కుమీద కోపాన్ని అదుపులో ఉంచుకోవలసి ఉంటుంది. మీ ఊహలకు, వాస్తవాలకు పొంతన ఉండదు.

**వృషభం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారదశకు చేరుకుంటాయి. తృప్తే జీవితంలో ముఖ్యమైనదని గుర్తిస్తారు.

**మిథునం:** నూతన విద్యలపై ఆసక్తిని చూపుతారు. భాగస్వామ్య వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**కర్కాటకం:** విధి నిర్వహణలో బాధ్యతలు పెరుగుతాయి. దూరప్రాంత ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**సింహం:** రాజకీయ, కళారంగాల వారికి అంతంత మాత్రంగా ఉంటుంది. క్రమశిక్షణకు ప్రాధాన్యత నిస్తారు.

**కన్య :** అనేకాంకాశాలు ఈ రోజు మీకు అనుకూలంగానే ఉన్నాయని చెప్పవచ్చు. సంతానపరంగా సంతృప్తి కలిగి వుంటారు.

**తుల :** కుటుంబ బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తారు. మీకు రావలసిన ఋణాలు వివాదస్పదమవుతాయి. వస్త్రలాభం.

**వృశ్చికం:** కోర్టు కేసులు ఓ కొల్కి వస్తాయి. నిపుణులతో కలసి ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం అన్ని విధాల శ్రేయస్కరం.

**ధనుస్సు:** పెద్దలతో మాట్లాడేటప్పుడు సంయమనం పాటించండి. నూతన కార్యక్రమాలు చేపట్టి విజయవంతంగా పూర్తి చేస్తారు.

**మకరం:** తొందరపాటు మాటలవల్ల సన్నిహితులను దూరం చేసుకునే సూచనలున్నాయి. సాంకేతిక విద్యావకాశాలు లభిస్తాయి.

**కుంభం:** గృహ వ్యవహారాలు సాఫీగా పూర్తి చేస్తారు. కాంట్రాక్టులకు సంబంధించిన ఒప్పందాలు కుదుర్చుకుంటారు.

**మీనం:** పట్టుదలతో ముందుకు సాగి పనులు దిగ్విజయంగా పూర్తి చేస్తారు. ఆర్థిక వ్యవహారాలు ఆశాజనకంగా సాగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

సాహితి గతి వారం వస్తువుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital
Published from Srikakulam, Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,
15-5-2026 శుక్రవారం సంపుటి: 32 సంచిక: 104 పేజీలు: 16 వెల: 6.50

ప్రధాని మోడీతో బ్రిక్స్ విదేశాంగమంత్రుల భేటీ
ఎపి పిజిఇసెట్ 2026 ఫలితాలు విడుదల
2లో

# 25 ప్రాజెక్టులకు గ్రీన్‌సిగ్నల్

రూ. రెండు లక్షల కోట్ల పెట్టుబడులతో ఏర్పాటు

తిరుపతిలో రూ. 2,500 కోట్లతో రాయల్ ఎన్‌ఫీల్డ్

విశాఖలో లక్ష కోట్లతో రిలయన్స్ డేటా సెంటర్

అగ్రిగోల్డ్ కేసుపై ముగ్గురు సభ్యులతో కమిటీ

మంత్రి మండలి కీలక నిర్ణయాలు



గురువారం సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రి మండలి సమావేశం దృశ్యం

**విజయవాడ,మే 14,ప్రభాతవార్తప్రతినిధి:** దేశాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత అని సిఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. కాన్వాయ్‌ల తగ్గింపుతో సరిపోదని.. మరిన్ని పొదుపు చర్యలు అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రజలకు ముందుగా అవగాహన కల్పిద్దామని తెలిపారు. వారానికి ఒక రోజు నో వెహికల్ డే పాటిద్దామని పిలుపునిచ్చారు. కొన్ని రోజులు మంత్రుల విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని అన్నారు. ప్రధాని మోడీ పొదుపు చర్యల పిలుపుపై ఈ రోజు సచివాలయంలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ప్రత్యేకంగా చర్చించారు. దాదాపు నాలుగు గంటలు జరిగిన ఈ సమావేశంలో 40కిపైగా అజెండా అంశాలపై చర్చించారు. మంత్రులు పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు లేదా.. ఈవీ, సైకిల్ వినియోగించాలని నిర్ణయించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఏసిల టెంపరేచర్‌ను 24నుంచి 26మధ్యనడపాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో ఖర్చులు తగ్గించా >>2

## నాదేశం.. నా బాధ్యత

పెద్ద ఎత్తున పొదుపు బాట

వారానికి ఒక రోజు నో వెహికల్ డే

పెట్రోలు, డీజిల్ వినియోగం తగ్గింపు

వర్క్ ఫ్రం హోంకు చర్యలు

కాన్వాయ్ వాహనాల సంఖ్య కుదింపు

కేబినెట్ కీలక నిర్ణయాలు

**విజయవాడ,మే 14,ప్రభాతవార్తప్రతినిధి:** నాదేశం, నాబాధ్యత పేరుతో పొదుపుపై ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు.పశ్చిమాసియాలో నెలకున్న యుద్ధ సంక్షోభ పరిస్థితులు మనదేశంపైన నిర్దష్టంగా ప్రభావం చూపిస్తాయి. >>2



## కేరళం సిఎంగా సతీశన్ ఎంపిక

రేస్ నుంచి తప్పుకొన్న వేణుగోపాల్, రమేశ్ చెన్నితల

పది రోజులుగా సాగుతున్న ఉత్కంఠకు తెర

కేరళం అసెంబ్లీ ఎన్నికల్లో యుడిఎఫ్ కూటమికి 102 సీట్లు వచ్చినా కాంగ్రెస్‌లో ఉన్న లుకలుకల కారణంగా సిఎం పదవి ఎంపికలో విపరీత జాప్యం జరిగింది. అయినా కూడా సిఎం పదవి చివరకు సతీశన్‌నే వరించింది. హైకమాండ్ విడి సతీశన్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించింది. దీనితో ఇప్పటివరకూ రేసులో ఉన్న రమేష్ చెన్నితల, ఎఐసిసి నాయకుడు కెసివేణుగోపాల్‌లు తప్పుకున్నట్లయింది. కేరళ రాజకీయాల్లో కొన్ని రోజులుగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. రాష్ట్ర 13వ ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ సీనియర్ నేత, ప్రతిపక్ష నేత విడి సతీశన్‌ను ఎంపిక చేస్తూ పార్టీ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకుంది. - వివరాలు '4'లో



## రెండు రోజుల్లో అండమాన్‌కు 'నైరుతి'

వడగాడ్పుల మధ్య చల్లటి కబురు చెప్పిన వాతావరణ శాఖ

**న్యూఢిల్లీ,మే 14:** అధికఉష్ణోగ్రతల కారణంగా ఎండలకు అల్లాడుతున్న ప్రజలకు వాతావరణ కేంద్రం చల్లటి కబురు చెప్పింది. రానున్న రెండు రోజుల్లో నైరుతి రుతుపవనాలకు వాతావరణం అనుకూలంగా ఉందని, మరో రెండ్రోజుల్లో నైరుతి రుతుపవనాలు అండమాన్‌ను తాకొచ్చని తెలిపింది. తుపాను వలయం సముద్ర మట్టానికి 4.5 కిలోమీటర్ల వరకు విస్తరించిందని, రాబోయే 48 గంటల్లో మరింత బలపడే అవకాశముందని పేర్కొంది. ఎన్నడూ లేనివిధంగా ఈసారి ఎండలు మండిపోతున్నాయి. కొన్నిచోట్ల అకాల వర్షాలు పడుతున్నప్పటికీ, కాసేపటికి లేదా మరుసటి రోజు ఎండలు తీవ్ర ప్రతాపం చూపుతున్నాయి. ఈ నేపథ్యంలో రెండు రోజుల్లో నైరుతీ రుతుపవనాలు రానున్నయని వాతావరణ శాఖ తెలిపింది. మే 16 నాటికి నైరుతి రుతు పవనాలు అండమాన్ నికోబార్ చేరుకోవచ్చని అంచనా వేసింది.

## రాష్ట్ర ఆదాయ వనరులు మరింత పెంచాలి

ఖనిజాలకు విలువ జోడింపుతో అదనపు ఆదాయం

పన్ను ఎగవేతను అరికట్టడానికి ఎఐ టూల్స్

సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ, మే 14,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రం నుంచి రావాల్సిన నిధులను రాబట్టే ప్రయత్నాలను ముమ్మరం చేయడంతోపాటు... రాష్ట్రానికి వచ్చే సొంత ఆదాయాలను పెంచుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని... వీటి ద్వారా మరింత ఆదాయం పెంచుకునేలా చర్యలు తీసుకోవాలని సిఎం సూచించారు. గురువారం సచివాలయంలో ఆదాయార్జన శాఖలపై సిఎం చంద్రబాబు నాయుడు సమీక్షించారు. శాఖల వారీగా ప్రభుత్వానికి సమకూరుతోన్న ఆదాయాలపై చర్చించారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని వివిధ శాఖల అధికారులకు సిఎం దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర సొంత ఆదాయాలు 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.1,04,345 కోట్లుగా ఉంటే...2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ. 1,10,643 కోట్లుగా నమోదైనట్టు అధికారులు వెల్లడించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో జిఎస్టీ నుంచి రూ. 33,679 కోట్లు, గనులు శాఖ నుంచి రూ.10,300 కోట్లు, స్టాంపులురిజిస్ట్రేషన్ల శాఖ నుంచి రూ.11,047 కోట్ల మేర ఆదాయం వచ్చినట్టు తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటే 2025-26 ఆర్థిక సంవత్సరంలో స్టేట్ ఓన్ రెవెన్యూలో 6 శాతం మేర వృద్ధి నమోదైనట్టు చెప్పారు. 202627 ఆర్థిక సంవత్సరానికి రూ.1,27,506 కోట్ల మేర ఆదాయాన్ని లక్ష ్యంగా పెట్టుకున్నామని దానికి అనుగుణంగా పని చేస్తున్నామని అధికారులు సిఎం చంద్రబాబుకు వివరించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. గనులు, ఎక్సైజ్, స్టాంపులు రిజిస్ట్రేషన్, వాణిజ్య పన్నులు, రవాణా తదితర శాఖలు లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలి. ప్రభుత్వ ఆదాయంలో ప్రతీ రూపాయి సద్వినియోగం కావాలి. పొరుగు రాష్ట్రాల ఆదాయాలను విశ్లేషించి మన రాష్ట్రంలోనూ సొంత ఆదాయం పెంపునకు కృషి చేయాలి. ప్రతీ ఆదాయార్జన శాఖ పూర్తి సామర్థంతో >>2

## ఎపి, తెలంగాణ సహా 16 రాష్ట్రాల్లో 'సర్'





30 నుంచి దశలవారీగా ఓటర్ల జాబితాల సవరణలు

13 రాష్ట్రాలలో ఇప్పటికే 'సర్' పూర్తి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే14:** కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్-సర్)మూడో దశకు సంబంధించి కీలక ప్రకటన వెలువరించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా 16 రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో మే 30 నుంచి దశలవారీగా చేపట్టనున్నట్లు గురువారం తెలిపింది. ఢిల్లీ, ఒడిశా, మిజోరం, సిక్కిం, మణిపూర్, ఉత్తరాఖండ్, ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, హరియాణా, చండీగఢ్, తెలంగాణ, పంజాబ్, కర్ణాటక, మేఘాలయ,మహారాష్ట్ర, ఝార్ఖండ్, నాగాలాండ్, త్రిపుర, దాద్రానగర్ హవేలి, డామన్ డయ్యూలో మూడో దశ ఎస్ఐఆర్ ప్రక్రియ జరగనుంది. అయితే, మంచు ప్రభావిత ప్రాంతాలైన హిమాచల్‌ప్రదేశ్, జమ్ము కశ్మీర్, లద్ధాఖ్ ప్రాంతాల్లో వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకుని ఎస్ఐఆర్ షెడ్యూల్‌ను తర్వాత ప్రకటిస్తామని పేర్కొంది. ఎస్ఐఆర్ మూడో దశలో భాగంగా 3.94 లక్షల మందికి పైగా బూత్ స్థాయి అధికారులు (బిఎల్‌ఓ) ఇంటింటికీ వెళ్లి దాదాపు 36.73 కోట్ల మంది ఓటర్ల వివరాలను పరిశీలించనున్నారు. వీరికి రాజకీయ పార్టీలు నియమించిన 3.42 లక్షల బూత్ లెవల్ ఏజెంట్లు (బిఎల్‌ఏ)లు సహకరించనున్నారు. అయితే, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా ఉండేందుకు రాజకీయ పార్టీలు ప్రతి పోలింగ్ బూత్‌కు తప్పని >>2

## పెరుగుతున్న వడగాడ్పులు

నంద్యాల జిల్లా సంజామలలో 43.3° నమోదు

**విజయవాడ మే 14 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పెరుగుతున్న ఎండ తీవ్రత, వడగాలులు మరోవైపు ఉరుములతో కూడిన పిడుగుపాటు వర్షాలు పట్ల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ సూచించారు. గురువారం నంద్యాల జిల్లా సంజామలలో 43.3 డిగ్రీలు నమోదైందని తెలిపారు. అలాగే 28 జిల్లాలకు గాను 17 జిల్లాల పరిధిలోని 126 మండలాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు రికార్డు అయినట్లు ఆయన వెల్లడించారు. శుక్రవారం రాష్ట్రంలో 43.44 డిగ్రీలు మధ్య గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదైందుకు అవకాశం ఉందన్నారు. రేపు వడగాలులు వీచే అవకాశం ఉన్న మండలాలు అల్లూరి జిల్లా జికే వీధి మండలం, పోలవరం జిల్లా చింతూరు, గంగవరం, కూనవరం రంపచోడవరం. కోనసిమ జిల్లా ఆత్రేయపురం, తూర్పుగోదావరి జిల్లా చాగల్లు, గోకవరం, కోరుకొండ, కొవ్వూరు, రాజమహేంద్రవరం అర్బన్ మరియు రూరల్, రాజానగరం, సీతానగరం, తాళ్లపూడి, ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు, ఇబ్రహీంపట్నం, కంచికచర్ల, అనంతపురం జిల్లా, అనంతపురం రూరల్, బుక్కరాయ సముద్రం మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందన్నారు. శనివారం 26 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొన్నారు. మరోవైపు నైరుతి మరియు ఆను >>2



గురువారం బీజింగ్‌లో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీ అయిన డొనాల్డ్ ట్రంప్

## ట్రంప్, జిన్‌పింగ్ శిఖరాగ్ర చర్చలు

హార్ముజ్ జలసంధి సైనికీకరణకు వ్యతిరేకం

ఇరాన్ వద్ద అణ్వాయుధం అంగీకరించం

భేటీలో ఇద్దరు అగ్రనేతల ఏకాభిప్రాయం

**బీజింగ్, మే 14:** ఇరాన్‌కు ఎప్పటికీ అణ్వాయుధం ఉండకూడదనే అంశంపై అమెరికా, చైనా ఏకాభిప్రాయానికి వచ్చాయి. గురువారం చైనా రాజధాని బీజింగ్‌లో అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ భేటీలో ఈమేరకు ఇరుదేశాలు పరస్పర అంగీకారానికి వచ్చాయి. ప్రపంచ దేశాలకు ఇంధన వనరుల సరఫరా నిరాటంకంగా జరిగేందుకు హార్మూజ్ జలసంధిని తెరిచి ఉంచాలని ఇరుపక్షాలు అంగీకరించాయి. హర్మూజ్ జలసంధి మార్గంపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడానికి, మరింత అమెరికన్ చమురును కొనేందుకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆసక్తిని కనబర్చారు. హర్మూజ్ జలసంధి సైనికీకరణను, దాని వినియోగానికి సుంకాన్ని విధించే ఏ ప్రయత్నాన్నైనా వ్యతిరేకిస్తామని ట్రంప్‌నకు ఆయన స్పష్టం చేశారు. అమెరికన్ వ్యాపారాలకు చైనాలో మార్కెట్ అవకాశాలను విస్తరించడం సహా ఆర్థిక సహకారాన్ని పెంపొందించే మార్గాలపైనా వీరిద్దరు చర్చించారు. ట్రంప్, జిన్‌పింగ్ చర్చలపై గురువారం అమెరికా వైట్‌హౌస్ ఈ వివరాలతో ప్రకటన విడుదలచేసింది. అమెరికన్ వ్యాపారాలకు చైనాలో మార్కెట్ ప్రవేశాన్ని విస్తరించడం, అమెరికన్ పరిశ్రమలలో చైనా పెట్టుబడులను పెంచడం, ఇరుదేశాల ఆర్థిక సహకారాన్ని పెంపొందించే మార్గాలపై ఇరువురు నేతలు చర్చించారు. అనేక అతిపెద్ద అమెరికన్ కంపెనీల >>2

## పుట్టపర్తికి భారీ పరిశ్రమల వరం

యుద్ధ విమానాల తయారీ ప్రాజెక్టుకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సిఎం చంద్రబాబు నేడు శంకుస్థాపన



గురువారం బ్రాహ్మణపల్లి వద్ద సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తదితరులు

**అనంతపురం, మే 14 ప్రభాతవార్త బ్యూరో :** ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే పరిశ్రమల హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి వద్ద లక్ష కోట్లతో యుద్ధ విమానాల తయారీ ప్రాజెక్టుకు శుక్రవారం సిఎం చంద్రబాబు నాయుడు, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం చేస్తున్న సందర్భంగా గురువారం ఏర్పాట్లను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డితో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, రాయలసీమ కోఆర్డినేటర్ దామచర్ల సత్యనారాయణ ఉమ్మడి జిల్లాల టిడిపి అధ్యక్షులు ఎమ్మెస్ రాజు పూల నాగరాజులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ,పుట్టపర్తి నియోజకవర్గంలోని ఆమడగూరు మండలంలో లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులతో రక్షణ రంగానికి చెందిన యుద్ధ >>2

## కృష్ణా ప్రాజెక్టులు వెలవెల

అడుగంటిన శ్రీశైలం, సాగర్

డెడ్ స్టోరేజీ చేరువలో జలాశయాలు

**హైదరాబాద్, మే 14, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల జీవనాడి కృష్ణమ్మ విలవిలలాడుతోంది. ఎండలు మండిపోతుండటంతో ప్రాజెక్టుల్లో నీటిమట్టం రోజురోజుకూ పాతాళానికి పడిపోతోంది. అటు శ్రీశైలం, ఇటు నాగార్జున సాగర్ జలాశయాల్లో నీరు అడుగంటిపోవడంతో రానున్న రోజుల్లో తాగునీటి కష్టాలు తప్పవన్న ఆందోళన మొదలైంది. శ్రీశైలం ప్రాజెక్టు దాదాపు ఖాళీ అవుతోంది. ఈ డ్యామ్ పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 215.81 టీఎంసీలు కాగా ప్రస్తుతం కేవలం 39.2 టీఎంసీలు మాత్రమే డ్యాంలో మిగిలి ఉన్నాయి. ప్రాజెక్టుకు సంబంధించి 810 అడుగుల వద్ద నీటిమట్టాన్ని డెడ్ స్టోరేజీగా పరిగణిస్తారు. అయితే ప్రస్తుతం నీటిమట్టం 817.7 అడుగుల దగ్గరే ఉంది. అంటే మరో 7 అడుగులు తగ్గితే నీటిని వినియోగించు >>2

## దేశమంతా పొదుపు మంత్రం!



గురువారం మహారాష్ట్ర సిఎం ఫడ్నవిస్ బైక్‌పై విధానభవన్‌కు వస్తున్న దృశ్యం

బైక్ ఎక్కిన మహారాష్ట్ర సిఎం ఫడ్నవిస్

కాలినడకన సెక్రటేరియట్‌కు మంత్రి రాణె

ఢిల్లీలో రెండు రోజులు వర్క్ ఫ్రం హోం: సిఎం

**ముంబయి, మే 14:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ గురువారం అందరినీ ఆశ్చర్యపరిచారు. ఆయన తన అధికారిక నివాసం నుంచి విధాన్ భవన్‌కు బైక్‌పై ప్రయాణించారు. ఇంధనాన్ని ఆదా చేయాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు, ఫడ్నవీస్ ఈ విధంగా తన వంతు కార్యాచరణ అమలుచేసారు. గురువారం జరిగిన శాసనమండలి సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యేందుకు, ఫడ్నవీస్ బిజెపి నేత, మంత్రి ఆశీష్ షెలార్‌తో కలిసి బైక్‌పై వెళ్లారు. దాంతో ఫడ్నవీస్ భద్రతాసిబ్బంది కూడా ఆయనను బైక్‌లపై అనుసరించారు. >>2

15-5Pg8exHNWMJQE.qxd:15-5Pg8exHNWMJQE.qxd 1/1/02 7:11 AM Page 1



# కేరళం సిఎం పదవికి సతీశన్ ఎంపిక

## రేస్ నుంచి తప్పుకొన్న వేణుగోపాల్, రమేశ్ చెన్నితల

## పది రోజులుగా సాగుతున్న ఉత్కంఠకు తెర

## సోమవారం ప్రమాణం చేసే అవకాశం



**తిరువనంతపురం,మే 14:** కేరళం అసెంబ్లీ ఎన్నికల్లో యుడిఎఫ్ కూటమికి 102 సీట్లు వచ్చినా కాంగ్రెస్‌లో ఉన్న లుకలుకల కారణంగా సిఎం పదవి ఎంపికలో విపరీత జాప్యం జరిగింది. అయినా కూడా సిఎం పదవి చివరకు సతీశన్‌నే వరించింది. హైకమాండ్ విడి సతీశన్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించింది. దీనితో ఇప్పటివరకూ రేసులో ఉన్న రమేష్ చెన్నితల, ఎఐసిసి నాయకుడు కెసివేణుగోపాల్‌లు తప్పుకున్నట్లయింది. కేరళ రాజకీయాల్లో కొన్ని రోజులుగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. రాష్ట్ర 13వ ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ సీనియర్ నేత, ప్రతిపక్ష నేత విడి సతీశన్‌ను ఎంపిక చేస్తూ పార్టీ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేతలు దీప్‌దాస్ మున్షీ, ముకుల్ వాస్నిక్, అజయ్ మాకెన్ ఈ ప్రకటన చేశారు. ఈ నిర్ణయంతో కేరళ కాంగ్రెస్‌లో ఒక తరం మారిపోయిందని, కొత్త శకం ఆరంభమైందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. సిఎం రేసులో ఉన్న సీనియర్ నేత రమేశ్ చెన్నితాలకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్వయంగా ఫోన్ చేసి, సతీశన్‌ను ఎంపిక చేసినట్లు తెలియజేశారు. పార్టీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్‌తో కూడా రాహుల్ సమావేశమై ఈ నిర్ణయాన్ని వెల్లడించారు. కాంగ్రెస్ విజయంలో కీలక పాత్ర పోషించిన సతీశన్‌కు సిఎం బాధ్యతలను ఆ పార్టీ అధిష్టానం అప్పగించింది. సతీశన్ వయసు 61 ఏళ్లు. ఆయనేమీ సడెన్‌గా సిఎం కాలేదు. దశాబ్దాలుగా తన స్థానాన్ని రాజకీయాల్లో సుస్థిరం చేసుకున్నారు. పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర శ్రమతో ఆయన రాణించారు. ఎర్నాకుళం జిల్లా నెట్టూరులో ఆయన మే 31, 1964లో జన్మించారు. ఆయన తండ్రి పేరు వదసెరి దమోదర మీనన్. ఆయన ఫారెస్ట్ శాఖ అధికారి. తల్లి పేరు విలాసిని అమ్మ. సతీశన్ న్యాయ విద్యలో పట్టభద్రుడు. రాజకీయాల్లోకి రాకముందే ఆయన అడ్వకేట్ గా చేశారు. విద్యార్థి దశలోనే సతీశన్ రాజకీయాలు చేశారు. తీవరలోని ఎస్‌హెచ్ కాలేజీలో యూనియన్ ఆఫీస్‌బేరర్‌గా చేశారు. ఎంజీ యూనివర్సిటీ యూనియన్‌కు చైర్మెన్‌అయ్యారు. ఎన్ఎస్‌యూఐలో జాతీయ కార్యదర్శిగా చేశారు. పారవూరు నియోజకవర్గం సతీశన్‌కు కంచుకోట. రెండు దశాబ్దాలుగా ఆయన ఆ స్థానం నుంచి గెలుపొందుతున్నారు. 1996లో తొలిసారి ఆయన ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. ఆ సమయంలో ఆ నియోకవర్గం సీపీఐ పట్టున్న సీటుగా భావించారు. సీపీఐ అభ్యర్థి రాజు చేతిలో వెయ్యి ఓట్లతో ఆయన పరాజయం చవిచూశారు. ఓడినా ఆయన ఆ నియోజకవర్గాన్ని వీడలేదు. పట్టుదలతో తన కేడర్‌ను నిర్మించుకున్నారు.

ఇక ఆ తర్వాత పారవూరు ఏకంగా కాంగ్రెస్ సీటుగా మారిపోయింది. 2001, 2006, 2011, 2016, 2021, 2026 ఎన్నికల్లో ఆయన ఆ స్థానం నుంచే ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే కాంగ్రెస్ పార్టీలో ఉన్న అంతర్గత కుమ్ములాటల వల్ల సతీశన్ చాన్నాళ్లు సైలెంట్‌గా ఉండిపోయారు. కేఎస్‌యూ ప్రెసిడెంట్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్, కెపిసిసి ప్రెసిడెంట్ అయ్యే సందర్భాలను అనేక సార్లు ఆయన మిస్సయ్యారు. కేరళ అసెంబ్లీలో పబ్లిక్ అకౌంట్స్ కమిటీ అండ్ ఎస్టిమేట్స్ కమిటీ చైర్మెన్‌గా చేశారు. తమిళనాడుకు ఏఐసీసీ సెక్రటరీ ఇంచార్జీగా చేశారు. కెపిసిసి వైస్ ప్రెసిడెంట్‌గా అయిదేళ్లు చేశారు. 2016 ఊమెన్ చాంది ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ విప్‌గా చేశారు. 2021లో యుడిఎఫ్ దారుణంగా ఓడింది. ఆ సమయంలో సీనియర్ నేతలను పక్కనపెట్టి, సతీశన్‌ను ప్రతిపక్ష నేతగా ప్రకటించారు. కేరళ రాజకీయాల్లో ప్రత్యేక పేరును సతీశన్ సంపాదించారు. ఊమెన్ చాంది సర్కారు ఉన్న సమయంలో అసెంబ్లీలో సతీశన్ 33 వాయిదా తీర్మానాలను ఇచ్చారు. ఇది కేరళ అసెంబ్లీలో ఓ రికార్డు క్రియేట్ చేసింది. ఫ్యాక్షన్ రాజకీయాలకు భిన్నంగా తన ఎన్నికల ప్రచారాల్లో సమస్యలపై ఫోకస్ పెట్టి ప్రసంగించారు.

వాస్తవాలతో ప్రత్యర్థులపై ఆయన దాడి చేసేవారు. యుడిఎఫ్‌లో ఉన్న లుకలుకలను రూపుమాపే ప్రయత్నం చేశారు. బలమైన పినరయి విజయన్ ప్రభుత్వాన్ని ఎదుర్కొనేందుకు సతీశన్ చాలా సమర్థుడిగా ఉన్నట్లు కాంగ్రెస్ నేతలు భావించారు. ప్రతిపక్ష నేతగా యుడిఎఫ్‌కు గట్టి పోటీ ఇచ్చారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో యుడిఎఫ్ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. కేరళలో 20 స్థానాల్లో యుడిఎఫ్ 18 స్థానాలు గెలుచుకున్నది. 2025 లోకల్ బాడీ ఎన్నికల్లో కూటమి విజయంలోనూ సతీశన్ కీలక పాత్ర పోషించారు. తిరక్కకర, పుత్తుపల్లి, నీలాంబుర్ ఉప ఎన్నికల్లో యుడిఎఫ్ విజయం కోసం శ్రమించారు. ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం, సిఎం విజయన్‌ను తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను గట్టిగా ప్రశ్నించారు. కేరళ ప్రతిపక్ష నేతగా సతీశన్ అంచలంచెలుగా ఎదిగారు. పార్టీ పరంగా రాజకీయమైన కఠిన నిర్ణయాలను ఆయనే తీసుకున్నారు. సతీశన్ కెరీర్‌లో కొన్ని వివాదాలు కూడా ఉన్నాయి. పునర్జని ప్రాజెక్టు కోసం ఆయన విదేశీ నిధులు సేకరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. 2018 వరద బాధితుల కోసం ఆ నిధులను సేకరించారు. చూరల్‌మాలా ముండక్కై డిజాస్టర్ బాధితుల కోసం సేకరించిన డబ్బును ఎన్నికల ప్రచారం కోసం వాడినట్లు ఆరోపణలు ఉన్నాయి.



# దౌత్యబంధం కంటే వ్యాపార ప్రయోజనాలే ముఖ్యం

## ట్రంప్ వెంట దిగ్గజ బిజినెస్ టైకూన్లు చైనాకు...

**వాషింగ్టన్, మే 14:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనా పర్యటన ప్రపంచవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈసారి ఆయన పర్యటన కేవలం రాజకీయ, దౌత్యపరమైన అంశాలకే పరిమితం కాలేదు. ప్రపంచంలోనే అతిపెద్ద కార్పొరేట్ సంస్థల అధినేతలు ఆయనతో కలిసి చైనా బాట పట్టడం ఈ పర్యటన ప్రాధాన్యాన్ని అమాంతం పెంచేసింది. టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్, ఎన్విడియా అధినేత జెన్సెన్ హువాంగ్, యాపిల్ చీఫ్ టిమ్ కుక్, బ్లాక్‌రాక్ సిఇఒ లారీ ఫింక్‌తో పాటు మెటా, వీసా, గోల్డ్‌మన్ శాక్స్, బోయింగ్, మాస్టర్‌కార్డ్ వంటి దిగ్గజ సంస్థల ప్రతినిధులు ట్రంప్ వెంట ఉన్నారు. ఇంత భారీ వ్యాపార సామ్రాజ్యం ట్రంప్‌తో కలిసి చైనాకు ఎందుకు వెళ్లిందనే ప్రశ్నకు, ఉద్రిక్తంగా ఉన్న అమెరికాచైనా సంబంధాల మధ్య దాగివున్న ఆర్థిక ప్రయోజనాలే సమాధానంగా కనిపిస్తోంది. 2017లో ట్రంప్ జరిపిన చైనా పర్యటనకు, ఇప్పటి పర్యటనకు స్పష్టమైన తేడా ఉంది. గతంలో భారీ వాణిజ్య ఒప్పందాలు, ఆర్భాటాలపై దృష్టి సారించగా, ఈసారి పర్యటన మరింతగా నిర్దేశిత లక్ష్యంతో సాగుతోంది.

ట్రంప్‌తో వెళ్లిన అనేక కంపెనీలు చైనాలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వ్యాపార, నియంత్రణ సమస్యలను పరిష్కరించు కోవడానికి ప్రయత్నిస్తున్నాయి. ఈ పర్యటనలో పాల్గొనే కంపెనీలకు సాధించగల స్పష్టమైన అభ్యర్థన ఉండాలనేది ఒక నిబంధనగా పెట్టారు. పర్యటన సమయంలో లేదా ఆ తర్వాతైనా ఒక కచ్చితమైన ఒప్పందం, రెగ్యులేటరీ ఆమోదం లేదా వ్యాపార పురోగతి సాధించాలనే లక్ష్యంతోనే ఈ సిఇఒలు వచ్చారు. ఇది కేవలం మొక్కుబడి పర్యటన కాదని, బీజింగ్ నుంచి ఏదో ఒకటి సాధించుకోవడానికే వచ్చారని స్పష్టమవుతోంది. ఈ బృందంలో ఎన్విడియా సిఇఒ జెన్సెన్ హువాంగ్ ఉండటం అత్యంత కీలకం. అమెరికా ఎగుమతి నియంత్రణల కారణంగా తమ అధునాతన హెచ్200 ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) చిప్‌లను చైనా మార్కెట్లో విక్రయించడానికి ఎన్విడియా తీవ్రంగా ఇబ్బంది పడుతోంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఎఐ మార్కెట్ అయిన చైనాలో అనుమతులు సంపాదించడం ఎన్విడియా దీర్ఘకాలిక ప్రగతికి అత్యంత ముఖ్యం. మరోవైపు టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్‌కు కూడా చైనాలో భారీ వ్యాపార ప్రయోజనాలు ఉన్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద ఆటోమొబైల్ మార్కెట్ అయిన చైనాలో తమ ఫుల్ సెల్ఫ్‌డ్రైవింగ్ (ఎఫ్ఎస్‌డీ) వ్యవస్థ వినియోగాన్ని విస్తరించేందుకు టెస్లా అనుమతుల కోసం ఎదురుచూస్తోంది.

సోలార్ పరికరాల కోసం కూడా టెస్లా చైనా సరఫరాదారులపై ఆధారపడి ఉంది. యాపిల్ సిఇఒ టిమ్ కుక్‌కు చైనా ఒక కీలకమైన తయారీ కేంద్రం, అదే సమయంలో అతిపెద్ద వినియోగదారుల మార్కెట్. మెటా సంస్థ కూడా ఒక ఏఐ స్టార్టప్ కొనుగోలు విషయంలో చైనా అధికారుల నుంచి ఒత్తిడి ఎదుర్కొంటోంది. ఆర్థిక దిగ్గజాలైన వీసా, మాస్టర్‌కార్డ్ సంస్థలు చైనాలో కఠినంగా నియంత్రించబడిన చెల్లింపుల మార్కెట్లో తమ స్థానాన్ని మెరుగుపరుచుకోవాలని ఆశిస్తున్నాయి. గోల్డ్‌మన్ శాక్స్, సిటీ గ్రూప్ వంటి వాల్‌స్ట్రీట్ సంస్థలు కూడా చైనా ఆర్థిక మార్కెట్లలోకి మరింత లోతుగా ప్రవేశించేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఈ పర్యటన కేవలం కార్పొరేట్ కంపెనీలకే కాదు, ట్రంప్‌కు కూడా రాజకీయంగా, ఆర్థికంగా ఎంతో అవసరం.

# యుడిఎఫ్ గెలుపు లక్షలాది పార్టీ కేడర్ విజయం

## సిఎం ఎంపిక ప్రకటన వెనువెంటనే సతీశన్ స్పందన

**తిరువనంతపురం,మే 14:** కేరళం 13వ ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ అధిష్ఠానం ఎంపిక చేసిన విడి సతీశన్ తొలిస్పందనలోనే అందరినీ ఆకట్టుకున్నారు. యుడిఎఫ్ సాధించిన భారీ విజయం ఏ ఒక్క వ్యక్తిదో కాదని, ఇది టీమ్ యుడిఎఫ్, లక్షలాది మంది పార్టీ కార్యకర్తల విజయమని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పదవిపై కొన్ని రోజులుగా నెలకొన్న ఉత్కంఠకు అధిష్ఠానం తెరదించిన కొన్ని గంటల తర్వాత సతీశన్ మీడియాతో మాట్లాడారు. "కాంగ్రెస్ నాకు భారీ బాధ్యతను అప్పగించింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీకి నా హృదయపూర్వక కృతజ్ఞతలని ఆయన తెలిపారు. పార్టీలో ఐక్యతను చాటేలా, యుడిఎఫ్ గెలుపునకు ప్రధాన కారకులు కెసి వేణుగోపాల్, రమేష్ చెన్నితల అని పేర్కొన్నారు. చెన్నితలను నానాయకుడు అని అభివర్ణిస్తూ, ఆయనతో పాటు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్‌తో కలిసి పనిచేస్తానని చెప్పారు. ఒక్క వ్యక్తి ఏమీ చేయలేడు అని నొక్కి చెప్పిన సతీశన్, కేరళ పాలన కోసం అందరినీ కలుపుకొనిపోయే విస్తృత బృందాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. మనం భారీ సవాళ్లను ఎదుర్కొంటున్నాం. నూతన కేరళ నిర్మాణానికి ప్రజల సహాయ సహకారాలు కావాలి. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి ఎంపికలో జరిగిన జాప్యంపై స్పందిస్తూ, ప్రతి ఎమ్మెల్యే, సీనియర్ నేతతో చర్చించి నిర్ణయం తీసుకున్నామని చెప్పిన సతీశన్ మంత్రివర్గ కూర్పు, ప్రమాణస్వీకార తేదీపై మిత్రపక్షాలతో చర్చించాక పార్టీ నాయకత్వం నిర్ణయం తీసుకుంటుందని, గవర్నర్‌తో సంప్రదించి ప్రమాణస్వీకార తేదీని ఖరారు చేస్తామని సతీశన్ వివరించారు.

# కేరళం సిఎం ఎంపికపై రమేష్ చెన్నితల అసంతృప్తి

## కేబినెట్‌లో చేరకూడదని నిర్ణయం



**తిరువనంతపురం, మే 14:** కేరళం సిఎంగా విడి సతీశన్ ఎంపికపై ముందునుంచి రేసులో ఉన్న సీనియర్‌నేత రమేష్ చెన్నితల తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు ఆయన అనుయాయులు చెపుతున్నారు. సిఎం పదవి కోసం పోటీపడ్డ అభ్యర్థుల్లో ఆయన కూడా ఒకరు. తనకు కాకుండా సతీషన్‌ను సిఎంగా ఎంపిక చేయడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సిఎం ఎంపికపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీయే నేరుగా రమేష్‌కు ఫోన్ చేసి చెప్పారు. అయినప్పటికీ రమేష్ తన అసంతృప్తిని బయటపెట్టారు. తాజా సమాచారం ప్రకారం ఆయన పార్టీ లెజిస్లేటివ్ మీటింగ్‌కు హాజరుకావడం లేదు. క్యాబినెట్‌లో కూడా చేరకూడదని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. సీనియారిటీకి పార్టీలో ప్రాధాన్యం లేదని ఆయన ఆవేదన చెందుతున్నట్లు ప్రచారం. ఆయన సన్నిహితులు మాత్రం రమేష్ ఎలాంటి అసంతృప్తికి లోనవడం లేదని చెబుతున్నారు. ఆయన హైకమాండ్ వద్ద ఎలాంటి అసంతృప్తి వ్యక్తం చేయలేదని అంటున్నారు. కేరళలో నూతన ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించి ముందుగా లెజిస్లేటివ్ పార్టీ నేతను ఎన్నుకుంటారు. ఆ తర్వాత కొత్త ప్రభుత్వం ఎప్పుడు కొలువుదీరేది తెలుస్తుంది. కేరళ సిఎం ఎంపిక విషయంలో కాంగ్రెస్ అధిష్టానం తర్జనభర్జనలు పడింది. కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కలిసి అనేక చర్చల అనంతరం సీఎంను ఎంపిక చేశారు. 140 అసెంబ్లీ సీట్లున్న కేరళలో కాంగ్రెస్ ఆధ్వర్యంలోని యూడీఎఫ్ కూటమికి 102 సీట్లు దక్కాయి. అందులో కాంగ్రెస్ పార్టీకి 63 సీట్లు దక్కాయి.

# వాన్స్ కోసం ట్రంప్ రహస్య లేఖ?

**వాషింగ్టన్, మే 14:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు సంబంధించి ఓ విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. విదేశీ పర్యటనలకు వెళ్లే ప్రతిసారీ.. ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ కోసం ఆయన ఒక రహస్య లెటర్ రాసి ఉంచుతారట. ఈ విషయాన్ని వైట్‌హౌస్ అధికారి సెబాస్టియన్ గోర్క్ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. అమెరికా అధ్యక్షుడు ప్రస్తుతం చైనాలో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో గోర్క్ పేర్కొన్న విషయాలు చర్చనీయాంశంగా మారాయి. ట్రంప్ విదేశీ పర్యటనలకు వెళ్లే ముందు రిజల్యూట్ డెస్క్‌లో ఉపాధ్యక్షుడు వాన్స్ కోసం సీక్రెట్ లెటర్ ఉంచుతారని గోర్క్ పేర్కొన్నారు. ఆ పర్యటనలో తనకు ఎదైనా జరిగితే.. దేశాన్ని ముందుకు నడిపించేందుకు అవసరమైన సమగ్ర సూచనలను



అందులో వెల్లడిస్తారన్నారు. ట్రంప్ చైనా పర్యటన నేపథ్యంలో విదేశీ శక్తులు ట్రంప్‌ను లక్ష్యంగా చేసుకోవచ్చనే ఆందోళనలు నెలకొన్నాయి. అయితే, గోర్క్ వీటిని కొట్టిపడేశారు. వారు ట్రంప్‌ను ఏదైనా చేస్తారనే భయం తనకు లేదని, ఆయన చాలా సురక్షితంగా ఉన్నారన్నారు.

ఇదిలా ఉండగా.. ట్రంప్‌పై ఇప్పటికే అనేకసార్లు హత్యాయత్నాలు జరిగిన సంగతి తెలిసిందే. 2024 పెన్సిల్వేనియాలోని ఎన్నికల ప్రచార సభలో ట్రంప్ ప్రసంగిస్తుండగా.. ఓ యువకుడు ఆయనపై కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో ట్రంప్ కుడి చెవి పైభాగం నుంచి ఓ తూటా దూసుకెళ్లింది. ఆ తర్వాత ఫ్లోరిడాలోని వెస్ట్ పామ్ బీచ్‌లో ట్రంప్ గోల్ఫ్ ఆడుతుండగా.. ఓ దుండగుడు ఫెన్సింగ్ వద్ద తుపాకీతో వచ్చాడు. భద్రతా బలగాలు దీన్ని గుర్తించి అతడిపై కాల్పులు జరిపారు. ఇటీవలే వాషింగ్టన్‌లోని హిల్టన్ హోటల్‌లో నిర్వహించిన వైట్‌హౌస్ కరస్పాండెంట్స్ డిన్నర్‌లో ఓ దుండగుడు కాల్పులకు పాల్పడ్డాడు. ఈ ఘటన నుంచి అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు సహా కీలక నేతలు తృటిలో తప్పించుకున్నారు.

# తమిళనాడు ఉద్యోగులకు విజయ్‌సర్కార్ గుడ్‌న్యూస్

**చెన్నై, మే 14:** తమిళనాడులోని ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు ముఖ్యమంత్రి విజయ్ ప్రభుత్వం గురువారం తీపికబురు చెప్పింది. వారి కరవు భత్యాన్ని (డిఎ) 2 శాతం పెంచుతూ నిర్ణయించింది. దీంతో డిఎ 58 శాతం నుంచి 60 శాతానికి పెరిగింది. ఈ నిర్ణయం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 16 లక్షల మందికి ప్రయోజనం చేకూరనుంది. కేంద్ర ప్రభుత్వం తమ ఉద్యోగులకు డిఎను 58 శాతం నుంచి 60 శాతానికి పెంచిన నేపథ్యంలో, అదే ప్రయోజనాన్ని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కూడా వర్తింపజేస్తున్నట్లు ప్రభుత్వం తన ప్రకటనలో తెలిపింది. ఈ పెంపు 2026 జనవరి 1 నుంచే వర్తిస్తుందని స్పష్టం చేసింది. ఈ డిఎ పెంపు వల్ల రాష్ట్ర ఖజానాపై ఏటా సుమారు రూ.1,230 కోట్ల అదనపు భారం పడనుందని అధికారులు అంచనా వేశారు. అయినప్పటికీ, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. ప్రజా సంక్షేమ పథకాల అమలులో ఉద్యోగుల పాత్ర కీలకమని ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని ప్రభుత్వం ఈ సందర్భంగా గుర్తు చేసింది. ప్రభుత్వ తాజా నిర్ణయంపై ఉద్యోగ సంఘాలు, పెన్షనర్ల సంఘాలు హర్షం వ్యక్తంచేశాయి. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, జీవన వ్యయాల నుంచి ఇది కొంత ఉపశమనం కలిగిస్తుందని వారు అభిప్రాయపడ్డారు. పెంచిన డీఏ, బకాయిల చెల్లింపునకు సంబంధించి ప్రభుత్వం త్వరలో పూర్తిస్థాయి ఉత్తర్వులు జారీ చేయనుంది.

# కలవరపెడుతోన్న హంటా వైరస్

**శాంటియాగో, మే 14:** క్రూజ్ నౌక ఎంవి హాండియస్‌లోని ప్రయాణికులు హంటావైరస్ బారిన పడటంతో ఇటీవల యావత్ ప్రపంచం ఉలిక్కిపడింది. శ్వాసకోశ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే ఈ వైరస్ కారణంగా మరణాల రేటు కూడా అధికంగా ఉండటం భయాందోళనలు రేకెత్తించింది. ఈ వైరస్‌కు వ్యాక్సిన్ కూడా లేకపోవడంతో వ్యాప్తిని కట్టడి చేసే చికిత్సపై శాస్త్రవేత్తలు పరిశోధనలు ప్రారంభించారు. అయితే, హంటాకు దశాబ్దం క్రితమే వ్యాక్సిన్ రావాల్సి ఉండగా.. నిధుల కొరతతో నాటి ప్రయత్నాలు ఆగిపోయినట్లు తెలిసింది. ఈ మేరకు వ్యాక్సిన్ ప్రయోగాల్లో భాగమైన చిలీ శాస్త్రవేత్తలు అంతర్జాతీయ మీడియాతో నాటి తమ అనుభవాలను పంచుకున్నారు.

చిలీలోని ఓ యూనివర్సిటీలో వైరాలజీ శాస్త్రవేత్త మరియా జోస్ బరియా నేతృత్వంలోని బృందం హంటా వైరస్‌పై ప్రయోగాలు చేపట్టింది. ముఖ్యంగా మనుషుల నుంచి మనుషులకు సోకే ఆండిస్ అనే రకం హంటా వైరస్‌ను ఎదుర్కొనే యాంటీబాడీ సామర్థ్యాలపై ఈ శాస్త్రవేత్తలు పరిశోధనలు జరిపారు. ఈ క్రమంలోనే 2016లో వీరు తమ ప్రయోగాల్లో కీలక ముందడుగు సాధించారు. జంతువులపై ఈ యాంటీబాడీలను పరీక్షించగా అవి సత్ఫలితాలనిచ్చాయి. తర్వాత మనుషులపై ప్రయోగాల కోసం ప్రయత్నాలు చేసినప్పటికీ నిధుల కొరత కారణంగా

### టీకాకు నిధుల తంటా

ముందుకెళ్లలేకపోయామని శాస్త్రవేత్త మరియా జోస్ గుర్తుచేసుకున్నారు. హ్యూమన్ ట్రయల్స్ కోసం దాదాపు 7 మిలియన్ డాలర్లు ఖర్చవుతుందని అంచనా వేసినట్లు ఆమె తెలిపారు. నిధుల కోసం ఎన్నో అంతర్జాతీయ సంస్థలను సంప్రదించామని తెలిపారు. ఈ క్రమంలోనే కొవిడ్ మహమ్మారి వచ్చి తమ ప్రయత్నాలకు ఆంటకం కలిగించిందని పేర్కొన్నారు. ఒకవేళ తక్షణమే నిధులు అందినా.. వ్యాక్సిన్ ప్రయోగాలు పూర్తయ్యేందుకు కనీసం 12 నుంచి 24 నెలల సమయం పడుతుందని

# తమిళనాట రెబెల్స్‌కు ముందున్న కష్టకాలం

## మరో ఏడుగురికోసం సంప్రదింపులు..

**చెన్నై, మే 14:** తమిళనాట రాజకీయాల్లో సంచలన ప్రకంపనలు సృష్టించిన అన్నా డిఎంకె రెబెల్స్‌కు ముందుముందు క్లిష్టపరిస్థితులు తప్పవని పళనిస్వామి వర్గం బాహాటంగానే విమర్శిస్తోంది. ప్రభుత్వం నిలబడినప్పటికీ, పార్టీ విప్‌ను ధిక్కరించిన రెబల్ ఎమ్మెల్యేల భవిష్యత్తు ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. వారి ముందు చట్టపరంగా, రాజకీయంగా ఐదు ప్రధాన అవకాశాలు, సవాళ్లు ఉన్నాయి. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం అన్నాడిఎంకె శాసనసభా పక్షంలోని 47 మంది సభ్యులలో మూడింట రెండొంతుల మంది (32 మంది) ఏకమైతేనే చీలికకు చట్టబద్ధత లభిస్తుంది. ప్రస్తుతం రెబల్స్ సంఖ్య 25 మాత్రమే. ఇపిఎస్ స్పీకర్‌కు ఫిర్యాదు చేస్తే వారందరిపై అనర్హత వేటు పడే ప్రమాదం ఉంది. అనర్హత నుంచి తప్పించుకోవాలంటే రెబల్ వర్గానికి మరో ఏడుగురు ఎమ్మెల్యేల మద్దతు అవసరం. మ్యాజిక్ 32 సంఖ్యను చేరుకుంటే, వారు తమను తాము అసలైన అన్నాడిఎంకేగా ప్రకటించుకోవచ్చు లేదా మరో పార్టీలో విలీనం కావచ్చు. ఒకవేళ 25 మందిపై అనర్హత వేటు పడితే ఆ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు జరుగుతాయి. ఇది ముఖ్యమంత్రి విజయ్‌కు తన బలాన్ని 118కి పెంచుకోవడానికి ఒక అవకాశం. అదే సమయంలో ఇపిఎస్, డిఎంకేలకు ఇది పుంజుకోవడానికి మరో మార్గం. అనర్హత వేటు కోసం ఎదురుచూడకుండా, రెబల్ ఎమ్మెల్యేలు స్వయంగా రాజీనామా చేసి టివికెలో చేరి ఆ పార్టీ గుర్తుపై పోటీ చేయవచ్చు. అధికార పార్టీ అండదండలతో ఇది వారికి లాభించవచ్చు. అనర్హత వేటు పడితే రెబల్స్ కోర్టుకు వెళ్లే అవకాశం ఉంది. రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ చాలా కఠినంగా ఉండటంతో, కోర్టుల జోక్యం పరిమితంగానే ఉంటుంది. అవసరమైన సంఖ్యాబలం లేకుండా కేవలం సిద్ధాంతపరమైన విభేదాల పేరుతో ఉపశమనం పొందడం దాదాపు అసాధ్యం. దీంతో రెబల్స్ భవిష్యత్తు ప్రస్తుతం కత్తి మీద సాములా మారింది.

# సంక్షిప్తంగా..

## చార్‌ధామ్ యాత్రలో అనారోగ్యంతో 38 మంది మృతి

**డెహ్రాడూన్, మే 14:** ఉత్తరాఖండ్‌లో ఛార్‌ధామ్ యాత్ర ప్రారంభించి 26 రోజులు అవుతోంది. అయితే ఇప్పటికే ఆ యాత్రకు బయలుదేరిన భక్తుల్లో 38 మంది మృతిచెందినట్లు తెలిసింది. వివిధ రకాల ఆరోగ్య కారణాల దృష్ట్యా ఆ మరణాలు సంభవించాయని ఉత్తరాఖండ్ అధికారులు చెప్పారు. ఏప్రిల్ 19వ తేదీన ఛార్‌ధామ్ యాత్ర మొదలైంది. ఆ రోజున గంగోత్రి, యమునోత్రి ఆలయాలను ఓపెన్ చేశారు. ఆ తర్వాత ఏప్రిల్ 22, 23 తేదీల్లో కేదార్‌నాథ్, బద్రీనాథ్ టెంపుల్స్ తెరిచారు. కేవలం కేదార్‌నాథ్‌లోనే అత్యధికంగా 21 మంది ప్రాణాలు విడిచినట్లు స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ తన నివేదికలో పేర్కొన్నది. ఇక బద్రీనాథ్‌లో ఏడుమంది మరణించినట్లు తెలిసింది. గంగోత్రి, యమునోత్రిలో అయిదేసి మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారు.

## నల్లకోటుతో న్యాయవాదిగా కోర్టుకు వచ్చిన మమతా బెనర్జీ



**కోల్‌కత్తా, మే 14:** పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేడు కోల్‌కతా హైకోర్టులో విచారణకు హాజరయ్యారు. న్యాయవాదిగా నల్ల కోటు ధరించి ఆమె కోర్టుకు వచ్చారు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల అనంతరం జరిగిన హింసాత్మక ఘటనలపై దాఖలైన కేసు విచారణ కోసం ఆమె నేడు కోర్టుకు హాజరయ్యారు. 15 ఏళ్ల టిఎంసి పాలన ముగిసిన తర్వాత జరిగినదాడులు, రాజకీయ ప్రతీకార చర్యలపై వస్తున్న ఆరోపణలను ఎదుర్కోవడానికి ఆమె స్వయంగా రంగంలోకి దిగడం విశేషం. సీనియర్ నేత కళ్యాణ్ బెనర్జీ కుమారుడు శీర్షణ్య బందోపాధ్యాయ దాఖలు చేసిన పిటిషన్ ఆధారంగా ఈ విచారణ జరుగుతోంది. న్యాయం, రాజ్యాంగ విలువల కోసం తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని నిరూపించడా నికి మమత ఈ మార్గాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తోంది.

## రైలులో మహిళా చిరువ్యాపారిపై సిబ్బంది దౌర్జన్యం

**ముంబయి, మే 14:** రైలులో ప్రయాణిస్తున్న ఓ వృద్ధురాలైన చిరు వ్యాపారిపై రైల్వే సిబ్బంది దౌరన్యాన్ని చూపిస్తున్న వీడియో ఒకటి సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. రియా ఘోష్ అనే ఎక్స్ యూజర్ పోస్ట్ చేసిన ఈ క్లిప్‌లో ఓ వృద్ధురాలు రైలు కంపార్ట్‌మెంట్‌లో చేతులు జోడించి నిస్సహాయంగా నేలపై కూర్చొని ఉండటం కనిపించింది. రైల్వే సిబ్బంది ఆమెతో దురుసుగా ప్రవర్తించగా, సిబ్బంది ఒకరు ఆమెను తోసి పడేయడం, మరో సందర్భంలో ఆమె చీరను పట్టుకుని లాగడం వీడియోలో కనబడుతోంది. ఈ వేధింపులకు అసలు కారణం ఏమిటనేది ఇంకా తెలియరాలేదు. వృద్ధురాలు అంతటి క్షోభ అనుభవిస్తున్నా చుట్టూ ఉన్న ప్రయాణికులు మౌనంగా చూస్తూ ఉండిపోవడం వీడియోలో స్పష్టంగా ఉంది.

## శబరిమల కేసు విచారణ పూర్తి, తీర్పు వాయిదా

**న్యూఢిల్లీ, మే 14:** శబరిమల ఆలయంతో సహా వివిధ మతపరమైన ప్రదేశాల్లో మహిళల పట్ల వివక్ష, మతస్వేచ్ఛపై దాఖలైన పిటిషన్లపై తీర్పును సుప్రీంకోర్టు వాయిదావేసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలో 9 మంది సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఈ కేసును 16రోజులపాటు విచారణ జరిపింది. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, సీనియర్ న్యాయవాదులు సి.ఎస్. వైద్యనాథన్, అభిషేక్ సింఘ్వి, ముకుల్ రోహత్గీ, ఇందిరా జైసింగ్‌ల వాదనలను ధర్మాసనం పరిగణనలోకి తీసుకుంది. విచారణకు ముందు శబరిమల ఆలయంలోకి రుతుక్రమం వయస్సున్న మహిళల ప్రవేశంపై ఉన్న నిషేధాన్ని సమర్థించాలని కేంద్రం లిఖిత పూర్వకంగా విజ్ఞప్తి చేసింది.

## అమెరికాలో పెరిగిపోతున్న శాండ్‌విచ్ జనరేషన్

**వాషింగ్టన్, మే 14:** అమెరికాలో లక్షలాది మంది తీవ్రమైన ఆర్థిక, మానసిక, వృత్తిపరమైన ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఒకే సమయంలో వృద్ధ తల్లిదండ్రుల బాగోగులు చూసుకుంటూ, మరోవైపు పిల్లల ఆలనాపాలనలో మునిగిపోవడంతో వారి జీవితాలు సంక్లిష్టంగా మారుతున్నాయి. శాండ్‌విచ్ జనరేషన్‌గా పిలుస్తున్న ఈ వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై ఇటీవల అమెరికా సెనేట్ కమిటీ ఆన్ ఏజింగ్ ప్రత్యేక విచారణ చేపట్టింది. వీరికి ఫెడరల్ ప్రభుత్వం నుంచి మరింత మద్దతు అవసరమని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు. సెనేట్ కమిటీ చైర్మన్ రిక్ స్కాట్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సుమారు 11 మిలియన్ల మంది అమెరికన్లు వృద్ధ తల్లిదండ్రులు, పిల్లల బాధ్యతలతో సతమతమవుతున్నారని తెలిపారు. వీరిలో ప్రతి ఐదుగురిలో ఒకరు తమ ఉద్యోగ వేళలు తగ్గించుకోవడం లేదా పూర్తిగా మానేయడం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

15-05Pg5exHMNWJQE.qxd:15-05Pg5exHMNWJQE.qxd 1/1/02 6:19 AM Page 1



# ఉన్నతాధికారుల్లో బాధ్యతారాహిత్యం పెరిగిపోతోంది: సీఎం చంద్రబాబు అసహనం



విజయవాడ,మే 14,ప్రభాతవార్తప్రతినిధి: ఉన్నత స్థాయి అధికారుల్లో బాధ్యతారాహిత్యం పెరిగిపోతుందని ఏపీ సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.ఈ వైఖరి మారకుంటే తీవ్ర స్థాయిలో చర్యలుంటాయని హెచ్చరించారు.సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశానికి కార్యదర్శులు సకాలంలో రాకపోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రివర్గ సమావేశానికి కార్యదర్శులు సకాలంలో రాకపోవటంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తంచేశారు. అజెండా అంశాలు ముగిశాక తాజా పరిణామాలపై మంత్రులతో సీఎం చర్చించారు. సమయానికి రాని అధికారుల నుంచి వివరణ తీసుకుని సీరియస్ యాక్షన్ తీసుకోవాలని సీఎస్‌ను ఆదేశించారు. ఇంధన పొదుపుపై చర్చించేందుకు అధికారులు గైర్హాజరు కావడంపై సీఎం అసహనం వ్యక్తం చేశారు.సమావేశానికి కార్యదర్శులు సకాలంలో హాజరు కాకపోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయంలో జరిగిన సమావేశంలో అజెండా అంశాలు ముగిసిన అనంతరం తాజా పరిణామాలపై మంత్రులతో సీఎం చర్చించారు. ఇంధన పొదుపుపై చర్చించేందుకు మొదటి అజెండాగా పెట్టాలని గత రాత్రే సీఎం సీఎస్ కె. విజయానంద్‌కు స్పష్టం చేశారు. అయితే సంబంధిత అధికారులు సమావేశానికి హాజరుకాకపోవడంతో సీఎం అసహనం వ్యక్తం చేశారు. అధికారులు లేకపోవడంతో వారికి ఖసమాచారం సరిగ్గా ఇవ్వలేదా? అని విజయానంద్‌ను ప్రశ్నించారు. సమాచారం ఇచ్చానని విజయానంద్ బదులిచ్చారు.సమయపాలన పాటించని అధికారుల తీరుపై సీఎం మండిపడ్డారు. సమయానికి రాని అధికారుల నుంచి వెంటనే వివరణ తీసుకుని సీరియస్ యాక్షన్ తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రాధాన్య అంశాలపై జరిగే సమావేశాల విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని హెచ్చరించారు.

# కేంద్రప్రభుత్వ నిర్లక్ష్యంతో 22 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరం

## - సిడబ్ల్యుసి సభ్యుడు గిడుగు రుద్రరాజు



**తిరుపతి,మే 14ప్రభాత వార్త ప్రతినిధి:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిరక్ష ్యల్ల కారణం గానే దేశంలో నీట్ పరీక్ష రాసిన 22 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు, మానసిక పరిస్థితి గందరగోళంగా మారిందని సిడబ్ల్యుసి సభ్యుడు, మాజీ పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు తీవ్రంగా మండిపడ్డారు. ప్రధాని మోడీ ఈవెంట్లు నిర్వహించడంలో అంద వేసిన చేయని ఎద్దేవా చేశారు. పరీక్షలకు ముందు విద్యార్థులను పిలిపించుకుని ఏకాగ్రత తో చదవాలని, ఆత్మ స్థైర్యంతో పరీక్షలు రాయాలని విద్యార్థుల భుజం తట్టి చెప్పడం పరిపాటిగా మారిం దన్నారు. అయితే దేశవ్యాప్తంగా 22 లక్షల మంది విద్యార్థులు రాసిన నీట్‌పరీక్ష ప్రశ్నాపత్రం లీక్ కాకుండా ఆపడం కేంద్రానికి చేతకాలేదన్నారు. నీట్ ప్రశ్నాపత్రాలు లీక్ అవడం వెనుక బిజెపి యువమోర్చా నేతల ప్రధాన భాగస్వామ్యం ఉందని ప్రచార మాధ్యమాల ద్వారా తెలుస్తోందని ఆయన ఆరోపించారు. బుధవారం తిరుపతిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ ఇప్పటివరకు 89 సార్లు ప్రశ్నాపత్రాలు బయలకు వచ్చాయని ఆయన మండిపడ్డారు. ఇందులో 48 సార్లు ప్రశ్నాపత్రాలను తిరిగి ముద్రించి పరీక్షలు నిర్వహించారన్నారు. గతంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వవిద్యాలయాల ఆధ్వర్యంలో ఎంతో పగడ్బందీగా నీట్ పరీక్షలు జరిగేవని ఆయన చెప్పారు. అలా కాకుండా ప్రైవేట్ ఏజెన్సీకి నీట్ పరీక్షలు నిర్వహణ బాధ్యతలు అప్పగించడంతో 140 ప్రశ్నలకు గాను 130 ప్రశ్నలు లీకయ్యాయంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చున్నారు. 2024 లో నీట్ పరీక్షలకు డైరెక్టర్ జనరల్ గా వ్యవహరించి పరీక్షలను సక్రమంగా నిర్వహించలేని వ్యక్తిని చత్తీస్గఢ్ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీగా నియమించారంటే అక్రమార్కులకు బిజెపి ఎంత అండగా నిలుస్తుందో అర్థమవుతోందన్నారు.

ఇప్పటికైనా నీట్ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీ పై సమగ్ర దర్యాప్తు నిర్వహించి ఇందుకు కారణమైన అసలు దోషులను పట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తిరుపతి అర్బన్ జిల్లా అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు, తిరుపతి జిల్లా అధ్యక్షుడు బాలగురవం బాబు, పిసిసి ప్రధాన కార్యదర్శి వెంకట నరసింహులు, పిసిసి కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు,నెల్లూరు ఇన్‌ఛార్జి గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు యార్లపల్లి గోపి, పుంగు నూరు నియో జకవర్గం ఇంచార్జ్ మురళి మోహన్ యాదవ్,,చంద్రగిరి నియోజకవర్గం ఇంచార్జ్ ఐరాల లోకేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిలో ప్రపంచ స్థాయి ఫిల్మ్ సిటీ

## - ఆంధ్రప్రదేశ్ సినీ రాజధానిగా తిరుపతి



**తిరుపతి,మే 14ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలో ప్రపంచ స్థాయి ఫిల్మ్ సిటీ నిర్మాణానికి పారడాక్స్ పిక్చర్స్ స్టూడియోస్ చేస్తున్న కృషిని రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్ అభినందించారు. పారడాక్స్ పిక్చర్స్ వ్యవస్థాపకురాలు,సినీ నిర్మాత కావ్య, సినీ నటుడు జయంత్ కలిసి రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్‌ను కలిసి వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు సినీ పరిశ్రమ అభివృద్ధి విస్తరణపై విస్తృత స్థాయి చర్చలు నిర్వహించారు. నిర్మాతగా మారిన కావ్య, ఆంధ్రప్రదేశ్‌లోనే భారీ స్థాయిలో తెలుగు పాన్‌ఇండియా చిత్రాలను నిర్మించడంతో బాటు, రాష్ట్రవ్యాప్తంగా ప్రపంచ స్థాయి సినీ మౌలిక సదుపాయాల అభివృద్ధికి పారడాక్స్ పిక్చర్స్ రూపొందించిన దీర్ఘకాలిక విజన్‌ను మంత్రికి వివరించారు. ఈ విజన్‌లో భాగంగా జయకుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న తమ పాన్‌ఇండియా చిత్ర వివరాలను ఆమె పంచుకున్నారు. ఈ చిత్రం పూర్తిగా తిరుపతిలోనే నిర్మితమవుతోందని, ఇందులో బల్గేరియా, జింబాబ్వే, జపాన్, టోగో, ఆఫ్రికా తదితర దేశాలకు చెందిన నటీనటులు , కళాకారులు పాల్గొంటున్నారని నిర్మాత కావ్య తెలిపారు. అంతర్జాతీయ సినీ సహకారాలను ఆంధ్రప్రదేశ్‌కు తీసుకురావాలనే తమ నిర్మాణ సంస్థ లక్ష్యాన్ని ఇది ప్రతిబింబిస్తోందని ఆమె పేర్కొన్నారు. అంతర్జాతీయ గుర్తింపు పొందిన ప్రముఖ వ్యక్తి జీవిత చరిత్ర ఆధారంగా రూపొందుతున్న మరో ప్రతిష్టాత్మక బయోపిక్ చిత్రం కూడా తిరుపతిలో విస్తృతంగా చిత్రీకరణ జరుపుకుంటోందని మంత్రికి వివరించారు. నిర్మాత కావ్య మాట్లాడుతూ పారడాక్స్ పిక్చర్స్ ఇప్పటికే తిరుపతిలో పూర్తిస్థాయి సినీ మౌళిక సదుపాయాలతో కూడిన ఫీచర్ ఫిల్మ్ ప్రొడక్షన్ సంస్థగా ఏర్పాటైందని తెలిపారు. దర్శకులు, సినిమాటోగ్రాఫర్లు, ప్రొడక్షన్ డిజైనర్లు, సెట్ డిజైనర్లు, ఎక్విప్‌మెంట్ రెంటల్ ఏజెన్సీలు, సాంకేతిక నిపుణులు, కొరియోగ్రాఫర్లు, జూనియర్ ఆర్టిస్ట్స్, చైల్డ్ ఆర్టిస్ట్స్, కాస్ట్యూమ్ డిజైనర్స్ , మేకప్ ఆర్టిస్ట్స్ మరియు ఫిల్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ రంగానికి చెందిన విభిన్న విభాగాలను తిరుపతిలో ఒకే వేదికపైకి తీసుకువచ్చామని ఆమె పేర్కొన్నారు. సమావేశంలో భాగంగా ఫిల్మ్ సిటీస్, ఫిల్మ్ స్టూడియోలు, ప్రొడక్షన్ సౌకర్యాలు, పోస్ట్‌ప్రొడక్షన్ ఎకోసిస్టమ్స్, శిక్షణా సంస్థలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ఏర్పాటు పై కూడా చర్చలు జరిగాయి. యువతకు భారీ స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పించడం, సినీ మౌళిక సదుపాయాల్లో ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహించారు.

# పొదుపు చర్యలు దశలవారీగా అమలు



## కేబినెట్‌లో డి.సిఎం పవన్ సూచనకు సిఎం చంద్రబాబు సానుకూల స్పందన

**విజయవాడ, మే14,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాని నరేంద్రమోడీ సూచించిన పొదుపు సూత్రాలను పాటించడం తప్పని సరని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు.ఈ విషయంలో ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు.గురువారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రి మండలి సమావేశంలో ప్రధాని సూచించిన పొదుపు చర్యలపై జరిగిన చర్చలో డిసీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ ఇంధనం విషయంలో తొలుత దేశం గురించి ఆలోచించాలి. పొదుపు చర్యలతో ఆదాయం తగ్గినా భరించేందుకు సిద్ధం. మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజారవాణాను ప్రోత్సహించాలి. ప్రజాప్రతినిధులు తమ వాహనాలు తగ్గించుకోవాలి. వారానికి ఒకరోజు నో వెహికల్ డేగా పాటించాలి. ఇంధన వినియోగం తగ్గించుకోవాలని ఆర్టీసీని కోరాం. నేతలు, అధికారులు విదేశీ పర్యటనలు తగ్గించుకోవాలని కోరాం. బంగారం కొనుగోళ్లు తగ్గించాలని సీఎం చేసిన ప్రతి సూచనను పాటించాలన్నారు. బంగారం కొనడం తగ్గిస్తే విదేశీమారక ద్రవ్యం పెంచుకోవచ్చునన్నారు,అయితే పొదుపు చర్యలు ఒక్కసారిగా ప్రజల్ని భయపెట్టే విధంగా కాకుండా దశల వారీగా చేపడదామని సూచించారు. పవన్ సూచనలకు చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ప్రతీ నిర్ణయానికి 48గంటల ముందు ప్రజల్ని సన్నద్ధం చేసి సమయం తీసుకుని ప్రకటన చేద్దామని సీఎం అన్నారు. తమ తమ శాఖల పరిధిలో పొదుపు చర్యలు, వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాలపై అధ్యయనం చేసి కార్యాచరణ రూపొందించాలని కార్యదర్శులకు ఆదేశించారు. రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో ఇంటిగ్రేటెడ్ హార్టీకల్చర్ డెవలప్ మెంట్ ప్లాన్ కింద లక్ష కోట్ల ఖర్చు ప్రణాళికకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కాన్వాయ్ సగానికి కుదించుకున్న డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌పెట్రోల్, డీజిల్ వాడకం తగ్గించాలన్న ప్రధాని మోదీ సూచన మేరకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ కీలక నిర్ణయం తీసుకున్నారు. తన కాన్వాయ్‌లోని వాహనాల సంఖ్యను కుదించాలని భద్రతా సిబ్బందికి ఆదేశాలిచ్చారు. జిల్లా పర్యటనల్లోనూ వాహనాల సంఖ్యను సగానికి తగ్గించాలని నిర్ణయించారు.

# తడ వద్ద ప్రైవేటు బస్సు బోల్తా



**తిరుపతి,మే 14ప్రభాత వార్తప్రతినిధి:** తిరుపతి జిల్లాలోని తడ శివా లయం సమీపంలో జాతీయ రహదారి రక్షణ గోడను ప్రైవేట్ బస్సు ఢీ కొంది. ఈ సంఘటనలో ప్రైవేటు బస్సు బోల్తా పడింది. శ్రీసిటీకి కార్మికులు, శిక్షణ విద్యార్థులతో వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. దొరవారిసత్రం నుండి శ్రీసిటీలోని ఓ పరిశ్రమకు బయలుదేరిన ఈ బస్సులో దాదాపు 30 మంది ప్రయాణిస్తున్నారు. చీరాల ఇంజినీరింగ్ కాలేజీ, ఆత్మకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీకి చెందిన డిప్లొమా విద్యార్థులు టీవీఎస్ పరిశ్రమలో ఇంటర్న్‌షిప్ కోసం వెళ్తున్నారు.

ఈ ఘటనలో కృష్ణతేజ, రక్షి తశ్రీ, మనోజ్, హార్షద్, అఖిల తీవ్రంగా గాయపడ్డారు. స్వల్ప గాయాలైన వారిని స్థానికంగా చికిత్స అందించగా, తీవ్రంగా గాయపడిన రక్షి తశ్రీని సూళ్లూరుపేటకు తరలించారు.

## తిరుపతి జిల్లా నాగలాపురం మండలంలో రూ.1.57 కోట్లతో 68 జల సంరక్షణ పనులు

### - నీటి సంరక్షణ పనులతో 3,612 ఎకరాలకు సాగునీరు

**తిరుపతి,మే 14ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలోని నాగలాపురం మండలంలో 1.57కోట్ల రూపాయలతో 68 జల సంరక్షణ పనులు మొదలయ్యాయి. నీటీ సంరక్షణ పనులతో 3,612 ఎకరాలకు సాగునీరు అందనుంది. మండలంలోని వేంబాకం, కొట్టాకాడు, నాగలా పురం, రాజుల కండ్రిగ, సదాశివ శంకరాపురం పంచాయతీ రైతులకు సాగునీటి ప్రయోజనం చేకూరుతుంది. జలధార-జలహారతితో రైతులకు రెట్టింపు ప్రయోజనం కలిగే ఈపనులు చేపడుతున్నారు. పూడికతీతతో మళ్లీ ఊపిరి పీల్చుకుంటున్న కాలువలు, నిండుకుండలా మారే చెరువులు, పెరుగుతున్న భూగర్భ జలాలు రైతు జీవితాల్లో కొత్త ఆశల విత్తనాలు నాటుతున్నాయి. ప్రతి నీటి బొట్టును భవిష్యత్తుకు భద్రపరిచే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఈ పనులు గ్రామీణ ప్రాంతాలకు సాగునీరు, ఉపాధి, ఆనందాన్ని ఒకేసారి అందిస్తున్నాయి.

# తిరుమల సమాచారం

## టిటిడి ఎస్వీప్రాణదానట్రస్ట్‌కు రూ.1.51 కోట్లు విరాళం



**తిరుమల,మే 14ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ టిటిడి నిర్వహిస్తున్న పలు పథకాలు, ట్రస్ట్‌లకు దాతలు తమవంతుగా విరాళాలందిస్తున్నారు. అన్ని పథకాలకు దాతలు ఇతోధికంగా విరాళాలందించగా ప్రస్తుతం ఎస్వీప్రాణదానట్రస్ట్‌కు మరిన్ని నిదులు సేకరించే దిశగా టిటిడి పాలకమండలి, టిటిడి అదికారులు దాతలను ప్రోత్సహిస్తున్నారు. గురువారం ఉదయం రిలయన్స్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి.ఎం.ఎస్ ప్రసాద్ టిటిడి వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు 1.51 కోట్లు రూపాయలు విరాళంగా అందించారు. శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో ఆలయ పేష్కార్ రామకృష్ణకు విరాళం డిడిని అందజేశారు.

## తిరుమలలో అమలుకాని పేపర్‌కప్స్ నిషేధం

### - యధేచ్ఛగా మఠాల్లో అనుమతి



**తిరుమల,మే 14ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలను పర్యావరణ పరిరక్షణ దిశగా, కాలుష్య నియంత్రణకు టిటిడి కఠిన చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా ఇప్పటికే గత ఆరేళ్ళుగా ప్లాస్టిక్ నీళ్ళ సీసాలు, ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని పూర్తిగా నిషేధించింది. అదేగాక కొండపై టీ దుకాణాల్లోనూ, ఇతరత్రా హోటళ్ళు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల్లోనూ ప్లాస్టిక్ నీళ్ళసీసాలు నిషేదించి ఆ స్థానంలో గాజుసీసాలో నీళ్లను అందిస్తున్నారు. టీ,కాఫీ, పాలు వంటి ద్రవపదార్థాలు వినియోగానికి పేపర్‌కప్పులు బదులు గాజు,స్టీల్ గ్లాసులు వినియోగిస్తున్నారు. తిరుమలలో పేపర్‌కప్పులు కూడా ఆరోగ్యశాఖ నిషేధించింది. అయితే పలు రకాలుగా ప్రైవేట్ ఫంక్షన్‌లు జరుపుకునే మఠాలు, టిటిడి కాటేజీల వద్ద ఈ పేపర్‌కప్పులు కనిపిస్తున్నాయని స్థానికులు మండిపడుతున్నారు. కళ్యాణం మండపాలు, వివాహ వేదికల్లో యధేచ్ఛగా పేపర్‌కప్పులు వాడకం ఉంటుందని చెబుతున్నారు. యాత్రికుల శ్రేయస్సు కోసం వేడి పానియాలైన టీ, కాఫీ ,పాలు లాంటి వేడి పానియాలు పేపర్ కప్ ద్వారా అందించరాదని ఆదేశాలు జారీ చేసి అందుకు అనుగుణంగా సంబంధిత దుకాణాల్లో గాజు, స్టీల్ గ్లాసు గాకుండా పేపర్ కప్ వాడితే వారికి జరిమానాలు విధిస్తున్నారు. శుభ కార్యాలలో తిరుమలలో ఇలా వందలు, వేల సంఖ్యలో వీటి వినియోగం ఉంటున్నా ఆరోగ్యశాఖ పట్టించుకోవడంలేదని స్థానికులు ఆవేదన వెలిబుస్తున్నారు.

## 28 నుండి నారాయణవనం కల్యాణ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**తిరుమల,మే 14ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతి జిల్లా నారాయణవనంలో కొలువైన పద్మావతి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 28 నుండి జూన్ 5వ తేదీ వరకు వైభవోపేతంగా నిర్వహించనున్నారు. మే 27న సాంప్రదాయబద్ధంగా అంకురార్పణ కార్యక్రమంతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు.ఆకాశరాజు నిర్మించిన ఈ పుణ్యక్షేత్రం పద్మావతీ దేవి అవతరించిన పవిత్ర స్థలంగా నారాయణవనం ప్రసిద్ధి చెందింది. ఆకాశరాజు పుత్రకామేష్టి యాగ సమయంలో స్వర్ణహలంతో భూమిని దున్నుతుండగా పద్మంపై వెలసిన దివ్య శిశువును కనుగొని"పద్మావతి" అని నామకరణం చేశారు. అనంతరం శ్రీనివాసుడు వేటకు విచ్చేసిన సందర్భంలో పద్మావతీదేవిని దర్శించి, ఆకాశరాజు అనుమతితో సకల దేవతల సమక్షంలో వివాహం జరిగింది. ఆ దివ్య కల్యాణ ఘట్టానికి చిరస్మరణగా ఆకాశరాజు నారాయణవనంలో ఈ ఆలయాన్ని నిర్మించారు. స్వామివారి వక్షస్థలంలో మహాలక్ష్మీ మ్రదేవి కొలువై ఉండగా, ఆలయ ప్రాంగణంలో పద్మావతి అమ్మవారు, గోదాదేవి అమ్మవార్ల సన్నిధులు భక్తులకు దర్శనమిస్తాయి. అలాగే కోదండరామస్వామి, రంగనాథస్వామి,రాజమన్నార్‌స్వామి ఉపాలయాలు ఈ క్షేత్ర మహిమను మరింత పెంచుతున్నాయి. కాగా బ్రహ్మోత్సవాలకు ముందు ఆలయంలో మే 24న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పులు, పూజా సామగ్రి తదితరాలను పవిత్ర జలాలతో శుద్ధి చేస్తారు. నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి, పసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం, గంధం, కుంకుమ తదితర సుగంధ ద్రవ్యాలతో తయారుచేసిన పవిత్ర ద్రావణాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేయనున్నారు. అనంతరం భక్తులకు స్వామివారి దర్శనాన్ని కల్పిస్తారు. బ్రహ్మోత్సవాల్లో ప్రతి రోజు ఉదయం 7.30 నుండి 9.30 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవలపై స్వామి, అమ్మవారు విహరించి భక్తులను ఆశీర్వదించనున్నారు.

## 26న ఖాళీ గోనె సంచుల ఇ-వేలం

**తిరుమల,మే 14ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు టిటిడి అనుబంధ ఆలయాల్లో వినియోగించిన ఖాళీ గోనె సంచులను 2026-27 సంవత్సరానికి ఈనెల26న ఈ వేలం ద్వారా విక్రయించనున్నారు. వేలంలో పాల్గొనదలచిన వాళ్ళు మే 25 మధ్యాహ్నంలోపు ఆన్‌లైన్‌లో 75వేల రూపాయలు ఇఎండీ చెల్లించాలి. ఇతర వివరాలకు టిటిడి మార్కెటింగ్ కార్యాలయం, తిరుపతిని కార్యాలయ వేళల్లో సంప్రదించవచ్చు.

## తిరుపతిలోనూ వేలాదిమంది భక్తులకు టిటిడి వసతికల్పన

### - విశ్రాంతి సముదాయాల్లో లాకర్, విశ్రాంతి, అన్నప్రసాదాలు సేవలు





**తిరుమల,మే 14ప్రభాతవార్తప్రతినిధి:** దేశవిదేశాల నుండి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న భక్తులకు తిరుపతిలో కూడా టిటిడి వసతికల్పన చేస్తోంది.ఇందుకోసం తిరుపతిలోని శ్రీనివాసం, మాదవం, విష్ణునివాసం, ఎస్వీవిశ్రాంతి భవనం, రేణిగుంట సమాచార కేంద్రంలో భక్తులకు వసతి సదుపాయం ఉంది. అన్ని విశ్రాంతి సముదాయాల్లోనూ సామాన్యభక్తులకు తగిన ప్రాధాన్యత కల్పిస్తూ టిటిడి లాకర్లు, విశ్రాంతి హాళ్ళు, అన్నప్రసాదం ఉచితంగా అందిస్తోంది. టిటిడి నిబంధనల ప్రకారం పారదర్శకంగా ఆన్‌లైన్ బుకింగ్ సదుపాయం అమలుచేస్తోంది.తిరుమలేశుని దర్శనం కోసం ప్రతిరోజూ దేశ విదేశాల నుండి లక్షలాది మంది భక్తులు విచ్చేస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం తిరుపతిలో విస్తృత స్థాయిలో వసతి, విశ్రాంతి, లాకర్, స్నాన, అన్నప్రసాదం, వైద్య తదితర సౌకర్యాలను టిటిడి అందుబాటులో ఉంచింది. భక్తుల కోసం తిరుపతిలో శ్రీనివాసం, విష్ణునివాసం, మాధవం, ఎస్వీ గెస్ట్ హౌస్, పద్మావతీ గెస్ట్ హౌస్, తిరుచానూరు తోళ్లప్ప గార్డెన్స్ వంటి వసతి సముదాయాలను టిటిడినిర్వహిస్తోంది. వీటితో పాటు డార్మిటరీలు, ఉచిత లాకర్లు, మరుగుదొడ్లు, స్నాన పుగదులు, ప్రథమ చికిత్స కేంద్రాలు అందుబాటులో ఉన్నాయి. ఏసీ గదులను ఆన్ లైన్ , రొటేషన్ విధానంలో భక్తులకు కేటాయిస్తున్నారు. నాన్ ఏసీ గదులను ముందు వచ్చిన వారికి ముందు ప్రాతిపదికన కేటాయిస్తున్నారు. 2011లో ప్రారంభించి ,408 గదులు, 09 హాళ్లు, 706 లాకర్లు అందుబాటులో ఉన్నాయి. ఏసీ, నాన్ ఏసీ గదులను ఆన్‌లైన్ ,రొటేషన్ విధానంలో భక్తులకు కేటాయిస్తున్నారు.శ్రీనివాసం కాంప్లెక్స్ 2003లో ప్రారంభమైంది. ఇందులో 552 గదులు, 09 డార్మిటరీలు, 1,038 లాకర్లు ఉన్నాయి. ఏసీ, నాన్ ఏసీ, డీలక్స్ గదులు భక్తులకు అందుబాటులో ఉన్నాయి.మాధవం గెస్ట్ హౌస్ 2009లో ప్రారంభించారు. ఈ విశ్రాంతి గృహంలో164 ఏసీ గదులు, డీలక్స్ సూట్లు ఉన్నాయి. ఎస్వీ గెస్ట్ హౌస్ 1955లో నిర్మించారు. తిరుపతి రైల్వేస్టేషన్‌కు సమీపంలోనే ఉన్న ఈ విశ్రాంతి భవనంలో ఏసీ, నాన్ ఏసీ కలిపి 31 గదులను భక్తులకు కేటాయిస్తున్నారు. ముందు వచ్చిన వారికి ముందు ప్రాతిపదికన గదులను కేటాయిస్తున్నారు. ఇక రేణిగుంట సమాచార కేంద్రంలో 4 గదులు, ఒక డార్మిటరీ, 18 లాకర్లు అందుబాటులో ఉన్నాయి. 2002లో ప్రారంభమైన అలిపిరి భూదేవి కాంప్లెక్స్ లో ఒక డార్మిటరీ, 100 లాకర్లు ఉన్నాయి. తిరుచానూరు తోళ్లప్ప గార్డెన్స్‌లోని గెస్ట్ హౌస్ 1982లో భక్తులకు అందుబాటులోకి రాగా, అందులో 30 గదులను ఆన్ లైన్ లో నిబంధనల ప్రకారం బుకింగ్ చేసుకోవచ్చు. తిరుపతి పద్మావతీ విశ్రాంతి భవనం 1979లో భక్తులకు అందుబాటులోకి రాగా, అందులో ఉన్న 35 గదులు ప్రోటోకాల్ ప్రతినిధులకు కేటాయించబడుతున్నాయి. విష్ణునివాసం, శ్రీనివాసం, తోళ్లప్ప గార్డెన్స్‌లలో అన్నప్రసాదం సౌకర్యం కూడా భక్తులకు అందుబాటులో ఉంది. తిరుపతిలోని విష్ణునివాసంలో పరిమిత సంఖ్యలో గదుల కేటాయింపు కరెంట్ బుకింగ్ లో మినహా, తిరుపతిలోని మిగిలిన అన్ని చోట్ల నిబంధనల ప్రకారం ఆన్‌లైన్‌లో "డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. టిటిడిదేవస్థానమ్స్.ఎపి.జివొవి.ఇన్" వెబ్ సైట్ లో ముందస్తుగా భక్తులు బుక్ చేసుకోవాలి. ఒంటరి ,అవివాహిత స్త్రీ, పురుష జంటలకు గదులు కేటాయించబడవు.

# టిటిడిలో పొదుపుమంత్రం అమలయ్యేనా? పదుల సంఖ్యలో వాహనాలు సొంతపనులకే!

## - ఒకటి దాటితే వాహనాలు వెనక్కిచ్చేస్తారా?

**తిరుమల,మే 14ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానంలో వాహనాల వినియోగంపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పొదుపుమంత్రం అమలవుతుందా?అనే సందిగ్ధ ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే కొందరు అధికారులు ఏకంగా టిటిడి వాహనాలను తమతమ కుటుంబసభ్యులకు, సొంత పనులకు వాడుకుంటున్నారనే ప్రచారం ఉంది. టిటిడిలో రవాణావిభాగం నిర్వహిస్తున్న రికార్డుల్లో కూడా కొంతమంది లెక్కకు మించి వాహనాలను వినియోగించుకుంటున్నారనే ఆరోపణలు లేకపోలేదు. ఇప్పుడు పశ్చిమాసియా యుద్ధ పరిస్థితుల వల్ల దేశంపై పలు విధాలుగా భారం పడుతోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. పొదుపు సూచనలపై ఆయన స్పందించారు. పిఎం మోదీ సూచనలతో రాష్ట్రంలోనూ మంత్రులు,ఉన్నతాదికారులు, ప్రజాప్రతినిధులు వినియోగిస్తున్న వాహనాల సంఖ్యను భారీగా కుదించి వారంలో ఒకరోజు ప్రభుత్వ ప్రజారవాణా బస్సుల్లో, మెట్రోల్లో వెళ్ళాలని సూచించారు. ఇదే క్రమంలో సిఎం, డిసిఎం, మంత్రులు కొందరు తమ వాహనాల శ్రేణిని బాగా కుదించేసుకున్నారు. ఈ పొదుపు మంత్రం టిటిడిలో అమలుచేస్తారా అనేది సందిగ్ధత చర్చ మొదలైంది. పెట్రోలు, డీజిల్ వినియోగం తగ్గించాలని,దీని వల్ల విదేశీ మారకద్రవ్యం ఆదా అవుతుందని సిఎం తెలిపారు. ఇంటి నుంచే పనిచేసే పరిస్థితి వస్తుందని,దీనిని ప్రోత్సహించాలని సూచించారు. అయితే టిటిడిలో ఈ వాహనాల దుబారాను ఎంతవరకు కట్టడిచేయగలరనేది ఇప్పుడు ఉద్యోగవర్గాల్లో ప్రధాన చర్చ జరుగుతోంది. టిటిడిలో రవాణావిభాగం కూడా ఒకకీలకం.సూపరింటెండెంట్ స్థాయి నుండి ఉన్నతస్థాయిలో ఇఒ,అదనపు ఇఒలు,జెఇఒలు,డిప్యూటీ ఇఒల వరకు టిటిడి వాహనాలను కేటాయించింది. ఇప్పటికే తక్కువశాతంలో విద్యుత్‌తో నడిచే వాహనాలను యాత్రికులను చేరవేసేందుకు ఉచిత ధర్మరథాలు, కొందరు కార్లు వినియోగిస్తున్నారు. సుమారుగా 350వరకు పలు రకాల వాహనాలు ఉన్నాయి. ఇందులో ఇఒకు మూడు కార్లు కేటాయించారు.ఒక వాహనం ఇఒ వినియోగించుకొంటుండగా మరో రెండు వాహనాల్లో ఒకటి కుటుంబసభ్యులకు మరొకటి రిజర్వులో ఉంటుంది. ఇక అదనపు ఇఒ అధికారికి ఇదే రీతిలో వాహనాలు ఉంటాయి. జెఇఒలకు ఒక్కో వాహనం కేటాయించారు. డిప్యూటీ ఇఒ హోదా అధికారులకు 15మంది వరకు ఉండగా ఒక్కొక్కరికి ఒక్కో వాహనం విద్యుత్‌తో నడిచేవి వినియోగిస్తున్నారు. కొన్ని విభాగాల్లో ఎఇఒలు, సూపరింటెండెంట్ స్థాయి అధికారులకు వాహనాలు కేటాయించారు. ఇంజనీరింగ్ విభాగంలో సిఇ,ఎస్ఇల నుండి డిఇఇలు, డిఇల వరకు లెక్కకు మించి వాహనాల వినియోగం ఉందనేది టిటిడిలో పెద్ద దుమారం. టిటిడి ఛైర్మన్ వినియోగించే కారు ఒక్కటే.

# సత్యసాయి స్కీంను బోర్డు ద్వారానే కొనసాగించాలి: సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబులు

## - జీతాలు చెల్లించేందుకు ప్రభుత్వం స్పందించకపోతే మే 18న కలెక్టర్ ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబులు

**అనంతపురం, మే 14 ప్రభాతవార్త బ్యూరో** సత్యసాయి త్రాగునీటి సరఫరా పథకంలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం తక్షణమే నిధులు విడుదల చేసి 5 నెలల బకాయి వేతనాలు, గ్రాట్యుటీ చెల్లించాలని, అలాగే స్కీంను బోర్డు ద్వారానే కొనసాగించాలని కోరుతూ గురువారం అనంతపురంలోని గణేనాయక భవన్‌లో నిర్వహించిన కార్మిక, రైతు, ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేస్తూ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 1998 సంవత్సరంలో ప్రారంభమైన శ్రీ సత్యసాయి బాబా వాటర్ సప్లై స్కీమ్ ద్వారా సుమారు 9 లక్షల మంది ప్రజలకు త్రాగునీరు అందుతోంది. 850 గ్రామాలకు సేవలు అందిస్తున్న ఈ పథకంలో 543 మంది కార్మికులు రాత్రింబవళ్లు కష్టపడి పనిచేస్తున్నారు. కరోనా కాలంలో కూడా తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు నీటి సరఫరా నిలిచిపోకుండా సేవలందించిన కార్మికులకు నేడు వేతనాలు, గ్రాట్యుటీ బకాయిలు పేరుకుపోవడం దురదృష్టకరమని సమావేశం ఆవేదన వ్యక్తం చేసింది.2021 సంవత్సరం నుంచి స్కీం నిర్వహణను టెండర్ విధానంలో కాంట్రాక్టర్లకు అప్పగించడం, ప్రభుత్వం నుంచి నిధుల విడుదలలో జాప్యం, లబ్ధిదారుల నుంచి 30 శాతం నిధులు వసూలు చేసే నిబంధన అమలు కాకపోవడం వల్ల ప్రతి ఏడాది కార్మికులు తమ హక్కుల కోసం సమ్మెలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని సమావేశం పేర్కొంది.సత్య వాటర్ స్కీం నిర్వహణకు ప్రతి సంవత్సరం కరెంట్ బిల్లులు, రిపేర్లు, కార్మికుల వేతనాలు తదితర ఖర్చులతో కలిపి సుమారు రూ.100 కోట్లు అవసరమవుతున్నాయని సమావేశంలో పలువురు నేతలు, కార్మికులు వివరించారు. 1998లో ఏర్పాటు చేసిన పైప్‌లైన్ వ్యవస్థ ప్రస్తుతం పూర్తిగా పాడైపోయే స్థితికి చేరుకుందని, దానిని పూర్తిగా మార్చాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పది నియోజకవర్గాలకు సురక్షితమైన త్రాగునీరు అందిస్తున్న ఈ కీలకమైన పథకాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని స్పష్టం చేశారు.ఇప్పటికే పంచాయతీల వద్ద తగిన నిధులు లేక కార్మికులకు నెలల తరబడి జీతాలు చెల్లించలేని పరిస్థితి ఉన్నందున, ఈ స్కీంను జిల్లా పరిషత్ లేదా పంచాయతీలకు అప్పగించడం అంటే పథకాన్ని నిర్వీర్యం చేయడమే అవుతుందని సమావేశం హెచ్చరించింది. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కార్మికుల బకాయి వేతనాలు, గ్రాట్యుటీ వెంటనే చెల్లించి సమ్మెను పరిష్కరించాలని, లేనిపక్షంలో 18వ తేదీ భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టాలని రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది.

# ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు ముమ్మురం



**- అన్నిశాఖల అధికారులు సమర్థవంతంగా పనిచేయాలి**
**- కలెక్టర్ హిమాన్షుశుక్ల, ఎమ్మెల్యే దగుమాటి**

**కావలి (నెల్లూరు), మే 14, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తుమ్మలపెంట పర్యటనకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్ల, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. రూరల్ మండలంలోని తుమ్మల పెంటలో మే 19న ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ఏర్పాట్లను ఎమ్మెల్యే వెంకటక్రిష్ణారెడ్డితో కలసి కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్ల మాట్లాడుతూ వ ం త ్ య ్ స ్ కారులకు భరోసా కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొననున్నట్లు తెలిపారు. ఆయాశాఖల అధికారులకు కేటా యించిన విధులను సమర్థవంతంగా నిర్వ హించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత తొలొసారిగా సిఎం మన నియోజకవర్గానికి విచ్చేస్తున్నారని తెలిపారు. సముద్రంలో ప్రణాలను పణంగా పెట్టిన మత్స్యకారులు సంపద సేకరించి జీవనం కొనసాగిస్తున్నారని అలాంటి వారికి ప్రభుత్వం అండగా ఉంటూ భరోసా కల్పించేందుకు సిఎం విచ్చేయనున్నట్లు పేర్కొన్నారు. సిఎం పర్యటనను జిల్లా యంత్రాంగం పర్యటనను విజయవంతం చేసి కలెక్టర్‌కు, తనకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, ఏఎస్‌పి సౌజన్య, షిషరీస్ జేడి డాక్టర్ శాంతి, కావలి, ఆత్మకూరు, ఆర్డీఓలు ఎలీషా, పావని, జడ్పి సిఈఓ శ్రీదర్‌రెడ్డి, డిపిఓ వసుమతి, విద్యుత్‌శాఖ ఎస్‌ఈ రాఘవేంద్రన్, ఆర్‌అండ్‌బి, ఆర్‌డబ్ల్యుఎస్, పోలీస్, రెవెన్యూ అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నెల్లూరు గడ్డపై 'మహానాడు' గర్జన: పసుపు పండుగకు సర్వం సిద్ధం!

**- 27, 28, 29 తేదీల్లో ప్రతిష్టాత్మక వేడుకలు - రంగంలోకి 20 కమిటీలు.. యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు**
**- క్షేత్రస్థాయిలో పర్యవేక్షి ంచిన పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**



**కొడవలూరు (నెల్లూరు), మే 14, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా రాజకీయ చరిత్రలో మరో సువర్ణ అధ్యాయం లిఖించబడబోతోంది. తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే వార్షిక ఉత్సవం 'మహానాడు'కు ఈసారి నెల్లూరు వేదిక కానుంది. జిల్లాలోని 10 అసెంబ్లీ స్థానాలతో పాటు కందుకూరును కలిపి 11కి 11 స్థానాల్లో టీడీపీ కూటమి చారిత్రాత్మక విజయం సాధించిన తరుణంలో, ఈ విజయోత్సాహం మధ్య మహానాడును నిర్వహించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. గురువారం నాడు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్రతో కలిసి ఇఫ్కో కిసాన్ సెజ్ లో జరుగుతున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం సమన్వయ కమిటీ భేటీలో పాల్గొని దిశానిర్దేశం చేశారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ 1982లో స్వర్గీయ నందమూరి తారకరామారావు మహానాడు అనే గొప్ప సంప్రదాయానికి శ్రీకారం చుట్టారని, నాటి నుంచి నేటి వరకు చంద్రబాబు నాయుడు సారథ్యంలో అదే పంథాను కొనసాగిస్తున్నామని గుర్తు చేశారు. జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నెల్లూరులో మహానాడు నిర్వహించాలని సూచించిన వెంటనే, స్థానిక నాయకత్వం పనులను ప్రారంభించిందన్నారు. కేవలం రెండు మూడు రోజుల్లోనే సభా ప్రాంగణం ఒక రూపుకు రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. మహానాడు నిర్వహణ కోసం ఇప్పటికే 20 కమిటీలను ఏర్పాటు చేసి నాయకులకు బాధ్యతలు అప్పగించామని వివరించారు. కార్యకర్తలకు పండుగ లాంటిది. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు గడ్డపై 11-0తో క్లీన్ స్వీప్ చేయడం ఒక అద్భుతమని, ఈ మహత్తర విజయోత్సాహం మధ్య మహానాడు ఇక్కడ జరగడం కార్యకర్తలకు పండుగ లాంటిదన్నారు. ఒక్క సీటు కూడా ప్రతిపక్షానికి దక్కకుండా జిల్లాను పసుపుమయం చేసిన ప్రతి ఒక్కరికీ ఇది గౌరవప్రదమైన వేదిక అని వ్యాఖ్యానించారు. భోజనం, వసతి, రవాణా, ట్రాఫిక్ నియంత్రణ వంటి ప్రతి అంశానికి ఒక కమిటీ బాధ్యత వహిస్తుందని, ఎక్కడా ఎటువంటి చిన్న పొరపాటుకు తావు లేకుండా పకడ్బందీ ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చే లక్షలాది మంది కార్యకర్తలకు నెల్లూరు జిల్లా ఘనంగా ఆతిథ్యం ఇస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ అజీజ్ , కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రూప్ కుమార్ యాదవ్, మండల ఇంచార్జ్ మంగమూరు శ్రీహరి రెడ్డి, బెజవాడ వంశీకృష్ణ రెడ్డి, చెముకుల కృష్ణ చైతన్య, భూలోకం విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సిబిఎస్ఇ 12వ తరగతి ఫలితాల్లో నారాయణ విద్యార్థుల అద్భుత ప్రతిభ!

**హైదరాబాద్, ప్రభాతవార్త, మే 14:** సీబీఎస్ఈ 12వ తరగతి బోర్డు పరీక్షా ఫలితాల్లో నారాయణ విద్యా సంస్థల విద్యార్థులు మరోసారి తమ అకడమిక్ నైపుణ్యాన్ని చాటుకుంటూ అద్భుత ఫలితాలను సాధించారు. 500 మార్కులకు గాను 494 మార్కులు సాధించి భూమిజ (కర్ణాటక) టాపర్‌గా నిలిచింది. ఆర్. జస్వంత్ రామ్ (ఆంధ్రప్రదేశ్), సోహమ్ పెడ్నేకర్ (మహారాష్ట్ర) ఇద్దరూ 492 మార్కులు సాధించి నారాయణ విద్యాసంస్థల ఘనతను చాటారు. 485 ఆపైన మార్కులు 27 మంది సాధించారు. నారాయణ విద్యా సంస్థల మొత్తం ఉత్తీర్ణత94.8శాతంగా నమోదయ్యిందని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్స్ డాక్టర్ పి. సింధూర నారాయణ, పి. శరణి నారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పి. సింధూర నారాయణ మాట్లాడుతూ..నారాయణలో దశాబ్దాల పరిశోధనతో రూపొందించిన ఇంటిగ్రేటెడ్ కరికులము అందిస్తున్నట్లు తెలిపారు. సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ వివిధ స్టేట్ బోర్డుల ఉత్తమ పద్ధతులను మిళితం చేసి, విద్యార్థులకు సబ్జెక్టులపై పూర్తి అవగాహన కల్పిస్తామన్నారు. ఇదే వారిని పోటీ ప్రపంచంలో రాణించేలా చేస్తుందన్నారు. పి. శరణ్ నారాయణ మాట్లాడుతూ .. నారాయణ మైక్రోషెడ్యూల్ విధానం వల్ల చదువు క్రమపద్ధతిలో, ఆసక్తికరంగా సాగుతుందన్నారు. అలాగే ప్రతి సబ్జెక్టును చిన్న చిన్న అంశాలుగా విభజించి అకడమిక్ క్యాలెండరుకు అనుగుణంగా బోధిస్తున్నామన్నారు. దీనివల్ల విద్యార్థుల ప్రగతిని ఎప్పటికప్పుడు గమనిస్తూ, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక మెంటరింగ్, డౌట్ క్లారిఫికేషన్ సెషన్స్ ద్వారా అండగా నిలుస్తున్నట్లు తెలిపారు. 47 ఏళ్ల చరిత్ర కలిగిన నారాయణ విద్యాసంస్థలు, ప్రతి ఏటా కొత్త మైలురాళ్లను అధిగమిస్తూ, విద్యార్థుల కలలను సాకారం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయన్నారు. ఈ అద్భుత విజయం సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్లు డాక్టర్ పి. సింధూర నారాయణ, పి. శరణి పొంగూరు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ విజయానికి కృషి చేసిన టీచింగ్, నాన్‌టీచింగ్ స్టాఫ్ అందరికీ వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# దాతృత్వానికి దక్కిన గౌరవం.. 50 యేళ్ల నిరీక్షణకు తెర

**- మంత్రి అచ్చెన్నాయుడు చొరవతో కొయ్యాన అప్పారావు మెమోరియల్ ట్రస్ట్‌గా ప్రభుత్వం అధికారిక జిఒ జారీ :ధర్మాన ప్రసాదరావు**

**శ్రీకాకుళం, మే 14ప్రభాతవార్త :** దాతలు భూమిని ఇస్తే, వారి త్యాగాన్ని పదికాలాల పాటు గుర్తుంచుకోవడం ప్రభుత్వాల బాధ్యత. కానీ, ఆ గౌరవం దక్కడానికి ఒక కుటుంబం ఏకంగా ఐదు దశాబ్దాల పాటు నిరీక్షించాల్సి వచ్చింది. 1972లో జరిగిన ఆ మహా దానానికి ఎట్టకేలకు ఇప్పుడు గుర్తింపు లభించింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక చొరవతో, దశాబ్దాలుగా ఫైళ్లకే పరిమితమైన సమస్య కొలిక్కి వచ్చింది. 1972వ సంవత్సరంలో సామాజిక ప్రయోజనం కోసం కొయ్యాన అప్పారావు తనకున్న అత్యంత విలువైన 1.40 ఎకరాల భూమిని ప్రభుత్వానికి (సెంట్రలైజ్డ్ సెమెన్ కలెక్షన్ సెంటర్ ఏర్పాటుకు) ఉచితంగా అందజేశారు. 1975లో అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. అయితే, ఆ స్థలానికి దాత పేరు పెట్టాలన్న ప్రతిపాదన మాత్రం గత పాలకులు, అధికారుల నిర్లక్ష్యం వల్ల దశాబ్దాలుగా పెండింగ్‌లోనే ఉండిపోయింది. తమ పూర్వీకుల త్యాగానికి గుర్తింపు దక్కకపోవడంపై వారి కుటుంబ సభ్యులు దశాబ్దాలుగా ఆవేదన చెందుతూనే ఉన్నారు. ఈ విషయం మంత్రి అచ్చెన్నాయుడు దృష్టికి రాగానే ఆయన యుద్ధప్రాతిపదికన స్పందించారు. 50 ఏళ్ల నాటి పాత రికార్డులను, పత్రాలను అధికారుల ద్వారా తెప్పించి స్వయంగా పరిశీలించారు.

అప్పారావు త్యాగం సామాన్యమైనది కాదని, అటువంటి వారిని గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని భావించి, వెంటనే సంబంధిత శాఖలతో చర్చించారు. మంత్రి పట్టుదలతో ఆ కేంద్రాన్ని 'కొయ్యాన అప్పారావు మెమోరియల్ ట్రస్ట్'గా మారుస్తూ ప్రభుత్వం అధికారిక జీవో జారీ చేసింది.

# 18 నుంచి 20 వరకు తిరుపతి పార్లమెంట్ పరిధిలో మినీ మహానాడు

**- వైసిపి హయాంలో శ్రీవాణి టికెట్ల విక్రయాల్లో అవకతవకలు :పనబాకలక్ష్మి**



**తిరుపతి,మే 14ప్రభాతవార్తప్రతినిధి:** టిడిపి అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడుకు ముందుగానే తిరుపతి పార్లమెంట్ పరిదిలో మినీమహానాడు చేపడుతున్నట్లు టిడిపి పార్లమెంట్ అధ్యక్షురాలు, టిటిడి బోర్డుసభ్యురాలు పనబాక లక్ష్మి తెలిపారు. వైసిపి హయాంలో శ్రీవాణి టికెట్ల విక్రయాల్లో అవకతవకలు జరిగాయని, నిధులు పక్కదారి పట్టించారని ఆమె తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈనెల 27, 28, 29 తేదీల్లో నెల్లూరు జిల్లా కోవూరు పరిధిలోని కిసాన్ సెజ్‌లో టిడిపి మహానాడు నిర్వహణ ఉంటుందన్నారు. జాతీయ అధ్యక్షుడు ,సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మహానాడు కోసం వివిధ కమిటీల ఏర్పాటు చేశారు. ఈనెల 18 నుంచి 20 వరకు తిరుపతి పార్లమెంట్ పరిధిలోని శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట, గూడూరు, సత్యవేడు, తిరుపతి తదితర అసెంబ్లీ నియోజకవర్గాల్లో మినీ మహానాడులు నిర్వహిస్తామన్నారు. మే 24వ తేదీ తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి మినీ మహానాడు నిర్వహణ ఎన్నికల హామీలైన సూపర్ సిక్స్, మెగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్ పథకాలను అమలు చేస్తామన్నారు. రాష్ట్రానికి సుమారు 20 లక్షల కోట్ల పెట్టుబడులు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ తీసుకొచ్చారన్నారు. టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల ఐడీ కార్డులు, లడ్డూ సదుపాయాల మంజూరయ్యాయినట్లు తెలిపారు. టిటిడి ఉద్యోగుల వైద్య సదుపాయం పరిమితి 3 లక్షల నుండి 5 లక్షలకు పెంచామన్నారు. క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల కోసం స్విమ్స్ ఆసుపత్రిలో ప్రత్యేక వైద్య సదుపాయాలు, నివారణ చర్యలు చేపట్టామన్నారు.గత వైసిపి హయాంలో శ్రీవాణి టికెట్ల విక్రయాల్లో అవకతవకలు జరిగాయని, నిధులు పక్కదారి పట్టించారని ఆమె విమర్శించారు. దొంగ ఓట్ల సృష్టి కర్త వైసీపీ పార్టీనేనని అన్నారు. సంప్రదాయాలు పాటించడం, తిరుమల అభివృద్ధి జరగటం వైసీపీకి ఇష్టం లేదని, వైసిపి హయాంలో ఒక్క ఆలయాన్ని అయినా కట్టాం అని ప్రశ్నించారు. ఉన్న ఆలయాలు కూల్చి, దేవుడి రథం కాల్చిన చరిత్ర మీది అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 వేల ఆలయాలు నిర్మించేందుకు సీఎం బృహత్తర కార్యక్రమం చేపట్టారని చెప్పారు. ఈ మీడియా సమావేశంలో నాయకులు నరసింహయాదవ్, సుగుణమ్మ పాల్గొన్నారు.



# ప్రారంభానికి ముందే స్టీల్ బ్రిడ్జి తొలగింపు

**విజయవాడ,మే 14,ప్రభాతవార్తప్రతినిధి:** సీడ్ ఎక్సెస్ రోడ్డుపై సీతానగరం వద్ద ఏర్పాటు చేసిన స్టీల్ బ్రిడ్జి ప్రారంభానికి ముందే తొలగించారు. ఈ వంతెనను నిర్మాణ లోపంతో తొలిగిస్తున్నామని సిబ్బంది తెలిపారు. ఇప్పటికి ఒక స్పాన్ తొలగింపు. రెండోది కూడా తీస్తున్న వర్కర్లు. ప్రారంభానికి ముందే లోపాలు గుర్తింపు. స్పాన్లు బిగించే సమయంలోనే వంకర వున్నట్లు నిర్ధారణ. నిర్మాణం పూర్తయి. కాంక్రీట్ వేసే సమయంలో అదికారులు గుర్తించారు. వెంటనే తొలగించాలని చెప్పిన అధికారులు, తొలగిస్తున్న కాంట్రాక్ట్ సంస్థ.

# హనీ ట్రాప్ కేసులో ఒకరి అరెస్ట్

**బద్వేలు, మే 14 (ప్రభాతవార్త):** బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని గూడెం గ్రామానికి చెందిన ఊరిబిండి అశోక్ అనే వ్యక్తి చెన్నైలో సాఫ్ట్ వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నారు. అశోక్ ఇన్స్టాగ్రామ్ ఐడి కి కొద్ది రోజుల క్రితం ఓ సందేశం వచ్చింది. దీనిని అశోక్ పెద్ద గా పట్టించుకోకపోవడంతో గూడెం గ్రామానికే చెందిన రామలింగారెడ్డి సదరు మేసేజ్ పంపిన వ్యక్తి తన బంధువుగా అశోక్ కు పరిచయం చేశాడు. ఈ నేపథ్యంలో మెసేజ్ పంపిన గోవిందు మానస అనే మహిళ తన పేరు పూజితారెడ్డిగా పరిచయం చేసుకుని అశోక్ వద్ద ప్రేమ పేరుతో నమ్మించి తన కుటుంబ సభ్యులకు సమస్యలున్నాయంటూ పలు దఫాలుగా అశోక్ వద్ద నుంచి సుమారు 81లక్షలా 67వేలు రూపాయలు వసూలు చేసింది. తాను మోసపోయినట్లు గ్రహించిన అశోక్ సదరు విషయమై బద్వేలు అర్బన్ పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న సీఐ రామక్రిష్ణ కేసు నమోదు చేశారు. కేసులో ముద్దాయిలుగా ఉన్న ఆదారి రామలింగారెడ్డి, గోవిందు మానస అలియాస్ పూజిత అనువారిని గురువారం బద్వేల్ సమీపంలోని చెన్నంపల్లె ఫ్లై ఓవర్ వద్ద అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. కాగా ఈ డబ్బును రామలింగారెడ్డి బెట్టింగులకు వాడినట్లు తమ దర్యాప్తులో తేలిందని ఆయన తెలిపారు. సోషల్ మీడియా ద్వారా పరిచయమయ్యే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిఐ సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ కొండారెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# దేశ ఆర్థిక భద్రతకు ప్రతి కుటుంబం బాధ్యతగా పొదుపు చర్యలుతీసుకోవాలి

**- ఎంపి దగ్గుమళ్ల ప్రసాదరావు**

**చిత్తూరు, మే 14 ప్రభాత వార్త:** పశ్చిమాసి యాలో కొనసాగుతున్న ఘర్షణలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసే స్థాయికి చేరుకోవడంతో దేశ ఆర్థిక భద్రత కోసం దేశంలోని ప్రతి కుటుంబం బాధ్యతగా పొదుపు చర్యలు పాటించాలని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు పిలుపునిచ్చారు. ఎంపీ కార్యాలయంలో గురువారం తెలుగుదేశం పొలిట్‌బ్యూరో సభ్యులు, ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చమురు ధరల పెరుగుదల, దిగుమతి వ్యయాల భారం, మార్కెట్ అస్థిరత వంటి పరిణామాలు అభివృద్ధి చెందుతున్న భారత్ లాంటి దేశాలపై ప్రత్యక్ష ప్రభావం చూపే అవకాశం వుండటంతో ప్రధాన మోడి సూచించిన పొదుపు సూత్రాలను ప్రతి కుటుంబం పక్కాగా పాటించి దేశ ఆర్థిక భద్రత కోసం బాధ్యత తీసుకోవాలన్నారు. పొదుపు అనేది కేవలం కుటుంబ అవసరం కాదని అది దేశ భద్రతకు కూడా ఆధారం అనే భావనను ప్రధాని ప్రోత్సహిస్తున్నారని ఎంపీ పేర్కొన్నారు. ప్రధాని మోడి పొదుపు సూత్రాలు ప్రకటించిన నేపథ్యంలో సిఎం చంద్రబాబునాయుడు మార్గనిర్దేశంలో ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మరిన్ని పొదుపు చర్యలను వివరించారు. దేశానికి ప్రత్యక్ష సహాయం అవసరం లేని సమయంలో లైట్లు, ఫ్యాన్లు, ఏసిలు ఆఫ్ చేయడం చిన్న విషయం అన్పించినా కోట్లాది కుటుంబాలు ఇది చేస్తే దేశ విద్యుత్ వినియోగ భారం గణనీయంగా తగ్గుతుందన్నారు. విద్యుత్ ఉత్పత్తికి భారీగా ఇంధనం అవసరం కావడంతో విద్యుత్ పొదుపు చేస్తే పరోక్షంగా దేశ స ం ప ద ్ న ్ కాపాడినట్లేనన్నారు. అవసరం లేని వాహన ప్రయాణాలు తగ్గించుకోవడం, ఒకే పనికి పలుమార్లు బయటికి వెళ్ళకుండా పక్కా ప్లాన్ చేసుకుని ఒకేసారి వెళ్ళి పని పూర్తి చేసుకోవడం, సాధ్యమైనంత వరకు పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ఉపయోగించడం వంటి చర్యలు పెట్రోల్, డీజిల్ వినియోగంను తగ్గిస్తాయన్నారు. అలాగే బంగారం దిగుమతుల వల్ల దేశ విదేశీ మారకద్రవ్యం భారీగా వ్యయం అవుతున్నందును ప్రస్తుత సంక్షోభ స్థితి ముగిసే వరకు బంగారం కొనుగోళ్ళను వాయిదా వేసుకోవాలన్నారు. అలాగే స్థానిక ఉత్పత్తులు కొనుగోలు చేస్తే చిన్న వ్యాపారులు, రైతులు, సూక్ష్మ పరిశ్రమలు బలపడు తాయన్నారు. దేశంలోనే డబ్బు తిరుగుతుం డటంతో దేశ ఆర్థిక వ్యవస్థ బలపడు తుందన్నారు. అలాగే డిజిటల్ లావాదేవిలతో పారదర్శకత ఆర్థిక వ్యవస్థకు బలమని ఎంపీ పేర్కొన్నారు. డిజిటల్ చెల్లింపులు పెరిగితే నగదు నిర్వహణ ఖర్చు తగ్గుతుందని, ఇది అవినీతి, నల్లధనం నియంత్రణకు దోహద పడుతుందన్నారు. చిన్న వ్యాపారుల నుండి సాధారణ కుటుంబాల వరకు డిజిటల్ విధానాలను అలవాటు చేసుకోవడం ద్వారా దేశ ఆర్థిక క్రమశిక్షణకు ఉపయోగపడుతుందన్నారు. అలాగే ఒక్క గింజ అన్నం వెనుక రైతు చెమట, నీరు, విద్యుత్, రవాణా వ్యయం తదితరాలు వున్నాయని, ఆహారంను వృధా చేయకుండా అవసరమైనంత మేరకు వండుకోవడం, వినియోగించుకోవడం గొప్ప పొదుపు సూత్రమన్నారు.

# ట్రాన్స్ జెండర్లకి గుర్తింపు కార్డులు, సింగిల్ రేషన్ కార్డులు జారీ :మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి

**విజయవాడ మే 14 ప్రభాతవార్త ప్రతినిధి:** ట్రాన్స్ జెండర్లకి గుర్తింపు కార్డులు, సింగిల్ రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి తెలిపారు. మనమిత్ర వాట్సప్ యాప్, స్వర్ణగ్రామం స్వర్ణ వార్డు కార్యాలయాల ద్వారా ట్రాన్స్ జెండర్స్ ప్రభుత్వ సేవలు వినియోగించుకోవాలి. వెలగపూడి సచివాలయంలో మంత్రి డిఎస్ బీవీ స్వామి అధ్యక్షతన ట్రాన్స్ జెండర్ వెల్ఫేర్ బోర్డు సమావేశం. సమావేశంలో ట్రాన్స్ జెండర్స్ సంక్షేమం, నైపుణ్య శిక్షణ, స్వయం ఉపాధి కల్పనపై చర్చ. ట్రాన్స్‌జెండర్స్ సమాజంలో ఆత్మగౌరవంతో జీవించాలన్నదే కూటమి ప్రభుత్వ ఆశయం ట్రాన్స్ జెండర్స్‌కి అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నాం. ట్రాన్స్ జెండర్స్‌కి అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నాం. ట్రాన్స్ జెండర్ కి ఆసుపత్రుల్లో ప్రత్యేక ఓపి సదుపాయం కల్పిస్తాం. బహిరంగ ప్రదేశాలు ఆసుపత్రుల్లో ట్రాన్స్ జెండర్స్‌కి ప్రత్యేక టాయిలెట్లు ఏర్పాటు చర్యలు. సెర్ప్, మెప్మా సహకారంతో ట్రాన్స్ జెండర్స్ కి స్వయం ఉపాధి కల్పిస్తున్నాం. ట్రాన్స్ జెండర్స్‌కి ఇప్పటికే 676 మందికి గృహాలు కేటాయించాం. ట్రాన్స్ జెండర్స్ రక్షణ కోసం సిఐడి కేంద్ర కార్యాలయం స్వాభి మాన్ పేరుతో ప్రత్యేక ప్రొటెక్షన్ సెల్, హెల్ప్ లైన్ ఏర్పాటు చేసాం.ట్రాన్స్ జెండర్ల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

# దివ్యాంగుల జాతీయ స్థాయి సిట్టింగ్ వాలీబాల్ పోటీల్లో ఎపి ఘనత : మంత్రిదుర్గేష్



విజయవాడ, మే 14,ప్రభాతవార్తప్రతినిధి:ఉత్తర్ ప్రదేశ్ లోని మీరట్ లో ఫిబ్రవరి 25 నుండి 28వ తేదీ వరకు జరిగిన దివ్యాంగుల సిట్టింగ్ వాలీబాల్ జాతీయ స్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్ పురుషుల జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. ఈ నేపథ్యంలో పారా వాలీబాల్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రెసిడెంట్ బోడపాటి శివదత్ ఆధ్వర్యంలో సంబంధిత టీం మంత్రి కందుల దుర్గేష్ ను వెలగపూడి సచివాలయం రెండవ బ్లాక్ లోని పేషీలో గురువారం కలిసింది. పారా వాలీబాల్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శిజుతితిశి )వారి ఆధ్వర్యంలో 5 సంవత్సరాల వ్యవధిలో ఆంధ్రప్రదేశ్ నేషనల్ ఛాంపియన్ షిప్ గా నిలిచిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పురుషులు మరియు మహిళల జట్లను మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేకంగా సత్కరించి అభినందించారు. శిజుతితిశి ప్రెసిడెంట్ బోడపాటి శివదత్ ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వైకల్యాన్ని జయించి, క్రీడల్లో రాణిస్తూ రాష్ట్ర కీర్తిని జాతీయ స్థాయిలో ఇనుమడింపజేస్తున్న క్రీడాకారుల కృషి ఎంతో స్ఫూర్తిదాయకమని మంత్రి కొనియాడారు. ఈ కార్యక్రమంలో పారా వాలీబాల్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు బోడపాటి శివదత్, ఇతర అసోసియేషన్ సభ్యులు క్రీడాకారులు పాల్గొన్నారు. మంత్రి దుర్గేష్ తమను వెన్నుతట్టి ప్రోత్సహించినందుకు శివదత్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# రోడ్డు ప్రమాదంలో నవవధువు మృతి

**తల్లి కి తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలింపు**

**విశాఖపట్నం, మే 14 ప్రభాత వా ర్త** వివాహం జరిగి 24 గంటలు గడవక ముందే రోడ్డు ప్రమాదంలో నవవధువు మృతి చెందడం తో రెండు కుటుంబాల్లో విషాదఛాయలు అల్లుకున్నాయి. వివరాల్లోకి వెళితే అగనంపూడి కొండయ్య వలస గ్రామానికి చెందిన వధువు రామేశ్వరి ని, వాడ చీపురుపల్లి గ్రామానికి చెందిన నర్సింగ్ రావుకి బుధవారం అంగరంగ వైభవంగా పెద్దలు వివాహం జరిపించినారు. అయితే ఆ జంట గురువారం అత్తవారింటికి అడుగు పెట్టేందుకు వచ్చే సమయంలో అగనంపూడి జనరల్ హాస్పిటల్ కి వెళ్లే రహదారి లో శ నివాడ వాకింగ్ ట్రాకింగ్ దగ్గరలో వారు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి ఎలక్ట్రికల్ సంబాన్ని బలంగా ఢీకొనడంతో దీంతో వధువు అక్కడికక్కడే మృతి చెందింది,

తల్లి విషమంగా ఉండడంతో కేజీహెచ్ తరలించారు. అయితే కేజీహెచ్ లో చికిత్స పొందుతున్నా పెండ్లి కూతురు తల్లి మృతి చెందినట్లు తెలుస్తుంది. ఘటన స్థలానికి సౌత్ ట్రాఫిక్ సిఐ ప్రసాద్ చేరుకొని మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు,

# బత్తలపల్లిలో ఆర్డీటి ఆసుపత్రిని సందర్శించిన మంత్రి నారా లోకేష్



బత్తలపల్లిలోని ఆర్డిటి ఆసుపత్రి సందర్శించి ఆర్డిటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మంచు ఫెర్రర్ తో సమావేశమైన మంత్రి నారా లోకేష్, ఇతర మంత్రులు, నాయకులు

## మంత్రి హోదాలో తొలిసారి ఆర్డీటికి వచ్చిన నారా లోకేష్

**అనంతపురం, మే 14, (ప్రభాతవార్త బ్యూరో)** సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లిలోని ఆర్డీటీ(రూరల్ డెవలప్ మెంట్ ట్రస్ట్) ఆసుపత్రిని గురువారం సాయంత్రం రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సందర్శించారు. అనంతపురం కేంద్రంగా సేవలందిస్తున్న ఆర్డీటీకి 2021లో ఎఫ్ సీఆర్ఏ (ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్) రెన్యువల్ ను కేంద్ర ప్రభుత్వం నిలిపివేసింది. దీంతో విదేశీ నిధులు ఆగిపోవడంతో సేవా కార్యక్రమాలకు ఆటంకం ఏర్పడింది. ప్రజల జీవితాల్లో భాగమైన ఆర్డీటీ సేవలు నిరంతరాయంగా అందేలా చూస్తానని యువగళం పాదయాత్రలో నారా లోకేష్ హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వం రాగానే మంత్రి లోకేష్ ఆర్డీటీపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కేంద్రంతో నిరంతరం సంప్రదింపులు జరిపారు. మంత్రి లోకేష్ చొరవతో కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీకి ఎఫ్ సీఆర్ఏ అనుమతులు మంజూరుచేసింది. ఇచ్చిన హామీని నిలబెట్టుకుని మంత్రి హోదాలో తొలిసారి ఆర్డీటీకి వచ్చిన నారా లోకేష్ కు ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్, ఆర్డీటీ హాస్పిటల్ హెడ్ ఆఫ్ డిపార్ట్ మెంట్ డాక్టర్ పి.లలితా దేవి, ఆసుపత్రి సిబ్బంది, స్థానిక స్థానిక ప్రజానీకం ఘనస్వాగతం పలికారు. ముందుగా ఆర్డీటీ వ్యవస్థాపకుడు విన్సెంట్ ఫెర్రర్ సమాధిని సందర్శించిన మంత్రి లోకేష్.. ఆయన సమాధి వద్ద పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు.

# దుర్గమ్మను కీర్తించిన ద్విసహస్రావధాని మాడుగుల నాగఫణిశర్మ

**ఇంద్రకీలాద్రి, మే 14, ప్రభాతవార్త :** విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ దుర్గమ్మవారిని గురువారం ద్విసహస్ర(సంస్కృతం, తెలుగు) అవధాని, పద్మశ్రీ డాక్టర్ మాడుగుల నాగఫణి శర్మ దర్శించుకున్నారు. అనంతరం వీరికి వేదపండితులు వేదాశీర్వచనము చేయగా ఆలయ అర్చకులు అమ్మవారి శేషవస్త్రము, ప్రసాదములు, చిత్రపటం అందజేసారు. నాగఫణి శర్మ దేశంలోకెల్లా మొట్టమొదటి ఏకైక సంస్కృత, తెలుగు (ద్వి)సహస్ర అవధాని గా పేరొందారు. ఈ సందర్భంగా శ్రీ శర్మ గారు శ్రీ దుర్గా మల్లేశ్వరులను పద్య రీతిలో కీర్తించారు.

- దుర్గమ్మవారి సేవలో హోంమంత్రి: దుర్గమ్మవారిని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత గురువారం దర్శించుకున్నారు. అధికారులు ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. - నిత్యాన్నదాన పథకానికి విరాళం: దుర్గమ్మవారి ఆలయంలో జరుగుతున్న నిత్య అన్నదాన పథకానికి విజయవాడకు చెందిన బొచ్చు పవన్ వెంకట నాగ రాజేష్ మరియు వారి కుటుంబ సభ్యులు రూ.1,00,116 విరాళాన్ని గురువారం అందజేశారు. విజయవాడకు చెందిన ఆకుల వెంకట కృష్ణ కిషోర్, జ్యోతి తమ కుటుంబ సభ్యులు అందరి తరపున రూ. 1,00,116/ విరాళాన్ని అందజేశారు. తాడేపల్లికి చెందిన కొండబాలప్రదీప్, విజయ శాంతి తమ కుటుంబసభ్యులతో కలిసి నిత్యాన్నదాన పథకానికి రూ. 1,00,116/ విరాళాన్ని అందజేశారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనంతో పాటు ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

- దుర్గమ్మవారి సేవలో ఎలక్షన్ కమీషనర్: ఇంద్రకీలాద్రిపై శ్రీ కనకదుర్గమ్మ వారిని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా దర్శించుకున్నారు.

వేద పండితులు ఆయనకు వేదాశీర్వచనం అందజేయగా

అధికారులు శ్రీ అమ్మవారి ప్రసాదం, చిత్రపటాన్ని బహుకరించారు.



మాడుగుల నాగఫణిశర్మకు దుర్గమ్మవారి వేదాశీర్వచనాలందిస్తున్న దృశ్యం

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
శుక్రవారం 15, మే 2026




# మహానాడు ఏర్పాట్లు అద్భుతంగా ఉండాలి..

## ఏపీటీడీపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు

**గాజువాక,మే 14,ప్రభాతవార్త :**

నెల్లూరు జిల్లా కిసాన్ సెజ్ వేదికగా ఈ నెల 27 నుండి మూడు రోజుల పాటు నిర్వహించనున్న తెలుగుదేశం పార్టీ 'మహానాడు' ప్రాంగణాన్ని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు గురువారం సందర్శించారు. జిల్లా ముఖ్య నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను ఆయన పర్యవేక్షించారు. సభా వేదిక నిర్మాణం, ప్రతినిధుల సముదాయం, కార్యకర్తల కోసం సిద్ధం చేస్తున్న వసతి, భోజన శాలలను ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. తరువాయి 8వ పేజీలో



8లో



# జనగణన ఎఫెక్ట్...!

# గ్రేటర్‌లో స్తంభించిన ప్రజా సేవలు

- ప్రభుత్వ కార్యాలయాల్లో ఖాళీ కుర్చీలు
- ఉద్యోగులంతా జనగణన విధుల్లోనే.. పనుల కోసం ప్రజలు ప్రదక్షిణలు
- "రేపు రండి.. సిబ్బంది లేరు" అంటూ వెనక్కి పంపిస్తున్న అధికారులు

8వ పేజీలో

## నాయకులకు కార్యకర్తలకు బీజేపీ రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ దిశానిర్దేశం..



8వ పేజీలో

# విశాఖలో స్థానిక ఎన్నికల సందడి..!

✪ క్షేత్రస్థాయిలో పావులు కదుపుతున్న ప్రధాన పార్టీలు

8లో




## గ్రామస్థాయిలోనే సమస్యల పరిష్కారమే లక్ష్యం

### : కలెక్టర్ అభిషిక్త్ కిశోర్



వార్త 8లో

**విశాఖపట్నం, మే 14,ప్రభాతవార్త:**

ప్రజా సమస్యలను గ్రామస్థాయిలోనే పరిష్కరించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న "వన్ మంత్ - వన్ విలేజ్ -ఫోర్ విజిట్స్" కార్యక్రమంలో భాగంగా భీమునిపట్నం మండల ంలోని టి. నగరంపాలెంలో రెండో గురువారం జరిగిన వేదికలో ప్రజల నుంచి వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్.

## మహిళ దారుణ హత్య..

★భర్త ఇంట్లో లేని సమయంలో దుండగులు బరితెగింపు ★బంగారం దోచుకుని పరార్ అయిన దుండగులు ★దర్యాప్తు చేస్తున్న ఏసీపీ లక్ష్మణ్ మూర్తి



8లో

# ద ఇండియా ఎడిట్ బై వైభవ్ వారి ప్రత్యేక ప్రదర్శన..



8వ పేజీలో

**విశాఖపట్నం, మే 14,ప్రభాతవార్త:**

వైభవ్ జ్యూయలర్స్ సమర్పిస్తున్న "ద ఇండియా ఎడిట్ బై వైభవ్" భారతదేశంలోని నలుమూలల నుండి సేకరించిన ఆభరణాల ప్రస్థానాన్ని ఆవిష్కరిస్తూ, సాంప్రదాయాన్ని వేడుకగా జరుపుకునేలా రూపొందించిన ఒక ప్రత్యేక ఆభరణాల ప్రదర్శన మరియు అమ్మకము క్రౌన్ హాల్, వెల్‌కమ్ హోటల్ డీవీ గ్రాండ్ బే, విశాఖపట్నంలో విశిష్ట అతిధులు డా.సుయాన్స్ చావన్, 15, కంచెర్ల రాంప్రసాద్, భారత మల్లిక రత్నకుమారి గ్రంధి సి.ఎండి, ప్రారంభించగా, ప్రతి ప్రాంతం, విశిష్ట గుర్తింపు నుండి ప్రేరణ పొందిన నాలుగు సిగ్నేచర్ కలెక్షన్లను తూర్పు - పూర్వ ప్రభ కలెక్షన్‌ను సప్నా సోమాని,

## జాతీయ వేదికపై విశాఖ చిన్నారి మౌనిక

# త్రివిజయం



⇨ఒకే వేదికపై మూడు టైటిళ్లు కైవసం.. ⇨విశాఖ వాసుల హర్షం



**గాజువాక,మే 14,ప్రభాతవార్త:**

జాతీయ స్థాయి మోడలింగ్ రంగంలో ఆంధ్రప్రదేశ్ కీర్తి పతాకాన్ని విశాఖ చిన్నారి మళ్ళ వై.వి.జి. భూవిక ఎగురవేసింది. తరువాయి 8వ పేజీలో

# గాజువాకలో రోడ్డు ప్రమాదం..!

➲రోడ్ యాక్సిడెంట్ లో నవవధువు మృతి... ➲ తల్లికి తీవ్ర గాయాలు.. ➲ అందరినీ కంటతడి పెట్టించిన దృశ్యం...





**అగనంపూడి,మే 14,ప్రభాతవార్త:**

పెళ్లయిన 24 గంటలు గడవక ముందే నవవధువు మృతి పట్ల పెళ్లికూతురు ఇంటి వద్ద పెళ్లికొడుకు గ్రామంలో. ఆర్తనాధాలతో మారుమోగాయి. ప్రమాద దృశ్యాన్ని స్థానికులకు బంధువులకు కండతడిగా పెట్టించాయి. వివరాల్లోకి వెళితే అగనంపూడి కొండయ్య వలస గ్రామానికి చెందిన వధువు రామేశ్వరి ని, వాడ చీపురుపల్లి గ్రామానికి చెందిన నర్సింగ్ రావుకి బుధవారం అంగరంగ వైభవంగా వివాహం జరిపించినారు. గురువారం అత్తవారింటికి అడుగు పెట్టేందుకు వచ్చే సమయంలో అగనంపూడి జనరల్ హాస్పిటల్ కి వెళ్లే తరువాయి 8వ పేజీలో



# ద ఇండియా ఎడిట్ బై వైభవ్ వారి ప్రత్యేక ప్రదర్శన



7వ తరువాయి ..

పశ్చిమ – పశ్చిమ శోభ కలెక్షన్‌ను సౌమ్య బొల్లప్రగడ, ఉత్తరం – ఉత్తర్ నూర్ కలెక్షన్‌ను సీమా ఆనంద్, దక్షిణం – దక్షిణ హెరిటేజ్ కలెక్షన్‌ను కేతవరపు శేషుబాబు, లక్ష్మిచే ఆవిష్కరించబడింది. వైభవ్ సంస్థ చైర్‌పర్మన్ గ్రంధి మల్లికా మనోజ్ మాట్లాడుతూ భారతదేశ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల ఆభరణాల సాంప్రదాయాన్ని, కళాత్మకతను చాటిచెప్పే ఒక అసాధారణమైన ప్రదర్శనే ఈ "ద ఇండియా ఎడిట్ బై వైభవ్". భారతీయ ఆభరణ కళకు చెందిన అద్భుతమైన వైవిధ్యాన్ని ఈ ప్రదర్శనలో ఆవిష్కరించారని, ఈ సీజన్లో ప్రత్యేక ఆకర్షణగా నిలువనున్నదని తెలియజేసారు. ఈ ప్రదర్శన మే 14, 15 తేదీలలో (గురువారం అండ్ శుక్రవారం) ఉ.10 గం.ల నుండి రాత్రి 9 గం.ల వరకు కొనసాగుతుందని వినియోగదారులు ఈ ప్రదర్శన వీక్షించి ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా కోరారు. ఈ ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా రూపొందించిన "జ్యూయలరీ మ్యాప్ అఫ్ ఇండియా"ను ఆవిష్కరించారు. దేశవ్యాప్తంగా ఉన్న కళాకారుల అద్భుతమైన హస్తకళను కళాత్మకతను, నైపుణ్యాన్ని కొత్తతరానికి పరిచయంచేసే వినూత్న ఆలోచనగా "జ్యూయలరీ మ్యాప్ అఫ్ ఇండియా" నిలిచింది.

# విశాఖలో స్థానిక ఎన్నికల సందడి..!

(ప్రభాతవార్త -విశాఖపట్నం)

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలపై కసరత్తు వేగవంతమవుతుండటంతో విశాఖ రాజకీయ వర్గాల్లో ఎన్నికల సందడి మొదలైంది. అధికార కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీతో పాటు వైఎస్సార్సీపీ కూడా గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ)తో పాటు స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తమవుతున్నాయి. నగరంలోని డివిజన్ల వారీగా పార్టీ బలాబలాలు, స్థానిక సమీకరణాలు, అభ్యర్థుల ఎంపికపై ఇప్పటికే ప్రధాన పార్టీలు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. అధికార కూటమి అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతుల అభివృద్ధిని ప్రధాన అజెండాగా తీసుకుని ముందుకెళ్తుండగా, వైఎస్సార్సీపీ గత పాలనలో చేపట్టిన పనులు, స్థానిక సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లే వ్యూహాన్ని అమలు చేస్తున్నట్లు సమాచారం. జీవీఎంసీ పరిధిలోని కీలక డివిజన్లలో స్థానిక నాయకులు ఇప్పటికే ప్రజలతో మమేకమవుతూ సమావేశాలు, పర్యటనలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా తూర్పు నియోజకవర్గం, ఉత్తర, దక్షిణం, పశ్చిమం, గాజువాక, భీమిలి, అనకాపల్లి ప్రాంతాల్లో రాజకీయ చర్చలు వేడెక్కుతున్నాయి. మరోవైపు కూటమి పార్టీల మధ్య డివిజన్ల సీట్ల సర్దుబాటు ఎలా ఉండబోతుందన్న అంశం కూడా ఆసక్తికరంగా మారింది. జనసేన, బీజేపీకి కేటాయించే స్థానాలపై రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. వైఎస్సార్సీపీ మాత్రం కేడర్‌ను సమీకరించి నగరంలో తిరిగి పట్టు సాధించేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తోంది. స్థానిక ఎన్నికల నోటిఫికేషన్‌కు ఇంకా సమయం ఉన్నప్పటికీ, విశాఖ రాజకీయాలు మాత్రం ఇప్పటికే ఎన్నికల మూడ్‌లోకి వెళ్లిపోయాయి.

# ఆర్ హెచ్ కొలనీలో పర్యటించిన గరే గురునాథ్

పిఎం పాలెం, మే 14, ప్రభాతవార్త:



భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే గంట శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు జివిఎంసి ఆరో వార్డు పరిధి పి ఎం పాలెం సమీపంలో ఉన్న ఆర్ హెచ్ కొలనీ లో పారిశుధ్య ప్రభావిత ప్రాంతాల్లో గురువారం నాడు ఆరో వార్డు అధ్యక్షుడు గరే గురునాథ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ హెచ్ కొలనీ రిజర్వడ్ ఫారెస్ట్ గోడను అనుకోని ఉన్న పాకాలలో నివాసముంటున్న ప్రజల ఇబ్బందులను పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమీపంలో నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్లు పరిసర ప్రాంతాలన్నీ చెత్త చెదరంతో తీవ్రమైన దుర్వాసనతో చుట్టుపక్కల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. సాయంత్రం వేళ్లలో మందుబాబులకు అడ్డగా మారుతుందని ఆయన దృష్టికి తీసుకొని వెళ్ళారు. ప్రజల అభ్యర్ధన మేరకు దీనిపైన జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు వివరణ కోరి ప్రజలు ఇక్కడ మరుగుదొడ్లను తొలగించాలని కోరుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం వాటిని ఎవరు ఉపయోగించడం లేదని సమస్యను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకొని వెళ్ళారు. దీనిపై ఆయన స్పందించి వాటిని తొలగించి ఖాళీ ప్రదేశంలో పిల్లలు ఆడుకునే విధంగా తీర్చి దిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సత్యనారాయణ కొప్పాక రామకృష్ణ మహిళా అధ్యక్షురాలు పి బబ్బేలు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి హయంలో బక్కన్నపాలెం రహదారికి మోక్షం

## భూమి పూజ చేసి పనులు ప్రారంభించిన ఆరో వార్డు అధ్యక్షుడు గరే గురునాథ్

పిఎం పాలెం, మే 14, ప్రభాతవార్త:



జీవీఎంసీ పరిధిలోని 6వ వార్డులో సుమారు 76.60లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు గురువారం ఆరో వార్డు అధ్యక్షుడు గరే గురునాథ్ భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డు అధ్యక్షుడు గరే గురునాథ్ మాట్లాడుతూ అభివృద్ధి పనులలో భాగంగా బక్కన్న పాలెం ప్రధాన రహదారికి ఇన్నేళ్లకు కూటమి ప్రభుత్వంలో భీమిలి శాసన సభ్యులు గంట శ్రీనివాసరావు ఆదేశాలతో మోక్షం లభించిందని ఆయన పేర్కొన్నారు. వార్డులో నెలకొన్న సమస్యలపై మాజీ మంత్రివర్యులు భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే గంట శ్రీనివాసరావు ఆదేశాలతో ప్రతి సమస్య పరిష్కార మార్గంలో సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో జివిఎంసి వర్క్స్ ఏఇ కోమలి, రాష్ట్ర కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి శ్రీనివాస్, కార్యదర్శి లొడగల జానకిరామ్, రాష్ట్ర బి సి సెల్ ఉపాధ్యక్షులు గొల్లంగి ఆనంద్ బాబు,ఆరో వార్డు జనసేన అధ్యక్షుడు సంతోష్ నాయుడు, మహిళా అధ్యక్షురాలు పి బబ్బేలు, పోలిశెట్టి నాగేశ్వరరావు,పోతిన రఘు, వాండ్రసి అప్పలనాయుడు, పోతిన శివ, రెడ్డి సత్యనారాయణ, కొప్పాక రామకృష్ణ, షేక్ సుభాని,భారత్, బాబ్జీ,రామకృష్ణ, నక్క రమణ, షేక్ జహనరా,కనక రాజు మాస్టారు, తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 10న ఐటీఐ అభ్యర్థులకు డిప్లొమా లాటరల్ ఎంట్రీ ప్రవేశ పరీక్ష

పిఎం పాలెం, మే 14, ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక విద్యా మరియు శిక్షణ మండలి ఆధ్వర్యంలో ఐటీఐ బ్రిడ్జ్ కోర్స్ పూర్తి చేసిన అభ్యర్థులకు డిప్లొమా కోర్సుల్లో ద్వితీయ సంవత్సరంలో లాటరల్ ఎంట్రీ ద్వారా ప్రవేశాల కోసం నిర్వహించే ప్రవేశ పరీక్ష జూన్ 10న నిర్వహించనున్నట్లు ప్రభుత్వ పాలిటెక్నిక్ విశాఖపట్నం ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి. రమణ తెలిపారు. ఈ పరీక్షను ప్రభుత్వ పాలిటెక్నిక్ విశాఖపట్నం, విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ మరియు ఎస్.వి. ప్రభుత్వ పాలిటెక్నిక్ తిరుపతిలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. పరీక్ష షెడ్యూల్ ప్రకారం గణితం పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, భౌతిక శాస్త్రం మధ్యాహ్నం 2 గంటల నుంచి 3 గంటల 30 నిమిషాల వరకు, రసాయన శాస్త్రం మధ్యాహ్నం 3 గంటల 45 నిమిషాల నుంచి సాయంత్రం 5 గంటల 15 నిమిషాల వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు రాష్ట్ర సాంకేతిక విద్యా మండలి అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పరీక్ష ఫీజు రూ.400 కాగా, ఫీజు చెల్లింపుకు చివరి తేదీ మే 30గా నిర్ణయించినట్లు తెలిపారు. హాల్ టికెట్లు పరీక్షకు మూడు రోజుల ముందు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొంటూ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

# బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్‌తో బ్లడ్ క్యాన్సర్ ను జయించడం సాధ్యం

## : డా.ఫరాజ్ అహ్మద్

విశాఖపట్నం, మే 14,ప్రభాతవార్త:



బ్లడ్ (రక్త )క్యాన్సర్‌పై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించాల్సిన అవసరం ఉందని యశోద హాస్పిటల్స్ – మలక్ పేట యూనిట్ ప్రముఖ హీమటాలజిస్ట్, బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్ నిపుణులు డా. ఫరాజ్ అహ్మద్ విశాఖపట్నంలో గురు వారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు. సరైన సమయంలో పరీక్షలు చేసి చికిత్స పొందితే చాలా మంది రోగులు పూర్తిగా కోలుకునే అవకాశముందని చెప్పారు. అలాగే బ్లడ్ క్యాన్సర్ లక్షణాలు సాధారణ అనారోగ్యంగా భావించి నిర్లక్ష్యం చేస్తే ప్రమాదం ఉందన్నారు. తరచుగా జ్వరం రావడం, అలసట, బలహీనత, ఇన్ఫెక్షన్లు పునరావృతం కావడం, కారణం లేకుండా బరువు తగ్గడం, శరీరంలో గడ్డలు పెరగడం, రక్తస్రావం లేదా నీలి మచ్చలు రావడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే హీమటాలజిస్ట్‌ను సంప్రదించాలని సూచించారు. బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్‌పై ప్రజల్లో ఉన్న భయాలు అనవసరమని ఆయన పేర్కొన్నారు. ఇది శస్త్రచికిత్స కాదని, రక్త మార్పిడి విధానంలా జరిగే ప్రక్రియ అని తెలిపారు. సరైన రోగి ఎంపిక, తగిన డోనర్, అనుభవజ్ఞులైన వైద్య బృందం ఉంటే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని చెప్పారు. దేశంలోనే కాక ప్రపంచవ్యాప్తంగా వేలాది మంది ఈ చికిత్సతో కోలుకుంటున్నారని వివరించారు. బ్లడ్ క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తించడం ఎంతో కీలకమని, ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రజల్లో బ్లడ్ క్యాన్సర్, బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్‌పై అవగాహన పెరగాలని, అపోహలను నమ్మకుండా నిపుణుల సలహా తీసుకోవాలని తెలిపారు. ఈసందర్భంగా విశాఖపట్నం , విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల ప్రజలకు యశోద హాస్పిటల్స్ సేవలు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో తాను ప్రతీ నెలా రెండో గురువారం అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మార్కెటింగ్ మేనేజర్ వెంకటరమణ రుకనాన మరియు తదితరులు పాల్గొన్నారు..

# గాజువాకలో రోడ్డు ప్రమాదం..!

7వ తరువాయి ..

రహదారి లో శ నివాడ వాకింగ్ ట్రాకింగ్ దగ్గరలో కారు అదుపుతప్పి ఎలక్ట్రికల్ సంబాన్ని గట్టిగా ఢీకొనడంతో, వధువు అక్కడికక్కడే మృతి చెందింది, తల్లి విషమంగా ఉండడంతో కేజీహెచ్ తరలించారు. ఘటన స్థలానికి సౌత్ ట్రాఫిక్ సిఐ ప్రసాద్ చేరుకొని మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, వరుడు నర్సింగ్ రావు ని శాస్త్ర చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. అనంతరం కేసు దువ్వాడ పోలీసులకు అప్పచెప్పారు. దువ్వాడ సిఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు మారికవలస పరిసరాల్లో

# విద్యుత్ నిలిపివేత

## - మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు పనుల కారణంగా ఆరు గంటల పాటు పవర్ కట్

పిఎం పాలెం, మే 14, ప్రభాతవార్త:

విశాఖపట్నం జోన్–3 పరిధిలోని మారికవలస సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల పనులు, విద్యుత్ లైన్లను తాకుతున్న చెట్ల కొమ్మల తొలగింపు కార్యక్రమం చేపట్టనున్న నేపథ్యంలో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ (ఆపరేషన్స్) బి. సింహాచలం నాయుడు వెల్లడించారు. మారికవలస జంక్షన్, జె ఎన్ ఎన్ యూ ఆర్ ఎం కాలనీ, శారదానగర్ కాలనీ, పీపీ2 కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేయనున్నట్లు తెలిపారు. విద్యుత్ అంతరాయాన్ని వినియోగ దారులు గమనించి సహకరించాలని అధికారులు కోరారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు జాయింట్ ఇన్‌స్పెక్షన్




ఆరిలోవ, మే 14, ప్రభాతవార్త:

ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రమాదకర ప్రాంతాలను(బ్లాక్ స్పాట్స్) పలు శాఖల అధికారులు గురువారం సంయుక్తంగా పరిశీలించారు. ఈస్ట్ జోన్ ఎస్ఐ శాంతి రాజు, నేషనల్ హైవే అధికారి కరీం, ఆర్టీవో ఇన్‌స్పెక్టర్ బుచ్చి రాజు, ద్వారకా ట్రాఫిక్ జ× ప్రభాకర్, ట్రాఫిక్ ఎస్ఐ ధర్మేందర్ తదితరులు ఈ బృందంలో ఉన్నారు. హనుమంతవాక, ఆదర్శ్ నగర్,జూ పార్క్, ఎండాడ, క్యూ1 హాస్పిటల్ తదితర జంక్షన్లో ను సందర్శించారు. తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు గల కారణాలను విశ్లేషించడం. ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన మార్పులు,రహదారి భద్రతా ప్రమాణాల మెరుగుదల వాహనదారులలో అవగాహన పెంపుపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో విక్టిమ్ సెల్ ఎస్సై రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మహానాడు ఏర్పాట్లు అద్భుతంగా ఉండాలి

7వ తరువాయి ..

దేశ, విదేశాల నుండి వేలాదిగా తరలివచ్చే పార్టీ శ్రేణులకు ఎక్కడా చిన్నపాటి అసౌకర్యం కూడా కలగకుండా ఏర్పాట్లు ఉండాలని స్పష్టం చేశారు. పార్కింగ్, తాగునీరు, పారిశుధ్యం వంటి అంశాల్లో నిర్వాహక కమిటీలు నిరంతరం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ చరిత్రలో ఈ మహానాడు ఒక మైలురాయిలా నిలిచిపోయేలా ప్రతి ఒక్క కార్యకర్త బాధ్యతగా పనిచేసి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు,జిల్లా నేతలు వివిధ కమిటీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జాతీయ వేదికపై విశాఖ చిన్నారి భూవిక త్రివిజయం

7వ తరువాయి ..

కేరళలోని కోజికోడ్ (కాలికట్) వేదికగా అత్యంత వైభవంగా జరిగిన "సూపర్ గ్లోబ్ జూనియర్ మోడల్ ఇంటర్నేషనల్ 2026 (సీజన్ 5)" పోటీల్లో భూవిక తన అద్భుత ప్రతిభతో అదరగొట్టింది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన చిన్నారులతో పోటీపడి, తనదైన శైలిలో రాణించి మూడు ప్రతిష్టాత్మక టైటిళ్లను సొంతం చేసుకుంది. కోజికోడ్‌లోని ఆస్పిన్ కోర్ట్‌యార్డ్స్‌లో జరిగిన ఈ పోటీల్లో భూవిక ప్రదర్శించిన హావభావాలు, ర్యాంప్ వాక్ టాలెంట్ రౌండ్లు న్యాయ నిర్ణేతలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ పోటీల్లో ఆమెకు 'ప్రిన్సెస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్', 'ఎక్స్‌ట్రీమ్ టాలెంట్ టాడ్' 'గ్రాండ్ ఫేస్ యూనివర్స్ – ఇండియా' టైటిళ్లను నిర్వాహకులు అందజేశారు. చిన్న వయస్సులోనే జాతీయ స్థాయి వేదికపై తెలుగు రాష్ట్రం గర్వపడేలా రాణించిన భూవికను పలువురు ప్రముఖులు అభినందించారు. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి దేశానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. తమ చిన్నారి సాధించిన ఈ ఘనత పట్ల భూవిక తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## జనగణన ఎఫెక్ట్..!

# 'గ్రేటర్'లో స్తంభించిన ప్రజా సేవలు

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

జనగణన విధుల కోసం వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగులను భారీ స్థాయిలో వినియోగించడంతో ప్రభుత్వ కార్యాలయాల్లో సాధారణ పరిపాలన అస్తవ్యస్తంగా మారింది. ముఖ్యంగా ప్రజలతో నేరుగా ముడిపడి ఉన్న గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్(జీవీఎంసీ)లో పరిస్థితి మరింత దారుణంగా మారిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సచివాలయ ఉద్యోగులతో పాటు జీవీఎంసీలోని పలు విభాగాలకు చెందిన సిబ్బంది జనగణన విధుల్లో ఉండటంతో కార్యాలయాల్లో ఖాళీ కుర్చీలే దర్శనమిస్తున్నాయి. దీంతో సాధారణ ప్రజలకు సంబంధించిన పనులు పూర్తిగా నిలిచిపోయే పరిస్థితి నెలకొంది. జనన, మరణ ధృవపత్రాలు, పన్నుల సమస్యలు, బిల్డింగ్ అనుమతులు, డ్రైనేజీ, తాగునీటి ఫిర్యాదులు, పబ్లిక్ హెల్త్ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాలకు వస్తున్న ప్రజలు గంటల తరబడి ఎదురు చూసినా సంబంధిత అధికారులు అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**"ఉద్యోగులు జనగణన విధుల్లో ఉన్నారు.. తర్వాత రండి"..**

చాలా విభాగాల్లో ఇదే సమాధానం వినిపిస్తోందని ప్రజలు వాపోతున్నారు. చిన్న పనుల కోసం కూడా పలుమార్లు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యల పరిష్కారం కోసం వచ్చినా.. సంబంధిత సిబ్బంది లేకపోవడంతో ఎవరిని సంప్రదించాలో తెలియని పరిస్థితి నెలకొంది.

**ప్రజా సేవలపై ప్రభావం ఎందుకు..?**

జనగణన వంటి కీలక కార్యక్రమాలు నిర్వహించడం అవసరమే అయినప్పటికీ, ప్రజలకు అందాల్సిన అత్యవసర సేవలు నిలిచిపోకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో అధికారులు విఫలమయ్యారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ప్రజలతో నేరుగా సంబంధం ఉన్న విభాగాల్లో కనీస సిబ్బందిని అందుబాటులో ఉంచకపోవడంతో జీవీఎంసీ సేవలు పూర్తిగా దెబ్బతింటున్నాయని నగరవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జనగణన విధుల్లో ఉన్న సిబ్బందికి ప్రత్యామ్నాయంగా తాత్కాలిక ఏర్పాట్లు చేయాలని, ప్రజా సేవలు నిలిచిపోకుండా చర్యలు తీసుకోవాలని నగరవాసులు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే రాబోయే రోజుల్లో జీవీఎంసీ కార్యాలయాలపై ప్రజా అసంతృప్తి మరింత పెరిగే అవకాశం ఉందని అంటున్నారు.

# బి.ఫార్మశీలో కృత్రిమ మేధ, మిషిన్ లెర్నింగ్



## గీతం ఫార్మశీ కోర్సులకు ఎన్‌బిఎ గుర్తింపు

విశాఖపట్నం, మే 14, ప్రభాతవార్త:

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఫార్మశీ ద్వారా నిర్వహిస్తున్న బిఫార్మశీ, ఎమ్.ఫార్మశీ కోర్సులకు ప్రతిష్ఠాత్మక నేషనల్ బోర్డు ఆఫ్ అక్రిడిటేషన్ (ఎన్‌బిఎ) గుర్తింపు లభించిందని, ఫార్మశీ విద్యను కాలానుగుణంగా మార్పు చేయడంలో భాగంగా 2026–27 విద్యాసంవత్సరం నుంచి ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్(కృత్రిమమేధ), మెషిన్ లెర్నింగ్, ఫార్మ స్యూటికల్ ఆటోమేషన్, పైథాన్ వంటి అంశాలను బిఫార్మశీ కోర్సులో భాగంగా చేస్తున్నామని స్కూల్ ఆఫ్ ఫార్మశీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్.శ్రీనివాస్ తెలిపారు. గురువారం తేది: 14-05-2026న నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన ఫార్మశీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పిసిఐ) గుర్తింపుతో నిర్వహిస్తున్న బిఫార్మశీ, ఎమ్‌ఫార్మశీ కోర్సులను పిసిఐ సూచనలతో నూతన అంశాలతో సరికొత్తగా బోధించనున్నామని, దీనికోసం ఫార్మశీ విభాగంలో ఆత్యాధునిక కంపూటర్ ప్రయోగశాలలను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. దేశంలో 5000కు పైగా ఫార్మశీ కళాశాలలు ఉండగా వాటిలో గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీ బోధన, పరిశోధనా ప్రమాణాలను గుర్తిస్తూ 33వ ర్యాంకును కేంద్ర విద్యాశాఖ ఎన్.ఐ.ఆర్.ఎఫ్ లో ప్రకటించిందని తెలిపారు. అలాగే ప్రపంచ స్థాయిలో 1001వ ర్యాంకు లభించిందన్నారు. గీతం ఫార్మశీ విద్యార్థులను ఎంపిక చేసుకోవడానికి దేశంలోని 35 ఔషధ పరిశ్రమలు ప్రాంగణ నియామకాలు నిర్వహించాయన్నారు. కేంద్ర పరిశోధనా సంస్థల సహకారంతో గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీలో పరిశోధనలు జరుగుతున్నాయని తెలిపారు. పిసిఐ గుర్తింపుతో బిఫార్మశీ కోర్సుతో పాటు గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీలో ఎమ్.ఫార్మశీలో ఫార్మాస్యుటిక్స్, ఫార్మ స్యూటికల్ ఎనాలసిస్, ఫార్మకాలజీ, ఫార్మ స్యూటికల్ కెమిస్ట్రీ, ఫార్మ స్యూటికల్ క్వాలిటీ ఎస్యూరెన్స్ విభాగాలలో ప్రస్తుతం ప్రవేశాలు నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ తెలిపారు. ఇంటర్‌లో బైపిసి, ఎమ్‌పిసి లో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు గీతం ప్రవేశ పరీక్ష (గాట్–2026) ద్వారా బిఫార్మశీలో ప్రవేశాలు పొందవచ్చునని, ఎంసెట్ ర్యాంక్ ఆధారంగా కూడా ప్రవేశాలు ఉంటాయన్నారు. ప్రతిభ చూపే వారికి స్కాలర్‌షిప్‌లను అందిస్తామన్నారు. బిఫార్మశీ పూర్తిచేసిన వారికి ఎమ్.ఫార్మశీలో ప్రవేశాలు కల్పిస్తామన్నారు. గీతం ఫార్మశీ కోర్సులలో ప్రవేశం పొందగోరేవారు వివరాల కోసం గీతం వెబ్‌సైట్ ష్చ్మ్.స్త్రష్ఖ్న్.వ్చ్మ్బ ద్వారా ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విలేకర్ల సమావేశంలో ప్రొఫెసర్ అన్నపూర్ణ, అడ్మిషన్ల విభాగం అధిపతి అనీష్‌కుమార్, ఎల్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ దారుణ హత్య..

విశాఖపట్నం, మే 14, ప్రభాతవార్త:

భర్త ఇంట్లో లేని సమయంలో దుండగులు ఫ్లాట్ లో చొరబడి ఓ మహిళను హత్య చేసి , కారం జల్లి బంగారం దోచుకున్నారు. వివరాల్లోకి వెళ్తే అక్కయ్యపాలెం శ్రీనువాసు నగర్ లో పిల్లా పార్వతి, చంద్రశేఖర రావు పిఆర్క్ నాగ్ ఆనంద్ హైట్స్ అపార్ట్మెంట్‌లో ఫ్లాట్ నెంబర్103 లో నివాసం ఉంటున్నారు . వారికి ఇద్దరు అమ్మాయిలు వారు హైదరాబాదులో ఉంటున్నారు. చంద్రశేఖర రావు డిఆర్ఎం కార్యాలయం వద్ద పాన్ షాప్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అయితే గురువారం ఉదయం భార్యాభర్తలిద్దరూ ఆసుపత్రికి వెళ్లి మధ్యాహ్నం ఇంటికి తిరిగి వచ్చారు. భోజనం అనంతరం చంద్రశేఖర రావు మూడున్నర గంటల ప్రాంతంలో షాప్ కి వెళ్ళిపోయాడు. తిరిగి సాయంత్రం 7:30 గంటలకు ఇంటికి వచ్చి చూసేసరికి తలుపు తీసి ఉండడంతో లోనికి వెళ్ళాడు భార్యను పిలిచినా పలకపోవడంతో లోపల ఉన్నారేమో అని భావించి తాను కాలుకుత్యాలు తీర్చుకోడానికి వెళ్లి. తిరిగి బయటికి బయటికి వచ్చాడు. భార్యను పిలిచిన పలకకపోవడంతో పడక గదిలో చూడగా ఆమె జీవిగా పడి ఉండడం గమనించి ఎంత పిలిచినా పలకకపోవడంతో పక్కింటి వారికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పిల్లా పార్వతి (53) సంవత్సరాలుగా గుర్తించారు. గురువారం సాయంత్రం అపార్ట్మెంట్‌లోని 103 ఫ్లాట్‌లోకి చొరబడిన దుండగులు పార్వతిపై దాడి చేసి హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అనంతరం ఆమె ఒంటిపై ఉన్న బంగారు నగలను అపహరించి అపార్ట్మెంట్ నుంచి పారిపోయారు నట్లు సీసీ కెమెరాల లో తెలుస్తోంది.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్లూస్ టీమ్ సహాయంతో ఆధారాలు సేకరించారు. హత్యకు గల కారణాలు, దుండగులు ఎవరు అన్న దానిపై దర్యాప్తు చేపట్టారు. అపార్ట్మెంట్ పరిసరాల్లో ఉన్న సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. ఈఘటనతో అక్కయ్యపాలెం ప్రాంతంలో భయాందోళనలు నెలకొన్నాయి. ఒంటరిగా ఉన్న మహిళను టార్గెట్ చేసి హత్య చేయడం స్థానికులను కలవరపెడుతోంది. దర్యాప్తు చేసి నిందితులను పట్టుకుంటాం ఈస్ట్ ఏసీపీ లక్ష్మణ్ మూర్తి అక్కయ్యపాలెం హత్య ఘటనపై ఈస్ట్ సబ్ డివిజన్ ఏసీపీ లక్ష్మణ్ మూర్తి హత్య పై వివరాలు వెల్లడించారు. మహిళ హత్య కేసును పోలీసులు అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. సంఘటనా స్థలంలో క్లూస్ టీమ్ ద్వారా ఆధారాలు సేకరించామని, అపార్ట్మెంట్ పరిసరాల్లోని సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలిస్తున్నామని చెప్పారు. మృతురాలి ఇంట్లోకి ప్రవేశించిన ఆగంతకులు హత్య అనంతరం బంగారు ఆభరణాలు అపహరించి పరారైనట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు తెలిపారు. అనుమానితుల కదలికలపై ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయని, త్వరలోనే నిందితులను గుర్తించి అరెస్ట్ చేస్తామని ఏసీపీ లక్ష్మణ్ మూర్తి తెలిపారు.

# నకిలీ కోర్టు బంట్రోత్ దొంగ

## - నగలు కొంటామని బంగారు దుకాణంలో డ్రామా - గంటలోనే దొంగ బంట్రోత్ ను పట్టుకున్న పోలీసులు

విశాఖపట్నం, మే 14, ప్రభాతవార్త:

కోర్టు బంట్రోత్ అని చెప్పి నగల దుకాణం లోకి వెళ్లి నగలు కొంటానని నమ్మించి పట్టుకొని ఓ మహిళ కారులో పరార్ అయింది. దీంతో ఒక్కసారిగా అమ్ముతున్న దుకాణ యజమాని తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు రంగంలో దిగి సీసీ కెమెరా ద్వారా విచారణ చేసి గంట వ్యవధి లోనే నిందితుల ఫోన్ ట్రాక్ చేసి వారిని పట్టుకొని సొమ్ము రికవరీ చేసి రిమాండ్కు తరలించారు. వివరాల్లోకి వెళ్తే విశాఖ కురుపాం మార్కెట్లో ఈ ఘటన చోటు చేసుకుంది. కురుపాం మార్కెట్ లో గల కౌసల్య బంగారు నగల దుకాణంకు ఒమ్మి గంగమ్మ నగలు కొనుగోలుకై వచ్చింది. ఇదివరకు ఆ షాప్ వారితో ఆమెకు పరిచయం ఉండటంతో ఆమెతో దుకాణ సిబ్బంది చనువుగా మాట్లాడటం ప్రారంభించారు. తన ఇంట్లో ఒక ఫంక్షన్ జరుగుతుందని, ఇందు కోసం కొన్ని నగలు కావాలని ఆమె చెప్పింది. ఆమెకు నచ్చిన నగలను ఆమె ముందు ఉంచారు షాపులో పనిచేస్తున్న వారు. గంగమ్మ కొన్ని నగలను సెలెక్ట్ చేసి బయట ఉన్న ఒక కారును షాపు వారికి చూపించింది. కారులో హ్యాండీక్యాప్డ్ ఉన్నారని అతనికి ఈ నగలను చూపించిన తర్వాత అతను సెలెక్ట్ చేసిన వాటిని తాను కొనుగోలు చేస్తానని ఆ షాపు వారికి నమ్మించింది. ఇదివరకే ఆమెతో పరిచయం ఉండటంతో వాళ్లు సరే అన్నారు. ఆమె ఆ నగలతో పాటు కారులో కూర్చోగానే ఆకారు వెంటనే అక్కడి నుంచి వేగంగా వెళ్లిపోయింది. దీంతో దుకాణం వారికి అసలు విషయం అర్థమై ఆమె తమకు మోసం చేసి 423 గ్రాముల బంగారు నగలతో పరార్ అయిందని గ్రహించారు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు.రంగంలో దిగిన పోలీసులు జరిగిన సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ఆ తర్వాత లోతుగా విచారణ చేపట్టారు. ఆమె ఫోను ను ట్రాక్ చేయడంతో, వారు ఎక్కడ ఉన్నది పోలీసులు తెలుసుకున్నారు. వెంటనే అక్కడికి వెళ్లి పోలీసులు వారిద్దరిని అరెస్టు చేశారు. రిమాండ్ కు తరలించారు. చోరీ చేసిన 423 గ్రాములు బంగారాన్ని వారి నుంచి రికవరీ చేశారు. నగరంలో సీతమ్మ పేటకు చెందిన వ్యక్తులే నిందితులుగా పోలీసులు గుర్తించారు. అందులో ఏ-1 ఒమ్మి గంగమ్మ, ఏ-2 దేవర రామకృష్ణలుగా నిర్ధారించారు

## నాయకులకు కార్యకర్తలకు బీజేపీ రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ దిశానిర్దేశం..

భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జిల్లా పదాధికారుల సమావేశం జరిగింది. బీజేపీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు ఎం ఎం ఎన్ పరశు రామ రాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్, ఎం ఎల్ఎ పి విష్ణుకుమార్ రాజు, బీజేపీ రాష్ట్ర సంఘటన మంత్రి ఎన్ మధుకర్ జి ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర సంఘటన మంత్రి ఎన్ మధుకర్ జి మాట్లాడుతూ ఈనెలాఖరులో జరుగనున్న ప్రశిక్షణ కార్యక్రమానికి సంబంధించి దిశానిర్దేశం చేసారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ మాట్లాడుతూ పోలింగ్ బూత్ స్థాయిలో కమిటీల నిర్మాణం జరిగి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. అనంతరం ఇటీవల ఐదు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో బాగంగా పశ్చిమ బెంగాల్ లో 70నియోజకవర్గాల్లో భారతీయ జనతా పార్టీ కార్యనిర్వహక బాధ్యతలతో బూత్ స్థాయిని బలోపేతం చేస్తూ బెంగాల్ లో బీజేపీ గెలుపుకు విశేష కృషి చేసిన బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు సంఘటన మంత్రి ఎన్ మధుకర్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఉమ్మిడి సుజాత రాజ్, బీజేపీ రాష్ట్ర కోశాధికారి ఎం నాగేంద్ర, బీజేపీ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ ఎ కేశవకాంత్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. కె సుహాసిని ఆనంద్ మరియు జిల్లా పదాధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొంగ సింగులో మరిడిమాంబ పండగ జాతర



గొలుగొండ మే 14, ప్రభాతవార్త

మండలంలో కొంగ సింగి గ్రామంలో మరిడిమాంబ అమ్మవారి పండగ జాతర మహోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నారు. మూడు రోజులుగా జరుగుతున్న పండగ మహోత్సవం గురువారం అమ్మవారికి గ్రామస్తులు మొక్కులు సమర్పించారు. ఉదయం నుండే ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామస్తులు తమ మొక్కులను అందించి అమ్మవారిని దర్శించుకున్నారు. భారీ విద్యుత్ అలంకరణతో పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పండగ జాతర మహోత్సవం తలపించింది.

## అడివివరం నర్సరీని సందర్శించిన మొల్లి పెంటిరాజు

గాజువాక,మే 14,ప్రభాతవార్త



విశాఖ జిల్లా అడివివరం వద్ద ఉన్న ప్రభుత్వ నర్సరీని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటీ ఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ మొల్లి పెంటి రాజు గురువారం సందర్శించారు. కార్పొరేషన్ ఆధ్వర్యం లో 40 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ నర్సరీలో పెరు గుతున్న అలంకరణ, పుష్పాల మొక్కలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, మొక్కల సంరక్షణలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రతిరోజూ నీరు అందించడం తో పాటు అవసరమైన ఎరువులు, క్రిమిసంహారకాలు వాడాలని సూచించారు. ఇక్కడ గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కానున్న నేపథ్యంలో, కలెక్టర్ అభిషేక్ కిషోర్ ఆదేశాల మేరకు ఈ నర్సరీని త్వరలోనే వేరే ప్రాంతానికి తరలించనున్నట్లు పెంటిరాజు పేర్కొన్నారు. ఈ పర్యటనలో ప్రాజెక్ట్ అధికారి శివ సిబ్బంది పాల్గొన్నారు.

## సీతానగరంలో క్రికెట్ పోటీల పోస్టర్ ఆవిష్కరణ

గాజువాక,మే 14,ప్రభాతవార్త



75వ వార్డు సీతా నగరంలో వెలసిన శ్రీ కొత్తమ్మ తల్లి అమ్మవారి మహోత్స వాలను పుం స్కరించుకుని నిర్వ హించనున్న 'క్రికెట్ ప్రీమియర్ లీగ్' వాల్ పోస్టర్‌ను గురువారం స్థానిక నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. అమ్మవారి ఉత్సవాల సందర్భంగా యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందు కు ఈ ప్రత్యేక టోర్నమెంట్‌ను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 15వ తేదీ నుండి 17వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఈ పోటీలు అత్యంత ఉత్సాహంగా సాగనున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భక్తిభావంతో జరుపుకునే అమ్మవారి ఉత్సవాల్లో క్రీడలు కూడా భాగం కావడం సంతోషకరమని, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ మొల్లి పేంటిరాజు, వార్డు ప్రముఖులు, ఉత్సవ కమిటీ సభ్యులు,స్థానిక యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి జగన్‌ను కలిసిన చింతలపూడి వెంకటరామయ్య

గాజువాక,మే 14,ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గాజువాక ప్రథమ శాసనసభ్యులు చింతలపూడి వెంకటరామయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం తాడేపల్లిలోని జగన్ నివాసానికి వెళ్లిన ఆయన, మాజీ ముఖ్యమంత్రితో కొద్దిసేపు ప్రత్యేకంగా సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, గాజువాక నియోజకవర్గంలోని తాజా పరిణామాలపై చర్చిం చినట్లు సమాచారం. సీనియర్ నేతగా వెంకటరామయ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న జగన్, పార్టీ శ్రేణులకు అండగా ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని సూచించారు. నియోజకవర్గ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా పలు సూచనలు చేశారు. సుమారు అరగంట పాటు జరిగిన ఈ భేటీ రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది.

## లక్ష్మీపురంలో ఘనంగా శ్రీ దుర్గాలమ్మ పండుగ



గాజువాక,మే 14,ప్రభాతవార్త

జీవీఎంసీ 87వ వార్డు లక్ష్మీపురం కాలనీలో శ్రీ శ్రీ శ్రీ దుర్గాలమ్మ గ్రామ దేవత పండుగ గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది. ఏటా నిర్వ హించే ఈ ఉత్సవాల్లో భాగంగా కాలనీ వాసులంతా తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ దేవత కృపతో కాలనీ సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు 87వ వార్డు వైఎస్సార్సీపీ అధ్యక్షులు బొడ్డ గోవింద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం వారు మాట్లాడుతూ ఇటువంటి పండుగలు గ్రామాల్లో ఐక్యతను, భక్తిని పెంపొందిస్తాయని, ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు జాజుల రాజారావు, జె.విజయకుమార్ పాల్గొన్నారు.

## 16న గంగవరం పరిధిలో విద్యుత్ కోత

గాజువాక,మే 14,ప్రభాతవార్త

గంగవరం సెక్షన్ పరిధిలో విద్యుత్ లైన్ల వార్షిక నిర్వహణ పనులు, చెట్ల కొమ్మల తొలగింపు కార్యక్రమం కారణంగా ఈ నెల 16వ తేదీ (శనివారం) విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుంది. ఈ మేరకు ఏపీఈపీడీసీఎల్ జోన్-2 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.కె. నాయుడు ఒక ప్రకటన విడుదల చేశారు. శనివారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు. మదీనాబాగ్ సబ్ స్టేషన్ పరిధిలోని ఇస్లాంపేట, నమ్మిదొడ్డి, చాపలపాలెం, వేలంపేట, మిస్కిన్ దొడ్డి, ఎర్రయ్య దొడ్డి, దేవడ కాలనీ, దాసరిపేట, మురబాయి, నక్కవానిపాలెం ప్రాంతాల్లో సరఫరా ఉండదు. అలాగే పెదగంట్యాడ సబ్ స్టేషన్ పరిధిలోని కె.ఎల్.రావునగర్, వికాస్ నగర్, వుడా కాలనీ అపార్ట్‌మెంట్స్, బీసీ రోడ్, సూర్యచంద్ర ఎన్‌క్లేవ్, దయాల్ నగర్, సంజీవ్ కాలనీ, భవానీ నగర్, గిరిజా కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేస్తారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని అధికారులు కోరారు.

## ఉపాధి కూలీలకు అండగా సాయికృష్ణ

### శ్రీ ధర్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టాటా గ్లూకోజ్ పంపిణీ



విశాఖపట్నం, ప్రభాతవార్త

ఎండ తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటున్న కూలీలు ఎండదెబ్బకు, డీహైడ్రేషన్‌కు గురికాకుండా ఉండేందుకు శ్రీ ధర్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. యలమంచిలి నియోజకవర్గంలోని మునగపాక మండలం, మునగపాక గ్రామ పరిధిలోని ములబంధ, పెద్దపాడు వెళ్లే రహదారి వద్ద పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు టీడీపీ యువ నాయకులు, శ్రీ ధర్మ ఫౌండేషన్ చైర్మన్ కర్రి సాయికృష్ణ ఫౌండేషన్ సభ్యులతో కలిసి టాటా గ్లూకోజ్ బాటిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీ ధర్మ ఫౌండేషన్ చైర్మన్ కర్రి సాయికృష్ణ మాట్లాడుతూ, దాదాపు 500కు పైగా టాటా గ్లూకోజ్ బాటిళ్లను కూలీలకు అందజేసినట్లు తెలిపారు. ఒక్కరోజు సేవ చేసి ఆగిపోకుండా, రాబోయే నెల రోజుల పాటు ప్రతి రోజు మునగపాక గ్రామంలోని ఉపాధి హామీ కార్మికులకు గ్లూకోజ్ పంపిణీ చేపడతామని వెల్లడించారు. ఎండ తీవ్రతలో కూలీలు డీహైడ్రేషన్‌కు గురికాకుండా వారికి అవసరమైన సహాయం అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు. సాయికృష్ణ చేసిన ఈ ప్రకటనపై ఉపాధి హామీ కూలీలు హర్షం వ్యక్తం చేశారు. తమ ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిరంతర సహాయం అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజా సేవ లక్ష్యంగా శ్రీ ధర్మ ఫౌండేషన్‌ను స్థాపించామని, గతంలో కూడా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మునగపాకలోని పలు మూల సంఘాలకు స్వంత నిధులతో విద్యుత్ వీధి దీపాలను ఏర్పాటు చేయడంతో పాటు, చెర్లోపాలెం గ్రామమంతా స్వంత నిధులతో వీధి దీపాలను అమర్చినట్లు సాయికృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ ధర్మ ఫౌండేషన్ సభ్యులు, రైతులు, యువకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## హైపోథైరాయిడిజం అనేది రక్తపోటు పెరగడానికి కారణం

### వైద్యులు డా.కిన్నెర పుత్రేవు, డా.కిరణ్ కుమార్ గొల్ల

ఆరిలోవ, మే 14, ప్రభాతవార్త

థైరాయిడ్ అనేది చిన్నదిగా ఉండవచ్చు, కానీ మీ శరీరం ప్రతిరోజూ ఎలా అనిపిస్తుంది, ఎలా పనిచేస్తుంది అనే విషయంలో ఇది చాలా పెద్ద పాత్ర పోషిస్తుంది. మీ మెడ ముందు భాగంలో ఉండే ఈ చిన్న గ్రంధి మీ జీవక్రియ, హృదయ స్పందన రేటు, రక్త ప్రవాహాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. అంటే మీ శరీరం ఎంత వేగంగా లేదా ఎంత నెమ్మదిగా నడవాలో ఇది నిర్ణయిస్తుంది. ఈ విషయంపై అబాట్ ఇండియా మెడికల్ అఫైర్స్ హెడ్ డాక్టర్ కిన్నెర పుత్రేవు మాట్లాడుతూ.. హైపోథైరాయిడిజం అనేది రక్తపోటు పెరగడానికి ఒక కారణం, దీనికి చికిత్స అందుబాటులో ఉంది. కాబట్టి దీనిని విస్మరించకూడదు. అధిక రక్తపోటుతో పాటు వివరించలేని విధంగా బరువు పెరగడం, నిరంతరం అలసటగా అనిపించడం, చర్మం పొడిబారడం, జుట్టు పల్చబడటం, మలబద్ధకం లేదా అసాధారణంగా చలిగా అనిపించడం వంటి లక్షణాలు ఉన్నవారు థైరాయిడ్ పరీక్షల గురించి వైద్యుడిని సంప్రదించాలని తెలిపారు. వైజాగ్ సెంటర్ ఫర్ ఎండోక్రినాలజీ, డయాబెటిస్, ఒబేసిటీ అండ్ థైరాయిడ్ ఎండోక్రినాలజిస్ట్ డాక్టర్ కిరణ్ కుమార్ గొల్ల మాట్లాడుతూ.. "హైపోథైరాయిడిజం హృదయ సంబంధ వ్యవస్థపై అనేక విధాలుగా ప్రభావం చూపుతుందని, ఇది గుండె వేగాన్ని తగ్గించడం నుండి రక్తపోటును పెంచడం వరకు దారితీస్తుందని, హైపోథైరాయిడిజంకు చికిత్స అందించడం వల్ల థైరాయిడ్ హార్మోన్ సమతుల్యత పునరుద్ధరించబడటమే కాకుండా, రక్తపోటు సాధారణ స్థితికి రావడానికి, మొత్తం గుండె ఆరోగ్యం మెరుగుపడటానికి సహాయపడుతుంది" అని తెలిపారు.

## సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులుగా దామోదరరావు



పద్మనాభం, మే 14, ప్రభాతవార్త

మండలంలో రెడ్డిపల్లి గ్రామానికి స్వతంత్ర సమరయోధులు కశిరెడ్డి పాపయ్య కుమారుడు పద్మనాభం మండల మాజీ జెడ్పీటీసీ కె.దామోదరరావు సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులుగా నియమితులైనట్లు దేవదాయ శాఖ ఉత్తర్వులు జారీచేసింది. దీంతో భక్తుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతారని ఆయన అన్నారు.అయితే ట్రస్ట్ బోర్డు సభ్యులుగా నియమించిన సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకి ఆయన అభినందనలు తెలిపారు.

## సిబిఎస్ఈ 12 తరగతి బోర్డ్ పరీక్షలలో శ్రీ ప్రకాష్ విద్యార్థుల ప్రతిభ

విశాఖపట్నం, మే 14 ప్రభాతవార్త

శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ పాఠశాలలోని 12వ తరగతి విద్యార్థులు, 2025-26 సీబీఎస్ఈ బోర్డు పరీక్షలలో అద్భుతమైన ఫలితాలు సాధించి పాఠశాలకు మరోసారి కీర్తిని తెచ్చారు. పరీక్షలకు హాజరైన 46 మంది విద్యార్థులలో, 3 మంది 90 శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించి తమదైన ముద్ర వేశారు. ముస్కాన్ కెడియా 91.4 శాతం (కామర్స్ స్ట్రీమ్) యు.జస్వంత్ రెడ్డి-90.6 శాతం (సైన్స్ స్ట్రీమ్) వి.సాయుజ్య-90.2 శాతం (కామర్స్ స్ట్రీమ్) పాఠశాల డైరెక్టర్ చిట్టూరి వాసు ప్రకాష్, విద్యార్థుల విజయం పట్ల తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, విజేతలందరినీ, వారి అంకితభావానికి సహకారానికి ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను అభినందించారు.

## సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా నడుస్తుంది

### తెదేపా నాయకురాలు అక్కరమాని విజయనిర్మల



ఆరిలోవ, మే 14, ప్రభాతవార్త

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు దూసుకు వెళుతుందని తెదేపా నాయకురాలు అక్కరమాని విజయనిర్మల అన్నారు. ఈ మేరకు గురువారం హనుమంతవాక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలో ఎవరికి ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తేవాలని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారని, బీసీ, ఎస్టీ, ఎస్సీ మహిళలకు కూడా ఆర్థిక వనరులు చేకూరుస్తూ సహాయ సంఘాల ద్వారా మహిళలకు కుటుంబంలో గౌరవం వచ్చేలా తెలుగుదేశం ప్రభుత్వం సహాయపడుతుందని, ఒక విజన్ ఉన్న లీడర్ చంద్రబాబు నాయుడు అని తెలిపారు. ఉమ్మడి రాజధాని ఉండేటప్పుడు హైదరాబాద్‌ను ఏ విధంగా అభివృద్ధి చేసారో అందరికీ తెలుసని, ముఖ్యంగా మన విశాఖను అంతర్జాతీయ స్థాయిలో నెంబర్ వన్ స్థానంలో ఉంచేందుకు ఐటీ హబ్, గూగుల్, భోగాపురం ఎయిర్పోర్ట్, రైల్వే జోన్ తీసుకురావడమే ఇందుకు ఉదాహరణ అని తెలిపారు. ప్రజలకు ఇచ్చే వాగ్దానాలు నిలబెడుతూ, గత ప్రభుత్వంలో ఉన్న అప్పులను తీరుస్తూ... ఓవైపు రాష్ట్రం అభివృద్ధి చేసే దిశగా ముందుకు వెళుతూ ఎన్నికల ముందు యువతకి ఏవైతే వాగ్దానాలు చేశారో అవన్నీ నెరవేరుస్తూ ఉద్యోగాల ఉపాధి కల్పించే విధంగా చంద్రబాబు ముందుకు వెళ్తున్నారని తెలిపారు.

## రాజవరంలో గ్రామ కంఠం భూమిని దళితులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలి

పాయకరావుపేట, మే 14, ప్రభాతవార్త



మండలంలోని రాజవరం గ్రామంలోని సర్వే నెంబరు 82 లో ఉన్న 2.0 ఎకరాల గ్రామ కంఠం భూమిని పేద దళితులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని మండలంలోని రాజవరం పంచాయతీ, గజపతినగరం గ్రామానికి చెందిన దళితులు కోరారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ... గజపతినగరం గ్రామంలో నిరుపేదలమైన తామంతా ఇండ్ల స్థలాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. ఇదే సమయంలో రాజవరం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఈ గ్రామ కంఠం భూమిలో అక్రమంగా ఇంటి నిర్మాణం ప్రారంభించాడని తెలిపారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఫిర్యాదులు చేశామన్నారు. దీంతో కక్ష గట్టిన అతడు పేద దళితులమైన తమపై పాయకరావుపేట పోలీస్ స్టేషన్లో అక్రమంగా కేసులు పెట్టాడని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి తమకు ఈ గ్రామ కంఠం భూమిలో ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాకాడ కృష్ణ, ఏడిద సింహాచలం, ఏడిద కృష్ణ, రాయి రమణ, రాయి చిన్న, ఏడిద కాదు, ఏడిద సత్తిబాబు, కాకాడ గంగరాజు, రాయి తాతారావు, చెవ్వేటి అప్పారావు, కాకాడ అప్పలరాజు, ఏడిద శివమణి, ఏడిద సింహాచలం, కాపారపు అప్పలనర్స, ఏడిద లక్ష్మి, ఏడిద నాగమణి, ఏడిద రాము, రాయి కుమారి, కాకాడ కాసులమ్మ, కాకాడ సత్యవతి, కాకాడ తులసి, కాకాడ దొరబాబు, ఏడిద కుమారి, కాకాడ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీ మృతి



(నక్కపల్లి ,ప్రభాతవార్త)

మండలంలోని పెద్ద తీనార్ల గ్రామానికి చెందిన ఓసుపల్లి సత్తయ్యమ్మ గురువారం ఉదయం మృతి చెందింది. ఉపాధి పని కోసం గురువారం ఉదయం వెళ్ళగా గుండెలో నొప్పి రావడంతో గమనించిన సాటి కూలీలు స్థానిక ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందు మృతి చెందింది. మృతి చెందిన విషయాన్ని కుటుంబ సభ్యులు ఎంపీడీవో తోపాటు ఏపీఓ కి తెలియజేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

నక్కపల్లి, ప్రభాతవార్త



రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బాధితులకు రాజయ్యపేట తెలుగుదేశం పార్టీ నాయకులు పంపిణీ చేశారు. పాయకరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, నక్కపల్లి మండల టీడీపీ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావుల నాయకత్వంలో నక్కపల్లి మండలం రాజయ్యపేట గ్రామానికి చెందిన బాధితులకు చెక్కులను అందజేశారు. దూడ అమ్మాజీకి రాజయ్యపేట తెలుగుదేశం పార్టీ నాయకులు చేతుల మీదుగా బాధితులకు చెక్కులను అందజేశారు. లబ్ధిదారులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పిక్కి సత్తియ్య, టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, సొసైటీ అధ్యక్షులు పిక్కి కోదండరావు, పూజారి పిక్కి దేముడు, చోడిపల్లి అప్పలరాజు, కారే పెంటయ్య, సూదుల రాంబాబు, సూదుల లోవరాజు, పిక్కి కాశి, తాతాజీ, అమ్మెరియ్య, తాతీలు, మసేను, కాశి, నూకమ్మ, దేముడు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## మూలజంప గ్రామంలో వన్ విలేజ్ ఫోర్ విజిట్స్ గ్రామసభ నిర్వహణ




యలమంచిలి, మే 14 ప్రభాతవార్త

రాంబిల్లి మండలం మూలజంప గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన్ విలేజ్ ఫోర్ విజిట్స్ కార్యక్రమంలో భాగంగా రెండవ వారపు గ్రామసభను ఎస్ డి సి కే. మనోరమ, స్థానిక తహసిల్దార్ పి. సత్యనారాయణ, ఎంపీడీవో ఎన్. జయ మాధవి, ఇరిగేషన్ ఏఈ కారే శివాజీ ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యూనిట్ ఇంచార్జ్ అందుకూరి ప్రసాద్ మాట్లాడుతూ గతవారం నిర్వహించిన గ్రామసభలో వచ్చిన ఫిర్యాదులను దాదాపు పూర్తిగా పరిష్కరించినట్లు తెలిపారు, అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ఎటువంటి రెవెన్యూ సమస్యలు లేకుండా చేయడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు, ఒక నెలలో నాలుగు వారాలపాటు ఒకే గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి ప్రజల సమస్యలను పూర్తిగా పరిష్కరించే విధంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారని చెప్పారు, ప్రజలు తమ రెవెన్యూ పనుల కోసం మండల కార్యాలయాల చుట్టూ తిరిగి సమయం వృధా చేసుకోకుండా అధికారులే గ్రామాలకు వచ్చి సేవలు అందిస్తున్నారని తెలిపారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అధికారులకు సహకరించి తమ పనులను పూర్తి చేసుకోవాలని కోరారు, ఎంపీటీసీ అలవరపు నాగేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షులు వేగి రాము, విఆర్ఓ కుమార్ పట్నాయక్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై దాడి: ఐదుగురు అరెస్ట్



నక్కపల్లి, ప్రభాతవార్త

మండలంలోని నెల్లిపూడి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న శిబిరంపై గురువారం సిఐ జె.మురళి ఆధ్వర్యంలో దాడి చేశారు. సిఐ మురళి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం సాయంత్రం నక్కపల్లి మండలం నెల్లిపూడి గ్రామ శివారులో పేకాట శిబిరం నిర్వహిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు దాడి చేశామని తెలిపారు. ఈ పేకాట శిబిరంలో ఉన్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి నాలుగు మొబైల్ ఫోన్లు, రూ.70,900 రూపాయలు నగదు, రెండు బైకులు స్వాధీనం చేసుకొని, వారిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయడం జరిగిందని సీఐ తెలిపారు.

**DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM**
Ground & 1st Floor ,31-31-21,Sai Baba Street, Narayan Bhawan,Dabagardens, Visakhapatnam - 5300020

**Case No. IA 684/2026(cd)SAUN/2026.Dairy No.236/2026**
Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules ,1993.

**Between**
Smt. Thannickel Moly Priyadarshini............................**Applicant**
**And**
1.The Branch Manager ,Repco Home Finance Ltd
Visakhapatnam and 3 others ..................................**Respondents**
**To**
**Respondent No 2:** Sri Meruguboyina Rama Rao S/O Radha Krishna, 44 years, Resident of Flat No.407, S.V.L.N.Residency, Sujatha Nagar, Pendurthi, Visakhapatnam -530051, Aadhar No: 650192770598. Phone Number: 9966880498.
**Respondent No 3:** Smt. Meruguboyina Manga W/O Sri Meruguboyina Rama Rao W/O Sri Meruguboyina Rama Rao, Resident of Flat No.407, S.V.L.N. Residency, Sujatha Nagar, Pendurthi, Visakhapatnam -530051.

**SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY RELIEFS PRAYED FOR SHOLUD NOT BE GRANTED.**

(i) Wheras,the Applicant filed the above I.A. for impleading you as the Respondents in the above Case No. IA 684/2026(cd)SAUN/2026. Dairy No.236/2026, therefore, you are hereby directed to appear before the Honorable Tribunal in person or through advocate or duly authorized agent on 16-06-2026 at 10.30 AM to answer the claim.
(ii) You are directed to collect the copy of the Application on your appearance before the Tribunal.
(iii) If you need to file any documents, you may file the same with a list along with the written statement.
(iv) You should file registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/ Advocate duly instructed.
(v) Take notice that, in default of your appearance on the day mentioned herein before the proceeding will be heard and determined in your absence.
Given under the hand and seal of this Tribunal on this date : 12-05-2026.

**Signature of the Officer**
**Authorized to issue summons**

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : విశాఖపట్నం-I
#9-29-15/7. పద్మావతి టవర్స్, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం-530003.

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు**

టు:
1) శ్రీమతి గుడివాడ సిరోమణి, భర్త: జి. లక్ష్మణరావు, డి నెం.2-29-80, మిందీ, గిరి టాలెంట్ స్కూల్ దగ్గర, పెదగంట్యాడ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్.
2) శ్రీ కొట్యాడ గంగాధర్, కొట్యాడ, ఎల్. కోట, విజయనగరం.
డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, విశాఖపట్నం ఆదర్శనగర్ బ్రాంచ్ నుండి శ్రీమతి గుడివాడ సిరోమణి వారు పొందిన ఋణసౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం. | లోన్ మొత్తం మరియు లోన్ తేది | తేది నాటికి బకాయి మొత్తం వడ్డీతో | వడ్డీ రేటు |
|---|---|---|---|
| OSL-SYNDMORTGAGE- MCLR A/c No.35979830000171 | 13-01-2017 తేదీన రూ.7,00,000/- | రూ. 2,84,225.82/- | 10.75% |

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని 01.05.2026 తేదీన నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ.2,84,225.82/- (అక్షరాల రెండు లక్షల ఎనభై నాలుగు వేల రెండు వందల ఇరవై ఐదు మరియు ఎనభై రెండు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.
SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకొనుటకొరకు ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిష్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.
తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి
ASSET ID 200088998734 : విశాఖపట్నం జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం యొక్క పరిధి, గాజువాక S.R.O పరిధి, మిందీ గ్రామం సర్వే నెం.29/1 నందు అవిభాజ్యమైన విస్తీర్ణం 56.25 చ॥గ॥లు లేదా 47.032 చ॥మీ॥లు స్థలంలోని డోర్ నెం.2-29-80 తో కలదు. హద్దులు: తూర్పు: 5 అ॥ల రోడ్డు, దక్షిణం: ఈటి జోగమ్మ గారి స్లాబ్ ఇల్లు, పడమర: వైద్య గున్న గారి స్లాబ్ ఇల్లు, ఉత్తరం: ఈటి వెంకట స్వామి గారి స్లాబ్ ఇల్లు. కొలతలు: తూర్పు: 37.5 అ॥లు లేదా 11.43 మీటర్లు, దక్షిణం: 14.5 అ॥లు లేదా 4.41 మీటర్లు, పడమర: 37.5 అ॥లు లేదా 11.43 మీటర్లు, ఉత్తరం: 13.5 అ॥లు లేదా 4.11 మీటర్లు.
టైటిల్ హోల్డర్: శ్రీమతి గుడివాడ శిరోమణి
తేది: 04.05.2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

vsp11:vsp11.qxd 15-05-2026 00:43 Page 1






## సాగరివలసలో తాగునీటి కష్టాలు



డుంబ్రిగుడ, మే 14 ప్రభాత వార్త:

మండలంలోని సొవ్వ పంచాయతీ సాగరివలసలో గ్రామంలో తాగునీటి కష్టాలతో గిరిజనులు ఇబ్బందులు పడు తున్నారు. దశాబ్దాలుగా బావిలోని నీటి తోనే అవసరాలను తీర్చుకునే గిరిజను లకు వేసవి తాపంతో బావి అడుగంటి పోయింది. మూడు వారాలుగా నీటి కష్టాలను తీర్చుకునేందుకు పొలాల్లోని ఊటగెడ్డలే శరణ్యంగా చేసుకుని అవసరాలను తీర్చుకోవాల్సిన పరిస్థితి ఆ గ్రామంలో ఏర్పడింది. ప్రస్తుతం ఊటగెడ్డ అడుగంటి పోయింది. బావిలో చెలమ నీటితో అవసరాలను తీర్చుకునేందుకు నడుంకట్టి శ్రమదానం చేసి నీటి కష్టాలను అధిగమించాల్సిన పరిస్థితి ఏర్పడిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటి కష్టాలను తీర్చాలని గిరిజనులు కోరుతున్నారు.

## గిరిజన స్వతంత్ర సమరయోధుల

# ప్రదర్శనశాల పనులను వేగవంతం చేయాలి

### గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సుధా భార్గవి



పాడేరు,మే14, ప్రభాతవార్త:

అల్లూరు జిల్లా చింతపల్లి మండలం తాజంగి గ్రామంలో గిరిజన స్వతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుం టూ ప్రభుత్వం నిర్మిస్తున్న "గిరిజన స్వతంత్ర సమరయోధుల ప్రదర్శనశాల పనులను గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ శ్రీమతి సుధా భార్గవి గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. డైరెక్టర్ మ్యూజియం నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించి, బ్లాక్ 1, బ్లాక్ 2లో జరుగుతున్న పనుల పురోగతిని ఇంజనీరింగ్ అధికారులతో, కాంట్రాక్టర్స్, సంబంధిత అధికారులతో కలిసి పవర్ పాయింట్ ప్రాజెంటేషన్ ద్వారా పనులకు సంబంధించిన పురోగతిని ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె పలు కీలక సూచనలు చేశారు. నిర్మాణ నాణ్యత పనులపై క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. మ్యూజియం నిర్మాణం అంతర్జాతీయ ప్రమాణాలతో, గిరిజన సంస్కృతి ఉట్టిపడేలా ఉండాలని ఆదేశించారు.గడువులోగా పూర్తి చేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్ణీత గడువులోగా పనులన్నీ పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు.సాంకేతికత వినియోగం, గిరిజన వీరుల పోరాట పటిమను నేటి తరానికి వివరించేలా అత్యాధునిక డిజిటల్ టెక్నాలజీ, ఆడియో-విజువల్ ప్రదర్శనలను ఏర్పాటు చేయాలని సూచించారు.మ్యూజియం పరిశీలన అనంతరం అధికారులతో మాట్లాడుతూ "దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన గిరిజన వీరుల చరిత్రను భావి తరాలకు అందించడమే ఈ ప్రదర్శనశాల ముఖ్య ఉద్దేశ్యమని, ఇక్కడ ఏర్పాటు చేసే ప్రతి శిల్పం, ప్రతి చిత్రం వారి పోరాట స్ఫూర్తిని రగిలించేలా ఉండాలి."ఈ పర్యటనలో పాల్గొన్న గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు, ఇంజనీర్లు, ఇతర సిబ్బందికి ఆదేశించారు. కార్యక్రమంలో ఐటిడి ప్రాజెక్టు అధికారి ఆదిత్య వర్మ, విజయవాడ నుండి వచ్చిన చీఫ్ ఇంజనీర్ వసంత, టిఆర్ ఎం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం. రాణి, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి పిబికె పరిమళ, ట్రైబల్ వెల్ఫేర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డేవిడ్ రాజ్, చింతపల్లి ఎఈ యాదవ కృష్ణ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్సవాలు సాంస్కృతిక ప్రచార పోస్టర్ ఆవిష్కరణ



పాడేరు,మే14, ప్రభాతవార్త:

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవం మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ శ్రీ శ్రీ మొద కొండమ్మ అమ్మవారి జాతర ఉత్సవాలు సాంస్కృతిక ప్రచార పోస్టర్ ను ఉత్సవ కమిటీ అధ్యక్షురాలు,మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరికమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు.ఈ ప్రచార పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కమిటీ ప్రధాన కార్యదర్శి దన్నేటి పలసీ సురేష్ కుమార్,బైరెడ్డి నాగేశ్వర రావు,రోబ్బీ రాము,జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు, పీఎసిఎస్ చైర్మన్ డి.వెంకటరమణ(బుజ్జి),కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

(నక్కపల్లి రూరల్ /అడ్డు రోడ్డు, ప్రభాతవార్త):

సీతంపాలెం గ్రామం చెందిన గొర్ల గోవిందరాజులు కి 32,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టివెంకటేష్ , నక్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, కురం దాసు నూకరాజు , అయినంపూడి అప్పలరాజు, వెదుళ్ళ పాపారావు, దార్ల కృష్ణ, ప్రగడ వీరబాబు , మాజీ ఎంపిటిసి రామకృష్ణ ,గుడుపు రాజు, కృష్ణ, వీరబాబు సమక్షంలో అందజేశారు.



## పాడేరు మోదకొండమ్మ జాతర ఏర్పాట్లపై

# జిల్లా అధికారులతో సమన్వయ సమీక్ష సమావేశం

పాడేరు,మే14, ప్రభాతవార్త:



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదైవం మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతరను అత్యంత వైభవంగా, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ టి.నిశాంతి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో జాతర ఏర్పాట్లపై ఆమె జిల్లా అధికారుల సమన్వయ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ టి.నిశాంతిమాట్లాడుతూ జాతర ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. శాంతి భద్రతలు జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. పారిశుధ్యం తాగునీరు భక్తుల కోసం నిరంతరం తాగునీటి సరఫరా చేయాలని, మరుగుదొడ్లు ఏర్పాట్లు భక్తులకు సరిపడినన్ని ఏర్పాటు చేయాలని ఈఈ ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు.జాతర పరిసరాల్లో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టేలని, గతం కంటే ప్రస్తుతం భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున విశాఖపట్నం జీవీఎంసీ,అనకాపల్లి మున్సిపల్ నుండి పారిశుధ్య కార్మికులను, అధికారులను అదనంగా పిలిపిస్తున్నామని డిఎల్పిఓ కుమార్ వివరించారు.

**రవాణా సౌకర్యాలు**

వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తుల కోసం ప్రత్యేక అదనంగా అన్ని రూట్లు కలిపి 100 బస్సులను నడుపుతమని వాటికి సంబంధించి పార్కింగ్ తో పాటు ట్రాఫిక్ అంతరాయం లేకుండా, పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకొని భక్తులకు ఇబ్బంది లేకుండా బస్సుల ఏర్పాటు చేస్తున్నామని ఆర్టీసీ డి ఏం శ్రీనివాస్ రావు వివరించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుండి ఎక్కువ భక్తులు వస్తారు కనుక అందుకు తోడు ఘాటీ సెక్షన్ ఉన్నందున బస్సులు తిరిగే టైమింగ్స్ లో తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

**వైద్యం**

జాతర జరిగే మూడు రోజులు తగినన్ని మందులు,ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అన్ని సెంటర్లో ఉండే విధంగా చూడాలని, అమ్మవారి గుడి ప్రాంగణంలో ప్రత్యేక వైద్య శిబిరాలు, అంబులెన్స్ సదుపాయం సిద్ధంగా ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖకు స్పష్టం చేశారు.

**విద్యుత్**

విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చూడాలని, రోడ్లకు ఇరువైపులా అలంకరణల కటౌట్లు ఏర్పాటు చేసిన దగ్గర తగు జాగ్రత్తలు, భద్రతా చర్యలు తీసుకోవాలని, మూడు రోజులు కరెంటు అంతరాయం లేకుండా చూడాలని సూచించారు. ప్రభుత్వ శాఖల ఏర్పాటు చేసే స్టాల్స్ ను శాఖల సమన్వయంతో ఏర్పాటు చేయాలని సూచించారు.అమ్మవారి జాతరను విజయవంతం చేసేందుకు ప్రతి అధికారి బాధ్యతగా వ్యవహరించాలని, భక్తుల సౌకర్యార్థం కంట్రోల్ రూమ్ డ్యూటీ లపై జాగ్రత్త తీసుకోవాలని, 24 గంటలు మెనిటరింగ్ చేయాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ, వివిధ శాఖల జిల్లా అధికారులు, శాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అపహరణ గురైన పసికందుకేసును

# గంట వ్యవధిలో ఛేదించిన పోలీసులు

హుకుంపేట, మే 14, ప్రభాతవార్త:



పాడేరు ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం సాయంత్రం చోటుచేసుకున్న పసికందు అపహరణ సంఘటన కలకలం సృష్టించగా జిల్లా పోలీసు యంత్రాంగం చురుకుగా వ్యవహరించి కేవలం గంట వ్యవధిలోనే ఆ కేసును ఛేదించి తమ సమర్థతను చాటుకున్నారు. గురువారం సాయంత్రం 2:45 గంటల సమయంలో ఆసుపత్రి నుండి ఒక నెల వయస్సు గల మగ శిశువు ను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించి తీసుకువెళ్లగా బాధితుల సమాచారం మేరకు జిల్లా పోలీసు యంత్రాంగం మొత్తం తక్షణమే అప్రమత్తమైంది. ఎస్పీ ఆదేశాలతో అన్ని మార్గాల్లో ముమ్మర తనిఖీలు చేపట్టగా హుకుంపేట సీఐ విజయ్ కుమార్ మరియు ఎస్సై దుర్గాప్రసాద్ తమ సిబ్బందితో కలిసి అత్యంత చాకచక్యంగా వ్యవహరించి నిందితులు తప్పించుకునే అవకాశం లేకుండా హుకుంపేట మండలం కొంతిలి జంక్షన్ వద్ద పక్కా ప్రణాళికతో వాహన తనిఖీలు నిర్వహించి అపహరణకు గురైన శిశువు తో సహా నిందితులను పట్టుకున్నారు. అపహరణ జరిగిన గంటలోనే శిశువు ను సురక్షితంగా స్వాధీనం చేసుకున్న పోలీసులు చిన్నారిని తల్లిదండ్రులకు అప్పగించడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయింది.పట్టుబడిన నిందితులను తదుపరి విచారణ నిమిత్తం పాడేరు పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. ప్రాణప్రదమైన బిడ్డను కాపాడిన హుకుంపేట సీఐ, ఎస్సై మరియు పోలీసు సిబ్బందిని తల్లిదండ్రులతో పాటు స్థానిక ప్రజలు అభినందిస్తున్నారు .

## పంట దిగుబడులు పెంచుటకు

# శిక్షణ, వర్క్‌షాపులు నిర్వహించాలి

### కేంద్ర కాఫీ బోర్డ్ సీఈవో, సెక్రెటరీ ఎం. కూర్మారావు



అరకులోయ, మే 14, ప్రభాతవార్త :

అధిక దిగుబడులు ఉత్తమమైన, నూతన సాగు పద్ధతులు అవలంబించడం , సేంద్రీయ ఎరువుల వాడకం ద్వారా జిల్లాలో కాఫీ ఉత్పత్తిని గణనీయంగా, పెంచగలుగుతామని శాఖల మధ్య సన్నాహక సమావేశంలో కేంద్ర కాఫీ బోర్డ్ సీఈఓ సెక్రెటరీ ఎం. కుర్మారావు తెలిపారు. గురువారం అరకులోయ లోని పర్యాటక శాఖ కు చెందిన పున్నమి రిసార్ట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కాఫీ రైతు సోదరుల, శాఖల మధ్య సమన్వయ సన్నాక సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో కాఫీ దిగుబడులను పెంచేందుకు శాఖల మధ్య సమన్వయం ఎంతో అవసరమన్నారు.గ్రామస్థాయిలో వివిధ సేంద్రియ ఎరువులు వాడకం ద్వారా అధిక మొత్తంలో రైతులు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కలిగి ఉండడం ద్వారా మెరుగైన ఆర్థిక ఫలితాలను పొందగలుగుతారని జిల్లా కలెక్టర్ నిషాంతి.టి తెలిపారు. జాతీయ కాఫీ బోర్డ్ చైర్మన్ ఎం జె దినేష్ మాట్లాడుతూ అధిక మొత్తంలో నాణ్యతతో కూడిన కాఫీ దిగుబడులను సాధించుటకు సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాఫీ తో పాటు, వివిధ సుగంధ ద్రవ్యాల పంటలను, ఉద్యానవన పంటలను జిల్లాలో ప్రోత్సహించడం ద్వారా రైతులకు మరింత లబ్ధి చేకూరుతుందని అందుకు అనుగుణంగా జిల్లా అధికారి యంత్రాంగం, రైతు ఉత్పత్తి దారుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలతో సమన్వయంతో పని చేయాలని ఇండియన్ ఇనిస్టిట్యూట్ హార్టికల్చర్ రీసెర్చ్, బెంగళూరు డైరెక్టర్ తుషార్ కాంతి బెహరా సూచించారు. రాష్ట్ర కాఫీ బోర్డు చైర్మన్ భార్గవి మాట్లాడుతూ రెండు లక్షల ఎకరాల్లో కాఫీ పంట విస్తరణ సమగ్రమైన ప్రణాళికలు చేపట్టాలని జిల్లా అధికారి యంత్రంగానికి సూచించారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా కాఫీ, అనుబంధ పంటల ఉత్పత్తులను తయారుచేసి, మార్కెట్ ధర రైతులకు అందిస్తూ సుగంధ ద్రవ్యాల హబ్ గా జిల్లాను మార్చాలన్నారు. ఐటీడీఏ పీవో ఆదిత్య వర్మ మాట్లాడుతూ శాఖల మధ్య సమన్వయంతో పనిచేయుటకు సమగ్రమైన ప్రణాళికను రచిస్తామన్నారు. జిసిసి ఎండి శోభిక మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల ఆర్థిక, జీవనాభివృద్ధికి గిరిజన సహకార సంస్థ సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ అధికారి బాబురావునాయుడు, జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ, ఐటీడీఏ ఏపీవో వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్ బి ఎస్ నంద్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి బాలకర్ణ, సీనియర్ లైజనింగ్ కాఫీ అధికారి రమేష్ బాబు, పాడేరు ఐటీడీఏ కాఫీ బోర్డ్ అధికారి బొంజి బాబు, జిల్లా సుగంధ ద్రవ్యాల బోర్డ్ అధికారిణి కళ్యాణి, వివిధ మండలాల నుంచి వచ్చిన ఉద్యాన శాఖ కన్సల్టెంట్లు, కాఫీ పరిశ్రమ ప్రతినిధులు,రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, రైతులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని వృద్ధుడు మృతి.!

(అడ్డురోడ్డు, ప్రభాతవార్త) :



నక్కపల్లి వారపు సంత జాతీయ రహదారి వద్ద రోడ్డు దాటుతుండగా అదుపు తప్పి ఢీ కొట్టిన ప్రమాదంలో ఒక వృద్ధుడు గురువారం రాత్రి మృతి చెందాడు. కాకినాడ జిల్లా తొండంగి మండలం అద్దరపేట గ్రామానికి చెందిన పిక్కి కోదండయ్య(75), శుక్రవారం జరిగే వారపు సంత కోసం వచ్చాడు .రోడ్డు దాటుతుండగా అనకాపల్లి నుంచి తుని వైపు వస్తున్న లారీ అదుపుతప్పి ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. బంధువులు ఫిర్యాదు మేరకు సీఐ మురళి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపిన

# ఆర్‌వి నగర్ ప్రాంతీయ కాఫీ పరిశోధనా కేంద్రం

అరకు రూరల్, మే 14: ప్రభాతవార్త:



రాఘవేంద్ర నగర్ ప్రాంతీయ కాఫీ పరిశోధన కేంద్రం ఈ ప్రాంత గిరిజనుల జీవితంలో వెలుగులు నింపిందని, ఎన్నో ఆటుపోట్లకు గురి అయినా గిరిజనుల ఆర్థిక అభివృద్ధి కొరకు సగర్వంగా నిలబడిందని, కేంద్రాన్ని ఏర్పాటు చేసి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అరకు వ్యాలీ పున్నమి పర్యాటక రిసార్ట్ సమావేశ మందిరంలో స్వర్ణోత్సవ వేడుకల థీమ్ మరియు లోగో ఆవిష్కరణ కొరకు ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత కాఫీ పంటకు ఎంతో అనుకూలమని, నాణ్యతతో కూడిన పంటను ఎక్కువ మొత్తంలో పండించే విధంగా రైతులను ప్రోత్సహించాలన్నారు. అధిక దిగుబడును సాధించే విధంగా ఆధునిక సాంకేత సాంకేతిక పద్ధతులను అంది పుచ్చుకొని నూతన సాగు ఒరవడిలను అందిపుచ్చుకోవాలన్నారు. 2047 వికసిత్ భారత్ కార్యక్రమం లక్ష్యంగా కాఫీ ఉత్పత్తిలో భారతదేశం ప్రపంచంలో మొదటి స్థానంలో నిలవడానికి, అరకు కాఫీకి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడానికి జిల్లా అధికార యంత్రాంగం అహర్నిశలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ నిషాంతి. టి, మాట్లాడుతూ రాష్ట్రం ముఖ్యమంత్రి వర్యులు ఆదేశాల మేరకు జిల్లాలో అధిక మొత్తములో సేంద్రియ కాఫీ పంటను అధిక మొత్తంలో పండించే విధంగా జిల్లా అధికార యంత్రాంగం ప్రణాళికలు రచిస్తుందన్నారు. అనంతరం ఒడిస్సా కాఫీ రైతు రూపొందించిన ప్రాంతీయ కాఫీ పరిశోధన కేంద్రం స్వర్ణోత్సవ లోగో మరియు థీమ్ ను ముఖ్య అతిథులతో కలిసి ఆవిష్కరించారు.

**అంతర్జాతీయ ప్రాముఖ్యత**

ప్రపంచవ్యాప్తంగా పెట్రోలియం తర్వాత అత్యధికంగా వ్యాపారం జరిగే రెండవ వస్తువు కాఫీ అని,

దాదాపు 80 దేశాలు కాఫీని ఉత్పత్తి చేస్తున్నాయని, ఇందులో సగానికి పైగా దేశాల ఆర్థిక వ్యవస్థ కాఫీ సాగుపైనే ఆధారపడి ఉందని కేంద్ర కాఫీ బోర్డు చైర్మన్ ఎం జె దినేష్ తెలిపారు.ప్రపంచ కాఫీ ఉత్పత్తిలో భారతదేశం 7వ స్థానంలో ఉందని, అల్లూరి సీతారామరాజు జిల్లా మరియు ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లోని గిరిజన ప్రాంతాల ఆర్థిక వ్యవస్థ మరియు జీవనోపాధిలో కాఫీ కీలక పాత్ర పోషిస్తోందని,ఇది ఇతర ప్రాంతాల నుండి పరిచయం చేయబడిందని,భారతీయ కాఫీని ప్రపంచ స్థాయిలో నిలబెట్టడానికి ఎంతో కృషి జరిగిందని కేంద్ర కాఫీ బోర్డ్ రీసెర్చ్ డైరెక్టర్ సెంతిల్ కుమార్ తెలిపారు. ఇందులో భాగంగా 1925లో 'సెంట్రల్ కాఫీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్'ను స్థాపించారని, ఇటీవల ఈ సంస్థ తనశతాబ్ది ఉత్సవాలను కూడా జరుపుకుందన్నారు.

**భూ పరిమితి సవాళ్లు**

ఆ ప్రాంతంలో చాలా మందికి సగటున కేవలం 0.5 హెక్టార్ల భూమి మాత్రమే ఉందని

తక్కువ భూమి ఉన్నప్పటికీ, ఆ రైతులకు అదనపు ఆదాయం పొందే అవకాశాన్ని కల్పించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని,పరిష్కార మార్గంగా తక్కువ విస్తీర్ణంలో ఉద్యానవన సాగును ఎలా సమర్థవంతంగా అమలు చేయవచ్చనే దానిపై దృష్టి సారించాలని, చిన్న తరహా సాగు ద్వారా కూడా రైతు కుటుంబాలకు స్థిరమైన మరియు శాశ్వతమైన ఆదాయం అందేలా చూడటమే ప్రధాన ఉద్దేశ్యమని ఇండియన్ ఇనిస్ట్యూట్ హార్టికల్చర్ రీసెర్చ్ , బెంగళూరు డైరెక్టర్ డాక్టర్ తుషార్ కాంతి బెహరా తెలిపారు.ఈ ఏడాది నవంబర్, డిసెంబర్ నెలలలో నిర్వహించ తలపెట్టిన స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుటకు రైతు సోదరుల నుండి సలహాలు, సూచనలను స్వీకరించారు.సమావేశానికి హాజరైన ముఖ్య అతిథులకు నేటివ్ అరకు కాఫీ ప్రతినిధులు బహుమతులు అందజేశారు. అతిథులను కాఫీ ప్రాంతీయ పరిశోధనా కేంద్రం అధికారులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో జిసిసి మేనేజింగ్ డైరెక్టర్ శోభిక, కోరాపుట్ అడిషనల్ డిస్టిక్ట్ మెజిస్ట్రేట్ నరేష్ చంద్ర, కాఫీ బోర్డు మెంబర్ శెట్టి రాజు, ఐటిడిఏ ఏపీవో వెంకటేశ్వర్లు, కాఫీ బోర్డ్ సీనియర్ లైజనింగ్ అధికారి రమేష్ బాబు, జిల్లా సుగంధద్రవ్యాల బోర్డు అధికారిని కళ్యాణి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి బాలకర్ణ,వివిధ పరిశ్రమల ప్రతినిధులు, రైతు సాధికార సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు సువర్ణావకాశం

### జిల్లా కలెక్టర్ నిషాంతి. టి



అరకు రూరల్, మే 14, ప్రభాతవార్త:

నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ , ఐటీడీఏ పాడేరు మరియు రిషి నాలెడ్జ్ హబ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత ఎల్.ఎమ్.వి (లైట్ మోటార్ వెహికల్) డ్రైవింగ్ మరియు టూర్ గైడ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమం అరకు వ్యాలీలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఈ శిక్షణ శిబిరం ఏర్పాటు చేయబడిందని అందులో భాగంగా శిక్షణ కాలము,కోర్సు వ్యవధి మొత్తం 45 రోజుల పాటు సమగ్ర తరగతులు, ప్రాక్టికల్ శిక్షణ నిర్వహించడం జరిగిందని, శిక్షణలో ?ప్రత్యేక మాడ్యూల్, ఇందులో 25 రోజుల పాటు పర్యాటక రంగంపై ప్రత్యేక 'టూర్ గైడ్' శిక్షణ ఇవ్వబడుతుందని,ఉచిత వసతితో పాటు, ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ కాలమంతా ఉచిత భోజనం, వసతి సౌకర్యం కల్పించబడింది.లైసెన్స్, శిక్షణ పూర్తి చేసుకున్న వారికి శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ పొందేలా పూర్తి సహకారం అందించబడుతుందని, శిక్షణతో పాటు ఉపాధి అవకాశం ఉంటుందని, శిక్షణ విజయవంతంగా కోర్సు పూర్తి చేసిన వారికి 100 శాతం ఉపాధి అవకాశాలు చూపబడతాయని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన వారికి అవకాశం లబి స్తుందని తెలిపారు.ఆసక్తి గల యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహ కులు కోరుతున్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఆదిత్య వర్మ, ఐటిడిఏ ఏపీవో( పి వి టి జి ) ఎం వెంకటేశ్వరరావు, అరుకు ప్రభుత్వ బాలికల డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు, స్కిల్ డెవలప్మెంట్ అధికారి డాక్టర్ రోహిణి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పాయకరావుపేట మినీ మహానాడు ఏర్పాట్లకు కమిటీ లు.!

(నక్కపల్లి, ప్రభాతవార్త ) :

రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత నాయకత్వం నక్కపల్లి మంత్రి క్యాంప్ కార్యాలయం ఆవరణలో ఈనెల 20వ తేదీన జరిగే మినీ మహానాడుకు ఏర్పాటుకు సంబంధించిన పలు విభాగాల నిర్వహణకు కమిటీ ఏర్పాటు చేశారు. ఏర్పాటుచేసిన కమిటీలను జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో ఏర్పోర్ట్ అయిన కమిటీలు మొబిలైజేషన్ కమిటీలో గింజాల లక్ష్మణరావు, అమలంకంటి అబద్ధం,పెట్ల లింగన్న నాయుడు, చించలపు ప్రదీప్, ప్రగడ వీరబాబు, ఎలమంచిలి ప్రకాష్, బొంది కాశీ విశ్వనాథ్, అల్లు నరసింహమూర్తి, యాళ్ల వరహాలు ఉండగా,మీడియా కమిటీ లో గొల్లపల్లి నాగేశ్వరరావు, కోడ లోవరాజు, కమ్మిళ్ళ శివ,ఇతంశెట్టి తిరుమలరావు లు వ్యవహరిస్తారు.ఫుడ్ కమిటీ లో గోసల శ్రీకాంత్, గోరింట్ల ఆశ, గుర్రం శ్రీనుబాబు, పల్లెల జగ్గారావు (బుజ్జి), వజ్రపు శంకరరావు, పలెవల కోటి,మల్లపురెడ్డి రమాకుమారి, ఘనసాల పద్మావతి, కొమ్మిరెడ్డి నాగలక్ష్మి, షేక్ మునిషా బేగం,పైలా రామలక్ష్మ లు వ్యవహరిస్తారు.రిజిస్ట్రేషన్ కమిటీ లోశ్రీనివాస్, పెద్దిరెడ్డి వెంకటరమణ, ఐటీడీపీ సభ్యులు,టిఎన్ఎస్ఎఫ్ సభ్యులు ఉంటారు.డెకరేషన్ కమిటీ లో గుర్రం రామకృష్ణ, సుంకర శ్రీనివాసరావు, మజ్జురి నారాయణరావు, వెలగా శ్రీనివాసరావు, చిక్కాల శ్రీనివాసరావు, కోన అప్పలరాజు, గూటూరు శ్రీను వ్యవహరిస్తారని తెలిపారు.తీర్మానాల కమిటీలో లాలం కాశీనాయుడు,పెద్దిరెడ్డి చిట్టిబాబు,కొప్పిశెట్టి బుజ్జి, కంకిపాటి వెంకటేశ్వరరావు, వెచలపు జనార్ధన రావు, నానేపల్లి రాఘవ, యేజర్ల వినోద్ రాజు, దేవర సత్యనారాయణ లు ఉంటారు.సభా నిర్వాహణ కమిటీ లో కొప్పిశెట్టి వెంకటేష్, కురందాసు నూకరాజు, జానకి శ్రీను, నల్లపు రాజు వెంకటరాజు, దార్ల కృష్ణ, తుంపాల నాగేశ్వరరావు,గోసల తాతారావు, వంకా రమణ, దేవవరపు అప్పారావు (రాజుబాబు) లను కమిటీలో చేర్చారు .కల్చరల్ కమిటీలో విలియం కేరి, గంట్యాడ రమేష్ లుఉంటారని ఈ విధంగా ఏర్పాటైన కమిటీలు వ్యతిరేకంగా వ్యవహరించి మినీ మహానాడు జయప్రదం చేయాలని కోరారు.

## వివాహమైన ఆడ పిల్లలకు వెంటనే ప్యాకేజీ ఇవ్వాలి

(నక్కపల్లి, ప్రభాతవార్త):



మండలంలోని ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ ఆర్ అండ్ ఆర్ కాలనీని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మండల కార్యదర్శి ఎం.రాజేష్ నిర్వాసితులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వివాహం అయిన అడ పిల్లలకు, అర్హత కలిగిన వారుకి ప్యాకేజీ ఇస్తామని హామీ ఇచ్చిన అధికారులు ఇప్పుడు వివాహం అయిన అడ పిల్లలకు ప్యాకేజీ రాదని అధికారులు చెప్పడం అత్యంత దారుణం అన్నారు. భూములు, ఇళ్లు సర్వం త్యాగం చేసిన నిర్వాసితులు పట్ల ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యం గా సరైన పద్ధతి కాదని తెలిపారు. వెంటనే ఆడ పిల్లలు ప్యాకేజీ,రెండో విడత నిర్వాసితుల ప్యాకేజీ విడుదల చేయాలని సిపిఎం నాయకులు, నిర్వాసితులు డిమాండ్ చేశారు. నిర్వాసితులకు సిమెంట్, ఐరన్,ఇటుక సబ్సిడీపై ఇస్తామని హామీ ఇచ్చిన అధికారులు అమలు చేయకుండా నిర్వాసితులకు అన్యాయం చేస్తున్నారని తెలిపారు. నిర్వాసితులకు సరిపడా గ్రావెల్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. దుర్గ, కళావతి,హేమావతి,మణిరాజు, హైమావతి,గౌతమి పాల్గొన్నారు.

15-05Pg7fVRS.qxd:15-05Pg7fVRS.qxd 1/1/02 7:08 AM Page 1



## తిరుపతిలో చిన్నారిపై అత్యాచారం

**- సొంత బాబాయిపై పోక్సో కేసు నమోదు**

**తిరుపతి,మే 14ప్రభాతవార్తప్రతినిధి:** కుటుంబం లో తారతమ్యాలు...వరుసలు మరచి ఏకంగా కుమార్తె వరుస అయిన చిన్నారిపై సొంత బాబాయి అనుషంగా ఆటవికంగా అత్యాచారం చేశాడు. ఏమీ ఎరుగని చిన్నారి జరిగిన ఘటనను పిన్నికి చెప్పడంతో గురువారం సాయంత్రం వెలుగుచూసింది. వరుసగా సొంత బాబాయి ఈ దారుణానికి పాల్పడటం సిగ్గుచేటుగా మారింది. తల్లిదండ్రులతో కలసి హైదరాబాద్‌లో ఉంటున్న చిన్నారిబాలిక (11)వేసవి సెలవులకు లక్ష్మీపురం లో ఉంటున్న పిన్ని ఇంటికి వచ్చింది. మైనర్ బాలికతో ఫోన్‌లో న్యూడ్ ఫోటోలు ఉన్నాయని బెదిరించి బాబాయ్ లొంగదీసుకున్నాడు. అంతేగాక బాలిక ప్రవర్తన చూసి తల్లి నిలదీయడంతో సమాచారం బయటకు తెలిసింది. అత్యాచారం జరిగిందని విషయం తెలియడంతో బాలిక తల్లి జగద్గిరిగుట్ట పిఎస్ లో ఫిర్యాదు చేసింది.అక్కడ జీరో ఎఫ్ ఐ ఆర్ చేసి తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్‌కు అక్కడి పోలీసులు కేసు బదిలీ చేశారు. క్రైమ్ నెంబర్ 236/2026 గా కేసు నమోదు చేసిన తిరుపతి పోలీసులు కేసు విచారణ చేస్తున్నట్లు సిఐ శ్రీనివాసులు తెలిపారు.

## అనంతపురం అర్బన్‌లో టిడిపి మీటింగ్‌కు మీడియాకు నో ఎంట్రీ

**మంత్రి లోకేష్ టిడిపి నాయకులతో మంతనాలు - రహస్యంగా కార్యకర్తల సమావేశం**

**అనంతపురం మే 14 (ప్రభాతవార్త బ్యూరో)** రాష్ట్ర ఐటీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఉమ్మడి అనంతపురం జిల్లాలో గురువారం సాగింది. శ్రీ సత్యసాయి జిల్లాలోనీ పుట్టపర్తి విమానాశ్రయానికి ప్రత్యేక హెలికాప్టర్లో వచ్చి అక్కడి నుంచి రోడ్డు మార్గాన బత్తలపల్లె లోని ఆర్ డి టి ఆసుపత్రికి సందర్శించి రోగులతో మాట్లాడటంతో పాటు అక్కడ జరిగిన సభలో ఆర్డిటి సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా బత్తలపల్లి లో ధర్మవరం టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమా నులు మంత్రి నారా లోకేష్ ఘనంగా స్వాగతం పలికారు. బత్తలపల్లి లోని ఆర్డిటి ఆసుపత్రిని మంత్రి నారా లోకేష్ ఆకస్మిక సందర్శనతో ఆర్డిటి మేనేజింగ్ డైరెక్టర్ మాంచో ఫెర్రెర్ సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం మంత్రి నారా లోకేష్ బత్తలపల్లి నుంచి రోడ్డు మార్గం అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి చేరుకున్నారు. రాత్రి 8 గంటల ప్రాంతంలో రోడ్డు మార్గాన అనంతపురం లోకి బైపాస్ మార్గం గుండా అనంతపురం నగర శివారు ప్రాంతంలోని శ్రీనగర్ కాలనీలోని బల్లా టౌన్ షిప్ మైదానంలో పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అయితే సమావేశాన్ని రహస్యంగా నిర్వహించారు. పార్టీ నాయకులు కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తున్నారని బయట ప్రచారం సాగింది. ఈ నేపథ్యంలో లోకేష్ పర్యటన కవరేజ్ కి వెళ్ళిన పాత్రికేయులకు నిరాశ ఎదురయింది. పోలీసులు మీడియాకు నో ఎంట్రీ అని చెబుతూ అనుమతించకపోవడంతో పాత్రికేయులు సభా వేదిక బయటే పడిగాపులు కాయాల్సి న దుస్థితి ఏర్పడింది. లోకేష్ పర్యటన అనంతపురం జిల్లాలో ఎప్పుడు లేని విధంగా ఇంటర్ రహస్యంగా సాగడం ఏమిటని..? దీని వెనక ఉన్న సీక్రెట్ అంశంపై చర్చలు జోరుగా సాగాయి. సాధారణంగా రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధుల పర్యటనలో మీడియాకు మొదటి ప్రాధాన్యత ఉంటుంది కానీ లోకేష్ పనులలో మాత్రం ఎప్పుడు లేని విధంగా మీడియాకు అనుమతించకపోవడంపై మీడియా వర్గాల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అంత రహస్యంగా సాగిన చర్చలు దీనికి సంకేతం అంటూ ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో పార్టీ నాయకుల మధ్య గ్రూపు రాజకీయాలు ఉండడంతో పార్టీ నాయకులకు క్లాసు ఇచ్చి వచ్చే స్థానిక సంస్థ ఎన్నికలకు సిద్ధం కావాలని మంత్రి నారా లోకేష్ దిశా నిర్దేశం చేసి ఉంటారని పరిశీలన భావిస్తున్నారు.

## తోటపేటలో సాంఘిక బహిష్కరణ - 43 కుటుంబాల వెలి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి,మే 14 (ప్రభాతవార్త).** ఆ గ్రామంలో 43 కుటుంబాలను గత 10 నెలలుగా పనికి వెళ్ళనివ్వడం లేదని, కిరాణా కొట్టు వద్ద సరుకులు ఇవ్వనివ్వడం లేదని,గ్రామంలో జరుగు కార్యక్రమాలలో భాగస్వాములను చేయనివ్వరు. వివాహాది శుభకార్యాలకు భోజనాలకు పిలవరు. వరి కోత మిషన్ చే కోతలు కోయనివ్వరు. దారిన వెళుతుంటే చోటు ఇవ్వరు.ఈ విధంగా 43 కుటుంబాలను మానసికంగా గ్రామ పెద్దలు ఇబ్బందులు పెడుతున్న సంఘటన కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం పోలేకుర్రు గ్రామపంచాయతీ, తోటపేట గ్రామంలో చోటు చేసుకుంది. ఎటువంటి తప్పు చేయకపోయినా, ఒక స్థలం వివాదంలో గ్రామంలో జరుగుతున్న అన్యాయాలు అక్రమాలను ప్రశ్నించి పోలీసులను, ప్రభుత్వ అధికారులను ఆశ్రయించినందుకే గ్రామ పెద్దలు కుటుంబాలను వెలివేసారని ఆ కుటుంబాలకు చెందిన పలువురు గురువారం విలేకరుల వద్ద మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా బాధితులు పెయ్యల సత్య నారాయణ, ఊడా కనక రత్నం, జనిపల్లి బ్రహ్మయ్య, రేవు గోవరాజు, పెయ్యల అంబేద్కర్, ఊడా రాంబాబు, పెయ్యల శ్రీనివాసరావు, సాధనాల వెంకట శివరామకృష్ణ, సాధనాల ప్రసాద్, పెయ్యల నాగరాజు లు గురువారం మళ్లీ తాళ్లరేవు తాహసిల్దార్ పి. త్రినాధరావుకు ఫిర్యాదు చేశారు.అనంతరం తాళ్లరేవు తహసీల్దార్ కార్యాలయం వద్ద కొద్దిసేపు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఈ సాంఘిక బహిష్కరణ పై కాకినాడ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, కాకినాడ రూరల్ సీఐ, కోరంగి పోలీస్ స్టేషన్ ఎస్ఐ, తాళ్లరేవు తహసిల్దార్ల ను కలసి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. పోలీసులు ప్రభుత్వ అధికారులు ఇరు వర్గాలను తమ కార్యాలయాలకు పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వగా గ్రామ పెద్దలు ఏ గొడవలు లేకుండా మేము అందరం కలిసిమెలిసి బ్రతుకుతామన్నారు.

## కేరళం సిఎంగా ఎంపికైన విడి సతీశన్‌కు సిఎం రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 14:** కేరళం ముఖ్యమంత్రిగా ఎంపికైన వీడీ సతీశన్‌కు తెలంగాణ సీఎం ఎ. రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కేరళం ప్రజలకు దశాబ్దాలుగా సేవ చేస్తూ...విలువలతో కూడిన రాజకీయాలు చేసే సతీశన్‌కు ఈ పదవి రావడం సముచిత గుర్తింపు అని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధికి మద్దతుగా విస్తృతంగా ప్రచారం చేసిన కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్‌కు అధికార బాధ్యతలు అప్పగించారని అన్నారు.విద్య, వైద్యం, అక్షరాస్యతలో కేరళం దేశానికి ఆదర్శంగా నిలిచిందని రేవంత్ రెడ్డి తెలిపారు. సతీశన్ నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పెట్టుబడులు, నైపుణ్యాభివృద్ధి, పర్యాటకం, పరస్పర సహకారం వంటి రంగాల్లో కేరళం ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. కేరళం మరింత ప్రగతి, సుసంపన్నత దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షి స్తున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.



## కెటిఆర్‌తో ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్‌గ్రీన్ ఉన్నత స్థాయి భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 14:** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో భారతదేశంలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్,కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచీ శుక్రవారం సమావేశమయ్యారు. నందినగర్‌లో జరిగిన ఈ భేటీలో పరస్పర ప్రయోజనాలు, వ్యూహాత్మక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఆస్ట్రేలియా పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, సాంకేతిక రంగంలో పరస్పర సహకారం, విద్యారంగంలో నూతన భాగస్వామ్యాల గురించి ఈ సమావేశంలో ప్రస్తావించారు. గతంలో పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రిగా పనిచేసిన అనుభవమున్న కేటీఆర్ ఈ అంశంలో అనేక అంశాలపై చర్చించారు. ఐటీ, గ్రీన్ ఎనర్జీ, ఫార్మా, ఇన్నోవేషన్ రంగాల్లో హైదరాబాద్ కేంద్రంగా జరుగుతున్న అభివృద్ధిపై... తెలంగాణ, ఆస్ట్రేలియా మధ్య సహకారం భవిష్యత్తులో స్థానిక యువతకు మరిన్ని అంతర్జాతీయ అవకాశాలను కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశాయి. భారత్, ఆస్ట్రేలియా మధ్య ఉన్న దృఢమైన మైత్రిని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లే దిశగా ఈ చర్చలు సాగాయి. ఆస్ట్రేలియా ప్రతినిధులతో జరిగిన ఈ భేటీ పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, ఈ భాగస్వామ్యం ఇరు దేశాల ఆర్థిక వ్యవస్థలకు సాంస్కృతిక బంధాలకు మరింత బలాన్ని చేకూరుస్తుందని పేర్కొన్నారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయంలో భారత్-ఆస్ట్రేలియా స్మార్ట్ ఫార్మ్ నెట్‌వర్క్ ప్రారంభం

**విసి ఆచార్య అల్దాస్ జానయ్య**

**హైదరాబాద్, మే 14, ప్రభాతవార్త:** వాతావరణ అనుకూల వ్యవసాయం, డిజిటల్ వ్యవసాయ సాంకేతికతలు, ప్రిసిషన్ ఫార్మింగ్, నవకల్పనలు, స్థిరమైన వ్యవసాయ విధానాల్లో భారత్– ఆస్ట్రేలియా దేశాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేసే లక్ష్యంతో భారత్–ఆస్ట్రేలియా స్మార్ట్ ఫార్మ్ నెట్‌వర్క్ వ్యవసాయ విశ్వ విద్యాలయంలో ప్రారంభమైంది. ఈ వేదిక ద్వారా రెండు దేశాల విద్యా సంస్థలు, పరిశోధనా సంస్థలు, స్టార్టప్‌లు, పరిశ్రమలు, ఇతర భాగ స్వామ్య సంస్థల మధ్య సంయుక్త పరిశోధనలు, పైలట్ ప్రాజెక్టులు, సాంకేతిక పరిజ్ఞాన మార్పిడి, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ మేరకు వ్యవసాయ విశ్వ విద్యాలయంలో రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్, చార్లెస్ స్టర్ట్ యూనివర్సిటీ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, బెంగళూరు సైన్స్ అండ్ టెక్నాలజీ క్లస్టర్‌సిఓఈఎఫ్‌పీఓ బెంగళూరు సంయుక్త ఆధ్వర్యంలో 'ఇండియా–ఆస్ట్రేలియా స్మార్ట్ ఫార్మ్ నెట్‌వర్క్' కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించాయి. ఈ సదస్సులో భారత్, ఆస్ట్రేలియా దేశాలకు చెందిన ప్రభుత్వ సంస్థలు, విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు.

## దేశ ఆర్థిక బలోపేతానికి ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

**ప్రధాని 10 సూచనలతో కూడిన కరపత్రాన్ని విడుదల చేసిన బిజెపి రాష్ట్ర చీఫ్ రాంచందర్‌రావు**

**హైదరాబాద్, మే 14, ప్రభాతవార్త:** దేశ ఆర్థిక బలోపేతం కోసం ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరిం చాల్సి న అవసరం ఉందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు అన్నారు. దేశ ఆర్థిక స్వావలంబన, జాతీయ ప్రయోజనాలు, ప్రజల భాగస్వామ్యంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచించిన సప్త సూత్రాలు అంశంపై గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు సూచించిన 10 ప్రధాన సూచనలతో కూడిన కరపత్రాన్ని విడుదల చేశారు. రాంచందర్‌రావు మాట్లాడుతూ ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, స్వదేశీ వినియోగం, ఇంధన పొదుపు, దేశీయ పెట్టుబడుల ప్రోత్సాహం వంటి అంశాలు భారత ఆర్థిక భవిష్యత్తును మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆర్థిక నిపుణులు ప్రొఫెసర్ డా. కృష్ణారెడ్డి 'సప్త సూత్రాలు'పై సమగ్ర విశ్లేషణ చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం ఎదుర్కొంటున్న అంతర్జాతీయ సవాళ్లు, విదేశీ మారక ద్రవ్య వినియోగం వంటి అంశాలను గణాం కాలతో వివరించారు. స్వదేశీ ఉత్పత్తుల వినియోగం, ఇంధన వినియోగంలో బాధ్యత, వంటనూనె వినియోగ నియంత్రణ, సహజ వ్యవసాయం, వర్క్ ఫ్రమ్ హోమ్ వంటి అంశాలు దేశ ఆర్థిక స్థిరత్వానికి ఎలా దోహదపడతాయో విశ్లేషించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచించిన సప్త సూత్రాలు కేవలం ప్రభుత్వ విధానాలు మాత్రమే కాకుండా, ప్రజల భాగస్వామ్యంతో అమలు కావాల్సి న జాతీయ ఆర్థిక ఉద్యమమని ప్రొఫెసర్ కృష్ణారెడి పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్.వి.సుభాష్ బిజెపి రాష్ట్ర పదాధికారులు, అధికార ప్రతినిధులు, మీడియా ప్యానలిస్టులు పాల్గొన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో కేవలం ప్రభుత్వం మాత్రమే కాకుండా, ప్రజలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎన్. రాంచందర్ రావు పిలుపునిచ్చారు. దేశభక్తి అంటే కేవలం ప్రాణత్యాగం మాత్రమే కాదని, జీవించి ఉండి దేశానికి సేవ చేయడం కూడా గొప్ప దేశభక్తి అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచనలు రాజకీయ అంశాలు కావని, అవి దేశ ఆర్థిక భద్రత మరియు సామాజిక బాధ్యతలకు సంబంధించినవని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా 'లోకల్ ఫర్ వోకల్' భావన తో స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా దేశీయ ఆర్థికవ్యవస్థను కాపాడుకోవాల్సి న అవసరముందన్నారు.

## దయనీయంగా తెలంగాణ రైతుల పరిస్థితి

**హైదరాబాద్, మే 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైతుల పరిస్థితి రోజురోజుకూ దయనీయంగా మారుతున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వ మాత్రం రికార్డు స్థాయి కొనుగోళ్లు అంటూ అబద్ధపు ప్రచారంతో రైతులను మోసం చేస్తుందని బిజెపి శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. నిర్మల్‌లో జరిగిన జరిగిన మహా ధర్నాలో ఆయన మాట్లుడుతూ, కోతకు వచ్చిన పంట రైతుల కళ్ల ముందే తడిసిపోతుంటే, గిట్టరబాటు ధర లేక రైతులు కన్నీళ్లు పెట్టుకుంటుంటే, ప్రభుత్వం మాత్రం ప్రకటనలతో కాలక్షేపం చేస్తుందని ఆగ్రహం వక్తం చేశారు. ఆదిలాబాద్ నుంచి గద్వాల్ వరకు, నిజామాబాద్ నుంచి మహబూబాబాద్ వరకు ఎక్కడ చూసిన రైతు గోసే వినిపిస్తుందని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు న్యాయం జరగడం లేదన్నారు. వరి విషయంలో 141 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి ఉండగా, ప్రభుత్వం 90 లక్షల టన్నులు కొనుగోలు చేస్తామని చెప్పి ఇప్పటి వరకు కేవలం 17.28 లక్షల టన్నులే కొనడం సివిల్ సప్లై శాఖ వైఫల్యానికి నిదర్శనం అన్నారు. మే నెల సగం గడిచినా 80శాతానికి పైగా కొనుగోళ్లు పెండింగ్‌లో ఉండటం రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని చూపిస్తుందన్నారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి తేమ శాతం పేరుతో కొర్రీలు పెట్టి బోనస్ ఎగ్గొడుతున్నారని మండిపడ్డారు. మక్క జోన్న రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉందని పేర్కొన్నారు.

## ఆర్థిక సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రధాని మోడీ 'సప్త సూత్రాల'ను ఆచరించాలి

**బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూర నర్సయ్యగౌడ్**

**హైదరాబాద్, మే 14 ప్రభాతవార్త :** ప్రధాని నరేంద్ర మోదీ దేశ ఆర్థిక భద్రత కోసం సూచించిన 'సప్త సూత్రాలు – సప్త పరివర్తన' గురించి ప్రజలకు అవగాహన కల్పిం చాల్సి న అవసరం ఉందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బూర నర్స య్యగౌడ్ అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశ అభివృద్ధి రేటు దెబ్బతినకుండా, భవిష్యత్ ఆర్థిక సవాళ్లను ముందుగానే ఎదుర్కొనేందుకు ప్రధాని మోదీ సప్త సూత్రాలను ప్రజల ముందుకు తీసుకువచ్చారని తెలిపారు. ప్రతి ఏటా సుమారు 700 బిలియన్ డాలర్ల దిగుమతులు జరుగుతుండగా, ఎగుమతులు దాదాపు 400 బిలియన్ డాలర్ల వరకు మాత్రమే ఉన్నాయని తెలిపారు. దేశ కుటుంబ పెద్దగా ప్రధాని మోదీ సూచించిన సప్త సూత్రాల్లో ఏడాది పాటు బంగారం కొనుగోళ్లను వాయిదా వేయాలని, ప్రతి ఏటా దాదాపు 800 టన్నుల బంగారం దిగుమతి అవుతోంది. దీని విలువ సుమారు రూ.5.5 లక్షల కోట్ల నుంచి రూ.6 లక్షల కోట్ల వరకు ఉంటుంది. ఇందులో 95 శాతం వ్యక్తిగత వినియోగానికే ఉపయోగపడుతోంది. దీని వలన 56 లక్షల కోట్ల విలువ విదేశీ మారక ద్రవ్యం మిగులుతుందన్నారు.

## రాష్ట్రంలో గోరక్ష చట్టం అమలు చేయాలి: విహెచ్‌పి

**హైదరాబాద్ (గన్‌ఫౌండ్రి), మే 14 ప్రభాతవార్త:** తెలంగాణలో గోరక్ష చట్టాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని విశ్వహిందు పరిషత్ గోరక్ష విభాగం డిమాండ్ చేసింది.గురువారం అబిడ్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గోరక్ష్ విభాగ్ అఖిల భారత సహకారదర్శి ఆకారపు కేశవరాజు, విశ్వహింద్ పరిషత్ అఖిల భారత ప్రచార ప్రముఖ్ రావినూతల శశిధర్, తెలంగాణ అధ్యక్షులు నరిసింహమూర్తి, సహకారదర్శి జి.రమేష్, గోరక్ష విభాగ కన్వీనర్ సుబాష్‌చందర్‌లతో కలిసి విశ్వహింద్‌పరిషత్ అఖిల భారత ప్రధాన కార్యదర్శి డాక్టర్ సురేందర్‌జైన్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విశ్వహిందు పరిషత్ గోరక్ష ఆధ్వర్యంలో గోవులను రక్షించేందుకుగాను అనేక ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో గోవులకు రక్షణ లేకుండా పోతుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి గోరక్ష చట్టం తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. బక్రీద్ పండుగ వచ్చిందంటే తెలంగాణలో గోవులను ఇష్టానుసారంగా వధించ డం జరుగుతుందన్నారు. గోవుల రక్తం రహదారులపై పారుతుందన్నారు. ప్రభుత్వం చూసీచూడనట్లుగా వ్యవహరిస్తుందన్నారు. గోవధను ప్రభుత్వం నిలిపి వేసేలా చట్టం తీసుకురావాలని లేనిపక్షంలో గోరక్ష దళ్ రంగంలోకి దిగుతుందని హెచ్చరించారు. తామే గోవులను రక్షించుకుంటామన్నారు. గోవులను అడ్డు అదుపు లేకుండా గోవులను హత్య చేయడం జరుగుతుందన్నారు.

## మిషన్ మోడ్‌లో కొనుగోళ్లు..రంగంలోకి మంత్రుల బృందం

**స్వయంగా కొనుగోలు కేంద్రాల సందర్శన**

**హైదరాబాద్, మే 14, ప్రభాతవార్త:** యాసంగిలో పండించిన పంటను అమ్ముకోవడానికి రైతన్న పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. తెలంగాణలో ఈ సారి వరి, మొక్కజొన్న దిగుబడి భారీగా రావడంతో ఎక్కడ చూసినా ధాన్యం రాశులే కనిపిస్తున్నాయి. కొనుగోలు కేంద్రాల్లో జాప్యం, లారీల కొరత, హమాలీల సమస్యలతో అన్నదాతలు రోడ్లపైకి వస్తున్న పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సర్కార్ అప్రమత్తమైంది. వారం, పది రోజుల్లో మిషన్ మోడ్‌లో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించింది. కేవలం ఆదేశాలతోనే సరిపెట్టకుండా మంత్రుల బృందం నేరుగా రంగంలోకి దిగింది. మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు నల్గొండ, ఖమ్మం జిల్లాల్లోని కొనుగోలు కేంద్రాలను స్వయంగా సందర్శించారు.

Ref B1/70/2026 dt.14.05.2026

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

**ఫారం నెం: VI (ఎ)**

(2013, భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టం నందలి సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ (19) సబ్ రూల్ (1) ననుసరించి)

**ప్రాథమిక ప్రకటన**

ఈ దిగువ షెడ్యూల్ లో చూపబడిన పోలవరం జిల్లా, అడ్డతీగల మండలం, **తిమ్మాపురం** గ్రామం నందలి భూమి ప్రజాహిత కార్యాలకు అనగా **"పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణం వలన ముంపునకు గురైన వి.ఆర్.పురం మండలం, చింతరేవులపల్లి గ్రామం లోని గిరిజన రైతుల నుండి సేకరించిన భూమికి బదులుగా, పునరావాస, పునస్థాపనల క్రింద, వారికి భూమిని కేటాయించు నిమిత్తము** భూమి అవసరమైనట్లు ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు భావించినందున 2013, భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టం నందలి 11 వ విభాగపు 1వ ఉప విభాగములోని నిబంధనలననుసరించి ఈ విషయం గురించి ఇందుకు సంబంధించిన యావన్మందికి తెలియజేయడం కొరకు ఇందు మూలముగా నోటీసు జారీచేయబడినది.

పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించి పర్యావరణ ప్రభావం మదింపు (ఇఐఎ) క్లియరెన్స్ భారత ప్రభుత్వం వారి అటవీ మరియు పర్యావరణ మంత్రిత్వ శాఖ వారి లేఖ నెం. జె-12011/74/2005-1ఎ1, తేది.25.10.2005 ప్రకారం జారీ చేయబడినది.

చట్టంలోని విభాగం 43 (1) క్రింద ప్రభావిత కుటుంబాలకు పునరావాసం మరియు పునస్థాపన కొరకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ సాధారణ పరిపాలన శాఖ ది. 10.05.2020వ తేదీన జారీ చేసిన జి. ఓ.యం.యస్. నెం.42 ప్రకారం ప్రాజెక్టు నిర్వాహకులు నియమించబడినారు.

ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు చట్టంలోని విభాగము 12 క్రింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించేందుకు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎడమ ప్రధాన కాలువ యూనిట్ -1, రాజమహేంద్రవరం, వారికి, వారి సిబ్బందికి ఇందుమూలముగా అధికారము యిచ్చియున్నారు.

పై చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేదీ నుంచి ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం/స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎడమ ప్రధాన కాలువ యూనిట్ -1, రాజమహేంద్రవరం వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ఈ ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకం/కొనుగోలు (క్రయ, విక్రయాలు) లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియజేయడమైనది.

పై చట్టంలోని సెక్షన్ -15 ననుసరించి భూసేకరణపై ఏమైనా అభ్యంతరములు / ఆక్షేపణలు ఉన్నయెడల సంబంధించిన వ్యక్తి/వ్యక్తులు ఈ ప్రకటనను ప్రచురించబడిన తేదీ నుండి 60(అరువది) దినములలోగా కలెక్టరు/ ప్రత్యేక కలెక్టరు, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకొనవచ్చును.

**షెడ్యూలు**

**జిల్లా: పోలవరం** **మండలం : అడ్డతీగల** **గ్రామం : తిమ్మాపురం**

| క్రమ సంఖ్య | సర్వే నెం | వర్గీకరణ | మొత్తం విస్తీర్ణం య.సెంట్లు | భూ సేకరణ క్రింద విస్తీర్ణం య.సెంట్లు | పట్టదారుని పేరు | సరిహద్దులు: ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | చెట్లు / కట్టడములు వగైరా వివరాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) |
| 1 | 3/1a (భాగం) | పుంజ | 4.64 | 4.64 | కోసూరి బూరమ్మ (భర్త) లక్ష్మణ మూర్తి | స.నెం. 2 | స.నెం. 4 | వీరభద్రపురం RF | ఉప్పలపాడు గ్రామం & లక్కోండ RF | పత్తి |
| 2 | 3/1a (భాగం) | పుంజ | 4.14 | 4.14 | ముత్యాల వీరాస్వామి (తండ్రి) బాలరాజు | స.నెం. 2 | స.నెం. 4 | వీరభద్రపురం RF | ఉప్పలపాడు గ్రామం & లక్కోండ RF | పత్తి |
| 3 | 3/1a (భాగం) | పుంజ | 4.64 | 4.64 | రావులకొండ గడ్డియమ్మ (భర్త) రామిరెడ్డి | స.నెం. 2 | స.నెం. 4 | వీరభద్రపురం RF | ఉప్పలపాడు గ్రామం & లక్కోండ RF | పత్తి |
| 4 | 3/1a (భాగం) | పుంజ | 1.00 | 1.00 | బద్ద్యల వరలక్ష్మి (భర్త) రామిరెడ్డి | స.నెం. 2 | స.నెం.4 | వీరభద్రపురం RF | ఉప్పలపాడు గ్రామం & లక్కోండ RF | పత్తి |
| 5 | 27/2 | పుంజ | 8.17 | 8.17 | తుమ్మల జగన్నాయకులు (తండ్రి) పద్మరాజు | వీరభద్రపురం RF | స.నెం. 28 | స.నెం. 29 | స.నెం. 26 | 8సంవత్సరం వయస్సు వున్న జీడిమామిడి మొక్కలు. బోరు-1 |
| 6 | 29 | పుంజ | 3.76 | 3.76 | తుమ్మల వెంకటేశ్వర రావు (తండ్రి) పద్మరాజు | వీరభద్రపురం RF | స.నెం. 28 | స.నెం. 30 | స.నెం. 27 | జీడిమామిడి చెట్లు-60 |
| 7 | 33/1B (భాగం) | పుంజ | 0.90 | 0.90 | గండ్రెడ్డి పెద్దబ్బాయి అనే కన్నయ్య (తండ్రి) సింహాచలం | 33/1A | స.నెం. 40 | స.నెం. 39 | స.నెం. 33/1A | 2సంవత్సరం వయస్సు వున్న సరుగుడు మొక్కలు తోట |
| 8 | 33/1C (భాగం) | పుంజ | 1.49 | 1.49 | కోపెలపల్లి బాబూరావు (తండ్రి) అప్పారావు | స.నెం. 33/1A | స.నెం. 33/1C2 | స.నెం. 33/1D | స.నెం.31 | 2సంవత్సరం వయస్సు వున్న సరుగుడు మొక్కలు తోట |
| 9 | 33/1D | పుంజ | 2.15 | 2.15 | కోపెలపల్లి బాబూరావు (తండ్రి) అప్పారావు | స.నెం. 33/1B | స.నెం. 40 | స.నెం. 40 | స.నెం. 33/1C1 | 2సంవత్సరం వయస్సు వున్న సరుగుడు మొక్కలు తోట |
| 10 | 36 | పుంజ | 10.82 | 5.41 | సిడగం వెంకటేశ్వర రావు (తండ్రి) గురువులు | స.నెం. 37 & 35 | మర్రివీడు సరిహద్దు | మర్రివీడు సరిహద్దు | స.నెం. 37 | 2సంవత్సరం కంటే తక్కువ వయస్సు వున్న పామాయిల్ చెట్లు. |
| 11 | | | | 5.41 | తొండపు రాంబాబు (తండ్రి) పాపారావు | స.నెం. 37& 35 | మర్రివీడు సరిహద్దు | మర్రివీడు సరిహద్దు | స.నెం. 37 | 2సంవత్సరం కంటే తక్కువ వయస్సు వున్న పామాయిల్ చెట్లు. |
| 12 | 47 (భాగం) | పుంజ | 2.33 | 2.33 | గండ్రెడ్డి పెద్దబ్బాయి అనే కన్నయ్య (తండ్రి) సింహాచలం | స.నెం. 40 | స.నెం. 46 | స.నెం. 41 | స.నెం. 48 | నిమ్మ చెట్లు-22 |
| 13 | 51/2 | పుంజ | 5.00 | 5.00 | పేమూరి చంద్రశేఖర్ రావు (తండ్రి)సూర్యారావు | స.నెం. 51/1G | స.నెం. 51/3 | స.నెం. 50 | స.నెం. 53 | పత్తి |
| 14 | 53/1 (భాగం) | పుంజ | 1.16 | 1.16 | పేమూరి వెంకట రమణరావు (తండ్రి) సూర్యారావు | స.నెం. 53/1A | స.నెం. 53/1C | స.నెం. 51 | స.నెం. 54 | ఖాళీ స్థలం |
| 15 | | పుంజ | 5.00 | 5.00 | పేమూరి శివ శంకర రావు (తండ్రి)సూర్యారావు | స.నెం. 53/1A | స.నెం. 53/1C | స.నెం. 51 | స.నెం. 54 | ఖాళీ స్థలం |
| 16 | 73/5 (భాగం) | నంజ | 2.74 | 2.00 | పేమూరి వీర గంగాధర్ రవికుమార్ (తండ్రి) వీర వెంకట సత్యనారాయణ | స.నెం. 73/4 | స.నెం. 73/6 | స.నెం. 56 | స.నెం. 72 | వరి |
| 17 | | | | 0.74 | పేమూరి వెంకట రమణారావు (తండ్రి) సూర్యారావు | స.నెం. 73/4 | స.నెం. 73/6 | స.నెం. 56 | స.నెం. 72 | వరి |
| 18 | 73/6 (భాగం) | నంజ | 2.69 | 2.00 | అకుల లక్ష్మీనరసమ్మ (భర్త) రాధాస్వామి | స.నెం. 73/5 | స.నెం. 74 | స.నెం. 56 | స.నెం. 72 | వరి |
| 19 | 94 | పుంజ | 4.24 | 1.41 | పాతరపల్లి వీర రాఘవ (భర్త) కొండలరావు | స.నెం. 92 | స.నెం. 93 | స.నెం. 95 & 97 | స.నెం. 93 | 2సంవత్సరం కంటే తక్కువ వయస్సు వున్న సరుగుడు మొక్కలు |
| మొత్తం | | | | 61.35 | | | | | | |

ప్రదేశము : రాజమహేంద్రవరం
తేది : 08-05-2026.

జి.కనకరాజు
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే)
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు,
ఎల్.ఎమ్.సి.యూనిట్-1, రాజమహేంద్రవరం.

వి.అభిషేక్ ఐ.ఎ.ఎస్
స్పెషల్ కలెక్టర్ (భూ.సే) (ఎఫ్.ఎ.సి),
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు,
రాజమహేంద్రవరం

15skl13:15skl13.qxd 14-05-2026 23:26 Page 1



## జవహర్ నవోదయకు భరద్వాజ్ ఎంపిక



కంచిలి, మే 14 ప్రభాతవార్త : పురుషోత్తపురం ఎంపీపీ స్కూల్ నుండి చక్రమహంతి భవన్ భరద్వాజ్ రెండవ లిస్ట్‌లో జవహర్ నవోదయ పాఠశాలకు ఎంపికయ్యారు. ఇదే ప్రభుత్వ పాఠశాల నుండి ఇప్పటికే ఇద్దరు విద్యార్థులు సీటు సంపాదించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్.శారద, ఉపాధ్యాయ సిబ్బంది వి.రవి, గార సురేష్‌లు అభినందనలు తెలిపారు.

## స్టేట్ ర్యాంకర్ సతీష్‌కుమార్‌కు సన్మానం



సంతబొమ్మాళి, మే 14, ప్రభాతవార్త: ఏపీఆర్జేసీ ఎంట్రన్స్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో 33వ ర్యాంకు సాధించిన దూబ సతీష్ కుమార్‌కు అమ్మ సైనిక అకాడమీ డైరెక్టర్ చింతల ధర్మారావు గురువారం ఘనంగా సన్మానించారు. సతీష్ కుమార్ ఎంపీసీ గ్రూప్‌లో 150 మార్కులు గాను 139మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో తన సత్తా చాటాడు. ఈ మేరకు తన అకాడమీ కేంద్రం లో చదివిన సతీష్ కుమార్‌ను శాలువాతో సత్కరించిన డైరెక్టర్ 10వేల రూపాయలు బహుమతిగా అందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ధర్మారావు మాట్లాడుతూ హార్డ్ వర్క్, డిసిప్లెన్, ఫోకస్ ఉంటే సక్సెస్ దానంతటా అదే వస్తుందన్నారు. అకాడమీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వర్ధమాన క్రికెట్ క్రీడాకారుడు రాకేష్ మృతి

### – సంతాపం వ్యక్తం చేసిన పలువురు క్రీడాకారులు



ఆముదాలవలస, మే 14 ప్రభాతవార్త : వర్ధమాన క్రికెట్ క్రీడాకారుడు రాకేష్ మృతి చెందడంతో తోటి క్రీడాకారులు సంతాపం వ్యక్తం చేశారు. గురువారం గాజుల కొల్లివలస గ్రామానికి చెందిన వెలమల రెడ్డి రాకేష్ (రాఖీ) (24) మృతి చెందడంతో తోటి క్రీడాకారులు సంతాపం వ్యక్తం చేశారు. రాకేష్ వ్యక్తిగత కారణాలు వాళ్ల కుటుంబ సమస్యలు మూలంగా బుధవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడడంతో కుటుంబ సభ్యులు రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం ఉదయం రాఖీ మరణించడంతో కుటుంబ సభ్యులు బోరున విలపించారు. రాకేష్ మరణ వార్త విషయం స్థానిక క్రీడాకారులకు తెలియడంతో నిన్నటి వరకు తమతో ఆముదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జరుగుతున్న సీఎం క్రికెట్ టోర్నమెంట్ సభ్యులు వెంటనే రిమ్స్ ఆసుపత్రికి వెళ్లి సానుభూతిని ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు తమ్మినేని విద్యాసాగర్ మాట్లాడుతూ భవిష్యత్తు ఉన్న క్రీడాకారులు క్షణికావేశంతో ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం బాధాకరమన్నారు. క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయాల వల్ల కుటుంబ సభ్యులకు తీరని వెద మిగిల్చారని ఆవేదన వ్యక్తం చేశారు. రాకేష్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం రాకేష్ మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం వీరఘట్టం శ్రీకాకుళం వీకెండ్ టీం సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి క్రికెట్ టోర్నమెంట్ సభ్యులు పాల్గొన్నారు.

## గణితాన్ని ఆటగా మార్చిన గణిత క్రికెట్



కంచిలి, మే 14 ప్రభాతవార్త : ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ఆదరణ పొందుతున్న ఆటల్లో క్రికెట్ క్రీడ ఒకటి. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు చిన్నా పెద్దా, బాలురు,బాలికలు, మహిళలు సైతం ఎంతో ఉత్సాహంగా చూపే ఈ ఆటను విద్యాభ్యాసంతో మేళవిస్తూ విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంచే వినూత్న ప్రయత్నమే గణిత క్రికెట్. ప్రముఖ గణిత శాస్త్రవేత్త డాక్టర్ డీఎస్ఎన్ శాస్త్రి రూపొందించిన ఈ ప్రత్యేక విద్యా విధానాన్ని బూరగాం గ్రామానికి చెందిన గణిత అవధాని, ఉపాధ్యాయులు మద్దు తిరుపతి రావు విద్యార్థులకు పరిచయం చేస్తున్నారు. ఆట రూపంలో పాఠ్యాంశాలను బోధించడం వల్ల విద్యార్థులు సులభంగా అర్థం చేసుకోవడంతో పాటు ఆనందంగా నేర్చుకుంటున్నారని తెలిపారు. ఈ గణిత క్రికెట్‌లో రెండు జట్లు పాల్గొంటాయి. ప్రతి జట్టులో 10 మంది సభ్యులు ఉంటారు. ముందుగా విద్యార్థులు తమ సబ్జెక్టులకు సంబంధించిన 60 ప్రశ్నలు – జవాబులు సిద్ధం చేసుకుని అభ్యసిస్తారు. ఆటలో ప్రశ్నలు అడగడం బౌలింగ్‌గా, సమాధానాలు చెప్పడం బ్యాటింగ్‌గా పరిగణిస్తారు. మ్యాచ్‌లో 10 ఓవర్లు ఉండగా, ప్రతి ఓవరుకు ఐదు ప్రశ్నలు అడుగుతారు. సరైన సమాధానం చెప్పిన విద్యార్థికి ఒక మార్కు లభిస్తుంది. జవాబు చెప్పలేకపోతే ఔట్‌గా పరిగణిస్తారు. ఒక జట్టులోని అందరూ ఔట్ అయిన తర్వాత స్కోరు ప్రకటిస్తారు. అనంతరం ప్రత్యర్థి జట్టు బ్యాటింగ్ ప్రారంభిస్తుంది. చివరగా అధిక స్కోరు సాధించిన జట్టును విజేతగా ప్రకటిస్తారు. సాధారణ క్రికెట్‌లో ఉండే ఫోర్లు, సిక్సర్లు ఈ ఆటలో లేకపోయినా, ప్రతి సరైన సమాధానం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతోంది. గణిత భయాన్ని తొలగిస్తూ, జ్ఞాపకశక్తి, చురుకుదనం, సమయస్ఫూర్తి, పోటీ తత్వాన్ని పెంపొందించడంలో ఈ గణిత క్రికెట్ కీలక పాత్ర పోషిస్తోందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులను చదువువైపు ఆకర్షించే సృజనాత్మక బోధనా విధానంగా గణిత క్రికెట్ ప్రశంసలు అందుకుంటోంది.

## ఏపీఆర్జేసీలో సత్తాచాటిన హాసిని



కంచిలి, మే 14 ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అవకాశాలు కల్పిస్తే ఏ స్థాయిలోనైనా రాణించగలరని మరోసారి నిరూపించింది సింహాద్రి హాసిని. ఇటీవల పదో తరగతి పరీక్షల్లో మండల టాపర్‌గా నిలిచి తన గ్రామంతో పాటు ప్రభుత్వ పాఠశాల పేరును జిల్లా స్థాయిలో వినిపించిన హాసిని, ఇప్పుడు ఏపీఆర్జేసీ ప్రవేశ పరీక్షల్లో 562 ర్యాంక్ సాధించి మరో ఘనత తన ఖాతాలో వేసుకుంది. అంతేకాకుండా పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షల్లో కూడా 1200 ర్యాంక్ సాధించి ప్రతిభ చాటింది. సోంపేటలోని నర్గీత శిక్షణ సంస్థలో కోచింగ్ తీసుకోవడం తన విజయానికి ఎంతో దోహదపడిందని హాసిని పేర్కొంది. శిక్షణ సంస్థ బోధనా విధానం, ఉపాధ్యాయుల క్రమశిక్షణ, తల్లిదండ్రుల ప్రోత్సాహమే తన విజయానికి ప్రధాన కారణమని తెలిపింది. ఈ సందర్భంగా గురువారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో నర్గీత శిక్షణ సంస్థ కరస్పాండెంట్, డైరెక్టర్ సంగీత పండా, నరేష్ పండా హాసినిని అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ సుమారు రూ.5 వేల విలువైన విద్యా పరికరాలను అందజేశారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమేశ్వరరావు, చంద్రశేఖర్‌తో పాటు ఉపాధ్యాయులు ఆశీర్వచనాలు అందించారు. కార్యక్రమంలో నిరంజన్ ఖడంగా, భాషా ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ సివిల్ జడ్జికి ఘనంగా వీడ్కోలు



ఇచ్ఛాపురం, మే 14 ప్రభాతవార్త : స్థానిక మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి పి.పరేష్ కుమార్ వీడ్కోలు సభ జరిగింది. బదిలీలలో భాగంగా చిత్తూరు జిల్లా పుంగనూరుకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఇచ్ఛాపురం బార్ కౌన్సిల్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా వీడ్కోలు పలికారు. ప్రెసిడెంట్ నందికి రమణయ్య రెడ్డి, సెక్రటరీ రాంబాబు వైస్ ప్రెసిడెంట్ ప్రేమలత పట్నాయక్, జాయింట్ సెక్రటరీ దక్కత కృష్ణమూర్తి రెడ్డి, ట్రెజరర్ రేవడ దేవరాజ్ రెడ్డి, యం.సోమశేఖర్ రెడ్డి, గిన్ని సీతయ్య రెడ్డి, ఎ.సత్యనారాయణ, నారాయణరావు, రంగారావు, ఎ.బైరాగిరెడ్డి, నాగరాజు పాత్రో, ప్రసాద్ రెడ్డి, యం.రాజేంద్ర ప్రసాద్, సంతోష్ కుమార్ సాహు, యస్.యల్.నారాయణ, ఉలాల భారతి దివ్య, మురళి, గోవింద్, జగ్గారావు, మనోజ్ కుమార్ సామంతో, కాళీ ప్రసాద్ పాల్గొన్నారు.

## శ్రీకాకుళంపై వీరఘట్టం టీమ్ విజయం



ఆముదాలవలస, మే 14 ప్రభాతవార్త : శ్రీకాకుళం టీంపై వీరఘట్టం టీం విజయం సాధించింది. గురువారం ఆముదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న చిరంజీవి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ సందర్భంగా వీరఘట్టం, శ్రీకాకుళం క్రికెట్ క్లబ్ మధ్య క్రికెట్ నిర్వహించారు. వీరఘట్టం క్రికెట్ టీం టాస్ గెలిచి బ్యాటింగ్ చేయడంతో 20 ఓవర్లకు 215 పరుగులు చేయగా తర్వాత వచ్చిన శ్రీకాకుళం క్రికెట్ క్లబ్ సభ్యులు 20 ఓవర్లకు 86 పరుగులుచేసి ఆలౌట్ అయింది. దీంతో వీరఘట్టం టీం విజయం సాధించారు. దీంతో వీరఘట్టం టీం గెలిచినట్లు క్రికెట్ నిర్వహణ కమిటీ సభ్యులు ప్రకటించారు. అంపైర్లుగా కిల్లి సుదర్శనరావు, స్కోరర్‌గా ఈశ్వరరావు వ్యవహరించారు. వీరఘట్టం టీంలో కనిత్కర్ 65 పరుగులు చేసి జట్టుకు విజయం చేకూర్చడంలో ప్రధాన పాత్ర పోషించాడు. కార్యక్రమంలో ఆముదాలవలస క్రీడామైదానంలో అసోసియేషన్ సభ్యులు తమ్మినేని విద్యాసాగర్, చిరంజీవి మెమోరియల్ క్రికెట్ క్లబ్ అసోసియేషన్ సభ్యులు కోరారు.

## ఏపీఆర్జేసీ ఫలితాల్లో అమరజ్యోతి విద్యార్థుల జోరు





పాతపట్నం, మే 14 ప్రభాతవార్త : బుధవారం విడుదలైన ఏపీఆర్‌జేసీ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో పాతపట్నం అమరజ్యోతి పాఠశాల విద్యార్థులు ఘన విజయం సాధించారు. ఎంపీసీ విభాగంలో ఇప్పిలి జాహ్నవి 150 మార్కులకు గానూ 129 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 229వ ర్యాంకు కైవసం చేసుకుంది. అదేవిధంగా, బైపీసీ పరిధిలో గురువెల్లి యోగేంద్ర 150 మార్కులకు 115 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 187వ ర్యాంకుతో మెరిశాడు. ఈ సందర్భంగా ప్రతిభ చాటిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.సోమేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ ఇప్పిలి మురళీకృష్ణ మరియు ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించడం పట్ల పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేస్తూ, వారి బంగారు భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## వికసించిన మే పుష్పం



కోటబొమ్మాళి, మే 14 ప్రభాతవార్త : విశ్రాంత ఉపాధ్యాయులు సామ సంజీవరావు ఇంటి వద్ద 'మే' పుష్పం వికసించింది. ఇది కేవలం ఒక మే నెలలోనే ఉద్భవిస్తుందని అందువల్లనే దీనిని 'మే' పుష్పం అని పిలుస్తారు. ఇది గులాబీ ఎరుపు రంగులో చూడముచ్చటగా ఉంటూ దీని కాండం కూడా కాడల్లా కనిపిస్తాయి. ఇది దుంప జాతికి చెందిన మొక్క. ఈ పుష్పం అరుదుగా కనిపిస్తుంది. చుట్టుపక్కల వారు వచ్చి వింతగా పరికిస్తున్నారు. ఏడాది పొడవునా దీన్ని పోషిస్తే కేవలం ఒక్క నెలలోనే ఈ పుష్పం దర్శనం ఇస్తుందని విశ్రాంత ఉపాధ్యాయుడు సంజీవరావు తెలిపారు.

## ఎమ్మెల్యే సమక్షంలో పాతపట్నం టీడీపీలో చేరికలు



పాతపట్నం, మే 14 ప్రభాతవార్త : స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సమక్షంలో పాతపట్నం మండలం మాకివలస గ్రామానికి చెందిన గేదెల హైమావతి, గేదెల శ్రీనివాసరావు మరియు మాజీ వార్డు మెంబర్ గేదెల ఆరుద్రమ్మ వీరితో పాటు వైసీపీని వీడి సుమారు 85 కుటుంబాలు మరియు ఎల్ఎన్ పేట మండలం ఆర్ అండ్ ఆర్ కాలనీ శ్యామలాపురం గ్రామం నుంచి గేదెల జగన్మోహనరావు, సుంకు రమేష్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ రేగాన మోహన్‌రావు, మాజీ వార్డ్ మెంబర్ రాజాపు ధర్మారావు, విద్యా కమిటీ చైర్మన్ లక్ష్మీనారాయణతో పాటు సుమారు 120 కుటుంబాలు, ఎల్ ఎన్ పేట గ్రామానికి చెందిన విద్యా కమిటీ చైర్మన్ కరగాన పోలయ్యతో పాటు 75 కుటుంబాలు వైసిపి నుంచి టీడీపీలో చేరినట్లు ఓ ప్రకటనలో గురువారం పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలు, స్థానిక నాయకత్వంపై నమ్మకంతో ఈ కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరినట్లు వారు తెలిపారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గోవిందరావు తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి, గతం నుంచి పార్టీలో ఉన్న వారికి సముచిత న్యాయం కల్పించడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బూత్ పరిశీలకులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రాయితీపై వ్యవసాయ యంత్రాలు, పచ్చిరొట్ట విత్తనాలు : ఏవో



పాతపట్నం, మే 14 ప్రభాతవార్త : చిన్న, సన్నకారు రైతులతో పాటు ఎస్సీ, ఎస్టీ, మహిళా రైతులకు భారీ రాయితీపై వివిధ రకాల వ్యవసాయ యంత్ర పరికరాలు అందిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి కె.సింహాచలం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాటరీ స్ప్రేయర్లు, పవర్ స్ప్రేయర్లు, నూర్పిడి యంత్రాలు, పవర్ వీడర్లు, ట్రాక్టర్లు, పవర్ టిల్లర్లు, ట్రాక్టర్‌తో నడిచే కల్టివేటర్లు, రోటవేటర్లు వంటివి సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, మహిళా రైతులకు 50 శాతం రాయితీ ఉండగా, ఇతర రైతులకు 40 శాతం రాయితీ వర్తిస్తుందని వివరించారు. అర్హులైన రైతులు ఈనెల 19వ తేదీలోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఆన్‌లైన్ పట్ల అవగాహన లేని వారు సమీప రైతు సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఈ దరఖాస్తులను పరిశీలించిన అనంతరం మే 23 నుంచి 25 వరకు లాటరీ పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేస్తామని, కౌలు రైతు కార్డు పొందిన వారు కూడా దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు ఖరీఫ్2026 సీజన్ సమీపిస్తున్న నేపథ్యంలో రైతులకు 50 శాతం రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలను పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని సింహాచలం వెల్లడించారు. రైతు సేవా కేంద్రాల ద్వారా జీలుగా, కట్టెజనుము విత్తనాలు పంపిణీ చేస్తున్నామని, అవసరమైన రైతులు వెంటనే గ్రామ విఏఏ, విహెచ్ఏ, ఎంపిఈఓలను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం 10 కేజీల జీలుగా విత్తనాలకు రూ.800, కట్టెజనుము విత్తనాలకు రూ.770 చెల్లించి సబ్సిడీపై పొందవచ్చని తెలిపారు. ముఖ్యంగా వరి, మొక్కజొన్న సాగుకు ముందు పచ్చిరొట్ట పంటలు వేయడం వల్ల భూమి సారవంతమై నాణ్యమైన దిగుబడి వస్తుందని, రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## అక్రమ ఇసుక రవాణాపై సబ్ కలెక్టర్ కొరడా... రెండు ట్రాక్టర్లు సీజ్



సీతంపేట, మే 14 ప్రభాతవార్త : భామిని మండలం బత్తిలి గ్రామ పరిధిలోని వంశధార నదిని పాలకొండ సబ్ కలెక్టర్ పవర్ స్వప్నిల్ జగన్నాధ్ గురువారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఒడిశా రాష్ట్రానికి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్లను భామిని తహసీల్దార్ బత్తిలి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోకు అప్పగించారు. అనంతరం చెక్‌పోస్ట్ రిజిస్టర్లను సబ్ కలెక్టర్ పరిశీలించి, అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అరికట్టేందుకు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సబ్ కలెక్టర్ హెచ్చరించారు.

## పదిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు




మెలియాపుట్టి, మే 14 ప్రభాతవార్త : మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి 500 పైబడి మార్కులు సాధించిన పదిమంది విద్యార్థులకు అభినందిస్తూ పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సౌజన్యంతో స్కూల్ ఫస్ట్ క్లాస్ విద్యార్థికి రూ.3,000 నగదు, సెకండ్ క్లాస్ విద్యార్థికి 2,000 రూపాయల నగదు, మిగతా ఎనిమిది మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 1000 రూపాయల చొప్పున నగదు ప్రోత్సాహకాన్ని శ్రీకాకుళం టిడిపి పార్లమెంటరీ నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రెటరీ (కార్యనిర్వాహణ కార్యదర్శి) అనపాన రాజశేఖర్ రెడ్డి అందజేయడం జరిగింది. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో హెచ్ఎం డి.మహాలక్ష్మి అధ్యక్షతన నగదు ప్రోత్సాహకం, అభినందన సభ జరిగింది. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి1 ఎస్ .దేవేంద్రరావు, ఎంఈఓ 2 మల్లారెడ్డి పద్మనాభం, హౌసింగ్ ఏఈ కింజరాపు గణేష్, పాఠశాల హెచ్ఎం మహాలక్ష్మి, ఉపాధ్యాయ సిబ్బంది. స్కూల్ కమిటీ చైర్మన్ బురగాన చినబాబు, మాజీ ఎంపీపీ బైరిసింగి లక్ష్మీనారాయణ, తాజా మాజీ సర్పంచ్ ప్రతినిధులు రేఖాన వాసు, మాలతి శ్రీధర్, మెలియాపుట్టి టిడిపి యూనిట్ కన్వీనర్ దుక్క శంకర్ రెడ్డి, మండల ఐటీడీపీ కన్వీనర్ ఒట్టికుళ్ల చక్రి, స్థానిక టిడిపి నాయకులు, గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది స్థానిక యువత తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలను తెలియజేస్తూ అభినందించారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఇచ్ఛాపురం, మే 14 ప్రభాతవార్త : స్థానిక ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ కొలిగాం సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఫకీరుపేట, గొల్లవీధి, రత్తకన్న, మండపల్లి, బాలకృష్ణాపురం, మశాఖపురం, జగన్నాధపురం, కొలిగాంలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని పలాస ఈఈ అర్.యజ్ఞేశ్వర రావు చెప్పారు. లైన్ మరమ్మతులు కారణంగా ఉదయం 9 నుండి 2 వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని చెప్పారు.

## గుండెపోటుతో మాజీ సర్పంచ్ నాగు మృతి



కోటబొమ్మాళి, మే 14 ప్రభాతవార్త: మాసాహెబ్‌పేట పంచాయతీ మాజీ సర్పం చ్, కమలనాభపురంకు చెందిన గడ్డవలస నాగభూషణరావు (55) గురువారం మధ్యాహ్నం గుండెపోటుతో మృతి చెందాడు. నాగభూషణరావు ఇటీవలే తాజాగా రియల్ ఎస్టేట్ వ్యాపారంలో అడుగుపెట్టి అదే పనిపై సింగుపురం సమీపంలో గల కొన్ని ఫ్లాట్లను కొంతమంది కొనుగోలుదారులకు చూపించేందుకు తీసుకొని వెళ్ళాడు. అయితే ఈ తరుణంలో ఆకస్మికంగా ఛాతిలో నొప్పి రావడంతో తనతో ఉన్న మిత్రులు శ్రీకాకుళంలో ఒక ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. అయితే నాగభూషణరావు అప్పటకే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడు నాగభూషణరావు రాజకీయ ప్రస్థానంలో అన్ని పార్టీల కార్యకర్తలు, నేతలతో కలగలుపుగా ఉండేవాడని, నాగభూషణరావు లేని లోటు తీర్చలేనిది అని సర్వత్రా చర్చించుకుంటున్నారు. మృతుడు నాగభూషణరావుకు భార్య సాయమ్మ, ఇరువురు కుమార్తెలు ఉన్నారు. ఇందులో పెద్ద కుమార్తెకు వివాహం జరిగింది. చిన్న కుమార్తె ఉన్నత విద్యను అభ్యసిస్తుంది. ఈయన మృతి పట్ల వై.సి.పి రాష్ట్ర పంచాయతీరాజ్ ఉపాధ్యక్షుడు నూక సత్యరాజు, వై.సి.పి జిల్లా ఉపాధ్యక్షుడు అన్నెపు రామారావు, నియోజకవర్గ బీ.సీ సెల్ అధ్యక్షుడు పేడా డ వెంకటరావు, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షుడు సింగుపురపు వినోద్ కుమార్, రైతు విభాగం అధ్యక్షుడు బగాధి దివాకర్‌తో పాటు పలువురు నేతలు, కార్యకర్తలు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

## ఏపీఆర్‌జేసీలో మెరిసిన ఆశీష్



కోటబొమ్మాళి, మే 14 ప్రభాతవార్త : మండలం సింహాద్రిపురంకు చెందిన బర్ల ఆశిష్ గురువారం తాజాగా విడుదలైన ఏ.పీ.ఆర్.ఎస్ 6వ తరగతి ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంక్ (93/100) సాధించాడు. రాష్ట్రస్థాయిలో ర్యాంక్ సాధించి పాఠశాల పేరును రాష్ట్రస్థాయిలో ఇనుమడింపజేసి నందుకు కోటబొమ్మాళి ఎం.ఈ.ఓ డబ్బీరు గోవిందరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొండు నారాయణరావు, ఎస్.ఎం.సి చైర్మెన్ రాజాపు జయమ్మ, సి.ఆర్.పి బొడ్డాపు శ్రీనివాసరావు, తల్లిదండ్రులు సుందరరావు, తేజోవతి అభినందించారు. ఈ సందర్భంగా ఆశిష్‌కు మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా ఎంఈఓ గోవిందరావు మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో గల ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు కూడా రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించగలరని ఆశిష్ నిరూపించాడని కొనియాడారు. లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి చదివించే ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉత్తమ ర్యాంకులు సాధించగలవని ఆయన స్పష్టం చేశారు.

# శ్రీకాకుళం వార్త



## వరాహా లక్ష్మీనరసింహ దేవస్థానం సభ్యుడిగా సుసరాపు



కోటబొమ్మాళి, మే 14 ప్రభాతవార్త: మేజర్ పంచాయతీ కోటబొమ్మాళి గ్రామానికి చెందిన సుసరాపు చిరంజీవులు కుమారుడు గణపతి శర్మని ప్రముఖ పుణ్య క్షేత్రం సింహాచలం శ్రీ వరహా లక్ష్మీ నరసింహాస్వామి దేవస్థానానికి ప్రభుత్వం ట్రస్టు బోర్డు సభ్యునిగా నియమించింది. చైర్మన్‌గా గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు, సభ్యులుగా 16 మందిని నియమించడం జరిగిందని గణపతి శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. అయితే ఈయన నియామకం టెక్కలి నియోజక వర్గానికి, కోటబొమ్మాళి గ్రామానికి గర్వకారణమని రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును, రాష్ట్ర ఐటీ మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ను, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును గోవిందరాజులు కృతజ్ఞతలు తెలిపారు. మాపై చూపిస్తున్న ఈ ప్రేమాభిమానాలకు ఎల్లవేళలా కృతజ్ఞతులమని బోయిన గోవిందరాజులు తెలిపారు.

## సీఎం పర్యటనకు సంబంధించి అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్

### పటిష్ట భద్రతా ఏర్పాట్లపై అధికారులకు జిల్లా ఎస్పీ కీలక సూచనలు



శ్రీకాకుళం, మే 14 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 16వ తేదీన శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో పర్యటించనున్న నేపథ్యంలో, గురువారం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, సీఎం ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ అదనపు ఎస్పీ కృష్ణారావు మరియు ఇతర శాఖల అధికారులతో కలిసి అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ నిర్వహించి, ఏ.ఎస్.ఎల్ బృందం ముఖ్యమంత్రి పర్యటనపై ముందస్తు భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి హెలికాప్టర్ దిగేందుకు నిర్ణయించిన హెలిప్యాడ్ ప్రాంతం, సభా ప్రాంగణం ప్రజలతో ముఖాముఖి నిర్వహించే స్థలం, కార్యకర్తల సమావేశ ప్రదేశం, ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం (డంపింగ్ యార్డు) సందర్శన ప్రాంతం, వాహనాల పార్కింగ్ స్థలాలు మరియు ముఖ్యమంత్రి కాన్వాయ్ రూట్ మ్యాప్‌ను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. హెలిప్యాడ్ చుట్టూ బారికేడింగ్, బహుస్థాయి భద్రతా వలయాలు, సభా వేదిక భద్రత, ప్రజలు మరియు కార్యకర్తల ప్రవేశ–నిష్క్రమణ మార్గాలు, ట్రాఫిక్ మళ్లింపు, అత్యవసర సేవల అందుబాటు, కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు, సీసీ కెమెరాల పర్యవేక్షణ తదితర అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి భద్రతా లోపాలు తలెత్తకుండా అన్ని శాఖల మధ్య సమన్వయంతో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి ఆదేశించారు. వాహనాల పార్కింగ్ మరియు ట్రాఫిక్ నిర్వహణలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.శ్రీనివాసరావు, ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి, డీఎస్పీలు రాజాకుమార్, డి.లక్ష్మణరావు, టి.భవాని, గోవిందరావు, భాస్కర్ రెడ్డి, శేషాద్రి, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ ఇమ్మాన్యువేల్ రాజు, పోలీసు, రెవెన్యూ, ఇంటెలిజెన్స్ , ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 16న నరసన్నపేటలో సీఎం పర్యటన

### నరసన్నపేట శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి



శ్రీకాకుళం, మే 14 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 16వ తేదీన నరసన్నపేట నియోజకవర్గంలో పర్యటన సందర్భంగా పర్యటన ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నట్లు నరసన్నపేట శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి వెల్లడించారు. ముఖ్యమంత్రి నరసన్నపేటలో నిర్వహిం చనున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమ నేపథ్యంలో గురువారం ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. తామరాపల్లి వద్ద ఏర్పాటు చేయుచున్న హెలీపాడ్ పనులను ఆయన పరిశీలించారు. మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారన్నారు. గత కొన్ని రోజుల నుండి జిల్లా కలె క్టర్, జిల్లా ఎస్పీ, అధికారులు పనిచేస్తున్నట్లు చెప్పారు. నరసన్నపేటలో ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని చెప్పారు. నరసన్నపేట పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. ముఖ్యమంత్రి రాకతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పలాస సబ్ ట్రెజరీ ఆఫీసర్‌కి వినతి



పలాస, ప్రభాతవార్త : పలాస, వజ్రపుకొత్తూరు మండలాల్లో పనిచేస్తున్న వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఆరోగ్య సిబ్బంది ఆర్థికపరమైన బిల్లులు మరియు న్యాయపరమైన అంశాలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పలాస సబ్ ట్రెజరీ ఆఫీసర్ శ్రీధర్ మాట్లాడుతూ సాధ్యాసాధ్యాలు పరిశీలించి ప్రభుత్వ ఉత్తర్వులు అనుసరించి.. న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలాస ఏపీఎన్జీవో అధ్యక్షులు బోనెల గోపాల్, సెక్రెటరీ బి.ఉపేందర్ రావ్ ఇరిగేషన్ అధికారి పొట్నూరు శ్రీనివాసరావు వెటర్నరీ లైవ్ స్టాక్ ఇన్స్పెక్టర్ కొర్ల కళ్యాణ్ చక్రవర్తి ఆరోగ్య సిబ్బంది శ్రీమతి వై పద్మావతి రాణి ప్రభ,సరస్వతి , మేరీబాయ్ మహాలక్ష్మి , రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరి మృతి



పలాస, ప్రభాతవార్త : నందిగాం మండలం కొండ తెంబూరు గ్రామ సమీప జాతీయ రహదారిపై గురువారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. శ్రీకాకుళం నుంచి ఒడిస్సా వైపు కూరగాయలు లోడుతో వెళ్తున్న బొలెరో వాహనం అదుపుతప్పి డివైడర్ పైనుంచి వ్యతిరేక దిశలో ఉన్న రోడ్డు పైకి దూసుకుపోయింది. అదే సమయంలో ఎదురుగా వస్తున్న లారీ ఢీకొనడంతో వ్యాన్ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందగా... తీవ్ర గాయాలు పాలైన క్లీనర్ను టెక్కలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు, నేషనల్ హైవే సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని క్రేన్ సహాయంతో వాహనాలను సురక్షిత ప్రాంతానికి తరలించి ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పిచ్చిమొక్కలు తొలగించండి



పలాస, ప్రభాతవార్త : పలాస మండలం రెంటికోట కాలనీలో స్థానిక సంఘమిల్లు వద్ద పిచ్చి మొక్కలను శుభ్రపరచమని రెంటికోట స్థానిక సచివాలయంలో గ్రామ కార్యదర్శి సద్గున బాబుకు రెం టికోట గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంఘమిల్లు చుట్టుపక్కల పిచ్చిమొక్కలతో ఉండటం వలన అదికంగా దోమల బెడద ఎక్కువ ఉంది దాని వలన గ్రామంలో ప్రజలు ఆనారోగ్యానికి గురౌతున్నారు. కావున ధయచేసి ఆ ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని శుభ్రపరచాలని గ్రామ ప్రజలు కొరారు. కార్యక్రమంలో బోమ్మాలి. దాలయ్య, వేణుయాధవ్, పారిగ రాదకృష్ణ, మహారణ ప్రదీప్, బొమ్మాలి మణికంట, సాయి, శ్రీదర్ ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

15 -5Pg9th cheli.qxd:15 -5Pg9th cheli.qxd  1/1/02  6:26 AM  Page 1



# వేడిని తరిమే డ్రింక్



ఎండలు మండిపోతున్నాయ్ ! ఈ తరుణంలో వేడిని తరిమికొట్టి, శరీరానికి చలువనిచ్చే ఆహార పదార్థాలు, పానీయాలు తీసుకోవడం మామూలే. మరి, డ్రింక్స్ విషయానికొస్తే.. మజ్జిగ, కొబ్బరి నీళ్లు, చెరుకురసం.. వంటివి తీసుకుంటుంటాం. అయితే వీటితోపాటు ఇంట్లోనే సులభంగా తయారుచేసుకోగలిగే, తక్షణమే శరీరానికి చల్లదనాన్ని అందించే పుదీనా జల్ జీరా డ్రింక్‌ని మీరెప్పుడైనా ట్రై చేశారా? మరింకెందుకాలస్యం..

**కావాల్సినవి :** పుదీనా ఆకులు-అర కప్పు, నిమ్మరసం-6 టేబుల్ స్పూన్లు, నల్ల ఉప్పు-2 టీ స్పూన్లు, నీళ్లు-8 కప్పులు, జీలకర్ర-2 టేబుల్ స్పూన్లు , కొత్తిమీర - అర కప్పు, అల్లం తురుము- 2 టేబుల్ స్పూన్లు, చక్కెర-4 టేబుల్ స్పూన్లు, చింత పండు గుజ్జు - 2 టేబుల్ స్పూన్లు , ఉప్పు- టీ స్పూన్, ఐసు ముక్కలు - సర్వింగ్స్‌కి సరిపడా

**తయారీ :** ముందుగా పుదీనా, కొత్తిమీర శుభ్రంగా కడిగి, సన్నగా తరుక్కోవాలి. వీటన్నింటినీ ఒక బౌల్‌లోకి తీసుకొని, అందులో చింతపండు గుజ్జు, వేయించిన జీలకర్ర, అల్లం తురుము వేసి బాగా కలుపుకోవాలి. వీటిని మిక్సీ జార్‌లోకి తీసుకొని, అందులో ఉప్పు, నల్ల ఉప్పు, చక్కెర, నిమ్మరసం, నాలుగు కప్పుల నీళ్లు పోసి పదార్థాలన్నీ బాగా బ్లెండ్ అయ్యేలా..జ్యూస్ లాగా మిక్సీ పట్టుకోవాలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని ఒక బౌల్‌లో వడకట్టుకొని మిగిలిన పిప్పిని పడేయాలి. ఈ రసంలో మిగతా నాలుగు కప్పుల నీళ్లు కూడా పోసి బాగా కలుపుకోవాలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని గాజు గ్లాసుల్లో పోసుకొని.. ఐస్ క్యూబ్స్ వేసి, నిమ్మచెక్కలు-పుదీనాతో గార్నిష్ చేసుకొని, సర్వ్ చేస్తే ఎంతో రుచిగా, చల్లచల్లగా ఉండే పుదీనా జల్ జీరా డ్రింక్ సిద్ధం. □

# వంటగది అందంగా !

**ఇంటి అలంకరణ అంటే..** హాలు, వరండా, పడకగది బాల్కనీ మాత్రమే కాదు.. వంటగది కూడా. ఎందుకంటే ఆడవాళ్లు ఎక్కువ సేపు గడిపేది అక్కడే. కాస్త ఆలోచిస్తే అందంగానే కాదు, సౌకర్యకంగానూ మార్చుకోవచ్చు. అప్పుడే వంట శుచిగా, శుభ్రంగానే కాదు.. మనమూ ఆరోగ్యంగా ఉండొచ్చు. వంటగదిలో గోడల రంగుల గురించి పెద్దగా పట్టించుకోం. కానీ, గ్రాస్‌గ్రీన్, పసుపు, గ్రే, బ్రీజీ బ్లూ, సాఫ్ట్‌గ్రే వంటిల్లు పొందిగ్గా వంటివి ఎంచుకుంటే.. మనసుకి ఉత్తేజాన్ని కలిగిస్తాయి.

గది చిన్నగా ఉన్నా విశాలంగా అనిపిస్తుంది. ఇక్కడ వాల్ ఆర్ట్ అంతగా నప్పదు. వంట సామాన్లు ఎన్ని ఉన్నా.. అవసరానికి ఏదో వెలితిగానే అనిపిస్తుంది. అలాగని ఇల్లంతా వస్తువులతో నింపేయకండి. ఎప్పుడో ఒకసారి వాడే పాత్రల్ని అక్కడి నుంచి తరలించి మరో చోట సర్దండి. పారదర్శకంగా ఉండే కంటైనర్లలో పోస్తే ఏ పప్పు ఎక్కడుందో ఇట్టే తీసుకోవచ్చు. అలానే మీరు వినియోగించే పదార్థాల పరిమాణాన్ని బట్టి వాటికి అవసరమైన డబ్బాలను ఎంచుకుంటే స్థలం సరిపోవడం లేదనే సమస్య ఉండదు. ఇక, ఇప్పుడు పనిని సులువు చేసే మార్గాలెన్నో ఉన్నాయి. ఇందుకోసం గ్యాసు వెనక గోడపై జిడ్డు చేరకుండా లింట్ ఫ్రీ షీట్స్ దొరుకుతున్నాయి. వాటిని వేసుకుంటే త్వరగా శుభ్రం చేసేయొచ్చు. అలానే షెల్ఫ్ ర్యాకుల్లో వేసుకునేందుకు, ఆయిల్, వాటర్ ఫ్రీ, పేపర్స్‌ని ఎంచుకోండి. ఇవి అందంగా కనిపించడమే కాదు.. తరచూ మార్చాల్సిన అవసరమూ ఉండదు. టీ, కాఫీ పొడులూ, పంచదార వంటివాటితో పాటు పచ్చళ్లు, మసాలాలు వంటివాటిని వేడివేడిగా పెట్టే బదులు ఆర్గనైజింగ్ ట్రేల్లో పెట్టేస్తే సరి. అవసరమైనప్పుడు అన్నీ ఒకే చోట దొరికేస్తాయి. ఒద్దికగానూ ఉంటాయి. వంట గదికి అనుకుని బాల్కనీ ఉంటే. అక్కడ చిన్న చిన్న కుండీల్లో మనకు కావాల్సిన కొత్తిమీర, పాలకూర, పుదీనా వంటి మొక్కల్నీ పెంచుకోవచ్చు. ఇవి వేగంగా పెరుగుతాయి. తాజా ఆకులు వంటకాలకు రుచినీ పెంచుతాయి. □



# ఈ కాలంలో మేకప్ చెదిరి పోకుండా..



చెమట, ఉక్కపోత, వీటిని తట్టుకుంటూ అందాన్ని సంరక్షించుకోవడం అంత ఈజీ కాదు. ఇక మేకప్ వేసుకునే వారికి ఇది మరింత సవాలు! అయితే కొన్ని చిట్కాలు పాటించడం వల్ల ఈ కాలంలోనూ మేకప్ చెదిరిపోకుండా, ఎక్కువ సమయం నిలిచి ఉండేలా కాపాడుకోవచ్చు.

వేసవిలో ఎంత లైట్‌గా మేకప్ వేసుకుంటే అంత మంచిది. అది కూడా జెల్ లేదా నీటి ఆధారిత మేకప్ ఉత్పత్తులు ఉపయోగించడం వల్ల ఎంత వేడికి కరిగి పోకుండా జాగ్రత్తపడచ్చు.మేకప్ వేసుకోవడానికి అరగంట ముందు ఐస్‌క్యూబ్‌తో మర్దన చేసుకోవడం మంచిది. ఈ క్రమంలో ఒక మస్లిన్ క్లాత్‌లో ఐస్‌క్యూబ్‌ను చుట్టి.. ముఖంపై నెమ్మదిగా రుద్దుకోవాలి. ఇది అధిక చెమటను తగ్గించి మేకప్ చెదిరిపోకుండా చేస్తుంది. ఎండ వేడికి ఫౌండేషన్ త్వరగా కరిగిపోతుంది. కాబట్టి దీనికి బదులు సిసి క్రీమ్ ఉపయోగించడం మేలు. ప్రైమర్ కూడా వేడికి మేకప్ కరిగిపోకుండా కాపాడుతుంది. అయితే వీటిలోనూ నీటి ఆధారిత ఉత్పత్తుల్ని ఎంచుకోవడం మంచిది. ప్రస్తుతం ఇవి స్ప్రే రూపంలో కూడా లభిస్తున్నాయి. ఈ కాలంలో కంటి మేకప్ విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. కాటుకకు బదులు వాటర్‌ప్రూఫ్ లిక్విడ్ లైనర్, మ్యాట్ తరహా ఐషాడో ప్రైమర్.. వంటివి ఎంచుకుంటే వేడికి కరిగిపోకుండా జాగ్రత్త పడవచ్చు.మేకప్ వేసుకున్నా వేసుకోకపోయినా ఈ కాలంలో సన్‌స్క్రీన్ మాత్రం తప్పనిసరి. అయితే మేకప్ వేసుకునే వారు దీన్ని అప్లై చేసుకోవాలను కుంటే స్ప్రే తరహాది ఎంచుకోవడం మంచిది. ఈ క్రమంలో మేకప్ పూర్తయ్యాక సన్‌స్క్రీన్‌ను స్ప్రే చేసుకోవాలి. వేసవిలో టి-జోన్ (నుదురు, ముక్కును కలిపే ప్రాంతం) ఎక్కువ జిడ్డుగా కనిపిస్తుం టుంది. కాబట్టి మేకప్ పూర్తయ్యాక ఈ భాగంలో మరోసారి పౌడర్‌తో టచప్ ఇవ్వడం మర్చిపోవద్దు. ఈ కాలంలో షిమ్మర్ (మెరుపు ఆధారిత) మేకప్ ఉత్పత్తులకు దూరంగా ఉంటేనే సహజసిద్ధమైన లుక్‌ని సొంతం చేసుకోవచ్చు. ఇక మేకప్ పూర్తయ్యాక సెట్టింగ్ స్ప్రేను ఉపయోగిస్తే.. మేకప్ ఎక్కువ సమయం నిలిచి ఉండడంతో పాటు తాజా లుక్ మీ సొంతమవుతుంది. □



# పిలిస్తే పలికే జగన్నాథుడు

**పాండవులను అవమానించాలనుకున్న** దుర్యోధనురడు వారి వద్దకు దుర్వాస మునిని పంపాడు. శిష్యులతో సహా వెళ్లిని ముని తాము ఆకలితో వచ్చామని చెప్పాడు. అది విన్న ధర్మజుడు మీరాకతో మా పర్ణశాల పావనమైంది. స్నానంచేసి రండి, భోజనం సిద్ధం చేస్తా అన్నాడు. అందరికి ఎలా వడ్డిస్తాడో చూద్దాం అనుకున్నాడు దుర్వాసముని. అక్షయపాత్ర నుంచి రోజుకొక్కసారే ఆహారం లభిస్తుంది. ఇప్పుడేం చెయ్యాలి? అనుకుంది ద్రౌపది. భక్తితో కృష్ణుణ్ణి స్మరించి నిండుసభలో నన్ను దుశ్శాసనుడు అవమానించగా ఆదుకున్నావు! ఇప్పుడు మహర్షి గణానికి అతిథ్యమివ్వడంలో భంగం కలగనివ్వకు కృష్ణ అంటూ వేడుకుంది. శ్రీకృష్ణుడు క్షణాల్లో ప్రత్యక్షమై, బాగా ఆకలిగా ఉంది. తినడానికి ఏమైనా ఇవ్వమ్మా అన్నాడు. నువ్వు కూడా నన్ను పరీక్షిస్తున్నావా? అంటూ బిక్కమొహం పెట్టి సమస్యను వివరించింది ద్రౌపది. కృష్ణుడు నవ్వి అక్షయపాత్రను తెమ్మని చెప్పాడు. అక్షయపాత్ర అడుగున అతుక్కుని ఉన్న మెతుకును చూపి దీనిని పెట్టామన్నాడు. ద్రౌపతి అలానే చేసింది. అది తిని, దుర్వాసుడు ఆశీర్వదించి వెళ్లాడు, దిగులు పడకు అన్నాడు. ముని బృందానికి అక్షయపాత్రలోంచి వడ్డించగా అందరూ తృప్తిగా తిన్నారు. కృష్ణుడి మహత్తుకు ద్రౌపదితో బాటు పాండవులంతా సంతోషించారు. భక్తుల పట్ల భగవంతుడికి ఎంత కరుణో చూడండి. పిలిచిన క్షణమే వచ్చి ఆదుకున్నాడు అన్నాడు దుర్వాసుడు తన శిష్యులతో. □

# చంటి పిల్లల్లో సమస్య..



**చంటి పిల్లల్లో తరచూ ఎదురయ్యే సమస్య మలబద్ధకం.** పిల్లలు చురుగ్గా ఉంటే మనకే బాధా ఉండదు. కానీ ఇలాంటి సమస్యలు ఎదురవ్వగానే కంగారుపడి డాక్టర్ దగ్గరికి పరుగుపెడతాం. అలా చేయడం మంచిదే అయినా, ఈ చిట్కాలు పాటించి చూడండి. ఫలితం ఉంటుంది. చిన్నపిల్లలకి వ్యాయామాలేంటి అనుకుంటున్నారా? ఇది తేలిక పాటి వ్యాయామం. బుజ్జాయిని వెల్లకిలా పడుకోబెట్టి, కాళ్లను సైకిల్ తొక్కిన మాదిరిగా చేయాలి. అలా కాసేపు చేస్తే పేగుల్లో కదలిక జరిగి మలబద్ధకం తొలగిపోతుంది. వేడినీటితో స్నానం చేయించాలి. దీని వల్ల వారి శరీరానికి చక్కని ఉపశమనం లభిస్తుంది. శరీర భాగాలన్నీ చురుగ్గా మారతాయి. బుజ్జాయి పొట్ట ఖాళీ అవుతుంది. బుజ్జిపొట్టపై కొబ్బరినూనె రాసి చేత్తో సున్నితంగా వృత్తాకారంలో మసాజ్ చేయండి. దీని వల్ల పేగు కదలికలు మెరుగు వుతాయి. సమయానికి పాలు పట్టాలి. అలాగే ఏడాది దాటిన చిన్నారులకి సమయానుగుణంగా కొద్దిగా మంచి నీటిని కూడా తాగించాలి. ఘనాహారం పెడుతుంటే. మెత్తగా ఉడికించిన బార్లీ, గోధుమ ఓట్స్ వంటి పీచు ఉండే ఆహారపదార్థాలను పెట్టాలి. ఇవి మలబద్ధాకాన్ని తగ్గిస్తాయి. *

# సంతోషాన్నిచ్చే సబ్బు బుడగలు !



**సాధారణంగా ఒత్తిడి పెద్దల్లోనే** ఉంటుందనుకుంటాం. కానీ, పిల్లల్లోనూ ఎక్కువే అంటున్నాయి పలు అధ్యయనాలు. దీన్ని తగ్గించడానికి పనిచేస్తుందో సరదా ఆట. అదే సోప్ బబుల్ గేమ్. విన్నట్లే ఉంది కదూ! చిన్నప్పుడు మనం నీళ్లల్లో కాస్త సర్ఫ్ కలిపి బొప్పాయి ఆకుల గొట్టల సాయంతో బుడగల్ని సృష్టించి సంబరపడిపోయేవాళ్లం. ఇప్పుడు దాన్నే మీ చిన్నారికీ నేర్పించండి. ఇందుకోసం మూడు వంతుల నీళ్లు, ఒక వంతు సర్ఫ్ తీసుకోండి అందులోనే ఓ చెంచా గ్లిజరిన్ కూడా చేర్చి బాగా గిలకొట్టండి. అందులో రింగులాంటిదాన్నో, బొప్పాయి ఆకు కాడనో ముంచి తీసి వారిని బలంగా ఊదమనండి ఎన్ని బుడగలు వస్తాయో! గాల్లోకి ఎగిరే ఆ బబుల్స్‌ని పట్టుకోవడానికి ప్రయత్నించడంలో వారెంతో సంతోషపడిపోతారు. ఇలా ఉదయమో, సాయంత్రమో ఆరుబయటఆడితే.. బబుల్స్‌కాస్తా కాంతి పరావర్తనం కారణంగా రంగుల్లోకి మారి ఆకట్టుకుంటాయి. మెదడుకీ తగినంత ఆక్సిజన్ అంది చురుగ్గా పనిచేస్తుంది. ఒంట్లో రక్త సరఫరా సక్రమంగా జరుగుతుంది. ముఖ్యంగా ఈ ఆట వల్ల ఆనందాన్ని కలిగించే హార్మోన్లు విడుదలై ఒత్తిడినీ తగ్గిస్తాయి. □

## తార

# ప్రేక్షకుల ముందుకు 'దూరదర్శని'



'సువిక్షిత్, గీతికా రతన్ జంటగా ఓ యదార్థ సంఘటన ఆధారంగా రూపొందుతోన్న ఫీల్‌గుడ్ లవ్ ఎంటర్‌టైనర్ దూరదర్శని. కలిపింది ఇద్దరిని ఉపశీర్షిక. కార్తికేయ కొమ్మి దర్శకత్వంలో వారాహ మూవీ మేకర్స్ పతాకంపై జయ శంకర్ రెడ్డి.ఎం, పాటిమీది సంతోష్ ఈ చిత్రాన్ని నిర్మించారు. నేడు ప్రేక్షకుల ముందుకు రానుంది. థియేట్రికల్‌గా మంచి ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతున్న ఈ సినిమా ప్రీరిలీజ్ వేడుక హైదరాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి హీరో ప్రియదర్శి, రాజు వెడ్స్ రాంబాయ్ చిత్ర దర్శకుడు సాయి కంపాటి హాజరయ్యారు. దర్శకులు సాయిలు కంపాటి మాట్లాడుతూ టైటిల్ బాగుంది. 90వ దశకంలో పుట్టిన అందరికి కనెక్ట్ అవుతుంది. తప్పకుండా సినిమా అందరికి నచ్చుతుందని ఆశిస్తున్నాను అన్నారు ప్రియదర్శి మాట్లాడుతూ ఇలాంటి కొత్త సినిమాను సపోర్ట్ చేయాలని ఉంది. ఈ సినిమా ట్రైలర్ చూడగానే నా చిన్నప్పటి రోజులు గుర్తొచ్చాయి. ఆ రోజుల్లో అందరికి ప్రపంచాన్ని పరిచయం చేసింది దూరదర్శని. నేను కూడా చిన్నప్పుడు దూరదర్శనిలో సినిమాలు చూసి ఇన్‌స్పయిర్ అయ్యి నటుడిగా మారాను జెమిని సురేష్ మాట్లాడుతూ నాలోని నటుడిని చూసుకునే అవకాశం దూరదర్శని సినిమా ద్వారా కలిగింది. ఈ సినిమాలో నటించడం నాకెంతో సంతోషానిచ్చింది. చిత్ర దర్శకుడు కార్తికేయ కొమ్మి మాట్లాడుతూ ఖిఖిఅందరికి చిన్న సినిమాలా కనిపిస్తున్న ఈ సినిమా విడుదల తరువాత ఆ ఫీల్ పోతుంది. హీరో, హీరోయిన్‌ల పర్‌ఫార్మెన్స్ ఈ చిత్రానికి హైలైట్‌గా ఉంటుంది. సినిమాలో ఉన్న ఎమోషన్ అందరి హృదయాలకు హత్తుకుంటుంది అన్నారు.

# 'పెద్ది' ముంబైలో మ్యాసివ్ ట్రైలర్ లాంచ్



'పెద్ది' గ్రాండ్ పాన్ ఇండియా ప్రమోషన్స్ ముంబైలో మ్యాసీవ్ ట్రైలర్ లాంచ్, భోపాల్‌లో ఏఆర్ రెహమాన్ లైవ్‌లో మెగా సాంగ్ పెర్ఫార్మెన్స్ మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తన మచ్ అవైటెడ్ రస్టిక్ స్పోర్ట్స్ డ్రామా`పెద్దితో బాక్సాఫీస్ తుఫాన్ సృష్టించేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్సెస్‌లో చరణ్ పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలు పెంచాయి. ఇప్పుడు ఈ చిత్రానికి పాన్ ఇండియా స్థాయిలో మ్యాసీవ్ ప్రమోషన్స్ ప్రారంభమవుతున్నాయి.బుచ్చిబాబు సానా దర్శకత్వంలో నిర్మాత వెంకట సతీష్ కిలారు వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై`పెద్దిని భారతీయ సినిమాకు కొత్త అనుభూతిని ఇచ్చే విజువల్ స్పెక్టకిల్‌గా రూపొందించారు. ఇప్పుడు ఆ ఎక్సయిట్మెంట్ మరింత పెంచుతూ ముంబై, భోపాల్ నగరాల్లో రెండు భారీ ఈవెంట్స్ ప్లాన్ చేశారు. ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న థియేట్రికల్ ట్రైలర్‌ను మే 18న ముంబైలో గ్రాండ్ ఈవెంట్ లో విడుదల చేయనున్నారు. ఈ ఈవెంట్ ద్వారా సినిమా భారీ కాన్వాస్‌ను జాతీయ మీడియా, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు పరిచయం చేయనున్నారు. ముంబై ట్రైలర్ లాంచ్ తర్వాత, చిత్ర బృందం ఈ కథ మూలాలను సెలబ్రేట్ చేయడానికి హార్ట్ అఫ్ ఇండియాగా పిలిచే భోపాల్‌కు వెళ్లనుంది. మే 23న అక్కడ స్పెషల్ సాంగ్ లాంచ్ ఈవెంట్ నిర్వహించనున్నారు.

# డిస్ట్రిబ్యూటర్లకు, నిర్మాతలకు సమస్యలు ఉన్నాయి !



ఎగ్జిబిటర్లకు మాత్రమే కాదు.. డిస్ట్రిబ్యూటర్లకు, నిర్మాతలకు కూడా సమస్యలు ఉన్నాయని తెలుగు సినీ నిర్మాతలు అన్నారు. తాము ఇబ్బందు ల్లో ఉన్నామని, పర్సెంటేజ్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎగ్జిబిటర్లు ఇటీవల ప్రెస్ మీట్ నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై తెలుగు నిర్మాతలు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ ప్రెస్ మీట్‌లో నిర్మాతలు యలమంచిలి రవిశంకర్, సూర్యదేవర నాగవంశీ, సాహుగారపాటి, సుధాకర్ చెరుకూరి, వెంకట సతీష్ కిలారు తదితరులు పాల్గొన్నారు. ఎగ్జిబిటర్లు ఏక పక్షంగా ప్రెస్ మీట్ నిర్వహించి బెదిరించినట్టుగా మాట్లాడటం సరికాదని, అందరం కూర్చొని మాట్లాడుకొని సమస్యను పరిష్కరించుకోవాలని నిర్మాతలు అన్నారు. ఎగ్జిబిటర్ల సమస్యను పరిష్కరించడానికి తాము సిద్ధంగా ఉన్నామని, అదే సమయంలో తమ సమస్యలకు కూడా పరిష్కారం కావాలని నిర్మాతలు అన్నారు. నిర్మాత యలమంచిలి రవిశంకర్ మాట్లాడుతూ.. ఈ ప్రెస్ మీట్ ముఖ్య ఉద్దేశం ఏంటంటే, నిన్న ఎగ్జిబిటర్స్ ప్రెస్ మీట్ నిర్వహించి వారికి అన్యాయం జరుగుతుందని చెప్పడం జరిగింది. ఈ అంశంపై నిర్మాతల కోణం కూడా తెలియజేయాలని, నిజానిజాలు తెలపాలనే ఉద్దేశంతో ఈ ప్రెస్ మీట్ నిర్వహిస్తున్నాము. ఎగ్జిబిటర్లు బాగా ఇబ్బందులు పడుతున్నారు, అందుకే పర్సెంటేజ్ విధానానికి రావాలి అనుకుంటున్నామని తెలిపారు. నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ.. "ఎకో సిస్టమ్ లో ఒకరు బాగోకపోతే ముగ్గురూ బాగోరు. ఎగ్జిబిటర్, డిస్ట్రిబ్యూటర్, ప్రొడ్యూసర్ ముగ్గురూ బాలేదు. ప్రెస్ మీట్ పెట్టి ఎగ్జిబిటర్ల పరిస్థితి బాలేదని చెప్పారు. కానీ, డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతల పరిస్థితి కూడా అలాగే ఉంది. కొన్ని నెలల నుంచి చూస్తూనే ఉన్నాం. కంటెంట్ లేక శ్రీరాములు లాంటి థియేటర్‌ను మూసేయాల్సి వచ్చిందని వాళ్ళే చెప్పారు.

# 'రాజా ది రాజా' టీజర్ లాంచ్



'రాజా ది రాజా'తో తను ప్రేక్షకులని అలరించాలని కోరుకుంటున్నాను: టీజర్ లాంచ్ ఈవెంట్ లో విజనరీ డైరెక్టర్ నాగ్ అశ్విన్ 'రాజా ది రాజా'చాలా పాషన్ తో చేసిన సినిమా. ప్రేక్షకులు సపోర్ట్ చేస్తారని ఆశిస్తున్నాను: హీరో రుత్విక్ విజనరీ డైరెక్టర్ నాగ్ అశ్విన్ లాంచ్ చేసి, రుత్విక్, అనిల్ బోయిడపు, వృందావన్ క్రియేషన్స్ 'రాజా ది రాజా' ఎంటర్టైనింగ్ టీజర్ మోస్ట్ టాలెంటెడ్, ఎనర్జిటిక్ రుత్విక్‌ను హీరోగా పరిచయం చేస్తూ వృందావన్ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాత కె. నిహారిక దాసరి చిత్రం రాజా ది రాజా. యువత తమ కలల కోసం పరుగులు తీయడం, తల్లిదండ్రులు తమ ఆశయాలను పిల్లలపై రుద్దడం వంటి నేటి తరానికి కనెక్ట్ ఎలిమెంట్స్, అందమైన ప్రేమకథతో మేళవిస్తూ ఈ చిత్రం తెరకెక్కుతోంది.విజనరీ డైరెక్టర్ నాగ్ అశ్విన్ తాజాగా ఈ చిత్ర టీజర్‌ను లాంచ్ చేశారు. దర్శకుడు , అనిల్ బోయిడపు విజన్ మొదటి ఫ్రేం నుంచే ఆకట్టుకుంటుంది. ఈ చిత్రంలో వీకే నరేష్, రుత్విక్ తండ్రి పాత్రలో కనిపిస్తారు. తండ్రి-కొడుకుల మధ్య ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని టీజర్ హత్తుకునేలా చూపించింది. హీరో హీరోయిన్ల మధ్య కనిపించిన అందమైన కెమిస్ట్రీ, యూత్‌ఫుల్ కాన్సెప్ట్, ఉన్నత స్థాయి ప్రొడక్షన్ వాల్యూస్, టెక్నికల్ బ్రిలియన్స్ టీజర్‌కి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. హాస్యం, ప్రేమ, యాక్షన్, హీరో కలలు.. ఇలా అన్ని భావోద్వేగాలను దర్శకుడు ఎంతో చక్కగా హ్యాండిల్ చేశారని టీజర్ ద్వారా తెలుస్తోంది. రవికిరణ్ బోయిడాపు సినిమాటోగ్రఫీ, మార్క్ కె రాబిన్ సంగీతం ప్రత్యేకంగా ఆకట్టుకుంటున్నాయి.ఈ అద్భుతమైన టీజర్‌తో మేకర్స్ ఒకేసారి టాలెంటెడ్ యంగ్ హీరోను, మంచి కంటెంట్ ఉన్న సినిమాను ప్రేక్షకులకు పరిచయం చేసినట్లైంది.

# 'వర్క్ ఫ్రమ్ హోమ్' ట్రైలర్ విడుదల

'వర్క్ ఫ్రమ్ హోమ్' చేయమని చెప్పడం మా సినిమాకి మరింత బలాన్ని ఇచ్చింది. ఇది పర్ఫెక్ట్ సమ్మర్ ఎంటర్‌టైనర్. ఖచ్చితంగా ఫ్యామిలీ అంతా కలిసి ఎంజాయ్ చేస్తారు: ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో 'మిస్టర్ వర్క్ ఫ్రమ్ హోమ్' టీమ్‌ఈషా ఫేం త్రిగుణ్, పాపం ప్రతాప్ ఫేం పాయల్ రాధాకృష్ణ ప్రధాన పాత్రల్లో చేస్తున్న హోల్సమ్ ఎంటర్టైనర్ 'మిస్టర్ వర్క్ ఫ్రమ్ హోమ్'. మధుదీప్ చెలికాని రచన, దర్శకత్వం వహించారు. సిహెచ్‌విఎస్‌ఎన్ బాబ్జీ సమర్పణలో లోటస్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ పై అరవింద్ మండెం నిర్మించారు. ఈ సినిమా టీజర్, పాటలకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. శ్రీ వెంకట సాయి ఫిలిమ్స్ ద్వారా ముత్యాల రామ్ దాస్ ఈ చిత్రాన్ని వరల్డ్ థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. మే 15న సినిమా గ్రాండ్‌గా థియేటర్స్‌లో రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో త్రిగుణ్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. 'మిస్టర్ వర్క్ ఫ్రమ్ హోమ్' ఈ సమ్మర్‌లో ఫ్యామిలీ అంతా కలిసి ఎంజాయ్ చేసే మంచి ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్. ట్రైలర్ చెప్పినట్టుగా మార్నింగ్ షో విషయం ఏంటో తెలియదు గానీ, టాక్ బయటకు వస్తే సినిమా గురించి మీకే తెలుస్తుంది. మొన్ననే ప్రధాని మోదీ 'వర్క్ ఫ్రమ్ హోమ్' చేయమని మళ్లీ ట్రెండ్ మొదలుపెట్టారు. ఆ రకంగా ఈ సినిమా మంచి ట్రెండ్‌లో వస్తోంది



# 'ఏదైనా సాధ్యమే' టైటిల్ ఆవిష్కరణ



ఆధ్యాత్మికతను, మానవ సంబంధాలను మేళవిస్తూ శ్రీ ఆది లక్ష్మి పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న సరికొత్త చిత్రం 'ఏదైనా సాధ్యమే'. ఈ సినిమాకు 'దైవం తోడుంటే.. అనేది ఉపశీర్షిక. ఈ చిత్ర టైటిల్ ఆవిష్కరణ కార్యక్రమం హైదరాబాద్‌లోని ఫిల్మ్ ఛాంబర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్ర దర్శకుడు మద్దూరి రాజా, నిర్మాత అనిల్ మునగనూరి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఎన్. సుబ్రహ్మణ్యం, చిత్ర బృందం పాల్గొ న్నారు. ప్రతి మనిషి తన ఇష్ట దైవంతో బలమైన అనుబంధాన్ని పెంచుకోవడం ద్వారా జీవితంలోని దుఃఖాల నుండి, బాధల నుండి ఎలా విముక్తి పొందవచ్చనే అంశాన్ని ఈ సినిమా ద్వారా చూపించను న్నారు. ముఖ్యంగా ఈ చిత్ర నిర్మాణం మొత్తం 'శ్రీ అమ్మ భగవాన్' బోధనల ఆధారంగా రూపొందుతోందని చిత్ర యూనిట్ ప్రకటించింది .సినిమా కథనం ప్రధానంగా శ్రీ అమ్మ భగవాన్ చెప్పిన ఈ ఐదు సూత్రాల చుట్టూ తిరుగుతుందని వెల్లడించారు. నీవు ప్రత్యేకమైన వ్యక్తివి, నీ ఆంతరంగిక ప్రపంచమే బాహ్య ప్రపంచం, వ్యక్తి లేదు, వ్యక్తిత్వాలు మాత్రమే ఉంటాయి, అంతర్గత సత్యము, జీవితమంటేనే బాంధవ్యాలు. ఈ అంశాల ఆధారంగానే సినిమా కథనం ఉంటుందని తెలిపారు.కథ, మాటలు, సాహిత్యాన్ని అందిస్తూ నిర్మిస్తున్న అనిల్ కుమార్ మునగనూరి మాట్లాడుతూ.. దేశానికి యువత ఎంతో ముఖ్యం. కానీ చాలా మంది నిరాశలో, డిప్రెషన్ లో కూరుకు పోతున్నారు.

15vzm15:15vzm15.qxd 14-05-2026 21:53 Page 1



## సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు : ఏవో

బొబ్బిలి, మే 14, ప్రభాతవార్త: చిన్న సన్నకారు రైతులకు రాష్ట్రీయ కృషి వికాస యోజన పథకంలో సబ్సిడీ ధరలకు వ్యవసాయ యంత్ర పరికరాలు అందిస్తున్నట్లు బొబ్బిలి ఏవో మజ్జి శ్యాంసుందర్ తెలియజేశారు. ఎస్సీ ఎస్టీ మహిళలు చిన్నకారు రైతులకు 50, ఇతర రైతులకు 40 శాతం రాయితీతో పరికరాలు అందిస్తున్నారు. గత మూడేళ్లలో కనీసం మూడు సీజన్ల ఏక్రాప్ నమోదు చేసుకున్న రైతులు సిసిఆర్సి హోల్డర్లు ఈ పథకం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు కుటుంబంలో ఒకరు మాత్రమే అవకాశం ఉంటుందన్నారు. 50 రాయితీపై వ్యవ సాయ యంత్ర పరికరాలు సరఫరా చేస్తున్నామన్నారు. ఈ పదకంలో రాయితీ 50 వేల రూపాయలు దాటితే ఒక యంత్ర పరికము రాయితీ 50,000 లోపు అయితే రెండో యంత్ర పరికరం నాకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు ప్రస్తుతం ట్రాక్టర్లు పవర్ టిల్లర్లు వాత యంత్రాలు పిచికారి పరికరాలు రాయితీపై అందిస్తున్నమన్నారు. అర్హులైన రైతులు ఈ నెల 19 లోక దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. లాటరీ పద్ధతి ద్వారా అర్హులను ఎంపిక చేస్తున్నారు. ఎంపికైన లబ్ధిదా చెల్లించాలి అన్నారు. మరిన్ని వివరాలు రైతు సేవా కేంద్రము సంప్రదించాలని అలాగే డబ్ల్యూ డబ్ల్యూ అగ్రికల్చర్ ఏపీ గవర్నమెంట్ ఇన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఏవో తెలియజేశారు.




## వ్యవసాయ యంత్ర పరికరాలకు దరఖాస్తు చేసుకోండి



గరివిడి, మే 14, ప్రభాతవార్త: చిన్న, సన్న కారు రైతులకు రాష్ట్రీయ కృషి వికాస యోజన పథకంలో సబ్సిడీ ధరలకు వ్యవసాయ యంత్ర పరికరాలు అందిస్తున్నట్లు గరివిడి మండల వ్యవసాయ అధికారి పక్కి ప్రసాద రావు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ మహిళలు, చిన్న, సన్న కారు రైతులకు 50 శాతం, ఇతర రైతులకు 40 శాతం రాయితీతో పరికరాలు అందిస్తున్నామన్నారు. గత మూడేళ్లలో కనీసం 3 సీజన్లు ఈక్రాప్ నమోదు చేసుకున్న రైతులు, సీసీఆర్సీ హోల్డర్లు ఈ పథకం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.కుటుంబంలో ఒకరికి మాత్రమే అవకాశం ఉంటుందన్నారు. 50 రాయితీ పై వ్యవసాయ యంత్ర పరికరాలు సరఫరా చేస్తున్నామన్నారు. ఈ పథకంలో రాయితీ రూ.50వేలు రూపాయలు దాటితే ఒక యంత్ర పరికరం, రాయితీ రూ.50 వేలు లోపు అయితే రెండు పరికరాలకు దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. ప్రస్తుతం ఈ పథకం ద్వారా ట్రాక్టర్లు, పవర్ టిల్లర్లు, కోత యంత్రాలు, పిచికారీ పరికరాలు రాయితీపై అందిస్తున్నామన్నారు. అర్హులైన రైతులు ఈ నెల 19 లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.లాటరీ పద్ధతి ద్వారా అర్హులను ఎంపిక చేస్తున్నామన్నారు. ఎంపికైన లబ్ధిదారులు 15 రోజుల్లోపు నాన్ సబ్సిడీ ధర చెల్లించాలన్నారు. మరిన్ని వివరాలకు రైతు సేవా కేంద్రంను సంప్రదించాలని,అలాగే డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. అగ్రికల్చర్. ఏపీ. గవర్నమెంట్.ఇన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

## పీఆర్ క్లాస్ 4 ఉద్యోగ సంఘాల ఉపాధ్యక్షుడిగా అంబేడ్కర్

పాచిపెంట, మే 14 ప్రభాతవార్త : పంచాయతీరాజ్ 4వ తరగతి రాష్ట్ర సంఘ ఉద్యోగుల నూతన కార్యవర్గాన్ని గుంటూరు జిల్లా పరిషత్ ఎన్నుకున్నారు. ఆ ఎన్నికలో మన్యం జిల్లా పార్వతీపురం, పాచిపెంట మండల పరిషత్‌లో, ఓఎస్‌గా పనిచేసిన గొంప. రాంజీ అంబేద్కర్కు రాష్ట్రస్థాయిలో ఉపాధ్యక్షుడు (1) పదవి ఎన్నుకున్నందుకు మండల పరిషత్ అధికారి బి.వి.జే. పాత్రో, డిప్యూటీ ఎంపీడీవోలు మల్లేశ్వరరావు శ్రీనివాసరావు టైపిస్టు నాగేశ్వరరావు తోటి ఉద్యోగులు అభినందనలు తెలియజేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రాంజీ భవిష్యత్తులో మరిన్ని పంచాయతీరాజ్ క్లాస్ ఫోర్ ఉద్యోగుల సంఘంలో మరిన్ని పదవులు అలంకరించాలన్నారు.



## కొత్తవలసలో స్వచ్ఛపథంలో భాగంగా క్లీన్ అండ్ గ్రీన్




పాచిపెంట, మే 14 ప్రభాతవార్త : మండలంలో కోటికి పెంట పంచాయతీలో గల కొత్తవలస గ్రామంలో స్వచ్ఛందంగా మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మతల బలరాం స్వచ్ఛ పదము కార్యక్రమంలో భాగంగా గ్రామములో పారిశుద్ధ్య కార్యక్రమానికి మీలో ఒకరుగా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గ్రామంలో వీధి కాలువలలో చెత్తను ఊడ్చి ఊరు బయట చెత్తను పారవేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ గ్రీన్ అంబాసిడర్లు తో దగ్గరుండి గ్రామంలో నలుమూలలో పారిశుధ్య పనులు నిర్వహించారు. అదేవిధంగా గ్రామపంచాయతీలో,, వివిధ గ్రామాల్లో పారిశుధ్యం పై దృష్టి సారించి పంచాయతీలో గల మధుర గ్రామాల్లో ఆయన గత కొద్ది నెలలుగా గ్రామాలు సందర్శించి పారిశుధ్యం పై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని తమ తమ గ్రామాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిగ్రస్థుల సేవకు రూ.10 వేలు విరాళం

నెల్లిమర్ల, మే 14, ప్రభాతవార్త : కష్టాల్లో ఉన్న వారికి సాయం చేయడమే నిజమైన నివాళి అని చాటిచెప్పారు తుమ్మలపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ డి. ఎస్. వి. ఎల్. ఎన్. రాజు (అజయ్‌బాబు) తన తండ్రి స్వర్గీయ సింగు బాబు జ్ఞాపకార్థం, కుష్ఠు వ్యాధి బాధితులకు అవసరమైన ప్రత్యేక పాదరక్షల తయారీ కోసం లెప్రా సొసైటీకి గురువారం రూ. 10 వేలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ సమాజంలో అంగవైకల్యంతో ఇబ్బంది పడుతున్న కుష్ఠు వ్యాధి బాధితులను ఆదుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ విరాళాన్ని లెప్రా సొసైటీ ఫండ్ రైసింగ్ ఎగ్జిక్యూటివ్ లెంక రమణకు అందజేశారు. లెప్రా సొసైటీ ప్రతినిధి లెంక రమణ మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా కుష్ఠు మరియు బోధకాలు వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక పాదరక్షలు, సెల్ఫ్ కేర్ కిట్లు, ఫిజియోథెరపీ సేవలను తమ సంస్థ ఉచితంగా అందిస్తోందని తెలిపారు. ఈ సేవలను విస్తరించడానికి దాతల సహకారం ఎంతో అవసరమని చెప్పి అజయ్ బాబు అభినందించారు.



## సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు



రామభద్రపురం, మే 14 ప్రభాతవార్త : రామభద్రపురం మండలం రైతులకు తెలియచేయడం మైనది వ్యవసాయ యాంత్రికర చిన్న, సన్నకారు కారు రైతులకు 50 రాయితీ, పెద్ద రైతులకు 40 రాయితీ పై ట్రాక్టర్ ద్వారా నడుపు పరికరాలు, పవర్ టిల్లర్, పవర్ వీడర్, పిచికారీ యంత్రాలు, రోటోవేటర్, చేతితో నడిపే కోత యంత్రాలు కలవు. ఆసక్తి వున్నా రైతులు లోపు నమోదు కావాలి. పచ్చిరొట్ట ఎరు వులు జీలుగ, కట్టె జనుమ, పిల్లి పెసర విత్తనాలు 50 రాయితీ మీద రైతు సేవా కేంద్రాల్లో అందు బాటులో కలవు.జీలుగ 40 క్వింటాలు, కట్టెజనుమ 30్స, పిల్లి పెసర 2.4 అందుబాటులో కలవు. జీలుగా 10్ణ రైతు చెల్లించావాల్సిన ధర 800/కట్టె జనుమ 77000/ పిల్లి పెసర 8్ణ78400/ రైతు సేవా కేంద్రలో చెల్లించాలి. ఎరువుల కార్డు ఈ సంవత్సరం ఖరీఫ్ నుండి రైతులకు తమ పంట విస్తీర్ణం, భూ రికార్డ్స్ ద్వారా ఎరువు కార్డు రైతు సేవా కేంద్రాలు ద్వారా అందజేయడం జరుగుతుంది. కార్డు వున్న రైతులు మాత్రమే రైతు సేవా కేంద్రాలు, ప్రైవేట్ దుకాణాల్లో యూరియా పొందవచ్చు. దీని ద్వారా అందరి రైతులకు ఎరువులు లభిస్తాయి. స్మార్ట్ ఫోన్ కలిగిన రైతులు గూగుల్ ప్లే స్టోర్ ద్వారా యాప్ డౌన్లోడ్ చేసుకొని ఆధార్ ద్వారా లాగిన్ అవ్వాలి. ఈ యాప్ ద్వారా వ్యవసాయ, ఉద్యానశాఖల సమాచారం అందుబాటులో ఉంటుంది. సదుపాయలు అందరికి అందుబాటులో ఉంటాయన్నారు.

## సింహాచలం దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యురాలిగా అన్నపూర్ణ

గరివిడి, మే14, ప్రభాతవార్త : సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యురాలు గా కోనూరు మాజీ సర్పంచ్ వెంపడాపు అన్నపూర్ణ నియామకమయ్యారు. ఈ మేరకు దేవస్థానం ఈ ఓ వెంకట రావు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. అన్నపూర్ణకు సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యురాలు గా నియమించడం పట్ల జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు వెంపడాపు రమణ మూర్తి ,చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట రావు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు ,మండల టిడిపి నాయకులుకి కృతజ్ఞతలు తెలిపారు. అన్నపూర్ణకు పదవి లభించడం పట్ల ఆమెకు పలువురు దేశం నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.



## కనకమహాలక్ష్మమ్మ హుండీ ఆదాయం లెక్కింపు



చీపురుపల్లి, మే 14, ప్రభాతవార్త: విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం గ్రామం నందు వేంచేసియున్న శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం హుండీల ఆదాయం మూడు లక్షల 70 వేల రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహక అధికారి ఎస్. నానాజీ బాబు గురువారం తెలిపారు. జి శ్యామ్ ప్రసాద్, తనిఖీదారు, దేవాదాయ ధర్మాదాయ శాఖ, విజయనగరం వారి సమక్షంలో దేవాలయం వద్ద తెరచి లెక్కించగా హుండీల ఆదాయాన్ని గుర్తించమన్నారు. ఈ ఏడాది 25. 02.2026 ది నుండి తే 14.05.2026 ది వరకు రూ3,70,000/రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆయన వివరించారు. ఆలయ కమిటీ గవిడి నాగరాజు, పొట్నూరు త్రినాథరావు, లెంక చిన్నారావు, అడ్డూరి భారతి, భక్తులు గ్రామపెద్దలు, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చీపురుపల్లి వసతి విద్యార్థికి ఉత్తమ పురస్కారం

చీపురుపల్లి , మే 14 ప్రభాతవార్త : ఇటీవల విడుదలైన 10వ తరగతి ఫలితాలలో విజయ నగరం జిల్లాలోని చీపురుపల్లి సమీకృత వసతి గృహ విద్యార్థికి ఉత్తమ పురస్కారం లభించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చీపురుపల్లి సమీకృత వసతి గృహంలో 10వ తరగతి చదువుకుంటున్న దేవర ప్రసాద్ 566 మార్కులు సాధించి జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలలో ప్రథమ స్థానంలో చీపురుపల్లిని నిలపడం పట్ల ఈ నెల 12వ తేదీన అమరావతిలోని నిర్వహించిన ప్రత్యేక అభినందన సభలో వసగృహ నిర్వాహకులు ఆర్ సత్యనారాయణతో పాటు విద్యార్థిని రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి ఎస్. సవిత పురస్కరించారు. చిగురుపల్లి సమీకృత వసతి గృహం నుండి తొమ్మిది మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు హాజరుకాగా ఐదుగురు ప్రథమ స్థానంలోనూ నలుగురు ద్వితీయ స్థానంలోనూ మార్కులను సాధించి నిలబడ్డారు. వీరిలో మెరకముడిదం మండలం సిరిదేవి పురం గ్రామానికి చెందిన దేవర ప్రసాద్ 566 మార్కులు 10వ తరగతిలో సాధించి జిల్లా సంక్షేమ వసతి గృహాల్లో ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ మేరకు వసతి గృహ నిర్వాహకులు సత్యనారాయణ అమరావతిలో జరిగిన ప్రత్యేక అభినందన సభకు హాజరై విద్యార్థితో పాటు పురస్కారాన్ని తీసుకున్నట్లు గురువారం నాడు వివరించారు. అమరావతిలో జరిగిన కార్యక్రమంలో బీసీ సంక్షేమ మంత్రి ఎస్ సవితాతో పాటు ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్ సత్యనారాయణ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ మల్లికార్జునరావు, తదితర పెద్దలు పాల్గొన్నట్లు ఈ సందర్భంగా ఆయన వరించారు. వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## అలుగోలు బీసీ వసతి గృహం విద్యార్థులకు సత్కారం

నెల్లిమర్ల, మే 14, ప్రభాతవార్త : మండలంలోని అలుగోలు బిసి బాలురు హాస్టల్లో చదివి 10వ తరగతిలో ఎక్కువ మార్కులు వచ్చిన తాడ్డి చరణ్ తేజ్, బమ్మిడి ప్రసాద్‌కు రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి ఎస్. సవిత చేతుల మీదుగా ఘన సత్కారం జరిగింది. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బుధవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో మంత్రి సవిత, బీసీ సంక్షేమ శాఖ రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు ఈ ఇద్దరు విద్యార్థులను దుస్సాలువులతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. వసతిగృహం సంక్షేమ అధికారి పతివాడ కన్నం నాయుడును ఉత్తమ సంక్షేమ అధికారిగా గుర్తించి మంత్రి సవిత, అధికారులు ప్రత్యేకంగా ప్రశంసించారు. అలాగే పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన ఆ ఇద్దరు విద్యార్థులను, సంక్షేమ అధికారి కన్నమనాయుడును జిల్లా బీసీ సంక్షేమ అధికారి జ్యోతి శ్రీ, జిల్లా సహాయ సంక్షేమ అధికారి రాజులమ్మ , తదితరులు అభినందించారు.



## శ్రామికుల సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే మాధవి



డెంకాడ, మే 14, ప్రభాతవార్త : మండలంలోని గుణుపూర్ పేట, చొల్లంగి పేట ఎమ్మెల్యే లోకం మాధవి గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజలకు జీవనోపాధిని మెరుగుపరచడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో ఉపాధి హామీ పనులను పరిశీలించి శ్రామికులతో నేరుగా ముచ్చటించారు. శ్రామికులతో కలిసి కూర్చొని వారి సాధకబాధకాలను అడిగి తెలుసుకున్నారు. చొల్లంగిపేట గ్రామంలో నూతన బీటీ రోడ్డును పనులకు శంకుస్థాపన ఆమె చేశారు. ఈ సందర్భంగా చొల్లంగిపల్లి గ్రామంలో బీటి రోడ్ నిర్మాణ పను లకు ఘనంగా శంకుస్థాపన ఎమ్మెల్యే చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆమె ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్, టిడిపి ప్రెసిడెంట్ పల్లె భాస్కరరావు, జొన్నాడ సొసైటీ చైర్మన్ బి. శ్రీనివాసు, టిడిపి సీనియర్ నాయకులు కలిదిండి ఫణి రాజు, జనసేన కోఆర్డినేటర్ పైల శంకరావు,సిరికి అప్పారావు,మహంతి చిన్నం నాయుడు,కొండాపు హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ హైస్కూల్‌కు కంప్యూటర్లు వితరణ

కురుపాం, మే 14, ప్రభాతవార్త : కురుపాం డిపి వీడి జడ్పీ హైస్కూల్‌కు విశాఖకు చెందిన హెచ్పీసీఎల్ సమస్త నాలుగు కం ప్యూటర్స్ అందించారు. గురువారం జడ్పీ హైస్కూల్లో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా యస్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 4 కంప్యూటర్లు వితరణగా అందించారు. ఈ కంప్యూటర్‌లను గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు కంప్యూటర్ విజ్ఞానం అందించే ఉద్దేశంతో ఇవ్వటం జరుగుతుందని ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని హెచ్పిసిఎల్ హెచ్ఆర్ మేనేజర్ సుమన్ కోరారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు తోట శంకరరావు,, ఉపాధ్యాయులు ఆకుల జగదీష్, సంతోష్ , సిబ్బంది బి ఎల్ ప్రకాష్ , హెచ్పిసిఎల్ సిబ్బంది, యస్ సొసైటీ కార్యదర్శి షేక్ గౌస్, సన్యాసి రాజు పాల్గొన్నారు.



## సాలూరు ప్రజలకు రైలు ప్రయాణ సౌకర్యం కల్పించాలి



సాలూరు, మే 14 ప్రభాత వార్త : సాలూరు పట్టణానికి రైల్వే స్టేషన్ అందుబాటులోకి తెచ్చి ట్రైన్ వెంటనే నడపాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లి.గంగు నాయుడు డిమాండ్ చేశారు. గురువారం ప్రెస్మీట్ ఏర్పాటు చేసి విలేకరులతో మాట్లాడుతు గతంలో రైలు బస్సు సౌకర్యం ఉండేదని దానివలన నియోజకవర్గ ప్రజలు బొబ్బిలి వరకు ప్రయాణం చేవారన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అధికారులు వైజాగ్ నుండి సాలూరుకు బొబ్బిలి మీదుగా మెమోరైలు నడుపు తామని హామీఇచ్చారని గుర్తుచేశారు.అంతేకాకుండా ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సాలూరుకు ట్రైన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.లేదంటే పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఎన్.వై. నాయుడు,శంకర్ పాల్గొన్నారు.

## సింహాచలం దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యుడిగా మాకెన

కొత్తవలస, మే 14, ప్రభాతవార్త : సింహాచలం వరాహ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యునిగా కొత్తవలస మండలం చింతలపాలెం గ్రామానికి చెందిన తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాకెన సీతారాంపాత్రుడు (నవీన్) నియామకం కావడం పట్ల స్థానిక నాయకులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ కోసం నిరంతరం కష్టపడే కార్యకర్తలకు, యువ నాయకత్వానికి కూటమి ప్రభుత్వంలో తగిన గుర్తింపు లభిస్తుందని, నవీన్ వంటి సమర్థవం తమైన నాయకుడికి బాధ్యతలు అప్పగించడం సంతోషంగా ఉందని తెలిపారు. యువతను ప్రోత్సహి స్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారికి కార్యకర్తలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సింహాచలం ట్రస్ట్ బోర్డు చైర్మన్ పూసపాటి అశోక గజపతిరాజుకి ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25

## భూముల అవకతవకలకు రాజకీయ నాయకులే కారణం

శృంగవరపుకోట, మే15,ప్రభాతవార్త : జిందాల్ అల్యూమినియం కంపెనీ నిర్మిస్తామని రైతుల నుండి తీసుకున్న భూముల అవకతవకలకు రాజకీయ నాయకులే కారణమని సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ ఆరోపించారు.మాభూములకు ఇచ్చిన పరిహారం ఎమ్మెల్సీ అనుచరులు తినేసారని విచారణ జరిపి బాధితులపై చర్యలు తీసుకోవాలని మండలంలోని మూలబద్దవరం పంచాయతీ అమ్మపాలెం గ్రామానికి చెందిన గిరిజనులు సోమవారం పీజీఆర్ఎస్ లో జెసికి వినతి పత్రం ఇచ్చిన విషయంపై గురువారం పట్టణంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ జిందాల్ కంపెనీకి భూములు ఇవ్వటం మొదలుకొని నేటి వరకు అవకతవకల జరుగుతూనే ఉన్నాయని వీటన్నిటికీ ప్రస్తుతం అధికారంలో ఉన్నవాళ్లు,గతంలో అధికారంలో ఉన్నవాళ్లు అధికారంతో అవకతవకలకు పాల్పడ్డారని అల్యూమినియం కంపెనీకి భూములు ఇవ్వొద్దని ఏజెన్సీలో గిరిజనులు బాక్సైడ్ తవ్వనివ్వరని కంపెనీ రాదని భూములు ఇస్తే తరువాత గిరిజనులు రైతులు నష్టపోవాల్సి వస్తుందని ఆనాడే సిపిఎం చెప్పినప్పటికీ రాజకీయ నాయకులు ఒత్తిడి,బెదిరింపులతో భూములు ఇచ్చేశారని భూములు ఇచ్చి సుమారు 18 ఏళ్లు కావస్తున్నా జిందాల్ అల్యూమినియం కంపెనీ నిర్మాణం చేపట్టలేదని తెలిపారు.కంపెనీ నిర్మాణానికి భూములు తీసుకొన ఆరు సంవత్సరాల లోపు కంపెనీ నిర్మించుకుంటే తిరిగి భూములను రైతులకి ఇచ్చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ఉందని పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో నందిగ్రామ్ భూవిషయంలో కోర్టు తీర్పు ప్రకారమే ఆరాష్ట్రంలో అప్పుడు అధికారంలో ఉన్న సిపిఎం ప్రభుత్వం తిరిగి రైతులకు భూములను అప్పగించిందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మద్దిల రమణ, ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.




## 16 బస్తాల పీడీఎస్ బియ్యం పట్టివేత

రామభద్రపురం, మే 14 ప్రభాతవార్త : మండలం రొంపల్లి గ్రామం నీశి.షాప్ నెం.0213021ని తనిఖీ చేయడమైనది. స్టాక్ రిజిస్టర్ పరిశీలన చేయగా క్వింటాలు 8.00 వరకు(16బస్తాలు) పిడిఎస్ బియ్యం వ్యత్యాసం ఉన్నదని గుర్తించడమైనది. తదుపరి సదరు డీలర్ నిత్యవసర సరుకులు పంపిణీలో అవకతవకులు పాల్పడినట్టు గుర్తించి, సదరు డీలరు వద్ద ఉన్న క్వింటాలు 8.00 పిడిఎస్ బియ్యం స్వాధీన పరచుకుని, సదరు డీలరు అయిన పువ్వుల మురళి మోహన్ పై ని.ద్ద్భ్ర ప్రకారం 6ఎ కేసు నమోదు చేయడమైనది. సి ఎస్ డి టి సాయి కృష్ణ,వీఆర్వో అనిల్ పాల్గొన్నారు.

## ఎగువగుణదలకు మలేరియా వచ్చింది

కొమరాడ, మే 14 ప్రభాతవార్త : మండలంలో గుణదపంచాయతీ గ్రామంలో మా ఊరికి మలేరియా వచ్చింది కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఎంపీడీవో రమేష్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే దోమలు దరి చేరని తద్వారా జ్వరాలు రాకుండా ఉంటాయని అన్నారు కావున ప్రతి ఒక్కరు దోమల నిర్మూలనపై దృష్టి పెట్టాలని కోరారు.

## రామాలయాన్ని సందర్శించిన దేవాదాయ శాఖ ఏఈ



వేపాడ, మే 13, ప్రభాతవార్త: మండలంలోని నీలకంఠరాజపురం గ్రామంలో అసంపూర్తిగా ఆగిపోయిన రామాలయాన్ని గురువారం దేవాదాయ శాఖ ఏఈ సిహెచ్ జితేంద్ర పరిశీలించారు.ఈ గ్రామంలో రామాలయం నిర్మాణం ప్రారంభించి 10 సంవత్సరాలు పూర్తయిన స్లాబ్ స్థాయిలోనే అసంపూర్తిగా ఆగిపోవడంతో గ్రామ పెద్దలు శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి దృష్టికి తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు అసంపూర్తిగా ఆగిపోయిన రామాలయ నిర్మాణం పూర్తి చేయడానికి నిధులు మంజూరుకు సంబంధించి నివేదిక తయారు చేస్తున్నట్టు ఏ ఈ తెలిపారు. ఆలయం పరిసరాలకు కొలతలు వేయడం జరిగిందని నివేదికను ఉన్నత అధికారులకు పంపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నెల్లిమర్ల జనసేన పార్టీలో కుమిలి గ్రామస్థుల చేరిక

పూసపాటిరేగ, మే 14 ప్రభాతవార్త; నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ఆధ్వర్యంలో జనసేన పార్టీలోకి పూసపాటిరేగ మండలానికి చెందిన కుమిలి గ్రామస్తులు 40 కుటుంబాలు వైయస్సార్ పార్టీ వీడి జనసేన పార్టీలోకి చేరారు. మండల జనసేన నాయకులు పతివాడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే లోకం నాగ మాధవి పాల్గొన్నారు పార్టీలో చేరిన వారికి జనసేన కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. దాసరి అప్పల రెడ్డి అప్పన్న రెడ్డి పడాల సూర్యనారాయణ నీలపుసురేష్ రెడ్డి దాసరి కృష్ణ అకమని మోహన్ రావు దాసరి స్వామి రెడ్డి తదితరులు నాయకులు ఉన్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో నిజాయితీతో కూడిన రాజకీయాలను ప్రజలకు అందించడమే మా లక్ష్యం అన్నారు కార్యకర్తలు కంటికి రెప్పలా చూసుకుంటామని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల మండలానికి చెందిన చనుమల్ల వెంకటరమణ. మహంతి రవణమ్మ బైవిరెడ్డి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



## చిట్టిగెడ్డ గేటు తలుపుల కాలువ నిర్మాణ పనులు

దత్తిరాజేరు, మే 14 ప్రభాత వార్త : మండల పరిధిలో గల పెదకాదలో ఇరిగేషన్ చిట్టి గెడ్డ గేటు తలుపులు కాలువ పూడిక తీత నిర్మాణం పనులకు 9 లక్షలు రూపాయలు మంజూరు చేయడం జరిగిందని ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడినాయుడు అన్నారు. గురువారం పెదకాద చిట్టి గెడ్డ మరమ్మత్ పనులు వద్దకు వెళ్లి ఏ. ఈ కొలతలు కొలిచి వర్క్ ను పరిశీలించారుగతంలో వర్షానికి దెబ్బతిని గేట్లు కాలువ పూర్తిగా పోవడంతో వర్షాకాలంలో రైతులుకు వరి పంట పొలాలు దెబ్బ తినడంతో రైతులకు న్నష్ట జరుగుతుందని.పెదకాద గ్రామంలో జరిగే శుభకార్యానికి రాష్ట్ర మంత్రి రావడంతో గ్రామ టిడిపి నాయకులు రైతులు చిట్టి గెడ్డ ఇరిగేషన్ కాలువ పనులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన స్పందించి వెంటనే చిట్టి గెడ్డ మరమ్మత్ పనులును మంజూరు చేయాలని ఇరిగేషన్ అధికారులుకు ఆదేశించడంతో అధికారులు స్పందించి వర్క్ మంజూరు చేశారు. పెదకాద టిడిపి నాయకులు రైతులు మంత్రికి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో మెకానికల్ వింగ్ ఏఈ స్వాతి టీడీపీ నాయకులు సామి రెడ్డి ఈశ్వరరావు నీటి సంఘం అధ్యక్షులు వైకుంఠంలో సన్యాసిరావు ఎంపిటిసి నాగిరెడ్డి సత్యం పాల్గొన్నారు .



## సెల్‌ఫోన్ ఇవ్వలేదని ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

తెర్లాం, మే 14 (ప్రభాత వార్త ): మండల పరిధిలో జగన్నాధవలస గ్రామానికి చెందిన గొందాల రామ్ కుమార్ కు ఇద్దరు కుమార్తెలు పెద్ద కుమార్తె అనుష్క (16)ఇంటర్ పాస్ అయ్యింది. బెటర్ మెంట్ రాసేందుకు ప్రిపేర్ అవుతుంది. గురువారం ఉదయం రామ్ కుమార్ భార్య హేమలత, చిన్న కుమార్తె తో కలసి పొలం కు బయలు దేరారు. పెద్ద కుమార్తె అనుష్క సెల్ ఫోన్ కావాలని అడిగింది. వాళ్ళు నీకు పరీక్షలు ఉన్నాయి. చదువు కో అని చెప్పి పొలం పనికి వెళ్లి పోయారు.సెల్ ఫోన్ ఇవ్వక పోవడం తో మనస్థాపానికి గురై ఆత్మ హత్య చేసుకుంది.పొలం పని అయ్యాక ఇంటికి వచ్చేసరికి కుమార్తె ఉరి వేసుకొని చనిపోయింది. విగత జీవి గా ఉన్న కుమార్తె ను చూసి, వెంటనే రాజాం ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకొని వెళ్లారు,అప్పటికే చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. అంత వరకు అందరితో కలిసి, ఇంతటి అఘాత్యానికి పాల్పడుతుఅందని అనుకోలేదని తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా రోదిస్తున్నారు.



**పురపరిపాలన & పట్టణాభివృద్ధి శాఖ**

**నెల్లిమర్ల నగర పంచాయితీ**

| 1. మొత్తం పనులు : 1 | | 2. మొత్తం పనుల విలువ : రూ. 5.00 లక్షలు |
|---|---|---|
| 1. బిడ్ డౌన్ లోడింగ్ ప్రారంభ తేది | : | 15.05.2026 సమయం 10.00 AM |
| 2. బిడ్ డౌన్ లోడింగ్ ముగింపు తేది | : | 21.05.2026 సమయం 03.00 PM |
| 3. చివర తేది & సమయం బిడ్స్ స్వీకరణ కొరకు | : | 21.05.2026 సమయం 03.30 PM |

Note : Any Addendum / Corrigendum / Bid Clarification / Time Extension shall be issued on the website only. NO Separate press notification shall be issued

తదుపరి వివరముల కొరకు సంప్రదించండి : http://tender.apeprocurement.gov.in
Contact Number : 8555001392

కమీషనరు
నెల్లిమర్ల నగర పంచాయితీ

15-05pg10.qxd:15-05pg10.qxd 1/1/02 7:19 AM Page 1



# పంజాబ్‌కు తిలక్ షాక్ : తప్పని ఐదో ఓటమి




**ధర్మశాల:** ఐపీఎల్ సీజన్ ఆరంభంలో వరుస విజయాలతో దుమ్మురేపిన పంజాబ్ కింగ్స్.. ఇపుడు వరుస ఓటముల్లో మునిగింది. తిలక్ వర్మ(33 బంతుల్లో 75; 6 ఫోర్లు, 6 సిక్స్‌లు) షాక్ ఇవ్వడంతో పంజాబ్‌కు ఐదో ఓటమి తప్పలేదు. పంజాబ్ నిర్దేశించిన 201 పరుగుల లక్ష్యాన్ని ముంబై ఇండియన్స్ మరో బంతి ఉండగానే నాలుగు వికెట్లు కోల్పోయి అందుకుంది. రికల్టన్(48), రోహిత్ శర్మ(25) ఫ్లయింగ్ స్టార్ట్ ఇవ్వగా.. ఆ తర్వాత తిలక్ వర్మ ఒంటరిపోరు మొదలైంది. పంజాబ్ బౌలర్లపై విరుచుకుపడుతూ 25 బంతుల్లో మెరుపు హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. స్లాగ్ ఓవర్లలో రూథర్‌ఫోర్డ్(20), విల్ జాక్స్(25) అండగా తిలక్ మరింతగా విరుచుకుపడ్డాడు. జెన్సన్ వేసిన 18వ ఓవర్లో తిలక్ 6,4,6.. విల్ జాక్స్ 6తో మొత్తం 22 రన్స్ వచ్చాయి. 19వ ఓవర్లో మరో 13 రన్స్ సాధించారు. దీంతో చివరి ఓవర్లో 15 పరుగులు కావాల్సి ఉండగా... బార్ట్‌లెట్ నాలుగు, అయిదు బంతుల్లో వరుస సిక్స్‌లతో తిలక్ మ్యాచ్‌ను ముగించాడు. దీంతో ముంబై ఇండియన్స్‌ను ఊరట విజయం లభించింది. పంజాబ్ కింగ్స్ వరుసగా ఐదో ఓటమితో 12 మ్యాచ్‌ల్లో 13 పాయింట్లతో టేబుల్లో నాలుగో స్థానంలో ఉంది.

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ కు దిగిన పంజాబ్ కింగ్స్‌కు ఓపెనర్స్ ప్రియాంష్ ఆర్య (17 బంతుల్లో 22), ప్రభ్ సిమ్రాన్ సింగ్ (32 బంతుల్లో 57; 6 ఫోర్లు, 4 సిక్స్‌లు) శుభారంభం అందించారు. తొలి వికెట్ కు 50 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఈ దశలో దీపక్ చాహర్ అద్భుతమైన బంతికి ప్రియాంష్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన కూపర్ కన్నోలి (21) అండగా ప్రభ్ సిమ్రాన్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించారు. స్కోరును వంద దాటించారు. ఈ క్రమంలో హాఫ్ సెంచరీ సాధించిన ప్రభ్ సిమ్రాన్... శార్దూల్ ఠాకూర్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. అదేఊపులో శార్దూల్... శ్రేయాస్ అయ్యర్(4), సూర్యాంష్ షెడ్గే(8), మార్కో జెన్సన్(2)ను అవుట్ చేయగా, శశాంక్ సింగ్‌ను బాచ్ పెవిలియన్‌కు పంపాడు. దీంతో పంజాబ్ వేగంగా వికెట్లు కోల్పోయి తక్కువ స్కోర్ కే పరిమితమయ్యేలా కనిపించింది. కానీ చివర్లో ఒమర్జాయ్ (17 బంతుల్లో 38), విష్ణు వినోద్ (8 బంతుల్లో 15), బార్ట్‌లెట్ (7బంతుల్లో 18) మెరుపులు మెరిపించడంతో పంజాబ్ 200 పరుగుల మార్క్ చేరుకుంది. ముంబై బౌలర్లలో శార్దూల్ 4 వికెట్లతో చెలరేగగా.. చాహర్ 2, రాజ్ బవా, బాష్ చెరో వికెట్ తీశారు.

## జ్ఞానేశ్వరికి డబుల్

**గాంధీనగర్:** భారత వెయిట్ లిఫ్టర్ జ్ఞానేశ్వరి యాదవ్.. ఆసియా సీనియర్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో డబుల్ సాధించింది. రెండు పతకాలతో మెరిసింది. మహిళల 53 కిలోల స్నాచ్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించిన జ్ఞానేశ్వరి.. ఓవరాల్‌గా 194 కేజీల బరువు ఎత్తి బ్రాంజ్ మెడల్‌ను సొంతం చేసుకుంది.

చైనా లిఫ్టర్ జిన్లాన్ జావో మొత్తం 216 కిలోల బరువెత్తి స్వర్ణాన్ని సాధించింది. వియత్నాం వెయిట్ లిఫ్టర్ హోయ్ హువాంగ్ ఎన్గుయెన్ 195 కిలోలు ఎత్తి సిల్వర్ మెడల్ అందుకుంది. ఈ ప్రతిష్టాత్మక పోటీల్లో 28 ఆసియా దేశాలతో పాటు రెండు కామన్‌వెల్త్ దేశాల నుంచి మొత్తం 178మందికి పైగా వెయిట్ లిఫ్టర్లు పాల్గొన్నారు. 2026 కామన్‌వెల్త్ క్రీడలకు అర్హత సాధించేందుకు ఈ టోర్నమెంట్ కీలకంగా ఉంది.




## ముక్కోణపు వన్డే సిరీస్‌కు భారత్-ఎ జట్టు ఎంపిక

# కెప్టెన్‌గా తిలక్, ఓపెనర్‌గా వైభవ్






**ముంబై:** శ్రీలంక, ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగే ముక్కోణపు వన్డే సిరీస్‌కు 15 మంది సభ్యులతో కూడిన భారత-ఎ జట్టును బీసీసీఐ ప్రకటించింది. కెప్టెన్‌గా హైదరాబాదీ స్టార్ బ్యాట్స్‌మెన్ తిలక్ వర్మ, వైస్ కెప్టెన్‌గా రియాన్ పరాగ్ వ్యవహరిస్తారు. ఈ టోర్నీ జూన్ 9 నుంచి శ్రీలంకలో జరగనుంది. రాజస్థాన్ రాయల్స్ చిచ్చర పిడుగు, యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి భారత్-ఎ జట్టులో చోటు దక్కింది. అండర్-19 ప్రపంచకప్‌లోపరుగుల వరద పారించిన వైభవ్.. ఫైనల్లో ఇంగ్లాండ్‌పై 175 రన్స్ సాధించి ఛాంపియన్‌గా నిలిపాడు. అలాగే ఈ ఐపీఎల్ సీజన్‌లోనూ దుమ్మురేపుతున్నాడు. 11 ఇన్నిం గ్స్‌లలో 236.56 స్ట్రైక్‌రేట్‌తో 440 పరుగులు సాధించాడు. ఇందులో ఏకంగా 40 సిక్సర్లే ఉన్నాయి. అదేవిధంగా ఐపీఎల్‌లో రాణిస్తున్న ప్రియాన్ష్ ఆర్య, ప్రభ్‌సిమ్రన్ సింగ్, అన్షుల్ కంబోజ్, సూర్యాంశ్ షెడ్గే కూడా భారత్-ఎ జట్టుకు ఎంపియ్యారు. ఐపీఎల్‌లో అదరగొడుతున్న యంగ్ గన్స్‌కు చోటు దక్కడం విశేషం. డబుల్ రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో జరిగే ముక్కోణపు టోర్నీ జూన్ 9 నుంచి 21వరకు జరగనుంది. ఆ తర్వాత శ్రీలంక-తో దంబుల్లా, గాలేలో రెండు వన్డేలు ఆడనుంది.

**భారత్-ఎ జట్టు:** తిలక్ వర్మ (కెప్టెన్), ప్రియాంష్ ఆర్య, వైభవ్ సూర్యవంశీ, రియాన్ పరాగ్ (వైస్ కెప్టెన్), ఆయుష్ బదోని, నిశాంత్ సింధు, హర్ష్ దూబే, సూర్యాంశ్ షెడ్గే, ప్రభ్‌సిమ్రాన్, కుమార్ కుషాగ్రా (వికెట్ కీపర్), విప్రజ్ నిగమ్, యశ్ ఠాకూర్, యుధ్వీర్ సింగ్, అన్షుల్ కాంబోజ్, అర్షద్.










# క్వార్టర్స్‌లో సింధూ, లక్ష్య సేన్

## థాయ్ ఓపెన్ రెండో రౌండ్‌లోనే కిడాంబి శ్రీకాంత్ నిష్క్రమణ

**బ్యాంకాక్:** థాయ్‌లాండ్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్లకు మిశ్రమ ఫలితాలు వచ్చాయి. స్టార్ ప్లేయర్లు పీవీ సింధూ, లక్ష్య సేన్ క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లగా, మరో స్టార్ ఆటగాడు కిదాంబి శ్రీకాంత్ ఓటమితో టోర్నీ నుంచి నిష్క్రమించాడు. రెండుసార్లు ఒలింపిక్ మెడలిస్ట్, ఆరో సీడ్ పీవీ సింధూ... మహిళల సింగిల్స్ రెండో రౌండ్‌లో అమలీ షుల్జ్(డెన్మార్క్)ను 21-13, 21-15 తేడాతో చిత్తుగా ఓడించింది. కేవలం 28 నిమిషాల్లోనే మ్యాచ్ ముగించింది. సింధూ క్వార్టర్స్ ఫైనల్లో ప్రపంచ ర్యాంకింగ్‌లో 3వ స్థానంలో ఉన్న జపాన్ క్రీడాకారిణి అకానె యమగుచితో తలపడనుంది. ఇక 2021 ప్రపంచ ఛాంపియన్‌షిప్స్ కాంస్య పతక విజేత, ఏడో సీడ్ లక్ష్య సేన్... పురుషుల సింగిల్స్ పోరులో 21-12, 21-13తో ఝువాన్ చెన్ (చైనా)పై 39 నిమిషాల్లో గెలుపొందాడు. తొలి సెట్‌ను అలవోకగా నెగ్గిన లక్ష్యసేన్‌కు రెండో సెట్‌లోనూ ప్రత్యర్థి నుంచి ఎలాంటి ప్రతిఘటన




ఎదురుకాలేదు. థాయిలాండ్‌కు చెందిన రెండో సీడ్ కున్లావుత్ విటిదిసర్న్‌తో క్వార్టర్ ఫైనల్లో లక్ష్య సేన్ పోటీపడతాడు.

### మూడు సెట్ల హోరాహోరీ పోరులో..

కాగా మాజీ ప్రపంచ నంబర్ వన్ కిదాంబి శ్రీకాంత్ మూడు సెట్ల హోరా హోరీ పోరులో చైనీస్ తైపీకి చెందిన సు లియాంగ్ చేతిలో పరాజయం పొందాడు. ఈ పోరు గంటా 10 నిమిషాల పాటు హోరాహోరీగా కొనసాగింది. తొలి సెట్‌ను 16-21తో ఓడిన లక్ష్యసేన్ రెండో సెట్‌లో పుంజుకుని 21-11తో నెగ్గి సమవుజ్జీగా నిలిచాడు. ఫలితం తేల్చే మూడో సెట్‌లో కీలక సమయంలో ఒత్తిడికి లోనై నెట్‌లోకి ఆడడంతో లియాంగ్ ఆ సెట్‌ను, మ్యాచ్‌ను ముగించాడు.

### సాత్విక్-చిరాగ్ శెట్టి ముందంజ

భారత అగ్రశ్రేణి పురుషుల డబుల్స్ జోడీ సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి- చిరాగ్ శెట్టి 44 నిమిషాల పాటు సాగిన మ్యాచ్‌లో మలేషియా జోడీ బ్రయాన్ జెరెమీ-హైకల్‌పై 2112, 2119 తేడాతో విజయం సాధించి క్వార్టర్ ఫైనల్లో అడుగుపెట్టారు. లాస్ట్ ఎయిట్‌లో ఆరో సీడ్ జపాన్ జోడీ తకుమి నోమురా- యుయిచి షిమో గామిలతో తలపడనుంది. ఈ ఏడాది ఆరంభంలో థాయ్‌లాండ్ మాస్టర్స్‌లో తొలి టైటిల్‌ను కైవసం చేసుకున్న యువ క్రీడాకారిణి దేవిక సిహాగ్ పోరు రెండోరౌండ్‌లోనే ముగిసింది. థాయ్‌లాండ్‌కు చెందిన పిచామోన్ ఓపట్ నిపుత్ చేతిలో 21-23,11-21తో ఓడింది.



## విదేశీ శిక్షణకు నీరజ్ చోప్రా, మను భాకర్

**న్యూఢిల్లీ:** జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా, అగ్రశ్రేణి షూటర్ మను భాకర్ విదేశాల్లో శిక్షణ తీసుకునేందుకు కేంద్ర క్రీడా మంత్రిత్వశాఖ ఆమోదం తెలిపిది. నీరజ్ చోప్రా స్విట్జర్లాండ్‌లో, మను భాకర్ ఇటలీలో విదేశీ శిక్షణ తీసుకోనున్నట్లు కేంద్ర క్రీడాప్రాధికార సంస్థ(సాయ్) పేర్కొంది. ఈ ఇద్దరితో పాటు కోచ్, ఫిజియోకు కూడా ప్రభుత్వం అనుమతించింది. వెన్ను గాయం నుండి కోలుకుంటున్న జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా.. ఈనెల 25 నుండి స్విట్జర్లాండ్‌లోని ఒలింపిక్ శిక్షణా కేంద్రానికి వెళ్లనున్నారు. బియెన్‌లో 47 రోజుల ఆఫ్ సీజన్ శిక్షణా శిబిరంలో పాల్గొంటారు. నీరజ్ చోప్రా చోప్రా 2018 కామన్వెల్త్ గేమ్స్‌లో స్వర్ణంతో పాటు 2018, 2022 ఆసియా క్రీడల్లో పసిడితో మెరిశాడు. కాగా డబుల్ ఒలింపిక్ మెడలిస్ట్ మను భాకర్.. ఇటలీలోని లుక్కాలో మే 22 వరకు విదేశీ శిక్షణ తీసుకోనుంది. 24 ఏళ్ల భాకర్‌తో పాటు కోచ్ జస్పాల్ రాణా, ఫిజియోథెరపిస్ట్ స్నేహిల్ ఖురానా కూడా ఉన్నారు. ఆసియా క్రీడల్లో మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్, 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్లలో భాకర్ పోటీపడనుంది. కామన్వెల్త్ గేమ్స్ జూలై 23 నుండి ఆగస్టు 2 వరకు స్కాట్లాండ్‌లోని గ్లాస్గోలో జరగనుండగా, ఆసియా గేమ్స్ సెప్టెంబర్ 19 నుండి అక్టోబర్ 4 వరకు జపాన్‌లోని ఐచినగోయాలో నిర్వహించబడతాయి.

# రెండోరోజూ లాభాల్లోనే ముగిసిన మార్కెట్లు

## సెన్సెక్స్ నిఫ్టీలకు హెల్త్‌కేర్, బ్యాంకింగ్, మెటల్ రంగాల సూచీల మద్దతు

**ముంబయి, మే 14:** భారత స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజు కూడా భారీ లాభాలను నమోదు చేశాయి. గురువారం ట్రేడింగ్‌లో ఫార్మా, హెల్త్‌కేర్, మెటల్, బ్యాంకింగ్ రంగాల షేర్లలో బలమైన కొనుగోళ్ల మద్దతుతో సూచీలు ఒక శాతానికి పైగా లాభపడ్డాయి. కరెన్సీ అస్థిరతను నియంత్రించేందుకు ప్రభుత్వం విధానపరమైన చర్యలు తీసుకుంటుందన్న అంచనాలు ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను బలపరిచాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 789.74 పాయింట్లు (1.06 ) పెరిగి 75,398.72 వద్ద స్థిరపడింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 277 పాయింట్లు (1.18) లాభపడి 23,689.60వద్ద ముగిసింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో ఒకదశలో సెన్సెక్స్ 1,073 పాయింట్ల వరకు లాభపడగా, నిఫ్టీ 364 పాయింట్ల మేర పెరిగింది. వివిధ విభాగాల వారీగా చూస్తే, నిఫ్టీ ఫార్మా ఇండెక్స్ 2.74 శాతం, నిఫ్టీ హెల్త్‌కేర్ 2.56 శాతంతో టాప్ గెయినర్లుగా నిలిచాయి. మెటల్, పీఎస్‌యూ బ్యాంక్, ప్రైవేట్



బ్యాంక్ సూచీలు కూడా లాభపడ్డాయి. టెక్నాలజీ షేర్లలో అమ్మకాల ఒత్తిడితో నిఫ్టీ ఐటీ ఇండెక్స్ 2 శాతం నష్టపోయింది. హెచ్‌సీఎల్ టెక్, ఇన్ఫోసిస్, టీసీఎస్, టెక్ మహీంద్రా వంటి ప్రధాన ఐటీ కంపెనీల షేర్లు నష్టాలను చవిచూశాయి. విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు బాండ్లపై పన్నుల విధానాన్ని సులభతరం చేయడం వంటి చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందన్న వార్తలతో మార్కెట్లు పుంజుకున్నాయి. అదే సమయంలో, ట్రంప్ జిన్‌పింగ్ సమావేశం తర్వాత మెరుగైన అంతర్జాతీయ ఆర్థిక సహకారంపై ఆశలు కూడా సానుకూల ప్రభావం చూపాయి.

బీఎస్ఇలో మిడ్‌క్యాప్‌సై ఊచీ 0.95శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 0.18శాతం చొప్పున పెరిగాయి. విదేశీ కరెన్సీ మార్కెట్‌లో రూపాయి కదలాడింది. డాలరుతో పోలిస్తే 95.73వద్ద స్థిరపడింది. అంతకుముందురోజు 95.66వద్ద ట్రేడైన సంగతి తెలిసిందే. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్ల జూన్ 5 సెటిల్‌మెంట్ ధరలు రూ.1,62,145గా కొనసాగాయి. కమోడిటీ మార్కెట్లలో బ్రెంట్ ముడి చమురు జులై సెటిల్‌మెంట్లు ధరలు 20 సెంట్లు పెరిగి బ్యారెల్‌కు 105.43 డాలర్లుగా కొనసాగాయి. ట్రంప్ తన ప్రతినిధిబృందంతో చైనా పర్యటనలో ఉండటంతో అమెరికా స్టాక్స్ ఒక్కసారిగా పెరిగాయి. డౌజోన్స్ ఫ్యూచర్స్363 పాయింట్లు పెరిగింది. యూరోపియన్ స్టాక్స్ కూడా పెరిగాయి. ఎస్అండ్‌పి 500 సూచీ 0.58శాతం, నాస్‌డాక్ కాంపోజిట్ 1.2శాతం, డౌజోన్స్ పారిశ్రామిక సగటు 67.36 పాయింట్లుచొప్పున పెరిగాయి.



# 42నెలల గరిష్టానికి చేరిన టోకు ధరల సూచి ద్రవ్యోల్బణం

**న్యూఢిల్లీ,మే 14:** భారత్ టోకుధరల సూచీ ద్రవ్యోల్బణం ఏప్రిల్ నెలలో 8.30శాతానికి పెరిగింది. మార్చినెలలో 3.88 శాతం మాత్రమే ఉన్న ఈ ద్రవ్యోల్బణం ఏప్రిల్‌లో భారీగా పెరిగింది. మార్కెట్ నిపుణులు 5.50శాతంగా ఉంటుందని వేసిన అంచనాలు కూడా అధిగమించి 8.30శాతానికి చేరింది. గడచిన 42నెలల్లో అత్యంత గరిష్టస్థాయిని నమోదుచేసింది. ఇంధనం, విద్యుత్, ప్రాథమిక ఉత్పత్తులు, తయారీ రంగ వస్తువుల్లో ద్రవ్యోల్బణం గరిష్టస్థాయిలో ఉంది. ఆహార ద్రవ్యోల్బణం 1.85 నుంచి 2.31 శాతానికి పెరిగింది. తయారీ రంగ వస్తువుల్లో 3.39 శాతంనుంచి 4.62శాతానికి పెరిగిందని కేంద్రం విడుదల చేసిన డేటా చెపుతోంది. కీలక టోకుధరల సూచీ ద్రవ్యోల్బణం ఆహారం, ఇంధనం రెండూ కలిపితే 5శాతంగా ఉంది. గడచిన 43 నెలల్లో అత్యంత గరిష్టస్థాయికి చేరింది. ప్రాథమిక కేటగిరీ ఉత్పత్తుల్లో ద్రవ్యోల్బణం ఏప్రిల్‌లో 9.17శాతంగా ఉంటే, పశ్చిమాసియా యుద్ధప్రభావంతో ఇంధనం, విద్యుత్ ద్రవ్యోల్బణం 24.71శాతానికి పెరిగింది. ప్రత్యేకించి పెట్రోలు, డీజిల్, గ్యాస్ సరఫరాలో నెలకొన్న మాంద్యం ఈ ద్రవ్యోల్బణం పెరుగుదలకు దారితీసినట్లు తెలుస్తోంది. ద్రవ్యోల్బణం కట్టడి చేసేందుకు వీలుగానే ఇంధన మంత్రిత్వశాఖ ప్రభుత్వరంగ సంస్థల్లో 20శాతం వర్క్‌ఫ్రం హోమ్‌ను ప్రతిపాదించింది. దీనివల్ల గణనీయంగా ఇంధన ఆదా జరుగుతుందని ప్రభుత్వ అంచనా.




# సుంకాల పెంపుతో పసిడి రంగంపై భారీ ఎఫెక్ట్

**ముంబయి, మే 14:** కేంద్ర ప్రభుత్వం బంగారంపై దిగుమతి సుంకాన్ని పెంచడం దేశీయ పసిడి మార్కెట్‌పై భారం పడుతోంది. కొత్త బంగారం ధరలు పెరిగి, కొనుగోళ్ల పరిమాణం (వాల్యూమ్) 10 నుండి15 శాతం వరకు తగ్గుతుందని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అదే సమయంలో పెరిగిన ధరలను సద్వినియోగం చేసుకునేందుకు ప్రజలు తమ ఇళ్లలో ఉన్న పాత బంగారాన్ని పెద్ద ఎత్తున మార్కెట్‌లోకి తెచ్చే అవకాశం ఉంది. దేశంలోని కుటుంబాల వద్ద దాదాపు 25వేల టన్నుల బంగారం నిరుపయోగంగా ఉందని, ఇందులో కొంత భాగం మార్కెట్‌లోకి వచ్చినా దిగుమతులపై ఒత్తిడి తగ్గుతుందని నిపుణులు భావిస్తున్నారు. ఇది ప్రభుత్వ కరెంట్ ఖాతాలోటును కట్టడిచేస్తుందని అంచనా. కొత్త బంగారం అమ్మకాలు తగ్గుతాయని, పాత బంగారం మార్కెట్లోకి భారీగా వస్తుందని మేము ఆశిస్తున్నామని భీమా జువెలర్స్ ఛైర్మన్ బి. గోవిందన్ తెలిపారు.

ఈ సుంకం పెంపు వల్ల ప్రతికూల పరిణామాలు కూడా ఉంటాయని ఇండియా బులియన్ జువెలర్స్ అసోసియేషన్ ఛైర్మన్ సురేంద్ర మెహతా హెచ్చరించారు. బంగారం స్మగ్లింగ్ పెరిగే ప్రమాదం ఉంది. ద్రవ్యోల్బణాన్ని తట్టుకునేందుకు ప్రజలు నగలపై గోల్డ్ లోన్లు ఎక్కువగా తీసుకుంటారు. గతంలో సుంకాలు అధికంగా ఉన్నప్పుడు ఏటా 100నుంచి 120 టన్నుల బంగారం అక్రమంగా దేశంలోకి వచ్చేదని ఆయన గుర్తుచేశారు. ఈ మార్పులతో వినియోగదారుల కొనుగోలు ధోరణులు కూడా మారనున్నాయి. "రాబోయే రోజుల్లో కొత్త బంగారం కొనడం కన్నా, పాత బంగారాన్ని ఇచ్చి కొత్త ఆభరణాలు తీసుకునే పద్ధతే ప్రధానంగా కొనసాగుతుందని మలబార్ గ్రూప్ ఛైర్మన్ ఎం.పి. అహమ్మద్ పేర్కొన్నారు. ఇదే అభిప్రాయాన్ని జోస్ ఆలుక్కాస్ ఎండీ వర్గీస్ ఆలుక్కాస్ కూడా వ్యక్తం చేశారు.

14, 9 క్యారెట్ల ఆభరణాలను ప్రోత్సహించడం ద్వారా దిగుమతులను గణనీయంగా తగ్గించవచ్చని పరిశ్రమ వర్గాలు సూచిస్తున్నాయి. దిగుమతి సుంకం పెంపుతో ఎగుమతుల వ్యయం పెరుగుతుంది. సుంకం లేని బంగారం కోసం ఎగుమతిదారులు ఇప్పుడు ప్రతి కిలోకు రూ. 28నుంచి 30 లక్షల వరకు బ్యాంక్ గ్యారెంటీ ఇవ్వాల్సి వస్తోంది. ఇది వర్కింగ్ క్యాపిటల్‌ను తీవ్రంగా దెబ్బతీసి ఎగుమతులను నిరుత్సాహపరుస్తుందని జెమ్ అండ్ జువెలరీ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ (జీజేఈపీసీ) ఛైర్మన్ కిరిట్ భన్సాలీ ఆందోళన వ్యక్తం చేశారు.

# చక్కెర ఎగుమతులపై నిషేధం

**న్యూఢిల్లీ, మే 14:** దేశీయంగా చక్కెర ధరలు పెరగకుండా కట్టడిచేసేందుకు చక్కెర ఎగుమతులపై తక్షణమే నిషేధం విధిస్తున్నట్లుకేంద్రం ప్రకటించింది. ఈ నిషేధం 2026 సెప్టెంబర్ 30 వరకు లేదా తదుపరి ఆదేశాలు వెలువడేంతవరకు అమల్లో ఉంటుందని వెల్లడించింది. ముడి, తెలుపు, రిఫైన్డ్ సహా అన్ని రకాల చక్కెర ఎగుమతులను నియంత్రిత జాబితా నుంచి నిషేధిత కేటగిరీలోకి మారుస్తున్నట్లు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద చక్కెర ఉత్పత్తిదారు అయిన భారత్ తీసుకున్న ఈ నిర్ణయం అంతర్జాతీయ మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. దేశంలో వరుసగా రెండో ఏడాది కూడా చక్కెర ఉత్పత్తి, దేశీయ వినియోగం కంటే తక్కువగా ఉండొచ్చని అంచనాలు వెలువడుతున్నాయి. చెరకు దిగుబడి ఆశించిన స్థాయిలో లేకపోవడమే దీనికి ప్రధాన కారణం. ఇటీవలే భారతీయ చక్కెర ఉత్పత్తిదారుల సంఘం సైతం తన ఉత్పత్తి అంచనాలను 32.4మిలియన్ టన్నుల నుంచి 32 మిలియన్ టన్నులకు తగ్గించింది. మధ్యప్రాచ్యంలో యుద్ధ వాతావరణం, అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితి వంటి అంశాలను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం, ముందుజాగ్రత్త చర్యగా ఎగుమతులపై నిషేధం విధించింది. పండుగ సీజన్లలో చక్కెర కొరత ఏర్పడకుండా, ధరలు పెరిగి సామాన్యుడిపై భారం పడకుండా చూడటమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోంది. ఈ నిషేధం నుంచి కొన్ని ప్రత్యేక ఒప్పందాలకు కేంద్రం మినహాయింపు ఇచ్చింది. యూరోపియన్ యూనియన్ (ఈయూ), అమెరికా (యూఎస్) దేశాలతో టారిఫ్ రేట్ కోటా కింద చేసుకున్న ఒప్పందాల మేరకు జరిగే ఎగుమతులు యధావిధిగా కొనసాగుతాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. తాజా నిషేధంతో కొత్తగా ఎలాంటి ఎగుమతులకూ అనుమతులుండవు.



# జియో ప్లాట్‌ఫామ్స్ ఎండిగా ఆకాశ్ అంబానీ

**ముంబయి,మే 14:** జియో ప్లాట్‌ఫామ్స్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఆకాశ్ అంబానీ నియమితులయ్యారు. రిలయన్స్‌కు చెందిన ఈ డిజిటల్ సేవల సంస్థ ఐపీవోకు వెళ్ళనుంది. ఈ నేపథ్యంలో ఆకాశ్ అంబానీని మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించారు. ఏప్రిల్ 9నుంచి ఈనియామకం అందుబాటులోకి వచ్చినట్లు కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. ఐదేళ్ల కాలం పాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారని మే 7వ తేదీన సమర్పించిన ఫైలింగ్‌లో పేర్కొంది. జియో ప్లాట్‌ఫామ్స్ ఐపీవోకు సన్నద్ధమవుతున్న వేళ ఈ నియామకం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ ఏడాది మే నెలాఖరున లేదా జూన్ నెలలో ఐపీవోకు సంబంధించిన ముసాయిదా పత్రాలను సెబీకి సమర్పించే అవకాశం ఉంది. టెలికం విభా



గమైన రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ బోర్డులో 2014 అక్టోబర్ నుంచి ఆకాశ్ అంబానీ సభ్యుడిగా కొనసాగుతున్నారు. 2022జూన్ నెలలో ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆకాశ్ అంబానీ నేతృత్వంలో జియో 2016లోనే కేవలం ఆరు నెలల వ్యవధిలో 10కోట్లమంది సబ్‌స్క్రైబర్లను సొంతం చేసుకుంది. 2026 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.30 వేల కోట్ల నికర లాభాన్ని రూ.1.46 లక్షల కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది.

# ఎయిరిండియాకు తప్పని నష్టాలు!

**న్యూఢిల్లీ, మే 14:** వియానయాన దిగ్గజసంస్థ ఎయిరిండియా టాటాగ్రూప్‌లోకి వచ్చిన తర్వాత అత్యంత భారీ నష్టం ఎదుర్కొంది. ఈఏడాది మొత్తంగాచూస్తే 3.56బిలియన్ సింగపూర్ డాలర్ల నష్టంగా ఉందని, అదే ప్రస్తుత మార్పిడిరేట్లతో చూస్తే 2025-26 సంవత్సరంలో 2.8 బిలియన్ అమెరికన్ డాలర్ల నష్టం ఎదుర్కొన్నట్లు సంస్థ ప్రకటించింది. సింగపూర్ ఎయిర్‌లైన్స్ తన వార్షిక ఆర్థిక నివేదికల్లో ఈ అంశాన్ని ప్రస్తావించింది. ఎయిరిండియా గ్రూప్‌లోనే సింగపూర్‌ఎయిర్‌లైన్స్ 25.1శాతం వాటా కలిగి ఉంది. విస్తారా ఎయిర్‌లైన్స్ ఎయిరిండియాలో విలీనం తర్వాత ఈ వాటాను సాధించింది. సింగపూర్ ఎయిర్‌లైన్స్ గ్రూప్ నికరలాభం కూడా 57.4వాతం పడిపోయి 1.184 సింగపూర్ డాలర్లకు చేరింది. అదే గత ఏడాది 2.778 సింగపూర్ డాలర్ల నష్టం చవిచూసింది. గత ఏడాదితోపోలిస్తే సింగపూర్ సంస్థ నష్టాలు తగ్గించుకుంది. అయితే దీర్ఘకాలిక వ్యూహంగా ఎయిరిండియాలో పెట్టుబడులకు తాము కట్టుబడి ఉన్నట్లు వెల్లడించింది. ఇంధనధరలు పెరగడం, పశ్చిమాసియా గగనతలంలో ఆంక్షలవల్ల 2025-26లో ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ సుమారు రూ.22వేల కోట్ల నష్టం చవిచూసినట్లు తేలింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.